
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 317

బుధవారం 7-2-2018

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | WARANGAL | KHAMMAM | MAHABOOBNAGAR | KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM



ఎందుకింత తేడా?

సమానంగా నగదు పురస్కారాలు ఇవ్వక పోవడంపై ద్రవిడ్ అసంతృప్తి –స్పోర్ట్స్‌లో



మన దగ్గర మెరిసింది

దేశీయంగా పెరిగిన బంగారం వినియోగం అంతర్జాతీయంగా తగ్గిన డిమాండ్ –12లో

ఆసుపత్రిపై ఉగ్రవాదుల మెరుపుదాడి


మృతి చెందిన కానిస్టేబుళ్లు ముస్తాక్, బాబర్ (ఫైల్)

పోలీసు కస్టడీలో ఉన్న సహచరుడిని సినీ ఫక్కీలో తప్పించిన వైనం..

ఇద్దరు పోలీసులను కాల్చి చంపి పరారైన పాక్ ఉగ్రవాది.. శ్రీనగర్‌లో ఘటన

■ కస్టడీలో ఉన్న పాకిస్తాన్ ఉగ్రవాది ఒకరు సినీ ఫక్కీలో తప్పించుకున్నాడు. ఉగ్రవాది మహ్మద్ నవీద్ జూత్ వెంట ఉన్న పోలీసు బృందంపై అతని సహచరులు మెరుపుదాడి చేసి తుపాకీ అందించగా, జూత్ ఇద్దరు పోలీసులను కాల్చి చంపి పరారయ్యాడు. శ్రీనగర్‌లో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఎస్‌ఎంహెచ్‌ఎస్ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. - వివరాలు 5లో



వణికించిన అమెరికా!

స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న పతనం

ఆరు రోజుల్లో ఆవిరైన మొత్తం విలువ రూ. 10 లక్షల కోట్లు

ఒక్కరోజే పతనమైన పాయింట్లు	
సెన్సెక్స్	నిఫ్టీ
561	168

అమెరికన్ స్టాక్ మార్కెట్లలో మొదలైన ముసలానికి బడ్జెట్ ప్రకంపనలూ తోడవటంతో మంగళవారం మన స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ స్టాక్ సూచీలు పతనం బాటేపట్టాయి. మన మార్కెట్ మొదలయ్యే సమయానికే ప్రపంచ మార్కెట్లన్నీ 'రెడ్' జోన్లోకి వెళ్లాయి. అదే తీరులో మన మార్కెట్లూ దారుణంగా పడి... ఒక దశలో సెన్సెక్స్ 1270, నిఫ్టీ 390 పాయింట్లు నష్టపోయాయి. చివరికి కాస్త తేరుకుని... సెన్సెక్స్ 561, నిఫ్టీ 168 పాయింట్లు నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.2.7 లక్షల కోట్లు ఆవిరైపోయింది. మొత్తమ్మీద గడచిన ఆరు సెషన్లలో ఏకంగా రూ.10 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హరించుకుపోయింది.

- పూర్తి వివరాలు 12లో

రైలు లేదు.. లైను లేదు



రైల్వే కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర నిరాశ.. గతేడాది కంటే రూ.84 కోట్ల నామమాత్రపు పెంపు

మొత్తం రైల్వే బడ్జెట్ **1.46** లక్షల కోట్లు

రాష్ట్రానికి కేయించింది **1,813** కోట్లు

జరుగుతున్న పనులకూ అత్తెసరు విదిలింపు

సాక్షి, హైదరాబాద్

ఒక్క కొత్త రైలు రాలేదు.. కీలక మార్గాల్లో కొత్త లైన్ ఒక్కటీ లేదు.. భారీ ప్రాజెక్టులూ లేవు.. వెరసి మోదీ రైలు తెలంగాణలో ఆగకుండానే దూసుకుపోయింది! కోటి ఆశలతో కేంద్రం వైపు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న రాష్ట్రానికి తీవ్ర నిరాశే మిగిల్చింది. రైల్వే లైన్లు పరిమితంగా ఉన్న తెలంగాణ ప్రతిసారీ రైల్వే బడ్జెట్ అనగానే కేంద్రం వైపు ఎంతో ఆశతో చూస్తోంది. ప్రతిసారీ ఎంతో కొంత విదిల్చి నిరుత్సాహపరిచే కేంద్రం ఈసారి మరింత పిసినారితనాన్ని ప్రదర్శించింది. బడ్జెట్‌లో రైల్వేకు తొలిసారి రూ.లక్ష కోట్లను మించి (రూ.1,46,500 కోట్లు) నిధులు కేటాయించినా.. అందులో రాష్ట్రానికి విదిల్చింది కేవలం రూ.1,813 కోట్లు. మొత్తం కేటాయింపులో ఇది కేవలం 1.23 శాతం! బడ్జెట్ విధానాన్ని మార్చినందున కచ్చితంగా కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయాలన్న నిర్ణయం ఉండదని, సంవత్సరంలో ఎప్పుడైనా మంజూరు చేయొచ్చంటున్న కేంద్రం.. ఇప్పటికే పనులు జరుగుతున్న ప్రాజెక్టులకన్నా భారీగా నిధులు ఇచ్చిందా అంటే అదీ లేదు. అత్తెసరు నిధులు విదిల్చి ఆ పనులు ఇప్పట్లో పూర్తి కావనే సంకేతాలనిచ్చింది. పండుగల సమయంలో లక్షల మంది ప్రయాణికులు పోటెత్తినా చాలినన్ని ప్రత్యేక రైళ్ల

మిగతా 2వ పేజీలో ▶

'సాగు'కే 50,000 కోట్లు


సాక్షి, హైదరాబాద్

మూడు ప్రధాన ప్రాజెక్టులపైనే రాష్ట్ర సర్కారు దృష్టి

- వచ్చే బడ్జెట్‌లో రూ. 30 వేల కోట్ల కేటాయింపు
- మరో రూ. 20 వేల కోట్లు రుణాలుగా సమీకరణకు యోచన
- ఎన్నికల నాటికి కాళేశ్వరం, సీతారామ, పాలమూరు ప్రాజెక్టుల పూర్తే లక్ష్యం
- సీఎం సమీక్షల అనంతరం నిధులపై స్పష్టత

రాష్ట్ర బడ్జెట్‌లో అధిక శాతం నిధులను సాగునీటికే మళ్లించాలని, భారీగా బడ్జెటేతర నిధులను సైతం వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే సాధారణ ఎన్నికల్లోగా రూ. 50 వేల కోట్ల వ్యయంతో మూడు భారీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు శరవేగంగా ప్రాజెక్టుల పనులు జరగాలని, అదే తీరులో నిధుల కేటాయింపులు ఉండాలని ఆర్థిక, సాగునీటి శాఖల అధికారులకు సీఎం చంద్రశేఖర్‌రావు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు.

తొలి సమీక్ష దానిపైనే..

గోదావరిపై నిర్మిస్తున్న కాళేశ్వరం, మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకాలను సాధారణ ఎన్నికలకు ముందే పూర్తి చేసి.. ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈసారి బడ్జెట్ తయారీ సమీక్షల్లో సాగునీటి కేటాయింపులపైనే సీఎం తొలి సమీక్ష నిర్వహించారు కూడా. దీంతో ఈసారి బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకే పెద్ద వాటా దక్కనుందని స్పష్టమవుతోంది. అయితే సాగునీటి కోసం ఏటా బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు కేటాయిస్తామని గతంలోనే సీఎం ప్రకటించారు. ఈసారి అంతకు రెండింతలుగా రూ.50 వేల కోట్లు వెచ్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిధుల సమీకరణపై సీఎం సమక్షంలో వ్యూహం కూడా ఖరారైనట్లు సమాచారం.

బడ్జెటేతర నిధులతో..

ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ. 30 వేల కోట్లు కేటాయించాలని, మరో రూ. 20 వేల కోట్లు రుణంగా సమీకరించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. కాళేశ్వరానికి మరో రూ. 15 వేల కోట్లు, సీతారామ ఎత్తిపోతలకు రూ. 5 వేల కోట్లు రుణంగా సమీకరించాలని భావిస్తున్నారు. బడ్జెట్ తయారీ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలని మిగతా 2వ పేజీలో ▶

పాత పాస్ పుస్తకాలేనా?



- హైసెక్యూరిటీ పాస్ పుస్తకాల ముద్రణపై సందిగ్ధం
- రెండుసార్లు టెండర్ గడువు పొడిగించినా ముందుకు రాని ప్రైవేటు కంపెనీలు
- ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌కు బాధ్యతలివ్వాలన్న సీఎం
- అన్ని సెక్యూరిటీ ఫీచర్లు తమ వల్ల కాదని చేతులెత్తేసిన మింట్ కాంపౌండ్ - 6లో



మోదీకి అర్థం కాకుండా తెలుగులోనే ప్లకార్డులను ప్రదర్శించాం.. ఎవరికీ ఇబ్బంది కాకుండా వెల్‌లో కాస్త హడావుడి చేసి ఆ వెంటనే కూర్చున్నాం.. ఓకేగా సార్!

'పెట్టుబడి' చెక్కులపై సీఎం ఫొటో



- గులాబీ రంగులో ముద్రణ
- సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ
- బ్యాంకు అధికారులతో సంప్రదింపులు
- ఎస్‌బీఐకే ప్రింటింగ్ బాధ్యత
- మే 15 నాటికి రైతులకు అందజేసేందుకు కసరత్తు

సాక్షి, హైదరాబాద్

పెట్టుబడి పథకం కింద రైతులకు అందజేసే చెక్కులపై ముఖ్యమంత్రి కేసీఆర్ బొమ్మను ముద్రించే సాధ్యాసాధ్యాలను వ్యవసాయశాఖ వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఎకరాకు రూ.4 వేల చొప్పున లక్షలాది మంది రైతులకు వేల కోట్ల రూపాయలు అందజేసే కార్యక్రమం కావడంతో చెక్కులపై సీఎం బొమ్మ ఉంటే బాగుంటుందని ప్రతిపాదిస్తున్నారు. ఈ మేరకు బ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే బ్యాంకు వర్గాలు దీనిపై ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ''రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం చెక్కులపై ఫొటోలను ముద్రించే పరిస్థితి అయితే లేదు. ఇతర రాష్ట్రాల్లో గతంలో అలా ముద్రించారా లేదా తెలుసుకుంటాం. ప్రభుత్వమే ఆర్డరిచ్చి చెక్కులను ముద్రిస్తుండటం.. భారీ సంక్షేమ కార్యక్రమం కావడంతో ప్రత్యేక అనుమతితో సీఎం ఫొటో ముద్రించే అంశాన్ని పరిశీలిస్తాం'' అని కొందరు బ్యాంకు అధికారులు పేర్కొన్నట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. అలాగే చెక్కును గులాబీ రంగులో ముద్రించడానికి ఇబ్బందేమీ ఉండదని బ్యాంకు వర్గాలు పేర్కొన్నట్టు అధికారులు చెబుతున్నారు. త్వరలో ఈ రెండు అంశాలపై స్పష్టత రానుంది. రైతులకు గ్రామసభల్లో చెక్కులను పంపిణీ చేసే మిగతా 2వ పేజీలో ▶

దక్షిణాఫ్రికాలో తన్నీర్ తన్నీర్!

- కేప్‌టౌన్‌లో నీటి ఎద్దడి తీవ్రం
- మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితులు..
- ఖాళీ అయిన రిజర్వాయర్లు
- ఏప్రిల్ 16 నుంచి నల్లాల్లో నీళ్లు రావని ప్రకటించిన కార్పొరేషన్
- రోజూ వాటర్ ట్యాంకర్ల నుంచి ఒక్కొక్కరికీ 25 లీటర్ల వరకే పట్టుకునేందుకు అనుమతి

- వివరాలు 16లో

సైన్యాన్ని పంపండి..

■ తమ దేశంలో రాజకీయ సంక్షోభానికి తెరదించేందుకు భారత్ తన సైన్యాన్ని పంపించి సాయం చేయాలని మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ కోరారు.

- వివరాలు 5లో



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు జితేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

'సీతారామ'కు అటవీ అనుమతులివ్వండి

కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల, టీఆర్‌ఎస్ ఎంపీలు

సాక్షి, న్యూఢిల్లీ: పది లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు అవసరమైన వైల్డ్ లైఫ్ అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు తుమ్మల, టీఆర్‌ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌లు మంగళవారం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్‌ను ఢిల్లీలో కలసి వినతిపత్రాన్ని ఇచ్చారు. ప్రాజెక్టుకు అవసరమైన మొదటి దశ అనుమతులు వచ్చాయని, వైల్డ్ లైఫ్ అనుమతుల మంజూరుకు సంబంధించి వెంటనే సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరినట్టు తుమ్మల మీడియాకు తెలిపారు. అనంతరం తుమ్మల కేంద్ర మంత్రి గడ్కరీని కలసి తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధిపై చర్చించారు. రాష్ట్రంలోని 3 వేల కి.మీ రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించడంపై గెజిట్ ఇవ్వాలని కోరినట్టు తెలిపారు.

పలు పోస్టులకు నేటి నుంచి వెబ్ ఆప్షన్లు


సాక్షి, హైదరాబాద్: వివిధ గురుకులాల్లోని ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ పోస్టుల భర్తీలో భాగంగా ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థులు తాము కోరుకునే సొసైటీలు, జోన్లకు సంబంధించిన ప్రాధాన్యాలపై వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6 నుంచి 9 వరకు ఈ ఆప్షన్లను ఇచ్చుకోవాలని సూచించింది. వివరాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందవచ్చని వెల్లడించింది.

'ఆ అధికారం తొలగించవద్దు'

సాక్షి, హైదరాబాద్: మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేసే అధికారాన్ని ప్రిన్సిపల్ నుంచి తొలగించవద్దని పీఆర్‌టీయూ తెలంగాణ పేర్కొంది. ఈ మేరకు యూనియన్ నేతలు అంజిరెడ్డి, చెన్నయ్య తదితరులు పాఠశాల విద్యా కమిషనర్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. వార్షిక ఇంక్రిమెంటు మంజూరు అధికారాన్ని ప్రిన్సిపాల్స్ నుంచి డీఈవోలకు బదిలీ చేయడం సరైంది కాదని, వెంటనే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని టీపీటీఎఫ్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నేతలు యాకమల్లు, నగేశ్ డిమాండ్ చేశారు.

మొలాసిస్‌తో సారా తయారీ లేదు..

నిరంతర నిఘాతో గుడుంబాను నియంత్రిస్తున్నాం: అకున్ సబర్వాల్



సాక్షి, హైదరాబాద్: మొలాసిస్‌తో సారా కాయటం అన్నది ఎక్సైజ్ చరిత్రలో ఇప్పటివరకు లేదని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ పేర్కొన్నారు. 'నాటుసారాకు కొత్త రెక్కలు' శీర్షికన సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. 2016 అక్టోబర్ నాటికే తెలంగాణను గుడుంబా రహిత రాష్ట్రంగా చేశామంటూ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురంలో మాత్రమే 27 టన్నుల చక్కెర నిల్వలు పట్టుకున్నామని, నిరంతర నిఘాతో గుడుంబాను నియంత్రించామని పేర్కొన్నారు. మొలాసిస్‌ను ఇథనాల్ తయారీలో, డైరీ ఫామ్స్‌లో, వివిధ రకాల వాణిజ్య అవసరాల కోసం వాడుతారని, చక్కెర కర్మాగారాల నుంచి మొలాసిస్ బయటికి రావాలంటే ఎక్సైజ్ డీసీ అనుమతి తప్పనిసరని వివరించారు. రాష్ట్రంలో గుడుంబా నియంత్రణ కోసం ఇప్పటివరకు 94 పీడీ యాక్టు కేసులు, బైండోవర్లు పెట్టడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని నారాయణఖేడ్, మనూరు, కంగ్టి, కల్హేర్, న్యాల్‌కల్ తదితర మండలాల్లో గత ఆరు నెలల్లో ఒక్క సారా కేసు కూడా నమోదు కాలేదని పేర్కొన్నారు.

రైలు లేదు.. లైను లేదు

▶ మొదటి పేజీ తరువాయి

నడిపే శక్తి దక్షిణ మధ్య రైల్వేకు లేదు. డిమాండ్‌ను తట్టుకునే స్థాయిలో రైల్వే లైన్లు లేకపోవటమే ఇందుకు కారణమని రైల్వేనే చెబుతోంది. రెండు, మూడో లైన్ల నిర్మాణం, కీలక మార్గాల్లో కొత్త లైన్లకు నిధులిస్తే ఈ సమస్య తీరేది. కానీ ఆ ప్రయత్నం కూడా జరగలేదని బడ్జెట్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా సాధారణ కేటాయింపులతో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రాష్ట్రానికి మొండి చేయి చూపారు.

ఇలాగైతే పదేళ్లయినా పూర్తి కావు

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రస్తుతం 2,623 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్లకు ఉద్దేశించిన 22 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.19,983 కోట్లు. కానీ రాష్ట్రం ఆవిర్భవించినప్పట్నుంచీ ఇప్పటి వరకు వీటిపై చేసిన ఖర్చు రూ.3,026 కోట్లు మాత్రమే. వాటికి తాజా బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.1,757 కోట్లు. అందులో తెలంగాణ వాటా కేవలం రూ.675 కోట్లు. ఇదే రకంగా నిధులు కేటాయిస్తూ పోతే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు పదేళ్ల కాలం పడుతుంది. ఇక కొత్త లైన్ల సంగతి చెప్పేదేముంది.

జరిగిన పనులు 8.2 శాతమే..

పెరుగుతున్న డిమాండ్, రైళ్ల ట్రాఫిక్ నేపథ్యంలో ప్రస్తుతం రెండు, మూడో లైన్ నిర్మాణం ఎంతో అవసరం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 2,268 కి.మీ. మేర ఈ పనులు సాగుతున్నాయి. వీటి అంచనా వ్యయం రూ.19,647 కోట్లు. కానీ 2014 నుంచి ఇప్పటి వరకు రూ.1,626 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. అంటే.. 8.2 శాతం పనులే జరిగాయని ఈ లెక్కలు చెబుతున్నాయి. తాజాగా అందుకు ఇచ్చిన మొత్తం రూ.611 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కొత్త లైన్లకు సంబంధించి 113 కి.మీ., డబ్లింగ్, ట్రిప్లింగ్‌కు సంబంధించి 24.50 కి.మీ. మాత్రమే పూర్తి చేయగలిగారు.

నిధుల కేటాయింపుల్లో పెరుగుదల ఏది?

రైల్వే వసతి అతి తక్కువ ఉన్న రాష్ట్రంలో ఆది నుంచి బడ్జెట్ కేటాయింపులు అత్తెసరే. కానీ 2014లో మోదీ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత కాస్త ఆశలు పెరిగాయి. అప్పటి వరకు ఉన్న నామమాత్రపు కేటాయింపులను కొంత పెంచటమే ఇందుకు కారణం. వరుసగా మూడేళ్లపాటు ఆ పెంపు ఓ మోస్తరుగా ఉండటంతో.. ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ చివరి బడ్జెట్‌లో అది మరింత ఆశాజనకంగా ఉంటుందని ఆశించారు. కానీ నామమాత్రపు పెంపుతో నీళ్లు చల్లారు.

కొత్తగా మంజూరైనవి ఇవే

కొన్ని మార్గాల్లో కొత్త లైన్లను కేటాయించారు. వాటిని చేపట్టేందుకు సర్వేకు తాజా బడ్జెట్‌లో అనుమతులిచ్చారు. వాటి వివరాలు..

- పటాన్‌చెరు-సంగారెడ్డి-జోగిపేట-మెదక్ : 95 కి.మీ.
- నిజామాబాద్-నిర్మల్-ఆదిలాబాద్: 125 కి.మీ.
- మానకొండూరు-హుజురాబాద్, ఎల్కతుర్తి: 60 కి.మీ.

ప్రధాన మార్గాల్లో కొత్తగా బైపాస్ లైన్లు నిర్మించనున్నారు. వాటిల్లో తాజాగా సర్వేకు మంజూరు చేసిన మార్గాలివీ...

- పెద్దపల్లి-కాజీపేట
- వికారాబాద్-వాడీ
- పగిడిపల్లి-భువనగిరి
- భువనగిరి-శంకర్‌పల్లి
- విష్ణుపురం-జన్‌పహాడ్
- నిజామాబాద్-ముద్ఖేడ్-పర్భని

మోదీ హయాంలో కేటాయింపులు..
(రూ.కోట్లలో..)

సంవత్సరం	కేటాయించిన మొత్తం	అంతకుముందు బడ్జెట్ కంటే పెరిగిన మొత్తం
2014-15	258	-
2015-16	755	497
2016-17	999	244
2017-18	1,729	730
2018-19	1,813	84

దక్షిణ మధ్య రైల్వే బడ్జెట్ మొత్తం స్వరూపం ఇలా..

- దక్షిణ మధ్య రైల్వే (తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర కొంతభాగం)కు కేటాయింపులు: రూ.5,752 కోట్లు
- ఇందులో తెలంగాణకు: రూ.1,813 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.3,670 కోట్లు (గత బడ్జెట్‌లో రూ. 3,406 కోట్లు)
- కొత్త లైన్లకు గ్రాంట్లు: రూ.1,757.70 కోట్లు
- డబ్లింగ్ పనులకు: రూ.1,653.62 కోట్లు (గతేడాది రూ.1,270.87 కోట్లు)
- ట్రాఫిక్ సంబంధిత పనులకు రూ.210.77 కోట్లు (గత బడ్జెట్‌లో రూ.111.34 కోట్లు)
- ప్రయాణికుల వసతుల కల్పనకు రూ.120.03 కోట్లు (గతేడాది రూ.67.77 కోట్లు)

బడ్జెట్‌లో కేటాయింపులివీ..

ఇక అన్నీ ఎలక్ట్రిక్..

దక్షిణ మధ్య రైల్వేను పూర్తిగా కరెంటు మార్గంగా చేయబోతున్నారు. ఈ జోన్ పరిధిలోని బీదర్-గుల్బర్గా మార్గం మినహా యావత్తు ద.మ. రైల్వేను ఎలక్ట్రికల్ మార్గంగా చేయబోతున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించారు. ఇందుకు తాజా బడ్జెట్‌లో 1,261 కి.మీ. మార్గాన్ని విద్యుద్దీకరించేందుకు రూ.1,172 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. ఈ ఏడాది మాత్రం ఇందుకు రూ.72 కోట్లు మంజూరు చేశారు.

ఇందులో తెలంగాణ వాటా మార్గాలు...

లింగంపేట-జగిత్యాల-నిజామాబాద్- 95 కి.మీ.(రూ.80.29 కోట్లు)

వికారాబాద్-పర్లివైజ్‌నాథ్- 269 కి.మీ.(రూ.262.12 కోట్లు)

పింపల్‌కుట్టి-ముద్ఖేడ్-పర్లి- 246 కి.మీ.(రూ.224.17 కోట్లు)

రాష్ట్ర ప్రభుత్వ వైఖరితోనే 'కాజీపేట' జాప్యం

కొంతకాలం నడిచిన తర్వాత బోగీలను తిరిగి కండీషన్‌లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన వ్యాగన్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాపు ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో పనుల్లో జాప్యం జరుగుతోంది. దీనికి కావాల్సిన 150 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కానీ అది దేవాదాయశాఖ భూమి కావటంతో కోర్టుల్లో కేసులు దాఖలయ్యాయి. దీంతో గత బడ్జెట్‌లో రైల్వే శాఖ నిధులు కేటాయించినా పనులు చేపట్టలేకపోయింది. ఇప్పటికీ ఆ భూమి మధ్యలో ఓ బిట్‌పై ఇంకా కేసు కొనసాగుతుండటంతో దాన్ని రైల్వేకు స్వాధీనం చేయలేకపోయారు. తాజా బడ్జెట్‌లో కేంద్రం దానికి రూ.200 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగించిన 18 నెలల్లో వర్క్‌షాపు పూర్తి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం తెలిపారు.



చర్లపల్లి శాటిలైట్ స్టేషన్‌కు భూమి ఏది?

సికింద్రాబాద్ స్టేషన్‌లో కొత్త ప్లాట్‌ఫామ్స్ నిర్మించేందుకు స్థలం లేక రైళ్లను శివార్లలో నిలపాల్సి రావటం ప్రయాణికులకు శాపంగా మారడంతో చర్లపల్లిలో ఆధునిక శాటిలైట్ టెర్మినల్ నిర్మించాలని రైల్వే శాఖ రెండేళ్ల క్రితం నిర్ణయించింది. దీనికి 150 ఎకరాల స్థలం కావాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరింది. కానీ స్థలం లభించక పనులు మొదలుపెట్టలేకపోయింది. ఎన్నిసార్లు రాష్ట్రప్రభుత్వాన్ని కోరినా స్పందన లేకపోవటంతో ఇక అక్కడ తనకు ఉన్న 50 ఎకరాల స్థలంలోనే పనులు చేపట్టాలని రైల్వే నిర్ణయించింది.

సికింద్రాబాద్ 'జిగేల్'.. రెండేళ్ల తర్వాతే..

దేశంలోని ప్రధాన స్టేషన్‌లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు కేంద్రం గత బడ్జెట్‌లో శ్రీకారం చుట్టింది. తొలిదశలో 25 స్టేషన్‌లను ఎంచుకోగా అందులో సికింద్రాబాద్ చోటు దక్కించుకుంది. పీపీపీ పద్ధతిలో వాటిని అభివృద్ధి చేస్తారు. గత సంవత్సరమే రైల్వే టెండర్లు పిలిచింది. కానీ నిబంధనలు చూసిన తర్వాత బిడ్డర్లు వెనకడుగు వేశారు. ఈ ప్రాజెక్టులో లీజు గడువు 40 ఏళ్లుగా రైల్వే నిర్ధారించింది. దాన్ని మారిస్తేనే ముందుకొస్తామని బిడ్డర్లు తేల్చి చెప్పారు. ఫలితంగా ఆ ప్రాజెక్టు దాదాపు ఆగిపోయింది. దీంతో తాజాగా కేంద్రం లీజు సమయాన్ని 99 ఏళ్లకు పెంచాలని నిర్ణయించింది. బిడ్ల తంతు పూర్తి చేసి వచ్చే సంవత్సరం పనులు ప్రారంభించే అవకాశం ఉందని ద.మ. రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ వివరించారు.

మరిన్ని విశేషాలు..

- నిత్యం 25 వేల మంది వరకు ప్రయాణికుల తాకిడి ఉండే అన్ని రైల్వే స్టేషన్‌లలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సంవత్సరం హాఫీజ్‌పేట, ఖమ్మంలలో ఏర్పాటు చేస్తారు.
- అన్ని రైల్వే స్టేషన్‌లలో ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తారు. స్టేషన్ భవనాలపైన సౌరఫలకాలు ఏర్పాటు చేసి సౌర విద్యుత్‌ను అందిపుచ్చుకుంటారు.
- కొత్తగా 2 ఆర్‌ఓబీలు, 9 ఆర్‌యూబీలను రూ.195 కోట్ల వ్యయంతో నిర్మిస్తారు. ఇందులో రైల్వే రూ.73.14 కోట్లు భరించనుండగా మిగతా మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం కేటాయించాల్సి ఉంది.
- సికింద్రాబాద్-కరీంనగర్‌ను రైల్వేతో అనుసంధానించేందుకు ఉద్దేశించిన మనోహరాబాద్-కొత్తపల్లి ప్రాజెక్టుకు ఈసారి రూ.125 కోట్లు కేటాయించారు. వీటితో మనోహరాబాద్-గజ్వేల్ మధ్య రైల్వే లైన్ ఏర్పాటు చేస్తారు.

ఉన్న నిధులతో పనులు వేగంగా చేస్తాం



గత నాలుగేళ్ల క్రితంతో పోలిస్తే దక్షిణ మధ్య రైల్వేకు మెరుగ్గానే నిధుల కేటాయింపు జరిగింది. వీటితో కొత్త లైన్లు, రెండు, మూడో లైన్ల నిర్మాణంపై దృష్టి పెడతాం. ముఖ్యంగా ఆర్‌ఓబీ, ఆర్‌యూబీల నిర్మాణం, కాపలా లేని లెవల్ క్రాసింగ్స్ తొలగింపు, హైలెవల్ ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నాం. జోన్‌కు కేటాయించిన నిధులను అవసరమైతే మంజూరైన ఇతర పనులకు సర్దుబాటు చేసే అధికారాన్ని జీఎంలకు కల్పించటం శుభపరిణామం. దీంతో ఏదైనా సమస్య వల్ల నిర్ధారిత పనులు ఆగిపోతే ఆ నిధులు వెనక్కు పోకుండా అవసరమైన ఇతర పనులకు ఖర్చు చేసే వెసులుబాటు కలుగుతుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి కాపలాదారులేని లెవల్ క్రాసింగ్స్ లేకుండా చేస్తాం. అలాంటివి 214 ఉన్నట్టు గుర్తించాం. యాదాద్రి ఎంఎంటీఎస్‌కు ఈ నెలలోనే టెండర్‌లను ఆహ్వానిస్తాం.

– వినోద్‌కుమార్ యాదవ్. జీఎం, దక్షిణ మధ్య రైల్వే

పాత ప్రాజెక్టులకు కేటాయింపులు..(రూ.కోట్లలో)

అక్కన్నపేట-మెదక్	130
మనోహరాబాద్-కొత్తపల్లి	125
మునీరాబాద్-మహబూబ్‌నగర్	275
భద్రాచలం-సత్తుపల్లి	120
కాజీపేట-బల్లార్షా మూడో లైన్	301
కాజీపేట-విజయవాడ మూడో లైన్	60
సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ డబ్లింగ్	250
ఘట్కేసర్-యాదాద్రి ఎంఎంటీఎస్-2	21.25
విజయవాడ-కాజీపేట బైపాస్ లైన్ (నాలుగు ఇతర పనులతో సంయుక్తంగా)	30
చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ స్టేషన్	5
కాజీపేట పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్	200
రైల్వే ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్-మౌలాలి	5
నల్లపాటు-పగిడిపల్లి లైన్ ఎలక్ట్రిఫికేషన్	291.75
పెద్దపల్లి-లింగంపేట-జగిత్యాల లైన్ ఎలక్ట్రిఫికేషన్	33.31
మన్మాడ్-ముద్ఖేడ్ లైన్ ఎలక్ట్రిఫికేషన్	115

'కేశవపురం' టెండర్ల జీవోపై స్టే ఇవ్వలేం

స్పష్టం చేసిన హైకోర్టు.. కౌంటర్ దాఖలుకు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: జంట నగరాల తాగునీటి అవసరాల కోసం రంగారెడ్డి జిల్లా, కేశవపురం వద్ద రిజర్వాయర్ నిర్మాణ నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తూ జారీ చేసిన జీవో 273పై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వ వాదన వినకుండా స్టే ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కొంగర విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేశవపురం రిజర్వాయర్ నిర్మాణం కోసం టెండర్లను ఆహ్వానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 273ను సవాలు చేస్తూ నీటి పారుదల శాఖ మాజీ ఉద్యోగి దొంతుల లక్ష్మీనారాయణ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. అనంతరం ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జంట నగరాల్లో జనాభా పెరుగున్న దృష్ట్యా తాగునీటి అవసరాల కోసం ఈ రిజర్వాయర్ ఎంతో అవసరమని తెలిపారు.

పెరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు..

2016తో పోల్చితే 2017లో 10శాతం అదనం

సాక్షి, హైదరాబాద్: దళిత, గిరిజనులపై దాడుల సంఖ్య పెరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన పెరుగుతుండటంతో దాడులు సైతం క్రమంగా బయటపడుతున్నాయి. అట్రాసిటీ చట్టం కింద 2015లో 1,678, 2016లో 1,904 కేసులు నమోదయ్యాయి. గతేడాది నవంబర్‌నాటికి 1,750 కేసులు నమోదయ్యాయి. వీటిలో పావువంతు కేసులు అత్యాచారాలు, లైంగిక వేధింపులకు సంబంధించినవే. అపరిష్కృతమైనవి, ఎఫ్‌ఐఆర్ నమోదు కాకుండా పెండింగ్ దశలోనూ పెద్ద సంఖ్యలో కేసులున్నాయి. ఈ చట్టం కింద కేసు నమోదైన వెంటనే బాధితులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది నవంబర్ నాటికి నమోదైన కేసులకు సంబంధించి 849 మంది బాధితులకు రూ.59.44 కోట్లు పంపిణీ చేశారు. కేంద్రం మార్పులు చేస్తూ కొత్తగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం-2016ను అమల్లోకి తెచ్చింది.

'సాగు'కే 50,000 కోట్లు

▶ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆర్థిక శాఖకు సూచించినట్లు తెలిసింది.

ఇప్పటికే రూ.24 వేల కోట్ల రుణం

రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే రూ.24,780 కోట్ల రుణం తీసుకుంది. ఆంధ్రా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయా బ్యాంకులు ఈ రుణాలు మంజూరు చేశాయి. అందులో ఇప్పటికే కొంత మేర నిధులు ఖర్చు చేశారు కూడా. తాజాగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో రూ.15 వేల కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 16.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఇప్పటికే నలభై శాతం పనులు పూర్తయినందున మరింత వేగం పెంచేందుకు నిధులు వెచ్చించాలని భావిస్తోంది. ఇక 7.5 లక్షల ఎకరాలకు సాగునీరందించే సీతారామ ప్రాజెక్టుకు రెండో ప్రాధాన్యమిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే 35 శాతం పనులు పూర్తయ్యాయి.

సాగునీటి శాఖ ప్రతిపాదనలు

వచ్చే బడ్జెట్‌లో ఈ మూడు ప్రాజెక్టులపైనే ప్రభుత్వం ఫోకస్ చేస్తుండగా.. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, పాలమూరుకు రూ.4,000 కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు కావాలని సాగునీటి శాఖ ప్రతిపాదనలు పంపింది. ముఖ్యమంత్రి సమీక్ష సందర్భంగా ఆ ప్రతిపాదనల్లో మార్పులు జరిగే అవకాశాలున్నాయి.

'పెట్టుబడి' చెక్కులపై సీఎం ఫొటో

▶ మొదటి పేజీ తరువాయి

సమయంలో సీఎం బొమ్మ ఉంటేనే పథకానికి విస్తృత ప్రచారం వస్తుందని వ్యవసాయ వర్గాలు చెబుతున్నాయి.

వచ్చేనెలలో ప్రింటింగ్ షురూ!

రాష్ట్రంలో వచ్చే ఖరీఫ్ కోసం మే 15 నాటికే రైతులకు పెట్టుబడి పథకం కింద చెక్కులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అంటే మే ఒకటో తేదీ నుంచే గ్రామసభల్లో చెక్కుల పంపిణీ జరగనుంది. ప్రస్తుత అంచనా ప్రకారం 1.62 కోట్ల ఎకరాలకు చెందిన 70 లక్షలకు పైగా ఉన్న రైతులకు చెక్కులు పంపిణీ చేస్తారు. అయితే సాగుకు యోగ్యం కాని భూముల వివరాలు గుర్తించిన తర్వాత రెవెన్యూ శాఖ నుంచి కచ్చితమైన లెక్కలు వచ్చాకే చెక్కుల ముద్రణ జరగనుంది. చెక్కులను ముద్రించే బాధ్యత ఎస్‌బీఐకి అప్పగించారు. ఎస్‌బీఐ పేరుతోనే చెక్కులు వస్తాయి. 70 లక్షల వరకు చెక్కులు ముద్రిస్తున్నందున దానికి ఫీజు వసూలు చేయాలని బ్యాంకు వర్గాలు భావిస్తుండగా.. ఉచితంగానే అందజేయాలని ప్రభుత్వం కోరుతోంది. దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి ఫొటో పెట్టాలంటే ప్రత్యేకంగా ఖర్చు అవుతుందన్న చర్చ జరుగుతోంది. చెక్కుల ముద్రణకు కనీసంగా 40 రోజుల సమయం అవసరమని అంచనా వేస్తున్నారు. ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని ప్రింటింగ్ ప్రెస్ రోజుకు 2 లక్షల చెక్కులను మాత్రమే ముద్రిస్తుంది. రైతు పేరు, ఊరుతో సహా చెక్కులు ముద్రితమై బయటకు వస్తాయి. ఆ తర్వాత వాటిని జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా బంచ్‌లుగా తయారు చేస్తారు. అందుకు ప్రత్యేకంగా వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో) క్లస్టర్ వారీగా కోడ్‌లు ముద్రిస్తారని తెలుస్తోంది. ఎస్‌బీఐ ప్రింటింగ్ మొదలు కావాలంటే ముందుగా రైతుల వివరాలు, సాగు వివరాలతో సమగ్ర సమాచారం వ్యవసాయ శాఖకు అందాలి. ఆ జాబితా ఆధారంగానే ఎస్‌బీఐ ప్రింటింగ్ ప్రారంభిస్తుంది. ఈ నెల 15కల్లా రెవెన్యూ శాఖ నుంచి జాబితా రావొచ్చు. ఆ జాబితా ఆధారంగా వ్యవసాయశాఖ సాగుకు యోగ్యంకాని భూమిని గుర్తించే ప్రక్రియ ప్రారంభిస్తుంది. మొత్తంగా ఈ నెలాఖరు నాటికే కచ్చితమైన తుది జాబితా ఎస్‌బీఐకి అందే అవకాశముంది. అంటే చెక్కుల ముద్రణ మార్చిలో మొదలై ఏప్రిల్ రెండో వారానికి పూర్తికావొచ్చని భావిస్తున్నారు.

రేపు సంగారెడ్డి వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

సిబ్బంది లేకుండానే ప్రారంభిస్తున్న వైనం

సాక్షి, హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్‌ను ఈ నెల 8న ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉద్యోగులు, పింఛనుదారులు, జర్నలిస్టుల వైద్య సేవల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీం(ఈహెచ్‌ఎస్)ను అమలు చేస్తోంది. ప్రస్తుతం ఖైరతాబాద్, వనస్థలిపురం, వరంగల్, సిద్దిపేటలో వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించారు. వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించడంలో వైద్య, ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది. ఈహెచ్‌ఎస్ కేంద్ర కార్యాలయంలో సైతం అధికారులు, సిబ్బంది లేరు. దీంతో పర్యవేక్షణ, వైద్యసేవలు, చికిత్సల ప్రతిపాదనలు, బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఇబ్బందిగా మారుతోంది. ఈ పరిస్థితులో సిబ్బందిని నియమించకుండానే మరో సెంటర్‌ను ప్రారంభిస్తుండటం గమనార్హం.

రైలు కిందపడి కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్: ఫేస్‌బుక్ ద్వారా ఓ వివాహిత పరిచయం కానిస్టేబుల్ ఆత్మహత్యకు దారితీసింది. ఆ మహిళతో వివాహేతర సంబంధంతోపాటు, రహస్యంగా పెళ్లి చేసుకున్నాడని ఆమె భర్త ఫిర్యాదు మేరకు శంషాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఉన్నతాధికారులు బదిలీ వేటు వేయడంతో మనస్తాపానికి గురైన కానిస్టేబుల్ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలను ఎస్సై బి.ప్రమోద్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. మౌలాలి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి యువకుడు మృతి చెందినట్లు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. మృతదేహం వద్ద లభించిన గుర్తింపు కార్డులు, సెల్ ఫోన్ ఆధారంగా లాలాపేట పి.సందీప్‌కుమార్ (24)గా పోలీసులు గుర్తించారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని గాంధీకి తరలించారు.

మనస్తాపానికి గురై...

సందీప్‌కుమార్ మొఘల్‌పుర పీఎస్‌లో కానిస్టేబుల్. కొంతకాలం క్రితం ఓ వివాహితతో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. అది వివాహేతర సంబంధానికి దారి తీయడంతోపాటు తన భార్యను సందీప్ రహస్యంగా వివాహం చేసుకున్నట్లు ఆమె భర్త నాగార్జున శంషాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు సందీప్‌ను హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ చేశారు. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. సందీప్ తండ్రి ఆటోడ్రైవర్. చేతికందిన కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

జూన్‌కల్లా 'టీ-వర్క్స్' తొలి దశ

మంత్రి కేటీఆర్ వెల్లడి

- వివిధ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- డ్రై పోర్టులు, నిమ్జ్, మెగా ఫుడ్, సీడ్ పార్కుల పనులపై ఆరా

సాక్షి, హైదరాబాద్: హార్డ్‌వేర్ స్టార్టప్ కంపెనీల కోసం ఉద్దేశించిన టీ-వర్క్స్ ఇంక్యుబేటర్ డిజైన్లకు తుది ఆమోదం లభించిందని, ఈ డిజైన్ల ప్రకారం టీ-వర్క్స్ తొలి దశ పనులు జూన్ నాటికి పూర్తవుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు తెలిపారు. పరిశ్రమలు, ఐటీశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. టీ-వర్క్స్ పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీ-క్లౌడ్ ప్రాజెక్టు కోసం ఇప్పటికే ఇలాంటి ప్రాజెక్టులు అమలు చేసిన రాష్ట్రాలు లేదా దేశాల అనుభవాలను అధ్యయనం చేయాలని సూచించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటికే పార్కులో పెట్టుబడులకు అంగీకరించిన కంపెనీల కార్యకలాపాలు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి సహకారం తీసుకోవాలని టీఎస్ఐఐసీ అధికారులకు సూచించారు. ఇంటింటికీ ఇంటర్నెట్ కోసం ఉద్దేశించిన తెలంగాణ ఫైబర్‌గ్రిడ్ (టీ-ఫైబర్) ప్రాజెక్టు ద్వారా కలిగే ప్రయోజనాలను రానున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్ సదస్సులో టెక్నాలజీ డెమోన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్ (టీడీఎన్) ద్వారా ప్రదర్శించాలన్నారు.



వేగంగా పనులు..

టీ-ఫైబర్, టీ-వర్క్స్, టీ-క్లౌడ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులను మంత్రి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. టీ-ఫైబర్ ఆధ్వర్యంలో చేపడుతున్న టీడీఎన్ మరో 2 వారాల్లో పూర్తవుతుందని అధికారులు ఆయనకు వివరించారు. మహేశ్వరం మండలంలోని 4 గ్రామాల్లో ఇందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే ఈ-హెల్త్, ఈ-ఎడ్యుకేషన్, ఈ-గవర్నెన్స్ రంగాల్లో రానున్న మార్పులను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే వారంలో ఈ నెట్‌వర్క్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌ను ఆదేశించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం రెవెన్యూ శాఖ 20 ఎకరాల స్థలాన్ని కోరినట్లు మంత్రికి అధికారులు తెలిపారు. పార్కుకు సంబంధించిన పర్యావరణ అనుమతులు ఇప్పటికే వచ్చాయని, లే అవుట్ కూడా పూర్తయిందని, రోడ్లు, నీటి సౌకర్యాల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయని మంత్రికి వివరించారు. నీటి సౌకర్యం కోసం ఇప్పటికే రూ. 50 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయని, టెక్స్‌టైల్ పార్కు పనులు సకాలంలో పూర్తి చేస్తామని మంత్రికి అధికారులు వివరించారు.

డ్రై పోర్టులపై..

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రై పోర్టుల గురించి కూడా మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. డ్రై పోర్టుల కోసం గతంలో గుర్తించిన భువనగిరి, జహీరాబాద్, జడ్చర్లతోపాటు రాష్ట్రానికి నలువైపులా ఉన్న మరిన్ని ప్రాంతాలను కూడా పరిశీలించాలని సూచించారు. టీఎస్ఐఐసీ చేపట్టిన మెడికల్ డివైసెస్ పార్కు పురోగతి, దండు మల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ ఎంఎస్ఎంఈ పార్కు, జహీరాబాద్ నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్), మెగా ఫుడ్ పార్కు, సీడ్ పార్కు పనుల పురోగతిని కూడా అడిగి తెలుసుకున్నారు.

జనాభా దామాషాలో బీసీలకు టికెట్లు

టీపీసీసీ బీసీ సాధికారత కమిటీ

సాక్షి, హైదరాబాద్: జనాభా దామాషా ప్రకారం బీసీలకు టికెట్లు సాధించుకుంటామని టీపీసీసీ బీసీ సాధికారత కమిటీ చైర్మన్ నాగయ్య, కన్వీనర్ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రకటించారు. మంగళవారం బీసీ సాధికారిత కమిటీ గాంధీభవన్‌లో సమావేశమైంది, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ కుంతియా, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం నాగయ్య, మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కమిటీ తొలి సమావేశంలో ఎజెండా నిర్దేశించుకున్నట్టుగా వెల్లడించారు. బీసీలు ఎలా మోసపోతున్నారనే దానిపై క్షేత్రస్థాయిలో 3 నెలలు పర్యటించి, నివేదిక రూపొందిస్తామన్నారు. కమిటీ చేసే సిఫారసులు వచ్చే ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఉంటాయని వెల్లడించారు. ఇది కాంగ్రెస్ ఓబీసీ సెల్‌కు వ్యతిరేకం లేదా సమాంతరం కాదన్నారు. గతంలో ఏర్పాటు చేసిన బీసీ ఫోరం ఇకపై రద్దు అవుతుందని చెప్పారు.

గాడితప్పుతున్న ఆరోగ్యశ్రీ!

కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అసంతృప్తి

సాక్షి, హైదరాబాద్: దేశానికి ఆదర్శంగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకం నిర్వహణ గాడితప్పుతోంది. పథకంపై ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా కొరవడుతోంది. తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారి పరిశీలనలో ఈ అంశాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో వైద్య శాఖ పని తీరు, కేంద్ర పథకాల అమలును పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రీతి సుడాన్.. ఆరోగ్యశ్రీ ట్రస్టు నిర్వహణను తెలుసుకోడానికి ఆ విభాగం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అయితే ట్రస్టు ఇన్‌చార్జి సీఈవో మనోహర్ ఇచ్చిన నివేదికపై ప్రీతి సందేహాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పర్యవేక్షణ లేక అవసరం లేకున్నా శస్త్ర చికిత్సలు చేస్తున్న విషయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో లోపాలు సరిదిద్దాలన్నారు.

సాక్షి
బుధవారం, ఫిబ్రవరి, 7


ప్రభుత్వాలు కళ్లు తెరవాలి

లేని పెద్దరికాన్ని తెచ్చుకుని సమాజంపై స్వారీ చేస్తున్న బృందాలకు మళ్లీ సర్వోన్నత న్యాయస్థానం నుంచి మొట్టికాయలు పడ్డాయి. పెళ్లీడు వచ్చిన ఆడ, మగ వివాహం చేసుకుంటే అందులో జోక్యం చేసుకునే హక్కు వ్యక్తులకు గానీ, బృందాలకుగానీ, కుల పంచాయతీలకుగానీ లేదని సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విస్పష్టంగా చెప్పింది. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో సమాజానికి, ముఖ్యంగా మహిళలకు బెడదగా పరిణమించిన ఖాప్ పంచాయతీల తీరును, వాటి విషయంలో పట్టనట్టు ఉంటున్న ప్రభుత్వాల వైఖరిని ప్రశ్నిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరుపుతున్న సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రేమ పెళ్లి చేసుకున్నవారిని ఊరి నుంచి వెలేయడం దగ్గరనుంచి వారిని హత్య చేసేవరకూ ఈ ఖాప్ పంచాయతీలు సాగిస్తున్న అరాచకాలకు అంతూ పొంతూ లేదు. ఆడపిల్లలు బయటకు వెళ్తే సెల్‌ఫోన్ వాడకూడదని, 40 ఏళ్లలోపు మహిళలు బయటకు వెళ్లాల్సివస్తే తలపై వస్త్రం కప్పుకోవాలని, ఒంటరిగా వెళ్లకూడదని, సూర్యాస్తమయం అనంతరం బయటికి రాకూడదని, వారి దుస్తులు ఫలానా విధంగా మాత్రమే ఉండాలని, సగోత్రీకుల మధ్య వివాహం జరిగితే ఊరుకోబోమని అయిదేళ్లక్రితం హర్యానాలోని ఖాప్ పంచాయతీ తీర్మానాలు చేసింది. ఈ ఖాప్ పంచాయతీల ఆగడాలపై వ్యంగ్య చిత్రాన్ని నిర్మించిన దర్శకుడి తల తెచ్చి ఇచ్చినవారికి 51 గేదెలు బహుమానంగా ఇస్తామని 2015లో ఉత్తరప్రదేశ్‌లోని ఖాప్ పంచాయతీ ప్రకటించింది. అదే ఏడాది హర్యానాలో తల్లిదండ్రులు కుదిర్చి చేసిన పెళ్లిని సైతం ఒక ఖాప్ పంచాయతీ రద్దు చేసింది. పెళ్లయి అయిదు నెలలయ్యాక ఇద్దరు అన్నాచెల్లెళ్లలా ఉండాలంటూ ఫర్మానా జారీచేసింది. గ్రామం వెలివేసిన పరిస్థితుల్లో వారిద్దరూ గత్యంతరం లేక పంజాబ్ హర్యానా హైకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది.

నిజానికి ఈ దేశంలో ప్రజలెన్నుకున్న చట్టసభలున్నాయి. వాటి ద్వారా ఏర్పడిన ప్రభుత్వాలున్నాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వాల ఉనికి పోలీసుల అత్యుత్సాహం వల్లా, పన్నుల విధింపు ద్వారా తప్ప ప్రజలకు ఇతరత్రా తెలియడం లేదు. అధికార పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలే అధికారులపైనా, సామాన్యులపైనా దాడులకు దిగడం పెరిగింది. ఇక ఖాప్ పంచాయతీలనూ, గోరక్షక బృందాలనూ, మతోన్మాదంతో రెచ్చిపోయే మూకలనూ అదుపు చేయడం గురించి అడిగేదెవరుంటారు? అందువల్లే 'శక్తివాహిని' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. ఈ వ్యాజ్యం దాఖలై కూడా అయిదేళ్లవుతోంది. ఎప్పుడో ఒకప్పుడు న్యాయస్థానానికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సివస్తుందని, కనుక ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని ఇన్నేళ్లలో ఏ ఒక్క ప్రభుత్వానికీ అనిపించలేదు. ఈ అయిదేళ్లలో పలు రాష్ట్రాల్లో వేరే పార్టీల ప్రభుత్వాలు వచ్చాయి. కేంద్రంలో యూపీఏ నిష్క్రమించి, ఎన్డీఏ ఏలుబడి ప్రారంభమైంది. అయినా ఈ బృందాల ఆగడాలు మాత్రం యథాప్రకారం సాగుతున్నాయి. పైగా ఈ మాదిరి బృందాలు, వాటి ఆగడాలు మరింతగా పెరిగాయి. సారాంశంలో రాజకీయ పక్షాలన్నీ ఈ బృందాల ముందు మోకరిల్లుతున్నాయి. వాటి చేతుల్లో ఓటు బ్యాంకులున్నాయన్న ఏకైక కారణంతోనే ఇలా వ్యవహరిస్తున్నాయి. బహుశా సుప్రీంకోర్టు కూడా ఈ సంగతిని గ్రహించి ఉండొచ్చు. అందువల్లే సమాజంపై స్వారీ చేస్తున్న ఈ నానా రకాల బృందాల విషయంలో ఏం చేయాలన్న సూచనలిచ్చేందుకు సీనియర్ పోలీస్ అధికారులతో కమిటీని నియమించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై రెండు వారాల్లో మార్గదర్శకాలను తయారు చేస్తుందని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు తాజాగా చెబుతున్నారు.

విచారణ సందర్భంగా ఖాప్ పంచాయతీల తరఫు న్యాయవాది వినిపించిన వాదనలు గమనించదగ్గవి. 1955నాటి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 5 సగోత్రీకుల మధ్య వివాహబంధాన్ని నిషేధిస్తున్నదని ఆ న్యాయవాది వివరించారు. ఖాప్ పంచాయతీలు అలాంటి వివాహాలను మాత్రమే వ్యతిరేకిస్తున్నాయని సంజాయిషీ ఇచ్చారు. అయితే పెళ్లీడు వచ్చిన ఇద్దరు వ్యక్తుల మధ్య వివాహం జరిగినప్పుడు ఏ ఒక్క వ్యక్తి లేదా బృందం, సమాజం జోక్యం చేసుకోవడానికి, ఆ దంపతులను వేధించడానికి వీల్లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎవరితో సహజీవనం చేయాలో, జీవితాంతం కలిసి ఉండాలో ఎంపిక చేసుకునే హక్కు యుక్త వయస్కులందరికీ ఉంటుందని చెప్పింది. ఆ వివాహం చెల్లుతుందో, లేదో...అది సక్రమమో కాదో చెప్పేందుకు న్యాయస్థానాలకు తప్ప మరెవరికీ అధికారం లేదన్నది. ఇది సామాజికాంశం తప్ప, చట్టబద్ధమైనది కాదని ఖాప్ న్యాయవాది చేసిన వాదనను అంగీకరించలేదు.

ఖాప్ పంచాయతీలు, ఇతర ప్రైవేటు బృందాలు నిర్వహిస్తున్నవారికి చదువు సంధ్యలు సక్రమంగా లేని కారణం వల్లనే ఇలా అనాగరికంగా వ్యవహరిస్తారని చాలామందిలో అపోహలుంటాయి. తోటి మనుషులతో మర్యాదగా మెలగాలని, వారిని అగౌరవపరచడం, వారిపై పెత్తనం చలాయించడం, దౌర్జన్యం చేయడం నాగరిక లక్షణం కాదని తెలియడానికి చదువు అవసరం లేదు. ఇంగితజ్ఞానం ఉంటే చాలు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పరిశీలించడం ద్వారా వచ్చే అతి సాధారణ జ్ఞానాన్నే ఇంగితజ్ఞానం అంటారు. ఈ బాపతు బృందాలను వెంటేసుకు తిరిగే వారికి ఆ జ్ఞానం కూడా లోపిస్తోంది. ఇలాంటివారు సమాజాన్ని బాగు చేస్తామని బయల్దేరితే ఆ సమాజం ఎంతటి దురవస్థలో పడుతుందో చెప్పనవసరం లేదు. విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు ఎటూ మూర్ఖత్వంలో కూరుకుపోయినవారిలో మార్పు తీసుకురాలేవు. కఠిన శిక్షలే వారికి మందు. కనీసం ప్రభుత్వాలైనా కళ్లు తెరవాలి. ఈ బృందాల కారణంగా రాజ్యాంగ విలువలు, పౌరులకు అది ప్రసాదించిన హక్కులు ధ్వంసమవుతున్నాయని గుర్తించాలి. కనీసం ఓటేసి గద్దెనెక్కించిన పౌరుల మాన ప్రాణాలు కాపాడటం తమ ప్రాథమిక కర్తవ్యమని తెలుసుకోవాలి. ప్రైవేటు బృందాల ఆగడాలను అరికట్టేందుకు సమగ్రమైన, కఠినమైన చట్టం తీసుకురావాలి.




సంస్కృతి పేరుతో కొంతమంది వ్యక్తులు లేక బృందాలు చేసే అతి చర్యలు అదుపు తప్పిన సైనికుడి చేతిలోని తుపాకి కంటే ప్రమాదకరమైనవి.

– అలాన్ నయిర్న్
అమెరికన్ పాత్రికేయుడు

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, తిథి బ.సప్తమి ప.12.30 వరకు, తదుపరి అష్టమి నక్షత్రం స్వాతి ప.3.57 వరకు, తదుపరి విశాఖ, వర్జ్యం రా.9.52 నుంచి 11.34 వరకు, దుర్ముహూర్తం ప.11.50 నుంచి 12.35 వరకు అమృతఘడియలు ఉ.6.48 నుంచి 8.30 వరకు.

సూర్యోదయం : 6.35
సూర్యాస్తమయం : 5.53
రాహుకాలం : ప 12.00 నుంచి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుంచి 9.00 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	5.32	మగ్రీబ్	6.14
జొహర్	12.30	ఇషా	7.28
అసర్	4.38		

కర్ణాటకలోనూ కేరళ రాగమేనా?



టీఎస్ సుధీర్

బీజేపీ చేస్తున్న ఆరోపణ–రాజకీయ ప్రత్యర్థులను కాంగ్రెస్ తుదముట్టించాలని చూస్తోందనే. ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే–బాధితులంతా హిందువులేనని చెప్పడం. అలాంటి ఆరోపణతో కాంగ్రెస్ పరివారాన్ని ముస్లిం శిబిరం వైపు నెట్టివేయడం కూడా. ఇక్కడ కూడా మరుగున పడిన విషయం ఒకటి ఉంది. కర్ణాటక తీర ప్రాంతం వరకు చూసుకున్నా నైతిక పోలీసు బాధ్యతను నిర్వర్తిస్తున్న ఘనత పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ), బజ్రంగ్‌దళ్, శ్రీరామసేన రెండింటికీ సమంగానే దక్కుతుంది.

కేరళను కమలం పరిధిలోకి తీసుకోవాలని గడచిన సంవత్సరమే బీజేపీ నిర్ణయించుకుంది. అందుకు నాందిగా అక్కడ అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాజకీయ హింసను అరికట్టడం లేదంటూ తన దాడికి లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ సొంత జిల్లా కన్నూర్‌లో అలాంటి హంసను నివారించడానికి ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని బీజేపీ ఆరోపిస్తున్నది. ఒక పద్ధతి ప్రకారం సీపీఎం కార్యకర్తలు బీజేపీ–ఆరెస్సెస్ కార్యకర్తలను లక్ష్యం చేసుకుంటున్నందుకే బీజేపీ ఇంత ఆగ్రహం ప్రకటిస్తున్నది. కానీ ఈ క్రమంలో బీజేపీ చాలా సౌకర్యంగా మరచిపోతున్న ఒక వాస్తవం మాత్రం ఉంది. స్కోర్ బోర్డు తరహాలో ఒక హత్య తరువాత మరొక హత్య జరుగుతున్న తీరులో గడచిన ఐదు దశాబ్దాల మరణాలు కనిపిస్తున్నాయి. సీపీఎం కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడంలో ఆరెస్సెస్ కూడా, వామపక్షంతో సమానమైన దోషిగానే ఉంది.

దీనితో ఏమైనా సాధించారా? అలాంటిదేమీ లేదు. 'కేరళ మరుభూములు' చూపించడానికి ఎంతో ఔదార్యంతో ఢిల్లీ నుంచి కన్నూర్, అక్కడ నుంచి తిరువనంతపురం వరకు వెళ్లిన పత్రికా రచయితల వల్ల కూడా ఏమీ కాలేదు. కానీ ఇందుకు విరుద్ధంగా యోగి ఆదిత్యనాథ్ వంటి 'బయటి వ్యక్తులు' మాత్రం కేరళ శాంతిభద్రతల గురించి, ఆరోగ్య రక్షణలో ఆ రాష్ట్ర స్థానం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఈ ధోరణి మలయాళీలను, నిజానికి వారు సీపీఎం కార్యకర్తలు కాకపోయినప్పటికీ కూడా– చిరాకు పరుస్తున్నది.

కన్నడ నేలమీద కేరళ ప్రయోగం

జిహాద్–ఎరుపు (వామపక్ష) భీతావహం గురించి ప్రచారం చేయడానికి ఉద్దేశించిన 'జన రక్షాయాత్ర' కేరళలో ఎలాంటి విజయం సాధించలేదు. అయినప్పటికీ ఆ కేరళ మూసనే తీసుకువెళ్లి కర్ణాటకలో ప్రయోగించాలని అనుకోవడం విచిత్రం. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థుల హత్యల సూచీలో ఉన్నత స్థానం సాధించిందని గడచిన ఆదివారం బెంగళూరులో ఒక సభలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. 2013లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జరిగిన 23 హత్యల గురించి గట్టిగా చెప్పడమే మోదీ ఉద్దేశం. వారంతా సంఘ్ పరివార్, అనుబంధ సంస్థల సభ్యులేననీ, అధికారంలో ఉన్నవారి కనుసన్నలలోనే ఆ హత్యలు జరిగాయనీ బీజేపీ ఆరోపణ. 'ఇది కేవలం రాజకీయ హింస కాదు. రాజకీయ ఉగ్రవాదం. ఇలాంటి ఉగ్రవాదాన్ని మనం పాకిస్తాన్‌లో చూస్తున్నాం' అంటూ బీజేపీ కర్ణాటక రాష్ట్ర శాఖ ట్వీట్ చేసింది.

కేవలం గొంతు నిండా ఉద్వేగాన్ని నింపుకోవడం ద్వారా, నిందారోపణ తీరును ధ్వనింప చేస్తూ గణాంకాలను ఏకరువు పెడుతూ ఒక అంశాన్ని ఖండించాలని అనుకుంటే అది పెద్దగా ప్రభావం చూపదు. బీజేపీ చెబుతున్న 23 మరణాలలో తొమ్మిది మాత్రమే మత ఘర్షణలకు సంబంధించినవని కాంగ్రెస్ చెబుతోంది. ఈ హత్యలతో సంబంధం ఉన్నవారిని ఇప్పటికే అరెస్టు చేయడం కూడా జరిగిందని వెల్లడించింది. మిగిలిన మృతులంతా ఆత్మహత్యలు చేసుకున్నవారు, వ్యక్తిగత కక్షలకు బలైనవారు, రోడ్డు ప్రమాదాలలో మరణించినవారేనని కూడా కాంగ్రెస్ వివరిస్తున్నది. కర్ణాటక కాంగ్రెస్ చేతికి నెత్తురు ఉందంటూ మోదీ గుప్పిస్తున్న ఆరోపణలను ఇలాంటి వివరణ మాత్రమే నివారించడం సాధ్యం కాదు.

అసలు కర్ణాటకలో బీజేపీ వ్యూహం ఏమిటి? కేరళలో మాదిరిగానే తమను బాధిత వర్గంగా చూపడమే. బీజేపీ చేస్తున్న ఆరోపణ– రాజకీయ



ప్రత్యర్థులను కాంగ్రెస్ తుదముట్టించాలని చూస్తోందనే. ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే– బాధితులంతా హిందువులేనని చెప్పడం. అలాంటి ఆరోపణతో కాంగ్రెస్ పరివారాన్ని ముస్లిం శిబిరం వైపు నెట్టివేయడం కూడా. ఇక్కడ కూడా మరుగున పడిన విషయం ఒకటి ఉంది. కర్ణాటక తీర ప్రాంతం వరకు చూసుకున్నా నైతిక పోలీసు బాధ్యతను నిర్వర్తిస్తున్న ఘనత పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ), మితవాద వర్గ సంస్థలు బజ్రంగ్‌దళ్, శ్రీరామసేన రెండింటికీ సమంగానే దక్కుతుంది. మత విద్వేషాల ద్వారా దూరాన్ని పెంచడంలో ఇద్దరి పాత్ర సమానమే. నిజం చెప్పాలంటే శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని అణచివేయడం కూడా. కానీ ముల్లుకు ముల్లు అన్న తీరులో కర్ణాటక తీర ప్రాంతం కన్నూరు బాటనే అనుసరిస్తున్నది.

ప్రధాని మౌనం గురించి ప్రశ్న తప్పదు!

ఉగ్రవాద సంస్థలతో చెట్టపట్టాలేసుకు తిరిగే పీఎఫ్‌ఐని నిషేధించాలని కేరళలో మాదిరిగానే కర్ణాటకలో కూడా బీజేపీ కోరుతున్నది. పీఎఫ్‌ఐ రాజకీయ విభాగం సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ)తో కలసి ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ ఒప్పందం కూడా కుదుర్చుకున్నదని బీజేపీ ఆరోపిస్తున్నది. కీలక నియోజకవర్గాలలో ముస్లిం ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు ఎస్‌డీపీఐతో ఒప్పందం కుదుర్చుకోవాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు కూడా చెబుతున్నారు. దీని ఫలితం ఏమిటంటే, అసలే మత ఉద్రిక్తతలతో ఉండే కర్ణాటక తీర ప్రాంతం మందుపాతరలా తయారయింది. ఎన్నికలు సమీపించే కొద్దీ ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది.

మోదీ వ్యవహార సరళికి రెండువైపులా పదును ఉంటుంది. ఒకటి బెంగళూరు వాణిజ్యవేత్తలను దిగ్భ్రమకు గురి చేయడం, నగరంలోని మేధావులకు సందేశం పంపడం. రెండు– కాంగ్రెస్ శిబిరంలోని వారు నేరగాళ్లని ముందుగానే ముద్ర వేయడం. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ పాలన హత్యా రాజకీయాల సూచీలో ఎంతో సాధించిందని చెప్పడం గుజరాత్ ఎన్నికల ప్రచారంలో గబ్బర్‌సింగ్ ట్యాక్స్ అంటూ జీఎస్‌టీపై రాహుల్ గాంధీ చేసిన విమర్శకు ప్రతి విమర్శలాంటిదే.

మోదీ తన ఎన్నికల ప్రచార శైలిలో రాజకీయ హత్యల గురించి చెప్పే హక్కును వినియోగించుకుంటే, గడచిన సెప్టెంబర్‌లో జరిగిన గౌరీ లంకేశ్ హత్యపై ఎందుకు మౌనం వహిస్తున్నారని మాత్రం ఆయనను ప్రజలు ప్రశ్నిస్తారు. ప్రధాని ట్విటర్‌ను అనుసరించే మితవాద వర్గీయులు జర్నలిస్ట్ గౌరి హత్యకు హర్షామోదాలు వ్యక్తం చేస్తుంటే, ఒక రాజకీయ అభిప్రాయం కలిగిన వారే హంతకులన్న అనుమానం కలగక మానదు. 2015లో జరిగిన హేతువాద ఉద్యమకారుడు ఎం ఎం కలుబుర్గి హత్య ఉదంతంలో, గౌరీ లంకేశ్ హత్య కేసులోను ఇంతవరకు ఎలాంటి పురోగతి సాధించకుండా రాష్ట్ర పోలీసులు తమ ఘనతను చాటుకున్నారు. కానీ ప్రతి నేరపూరిత చర్యకు తాను బాధపడుతున్నానని చెప్పడానికి మోదీ ప్రతి సందర్భాన్ని ఉపయోగించుకోవలసి ఉంటుంది.

సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సరిగ్గా ఈ విషయం గురించే ప్రశ్నలు సంధిస్తున్నారు. 'గౌరీ లంకేశ్ హత్య మీద నా ప్రధానమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారు?' అనే ఆయన అడుగుతున్నారు. గౌరీ లంకేశ్ హత్య జరిగి ఐదు మాసాలు గడిచినప్పటికీ కర్ణాటక పోలీసు యంత్రాంగం ఒక ఆధారం కూడా ఎందుకు సంపాదించలేకపోయిందని సిద్ధరామయ్యను ప్రశ్నించే అవకాశం బెంగళూరు మోదీకి అవకాశం ఇచ్చింది. కానీ ఆయన మాత్రం మితవాద వర్గ శిబిరంలోని కార్యకర్తల హత్యల గురించి మాట్లాడడానికి పరిమితమయ్యారు.

ఆదివారం జరిగిన సభలోనే మోదీ సిద్ధరామయ్య ప్రభుత్వం అవినీతి గురించి చెప్పారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి బీఎస్ యడ్యూరప్ప ఇంకో అడుగు ముందుకు వేసి, కర్ణాటక దేశంలోనే 'అవినీతిలో తొలిస్థానం సాధించిన రాష్ట్రం' అన్నారు. యడ్యూరప్ప అవినీతి ఆరోపణలతో జైలుకు వెళ్లడమే కాదు, ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. యడ్యూరప్పది కేవలం కస్టడీ అని, శిక్ష ఖరారు కాలేదని బీజేపీ వాదిస్తున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టగల సామర్థ్యం ఉన్నప్పటికీ బీజేపీ అవినీతి అంశం మీద, మత వైషమ్యాల మీద ఎందుకు దృష్టి కేంద్రీకరించింది? రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం ఉంది. అలాగే పట్టణ ప్రాంత సమస్యలు అనేకం ఉన్నాయి. నిజానికి అవినీతి వ్యవహారాలకు సంబంధించి బీజేపీ చరిత్ర కూడా రాష్ట్రంలో అంత గొప్పగా ఏమీ లేదు.

కేంద్రం రైతు పక్షమేనా?

కర్ణాటక వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలో గోమాంసం, గో రక్షణలను కౌబెల్ట్ (హరియాణా, యూపీ, ఎంపీ, బిహార్) పట్టకం నుంచి చూడడం సాధ్యం కాదు. అవే హిందువును నిర్వచించడానికి కొలబద్దలంటే సాధ్యం కాదు. ఎందుకంటే రాష్ట్రంలో సామాన్యుడు మరింత నాణ్యమైన జీవితం కోసం చూస్తున్నాడు. గోతులతో నిండిన రోడ్లు లేని, రసాయనాలతో మండే జలాశయాలు లేని, రాకపోకలకు ప్రతికూల పరిస్థితులు లేని బెంగళూరును ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

కర్ణాటక, గోవాల మధ్య ఉన్న మహాదాయి నదీజలాల వివాదం గురించి ప్రస్తావించరాదన్న మోదీ నిర్ణయం రాష్ట్ర ప్రజలను నిరాశకు గురి చేసినప్పటికీ, రాష్ట్ర రైతాంగం దుస్థితి పట్ల తన స్పందనను వెల్లడించాలని మాత్రం ఆయన నిశ్చయించారు. రైతుల ఆత్మహత్యల విషయంలో చెబుతున్న లెక్కలు నమ్మదగినవిగా లేవు. ఎందుకంటే 2015 సంవత్సరంలో మొత్తం 1569 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2014లో 768 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది కర్ణాటక రైతాంగంలో ఉన్న తీవ్ర అసంతృప్తికి ప్రబల నిదర్శనం. వరస కరువు కాటకాలు, కావేరిలో తగినంత నీరు లేకపోవడం వల్ల ఈ పరిస్థితులు సంభవించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి చేసిన దాని వల్ల గ్రామీణ ప్రాంతంలో కొంత మేలు జరగవచ్చు. అలాగే సేద్యపు ఖర్చులకు 1,5 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామంటూ ఇచ్చిన హామీ క్షేత్రస్థాయిలో అమలు కాదన్న సంగతి మోదీకి కూడా తెలుసు. ఇంకొక విషయం ఏమిటంటే రైతుల బలవన్మరణాలలో బీజేపీ పాలిత మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. అందుకే తమది కర్షక పక్షపాత ప్రభుత్వమన్న మోదీ మాట మీద అనుమానం కలుగుతుంది. ఒక కర్షకుడు అర్థంతరంగా తనువు చాలించుకోవాలన్న తీవ్ర నిర్ణయానికి వచ్చాడంటే అర్థం ఏమిటి? జీవితం పట్ల ఏర్పడిన దారుణమైన నిరాశకు నిదర్శనం. తన చుట్టూ ఉన్న సమాజం పట్ల అతడికి కలిగిన నిరాశ కూడా. కష్టకాలంలో నేను మీ వెంట ఉంటాను అంటూ మోదీ ఇచ్చే మాట కోసం కర్ణాటక రైతాంగం ఎదురుచూస్తోంది. మొత్తంగా చూస్తే కర్ణాటకలో బీజేపీ అనుసరిస్తున్న వ్యూహంలో కొన్ని సర్దుబాట్లు తప్పదని అనిపిస్తుంది.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్టు

సమాజమా.. ఐ డోంట్ కేర్!

కొమ్మినేని శ్రీనివాసరావుతో సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ

సమాజం గురించి తానెప్పుడూ ఆలోచించనని, తనగురించి ఆలోచించడానికే సమయం ఉండడం లేదని సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మ స్పష్టం చేశారు. అందుకే తన సినిమాలన్నీ సందేశాలకు దూరంగా ఉంటాయన్నారు. ఫ్యామిలీ అంటేనే తనకు పడదని, ఒంటరితనాన్ని బాగా ఇష్టపడతానని, పెళ్లి చేసుకున్న తర్వాతే ఈ విషయం తనకు బాగా బోధపడిందని వర్మ చెప్పారు. వయసులో నీకన్నా పెద్ద అయినంతమాత్రాన వారికి నీకన్నా ఎక్కువ తెలుస్తుందని ఎప్పుడూ అనుకోవద్దు అంటూ తండ్రి చేసిన ఉపదేశం తనను బాగా ప్రభావితం చేసిందంటున్న వర్మ అభిప్రాయాలు ఆయన మాటల్లోనే...

మా 'మనసులో మాట'కు విచ్చేసినందుకు నమస్కారాలు

మీ కార్యక్రమం పేరు మనసులో మాట. కానీ నాకు మనసనేదే లేదు. మనసు అంటూ సాధారణంగా అందరూ దేనిగురించి అనుకుంటారో అది నాకు లేదేమో అని చిన్న అనుమానం.

మనిషన్న తర్వాత మనసు లేకుండా ఉండదు కదా?

మనిషికి మనసు ఉంటుందని అంటారు. అందుకే నేను మనిషిని కానేమో.. నా కూతురు నన్ను జంతువు లాగా చూస్తుంది. నువ్వు జూలో చిన్న జీవి లాంటోడివి అంటుంది తను.

ఆమె మాటలకు బాధపడ్డారంటే మీకూ మనసు ఉన్నట్లేగా!

బాధ కాదండి. జంతువులంటే నాకు ఎంతో ఇష్టం. ఆమె వ్యాఖ్యను నేను అభినందనగానే తీసుకుంటాను.

మీ వ్యక్తిగత జీవితంలో ఇలాంటి ఘట్టం ఒకటుందని మొదటిసారి వింటున్నాను!

అలాంటి పరిస్థితి అంటూ ఏమీ లేదు. మీరు ఊహించుకుంటున్నారంతే. నాకు ఫ్యామిలీ అంటూ లేదు. ఫ్యామిలీస్ అంటే నాకు పడదు. అది నా ఇష్టం. అలాగని నాలో తేడా ఏమీ లేదు. ఒంటరితనాన్ని ఇష్టపడతాను.

మరి ఎందుకు పెళ్లి చేసుకున్నట్లు?

బుద్ధి లేక. పెళ్లి చేసుకున్నాకే బుద్ధొచ్చింది. అన్నిసార్లూ మనం కరెక్టే చేస్తామా. ఎన్నోసార్లు తప్పులు చేస్తాం.

మీరెలా పెరిగారు? మీ చుట్టూ వాతావరణం ఎలాంటిది?

మా నాన్న నాకు చాలా ఫ్రీడం ఇచ్చారు. నీ మనసుకు నచ్చినట్లు వెళ్లు. వేరొకరి అభిప్రాయాలకు విలువ ఇవ్వొద్దు. వయసులో నీకన్నా పెద్ద అయినంతమాత్రాన వారికి నీకన్నా ఎక్కువ తెలుస్తుందని ఎప్పుడూ అనుకోవద్దు అంటూ ఇలా కొన్ని ప్రత్యేక అంశాలను నాన్న చెప్పారు. ఆయన మాటలు నన్ను ప్రభావితం చేశాయి. ఎలాంటి ప్రభావం అంటే స్కూలు కెళ్లడం మానేయడం, సినిమాలు చూడటం, దెబ్బలాటలకు దిగటం, చిన్నప్పుడు ఏమేం చేయకూడదో అవన్నీ చేశాను నేను.

గొడవల్లోకి వెళ్లాలనే ఆలోచన ఎలా వచ్చింది?

టీనేజ్ మొత్తంగా విజయవాడలో పెరిగాను. అక్కడి గొడవల్లో పాల్గొనేవాడిని. వర్గం అని ఏమీ లేదు. కాలేజీలో గొడవలు. అంతే. ఏదైనా గొడవ జరుగుతుంటే వెంటనే రంగంలోకి వెళ్లిపోవడమే. అలా గొడవలకు దిగడం ద్వారా మంచిపని చేశాను అనిపిస్తుంది. లేకుంటే శివ లాంటి సినిమా తీసేవాడిని కాదు. గ్యాంగ్‌స్టర్స్ సినిమాలు తీసేవాడిని కాదు. నాకున్న ఎడ్యుకేషన్ అంతా రౌడీలు, క్రైమ్‌లతోనే నడిచింది. అంటే సినిమాలు తీసే ఎడ్యుకేషన్. నేను చదివింది సివిల్ ఇంజనీరింగ్. అయితే సివిల్ ఇంజినీరింగ్ పూర్తయ్యాక సిమెంట్ కాంక్రీట్ మిక్సింగ్ చేయడం కూడా నాకు తెలీదు. అంతగా సినిమాలపైకి ఆకర్షితుడినయ్యాను.



మీ సినిమాల ద్వారా ఏ సందేశం ఇవ్వాలనుకుంటారు?

సందేశాలు ఇవ్వకూడదు అనే సందేశం ఇవ్వాలన్నదే నా సినిమాల ప్రధాన ఉద్దేశం. నేను సమాజం గురించి ఎప్పుడూ ఆలోచించను. నాగురించి నేను ఆలోచించుకోవడానికే నాకు సమయం ఉండదు. ఇక సందేశాలా?

జీఎస్టీ లాంటి సినిమాలతో ఏం చేయాలని మీ ఉద్దేశం?

ఆ సినిమా తీయడం ఏ ఉద్దేశంతో అనుకుంటున్నారు? కొన్ని లక్షల పోర్న్ వీడియోలు ఉన్నాయి నెట్‌లో. జీఎస్టీ కూడా ఫారిన్ నటితో తీశాను. పైగా అది పోర్న్ సినిమా కాదు. పోర్న్‌కు నిర్వచనం లైంగిక చర్యలు చూపించడం. కానీ నేను తీసిం దాంట్లో అది లేదు. కానీ, ఎవరికి వాళ్లు వాళ్లుగా ఊహించుకుని రకరకాలుగా వాదాలు చేస్తున్నారు.

ఇలాంటి కారణాలతోనే మీ కుటుంబం మిమ్మల్ని వెలివేసిందట కదా?

కుటుంబం వెలివేయడం కాదు. నేను పోర్న్ సినిమాలు తీయలేదు. ఎవరి ఊహలు, అంచనాలు వాళ్లవి. పోర్న్ అనే మాట మీరు వాడినప్పుడు దాని అర్థం మీకు తెలిసి ఉండాలి. కాని దానర్థం మీకూ తెలీదు. బీజేపీ వాళ్లకూ తెలీదు.

నగ్నంగా చూపించి సమాజాన్ని ఏం చేయదలిచారు?

లక్షలాది పోర్న్ వీడియోలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. పోర్న్ వీడియోలు చూస్తున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది. ఇది అంతర్జాతీయ సర్వే గణాంకాల ముచ్చట. నేను చెప్పింది కాదు. నేను తీయకుంటే పోర్న్ అనే విషయం తెలీదా వాళ్లకు.

మీవంటి వారు కూడా అలాంటివి తీయడం సబబా?

నేను పర్వర్ట్‌ని అని 20 ఏళ్లుగా వాళ్లే చెబుతున్నారు. ఇక ప్రముఖుడిని ఎక్కడ? పైగా నేను రిలీజ్ చేసిన జీఎస్టీ ట్రైలర్‌కి 40, 50 లక్షల వ్యూస్ వచ్చాయి. వెబ్ సైట్ ఓపెన్ చేసిన 15 నిమిషాల్లో 30 వేల హిట్లు వచ్చాయి. జనం చూడడానికి ఇష్టపడ్డారు. మీరు చెప్పే ఆ నిరసన కారులు మొత్తంగా 30 మంది కూడా ఉండరు.

మీ సినిమాకు వచ్చిన హిట్ల కంటే సమాజం పెద్దది కదా?


సమాజంలో చాలామంది ఇదే చూడడానికి ఇష్టపడుతున్నారని నేను చెబుతున్నాను. కాదని మీరంటున్నారు. ఎవరిష్టం వారిది. తంటా ఏమిటి దీంట్లో?

(వర్మతో ఇంటర్వ్యూ పూర్తి పాఠం కింది లింకుల్లో..)
https://goo.gl/Q893Wz
https://goo.gl/ydmPFp

వర్గీకరణలో మార్పులు అవశ్యం

స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల వర్గీకరణపై అవకతవకలను సరిదిద్ది, అన్ని వెనుకబడిన వర్గాలకు సరైన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం కోసం దామాషా ప్రకారం ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేయాలి.

సందర్భం



దుగ్యాల అశోక్

స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు నిర్మాణాత్మక హోదాను కల్పించి ఎస్సీ, ఎస్టీల తోపాటు వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ ముఖ్యమైన, క్లిష్టమైన వెనుకబడిన తరగతుల వర్గీకరణను సిఫారసు చేసిన అనంతరామన్ కమిషన్‌ను అప్పటి ప్రభుత్వాలు విస్మరించాయి. పైగా అనేక హైకోర్టులు, సుప్రీంకోర్టు సైతం సమర్థించిన శాస్త్రీయ వర్గీకరణ ప్రతిపాదనలను అవహేళన చేయడమే కాకుండా అందరు వెనుకబడిన తరగతుల వారిని ఒకే గాటన కట్టి, స్థానిక సంస్థలలో 1/3 వంతు రిజర్వేషన్లను కేటాయి స్తూ జీవో విడుదల చేశాయి.

దీని ఫలితంగా తెలంగాణలో గత 30 ఏళ్లలో స్థానిక సంస్థల్లో మున్నూరు కాపు, యాదవ, గౌడ, ముదిరాజ్, పెరిక, పద్మశాలి వంటి కొన్ని కులాల వారు మాత్రమే ఈ 1/3వ వంతు సీట్లలో 86 శాతాన్ని రాబట్టుకున్నారు. ఏపీలో కూడా కొన్ని కులాలవారికి మాత్రమే ఇలా లబ్ధి చేకూరింది. దీంతో ఇది స్థానిక సంస్థల్లో అంటే గ్రామాలు, మండల పరిషత్తు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వెనుకబడిన తరగతులలో సాంఘిక, ఆర్థిక అసమానతలను పెంచి స్థానిక సంస్థల పరిపాలనలో అసమతుల్యతను ఏర్పరిచింది.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పర్చిన సమగ్ర సర్వే ప్రకారం తెలంగాణలో వెనుకబడిన తరగతుల జనాభాను 52%గా అంచనా వేశారు. అందులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లలో సింహభాగాన్ని రాబట్టుకొన్న పైన పేర్కొన్న 6–8 కులాల జనాభా 18–20%గా అంచనా వేయడమైంది. పైన పేర్కొన్న వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చూస్తే, 32%లో ఉన్న మిగిలిన 90+ వెనుకబడిన కులాల జనాభా ప్రాతినిధ్యం స్థానిక సంస్థల పదవులలో చాలా తక్కువగా ఉందని గమనించవచ్చు.

ఈ మధ్యకాలంలో బలహీనవర్గాల సాధికారతను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం మార్కెట్‌యార్డ్ కమిటీలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను అమలుపరిచింది. కానీ, ఈ పథకంలో కూడా అనంతరామన్ కమిషన్ వెనుకబడిన తరగతులపై చేసిన సిఫారసులపై అవగాహనా రాహిత్యం వల్ల, వెనుకబడిన తరగతుల వర్గీకరణ విస్మరణకు గురైంది. స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లలో వర్గీకరణ పాటించక పోవటం వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా వెనుకబడిన కులాల వారు కొందరు ఈ విషయాన్ని w.p. పిల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. పై



రెండు సందర్భాలలో కూడా హైకోర్టు స్థానిక సంస్థల రిజర్వేషన్లలో వెనుకబడిన తరగతుల వర్గీకరణ విధానాన్ని అమలుపరచమని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

కాబట్టి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2013 సంవత్సరం ఇచ్చిన తీర్పును అమలుపరుస్తూ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణను అమలుపరచాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతులు ఎ గ్రూప్ పరిరక్షణ సమితి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని అభ్యర్థిస్తోంది. వెనుకబడిన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రభుత్వం కల్పించే వివిధ అవకాశాలలో వెనుకబడిన తరగతుల సమాన ప్రాతినిధ్యం కోసం వారిని వర్గీకరించే అంశాన్ని సుప్రీంకోర్టు కూడా యూఎస్‌వీ బలరాం, ఎం.ఎస్. ఇంద్ర సాహ్నీ కేసులో సమర్థించింది. వెనుకబడిన తరగతి ఏ–గ్రూపు వారు సంచార జాతులు, మిగిలిన కులాలు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నారు. కాబట్టి బీ, సీ, ఏ గ్రూపులో ఇతర కులాల వారిని ఎవ్వరినీ కూడా కలుపకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.

వెనుకబడిన తరగతులలో అన్ని వర్గాలకు నిమ్న వర్గాలకు నిమ్న వర్గాల అభివృద్ధి ఫలాలను సమానంగా పంచేందుకు ఏబీసీడీ వర్గీకరణను చేశారు. దానికి అనుగుణంగా కమిషన్ వారి వారి జనాభా నిష్పత్తిని అనుసరించి మొత్తం వెనుకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్లను ఆ నాలుగు వర్గాలకు సమానంగా పంచాలని సూచన చేసింది. కానీ, ఆ సూచనను అర్థం చేసుకోవటంలో అవగాహనా రాహిత్యంవల్ల వర్గీకరణ అమలు అత్యంత లోపభూయిష్టంగా తయారైంది.

గత 30 ఏళ్లుగా స్థానిక సంస్థల రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, వెనుకబడిన వర్గాల అసలు జాబితాలోని అన్ని కులాలకు సమానమైన అవకాశాలను కల్పిస్తూ ఇచ్చిన 33.33 శాతంలో అన్ని వర్గాలకు సరైన నిష్పత్తి ప్రకారం రాష్ట్ర రిజర్వేషన్లను కల్పించాలి. రాబోయే 2018 స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలో వెనుకబడిన తరగతుల ఏబీసీడీ వర్గీకరణను ఖచ్చితంగా అమలుపర్చేందుకు సరైన అధ్యయనం జరిపి జీవోను విడుదల చేయాలి. ఆవిధంగా ప్రస్తుతమున్న స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ విధానంలో నిర్లక్ష్యానికి గురైన, అణగారిన, వెనుకబడిన తరగతుల ప్రజలకు –బి.సి.ఎ–ప్రభుత్వం తగు న్యాయం చేకూర్చాలి.

వ్యాసకర్త రిటైర్డ్ ఎస్పీ । 99665 18033

■ గజస్నానం



ఏనుగు ఏం చేస్తోందబ్బా అని అనుకుంటున్నారా? జలకాలాటలో బిజీగా ఉంది. మంగళవారం ఢిల్లీలోని యమునా నదీతీరంలో ఒకవైపుకు పడుకున్న గజరాజుకు మావటి స్నానం చేయిస్తున్న దృశ్యమిది

■ నిరసన నామం



' జెరూసలేం ఇజ్రాయెల్ రాజధాని' అనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాలస్తీనాలోని ఈ కవలలకు ' జెరూసలేం', 'పాలస్తీనా', 'క్యాపిటల్(రాజధాని)' అని పేర్లు పెట్టారు. ఖాన్ యూనిస్ సిటీలో తీసిందీ ఫొటో.

■ హిమపాతం



ఫ్రాన్స్‌లోని పారిస్ సమీపంలోని వర్సైల్స్ రాజభవన ప్రాంతాన్నంతా భారీ స్థాయిలో మంచు కప్పేసిన దృశ్యం. మంచు దెబ్బకు ఫ్రాన్స్‌లో చాలాచోట్ల రవాణావ్యవస్థ స్తంభించింది

ఆధార్‌ను స్మార్ట్ కార్డుగా మార్చొద్దు

న్యూఢిల్లీ: ప్లాస్టిక్ ఆధార్, స్మార్ట్ ఆధార్ కార్డుల జోలికి పోవొద్దని ఆధార్ ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) ప్రజలకు సూచించింది. ఆధార్ కార్డుల అనధికార ముద్రణతో క్యూఆర్(క్విక్ రెస్పాన్స్) కోడ్ దెబ్బతింటుందని, మనకు తెలియకుండానే వ్యక్తిగత సమాచారం ఇతరుల చేతిలో పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు యూఐడీఏఐ మంగళవారం ప్రకటన జారీచేసింది. ప్రభుత్వం జారీచేసే ఆధార్, సాధారణ కాగితంపై డౌన్‌లోడ్ చేసుకునే ఆధార్, ఎం–ఆధార్‌లు అన్ని అవసరాలకు చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది. ఇతర కార్డుల మాదిరిగా ఆధార్‌కు స్మార్ట్, ప్లాస్టిక్ కార్డులు వంటివి లేవని సంస్థ సీఈఓ అజయ్ భూషణ్ పాండే వెల్లడించారు. ఆధార్ కార్డును అనధికారికంగా ప్లాస్టిక్ లేదా స్మార్ట్ కార్డుగా ముద్రించడం వల్ల రూ.300 వరకు అనవరసర ఖర్చే తప్ప మరే ప్రయోజనం ఉండదన్నారు. అనధికారికంగా ఆధార్ వివరాలు సేకరిస్తే జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.

సుప్రీంకోర్టును చెత్తతో నింపొద్దు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 845 పేజీల అఫిడవిట్‌ను సమర్పించడం, అది అసంపూర్తిగా ఉండటంపై తీవ్రంగా మండిపడింది. 'మీరు ఏం చేయాలనుకుంటున్నారు? మమ్మల్ని మెప్పించాలని అనుకుంటున్నారా? మీ దగ్గర ఉన్న చెత్త అంతా మా మీద పడేయాలని చూస్తున్నారు. మేమేం చెత్త సేకరించే వాళ్లం కాదు. ఈ విషయాన్ని గుర్తుంచుకోండి' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు–2016 అమలుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ దీపక్ గుప్తాల ధర్మాసనం.. కేంద్రం అఫిడవిట్‌ను తిరస్కరించింది. అఫిడవిట్‌లో ఏమీ లేనప్పుడు దాఖలు చేసి ప్రయోజనం ఏంటని ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. రాష్ట్ర స్థాయి సలహా బోర్డులు ఏర్పాటు చేసిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వివరాలను తెలియజేస్తూ మూడు వారాల్లోగా నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది.

నకిలీ వైద్యుడి నిర్వాకం.. 46 మందికి హెచ్‌ఐవీ

ఉన్నావో (యూపీ): ఓ నకిలీ వైద్యుడి చేసిన పనికి 10 నెలల్లో దాదాపు 46 మంది హెచ్‌ఐవీ బాధితులుగా మారారు. కలుషిత సిరంజీతో రోగులకు ఇంజెక్షన్ చేయడంతో ఈ దారుణం జరిగింది. యూపీలోని ఉన్నావో జిల్లా బంగర్మౌలో గతేడాది ఏప్రిల్–జూలైలో అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 12 మందికి హెచ్‌ఐవీ ఉన్నట్లుగా తేలింది. అలాగే గత నవంబర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించగా మరో 13 హెచ్‌ఐవీ కేసులు నమోదయ్యాయి. ఇంతకింతకు పెరుగుతున్న హెచ్‌ఐవీ కేసులను సీరియస్‌గా పరిగణించిన వైద్యాధికారులు ఇద్దరు సభ్యులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించారు. కమిటీ సభ్యులు ప్రేమ్‌గంజ్, చక్మీర్ పూర్ ప్రాంతాల్లో ఈ ఏడాది జనవరి 24, 25, 27 తేదీల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 566 మందిని పరీక్షించారు. ఇందులో మరో 21 మందికి హెచ్‌ఐవీ సోకినట్లు తేలింది. మొత్తం 46 మంది హెచ్‌ఐవీ బారిన పడినట్లు వెల్లడైంది. రాజేంద్ర కుమార్ అనే నకిలీ వైద్యుడు దీనికి కారణమని అధికారులు గుర్తించారు. చౌకవైద్యం పేరుతో తన దగ్గరకు వచ్చిన రోగులకు ఒకే కలుషిత సిరంజీతో ఇంజక్షన్ చేయడం ద్వారానే హెచ్‌ఐవీ సోకిందని వెల్లడించారు.

మా వాడిని సీఎం చేస్తే.. విలీనానికి ఓకే



తంజావూరు: రెండు షరతులకు అంగీకరిస్తే సీఎం పళనిస్వామి వర్గంతో విలీనానికి అభ్యంతరం లేదని ఆర్కే నగర్ ఎమ్మెల్యే దినకరన్ అన్నారు. ఆయన మంగళవారం తంజావూరులో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. 'రెండు షరతుల్లో ఒకటి..మంత్రి మండలి నుంచి ఆరుగురు మంత్రులను తొలగించాలి. రెండోది..అనర్హత వేటుపడిన మా వర్గంలోని 18 మంది ఎమ్మెల్యేల్లో ఒకరిని తమిళనాడుకు ముఖ్యమంత్రిని చేయాలి' అని ఆయన అన్నారు. మంత్రి మండలి నుంచి తొలగించాల్సిన ఆరుగురు ఎవరన్నది దినకరన్ స్పష్టం చేయలేదు. తనకు ముఖ్యమంత్రి కావాలన్న కోరిక లేదని కూడా చెప్పారు. జయలలిత మరణం తరువాత అధికార పార్టీ..శశికళ వర్గం, సీఎం పళనిస్వామి వర్గంగా రెండుగా విడిపోయిన సంగతి తెలిసిందే.

బేడి, ఖేర్‌ల ట్వీటర్ ఖాతాలు హ్యాకింగ్

న్యూఢిల్లీ: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి, ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్, బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్, రాజ్యసభ సభ్యుడు స్వపన్ దాస్‌గుప్తాల ట్వీటర్ అకౌంట్లు హ్యాకింగ్‌కు గురయ్యాయి. ఈ పని వెనక టర్కీ కేంద్రంగా పనిచేస్తున్న, పాక్ అనుకూల అయిల్‌దిజ్ టిమ్ బృందం ఉన్నట్లు తెలిసింది. బేడి ఖాతాలో టర్కిష్, ఆంగ్ల భాషల్లో ట్వీట్లతో పాటు టర్కీ జెండా ఎమోజి కనిపించింది. 'మా సోషల్ మీడియా అకౌంట్లను మూసివేస్తున్నందుకు నిరసన తెలుపుతున్నాం. మాపై నిషేధాన్ని తొలగించే వరకూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఖాతాలకు ముప్పు తప్పదు' అని టర్కిష్ భాషలో ట్వీట్ వచ్చింది. సమస్యను పరిష్కరించడానికి తమ బృందాలు కృషి చేస్తున్నాయని ట్వీటర్ వెల్లడించింది.

మా గొంతు నొక్కేస్తున్నారు..!

సభలో మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు

- రాజ్యసభను బహిష్కరించిన విపక్షాలు
- జీరో అవర్, క్వశ్చన్ అవర్ జరగకపోవడంపై నిరసన
- 'మోదీ కేర్' ఎన్నికల జిమ్మిక్కు: ఖర్గే



మంగళవారం విపక్షాల వాకౌట్‌తో బోసిపోయిన రాజ్యసభ

న్యూఢిల్లీ: ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వకుండా తమ గొంతు నొక్కేస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు మంగళవారం రాజ్యసభ కార్యకలాపాల్ని బహిష్కరించాయి. రెండు సార్లు వాయిదా అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ సమావేశం కావాల్సి ఉండగా.. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎన్సీపీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయం జరగకుండానే సభ ప్రారంభం కాగానే వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నారని, ఇది సభా నియమావళికి విరుద్ధమని ఆ పార్టీలు ఆరోపించాయి. అయితే సభలో అంతరాయాల్ని తగ్గించే ఉద్దేశంతోనే ఎక్కువ సమయం వాయిదా వేశానని చైర్మన్ వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశమైన రాజ్యసభ.. ప్రతిపక్షాలు లేకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను కొనసాగించింది. 'సభలో మాట్లాడేందుకు, ప్రశ్నలు లేవనెత్తేందుకు చైర్మన్ అనుమతించనందుకు నిరసనగా ప్రతిపక్ష పార్టీలు రాజ్యసభను బహిష్కరించాయి' అని ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్ విలేకరులకు తెలిపారు. గత రెండు రోజులుగా జీరో అవర్లో ప్రశ్నల్ని లేవనెత్తాలని ఎంపీలు లేచినప్పుడల్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నారని, గడచిన వారం నుంచి ప్రతిపక్ష సభ్యుల విషయంలో చైర్మన్ అలాగే వ్యవహరిస్తున్నారన్నారు.

ఈ విషయంపై చైర్మన్‌ను కలిసి మాట్లాడాలని డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ విజ్ఞప్తి చేయగా.. ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, టీఎంసీ సభ్యుడు డెరెక్ ఒబ్రియాన్‌లు నిరాకరించారు. చైర్మన్ చర్యలు సభా నియమాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఏకపక్షంగా ఎవరూ సభను నడపకూడదని ఆజాద్ పేర్కొన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించడంతో సభను మధ్యాహ్నం 3 గంటలకు డిప్యూటీ చైర్మన్ వాయిదా వేశారు.

ప్రతిపక్షాలు లేకుండానే కొనసాగిన చర్చ

అనంతరం సమావేశమైన రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా చైర్మన్ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ 'సభలో అంతరాయాల్ని తగ్గించేలా సభ్యుల మధ్య ఉమ్మడి బాధ్యతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఎక్కువ సమయం వాయిదా వేశాను' అని చెప్పారు. తరచూ అంతరాయాలతో సభ ప్రతిష్ట, విశ్వసనీయతపై ప్రభావం పడుతోందన్నారు.

నేడు ప్రసంగించనున్న మోదీ

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభలో సమాధానమివ్వనున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. చర్చ సందర్భంగా ప్రతిపక్షాలు.. ఉద్యోగకల్పన, ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయం, విదేశీ వ్యవహారాల్లో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాయి. వీటిపై ప్రధాని సమాధానమిచ్చిన అనంతరం ఓటింగ్ జరగనుంది. దీంతోపాటు గురువారం ప్రభుత్వం ముఖ్య బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నందున బుధ, గురువారాల్లో సభ్యులంతా హాజరుకావాలని బీజేపీ పార్లమెంటరీ పార్టీ విప్ జారీ చేసింది.

ప్రజలకు మరిన్ని ఇక్కట్లు: కాంగ్రెస్

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలతో ప్రజల కష్టాలు మరింత పెరిగాయని ఆరోపించారు. మోదీ కేర్ పథకం కేవలం ఎన్నికల జిమ్మిక్కని, రూ. 2 వేల కోట్ల పథకం అమలు సాధ్యం కాదని అన్నారు.

కశ్మీర్‌లో ఆసుపత్రిపై మెరుపుదాడి


- సహచరుడిని తప్పించడమే లక్ష్యం
- ఇద్దరు పోలీసులను కాల్చి పరారైన పాక్ ఉగ్రవాది

శ్రీనగర్: కస్టడీలో ఉన్న పాకిస్తాన్ ఉగ్రవాది ఒకరు సినీ ఫక్కీలో తప్పించుకున్నాడు. అతని వెంట ఉన్న పోలీసు బృందంపై తన సహచరులు మెరుపుదాడి చేసి తుపాకీ అందించగా, అతను ఇద్దరు పోలీసులను కాల్చి చంపి పరారయ్యాడు. శ్రీనగర్‌లో కట్టుదిట్టమైన భద్రత ఉండే ఎస్ఎంహెచ్ఎస్ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. మృతిచెందిన పోలీస్ కానిస్టేబుళ్లను ముస్తాక్ అహ్మద్, బాబర్ అహ్మద్ ఖాన్‌లుగా గుర్తించారు. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాది మహ్మద్ నవీద్ జూత్ అలియాస్ అబు హంజాలా(22) 2014లో దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలకు చిక్కాడు. చికిత్స నిమిత్తం నవీద్‌తో పాటు మరో ఆరుగురిని పోలీసులు ఆసుపత్రికి తీసుకొచ్చారు. నవీద్‌ను తప్పించడమే లక్ష్యంగా పార్కింగ్ స్థలంలో మాటు వేసిన ఉగ్రవాదులు ఒక్కసారిగా పోలీసుల బృందంపై దాడికి పాల్పడ్డారు. సహచరుల నుంచి ఆయుధం అందుకున్న నవీద్ ఇద్దరు పోలీసులకు కాల్చివేసి మిగిలిన ఉగ్రవాదులతో కలసి పారిపోయాడు. ఇది దురదృష్టకర ఘటన అని, ఓ కరడుగట్టిన ఉగ్రవాదిని తప్పించారని, ఉగ్రవాదులను పట్టుకునేందుకు రెడ్ అలర్ట్ ప్రకటించామని డీజీపీ ఎస్‌పీ వైద్ పేర్కొన్నారు. అయితే సెంట్రల్ కశ్మీర్ రేంజ్ డీఐజీ జీహెచ్ భట్ ఇచ్చిన వివరణ వేరుగా ఉంది. కానిస్టేబుళ్లను కాల్చింది నవీద్ కాదని, అతన్ని విడిపించడానికి వచ్చిన ఉగ్రవాదులని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు అధికారులు మాత్రం నవీదే వారిని అత్యంత సమీపం నుంచి షూట్ చేసి పారిపోయాడని వెల్లడించారు.



పారిపోయిన ఉగ్రవాది నవీద్ (ఫైల్)

వయసు ఏడేళ్లు.. సంపాదన లక్షల్లో!



బీజింగ్: అనారోగ్యం నుంచి బయట పడేందుకు యోగాను ఆశ్రయించాడు. కఠోర సాధనతో ఆరోగ్యవంతుడయ్యాడు. అదే యోగాపై పట్టు సాధించి, ఇప్పుడు టీచర్‌గా మారాడు. ఇంతా చేసి ఇతని వయసు కేవలం ఏడేళ్లు! చైనాకు చెందిన ఈ బాలుడు అతిపిన్న వయస్కు డైన యోగా మాస్టర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఝెజియాంగ్ ప్రావిన్స్‌లోని తైఝౌకు చెందిన సున్ చుయాంగ్‌కు రెండేళ్లప్పుడే ఆటిజం ఉన్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు. దాన్నుంచి బయట పడేసేందుకు వైద్యుల సూచన మేరకు యోగా క్లాసులకు పంపడం ప్రారంభించారు. ఏడాది యోగా సాధన తర్వాత సున్‌కు ఆటిజం దూరమైంది. యోగాపై మక్కువ పెంచుకున్న సున్ సాధన ఆపకుండా యోగా టీచర్‌గా మారాడు. సున్ ప్రస్తుతం టీవీ షోల్లో పాల్గొంటున్నాడు. మూడు సినిమాల్లోనూ నటించాడు. ఇప్పటి వరకు అతడు రూ.10 లక్షలు సంపాదించాడని తల్లిదండ్రులు తెలిపారు.

భారతీయుడికి 87 లక్షల జరిమానా

దుబాయ్: యూఏఈ ప్రభుత్వ విభాగంపై ఆరోపణలు చేసిన ఓ భారతీయుడికి ఏకంగా రూ.87 లక్షల జరిమానా పడిందని అక్కడి మీడియా మంగళవారం వెల్లడించింది. సదరు వ్యక్తి యూఏఈలో డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుని, డ్రైవింగ్ టెస్ట్‌లో ఫెయిల్ అయ్యాడు. దీంతో విసుగు చెందిన ఆయన వెంటనే రహదారులు, రవాణా విభాగానికి ఈ–మెయిల్ పంపిస్తూ 'మీరు ప్రజలను ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేసి, వారు మళ్లీ డ్రైవింగ్ టెస్ట్‌కు డబ్బులు కట్టేలా చేయడం ద్వారా పేద కార్మికుల సొమ్మును దోచుకుంటున్నారు' అని పేర్కొన్నారు. దీంతో అధికారులు పోలీసులకు తెలపడంతో వారు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ–మెయిల్‌ను దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ విభాగాన్ని అవమానించడంలాంటి ఆరోపణలపై కోర్టు విచారణ జరిపి జరిమానాతో పాటు మూణ్నెల్ల జైలు శిక్ష విధించింది.

'రాఫెల్' ఒప్పందంలో భారీ స్కాం

మోదీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకున్నారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందంలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మోదీ సర్కారుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం కుదిరేలా మోదీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకున్నారని, ఇప్పుడు ఆ వివరాల్ని బహిర్గతం చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ.. 'మొట్టమొదటిసారి రాఫెల్ యుద్ధ విమానాలపై పెట్టిన ఖర్చుల వివరాల్ని బహిర్గతం చేయనని రక్షణ మంత్రి చెబుతున్నారు. ఈ ఒప్పందంలో కుంభకోణం జరిగిందని గుజరాత్ ఎన్నికల సమయంలోనే నేను చెప్పాను. ఒప్పందం కుదిరేలా ప్రధాని మోదీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకున్నారు' అని రాహుల్ పేర్కొన్నారు. మోదీ వ్యక్తిగతంగా పారిస్‌కు వెళ్లారని, ఆ సమయంలో ఒప్పందంలో మార్పులు జరిగాయని ఆయన ఆరోపించారు. 'దేశం మొత్తానికి ఈ విషయం తెలుసు. అయితే రక్షణ మంత్రి మాత్రం విమానాల కొనుగోలుకు చేసిన ఖర్చును దేశానికి చెప్పనంటున్నారు. అంటే ఇందులో ఏదో కుంభకోణం ఉందనే అర్థం' అని సందేహం వ్యక్తం చేశారు. ట్వీటర్‌లోను రాహుల్ స్పందిస్తూ.. నమ్మకస్తుడైన వ్యక్తి ద్వారా ప్రధాని మోదీయే ఈ ఒప్పందం కుదిర్చారని, ఇది 'ది గ్రేట్ రాఫెల్ డీల్' అని పేర్కొన్నారు. అయితే ఆ వ్యక్తి పేరును మాత్రం ఆయన వెల్లడించలేదు. రాఫెల్ ఒప్పందం కోసం దేశ ప్రయోజనాలు, భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం రాజీ పడిందని, ఒప్పంద సమయంలో సంప్రదింపుల్లో పారదర్శకత లేదని కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ ఆరోపించారు. యుద్ధ విమానాల కొనుగోలులో భారీ కుంభకోణం నడుస్తోందని ఆయన అన్నారు. భారత్, ఫ్రాన్స్‌ల మధ్య కుదిరిన అవగాహన మేరకు ఒప్పందం వివరాల్ని పార్లమెంటుకు తెలిపేందుకు రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ నిరాకరించారు.

బెంగళూరు వాసికి జాక్‌పాట్

దుబాయ్ లాటరీలో రూ.6.42 కోట్లు

దుబాయ్: లాటరీ ద్వారా దుబాయ్‌లో మరో భారతీయుడు కోటీశ్వరుడయ్యారు. తాజాగా బెంగళూరుకు చెందిన టామ్స్ అరాకల్ మణి దుబాయ్ డ్యూటీ ఫ్రీ మిలినియం డ్రాలో భారత కరెన్సీలో సుమారు రూ.6.42 కోట్లు గెలుచుకున్నారు. 1999లో ఈ డ్రా ప్రారంభమైనప్పటి నుంచి మణితో సహా ఇప్పటి వరకు 124 మంది భారతీయులు రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా మారారు. 38 ఏళ్ల మణి దుబాయ్‌లో ఓ అంతర్జాతీయ కంపెనీలో పని చేస్తున్నారు. గత డిసెంబర్‌లో ఆయన కొన్న టికెట్ ఈ డ్రాలో గెలుపొందిందని ఖలీజ్ టైమ్స్ పేర్కొంది. తన జీవితంలో ఇదే అత్యంత మధుర క్షణమని, ఏం మాట్లాడాలో అర్థం కావడంలేదని మణి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

సైన్యాన్ని పంపండి

సంక్షోభాన్ని తెరదించేందుకు భారత్‌ను సాయం కోరిన మాల్దీవుల మాజీ అధ్యక్షుడు



మాలేలో మోహరించిన భద్రతా బలగాలు

కొలంబో/మాలే: తమ దేశంలో రాజకీయ సంక్షోభానికి తెరదించేందుకు భారత్ తన సైన్యాన్ని పంపించి సాయం చేయాలని మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ కోరారు. మాల్దీవుల ప్రస్తుత అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశ సుప్రీంకోర్టు గత గురువారం తీర్పునివ్వడం.. దాన్ని పాటించేందుకు యమీన్ విముఖత చూపుతుండటం తెలిసిందే. సోమవారం యమీన్ మాల్దీవుల్లో అత్యవసర స్థితిని కూడా విధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నషీద్ స్పందిస్తూ.. 'భారత్ తన రాయబారిని, సైన్యాన్ని మా దేశానికి పంపించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నాను. మాల్దీవుల్లో అత్యవసర స్థితిని ప్రకటించడం సైనిక పాలనను ప్రవేశపెట్టడం వంటిదే. ఇది రాజ్యాంగవిరుద్ధం, అక్రమం. సంక్షోభానికి తెరదించాల్సిందిగా ప్రజలు ప్రపంచ దేశాలను.. ప్రత్యేకించి భారత్, అమెరికాలను కోరుతున్నారు' అని ట్వీటర్‌లో పేర్కొన్నారు.

ఇద్దరు జడ్జీల అరెస్టు: మాల్దీవుల్లో అత్యవసర స్థితిని విధించిన కొన్ని గంటలకే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్, మరో జడ్జి అలీ హమీద్‌లను యమీన్ అరెస్ట్ చేయించారు. వారిపై ఏ అభియోగాలు మోపారు?, ఎలా విచారిస్తున్నారన్న విషయాలను బయటపెట్టలేదు. మరో మాజీ అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్‌ను కూడా గృహనిర్బంధంలో ఉంచారు. న్యాయమూర్తులు తనను పదవి నుంచి దించేయడానికి కుట్ర పన్నారని యమీన్ ఆరోపించారు.

కలత చెందాం: మాల్దీవుల్లో అత్యవసర పరిస్థితి విధించడంతో తాము కలత చెందామని భారత్ పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తిని అరెస్టు చేయించడం ఆందోళనకరమంది. మాల్దీవులకు సాయం చేసే విషయంలో భారత్ నిర్దిష్ట కార్యాచరణ విధానాన్ని అనుసరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ భారతంలోని ఓ కీలక వైమానిక స్థావరం వద్ద భారీ సంఖ్యలో సైనికులున్నట్లు సమాచారం.

అటు చైనా.. ఇటు ఇండియా

మాల్దీవుల్లో సంక్షోభంతో ఇరు దేశాలపై ప్రభావం!



మాలే: హిందూ మహా సముద్ర ద్వీప దేశం మాల్దీవుల్లో ప్రస్తుతం నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇండియాను కలవరపెడుతోంది. ఇటీవలే మాల్దీవులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్న మరో ఆసియా దిగ్గజం చైనా కూడా తన వ్యూహాత్మక ప్రయోజనాల దృష్ట్యా తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. భారత నౌకా రవాణాకు అత్యంత కీలకమైన హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మాల్దీవులతో 2011 వరకు భారత్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. అయితే 2012లో నాటి అధ్యక్షుడు నషీద్ ప్రభుత్వాన్ని పోలీసు, సైనిక తిరుగుబాటులో కూల్చివేసి అబ్దుల్లా యమీన్ అధ్యక్షుడయ్యాక మాల్దీవుల్లో చైనా పలుకుబడి, వ్యాపారం విపరీతంగా పెరిగాయి. రాజధాని మాలేలోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆధునీకరించడానికి భారత కంపెనీ జీఎంఆర్‌కు ఇచ్చిన కాంట్రాక్టును కూడా యమీన్ సర్కారు రద్దు చేసింది.

22 వేల మంది భారతీయులు

లక్ష దీవులకు 700 కి.మీ. దూరంలోని ఈ చిన్న దేశం జనాభా నాలుగున్నర లక్షలు. ప్రస్తుతం 22 వేల మంది భారతీయులు ఇక్కడ పనిచేస్తున్నారు. దేశంలోని మొత్తం 400 మంది వైద్యుల్లో 125 మందికి పైగా భారతీయులే. ఉపాధ్యాయుల్లో నాలుగో వంతు మంది కూడా ఇండియా నుంచి వెళ్లినవారే. దాదాపు అందరూ ముస్లింలే ఉన్న మాల్దీవుల్లో సంక్షోభం ముదిరితే అక్కడ మత ఛాందసవాదం, వాణిజ్య నౌకల దోపిడీ, స్మగ్లింగ్, మాదకద్రవ్యాల రవాణా పెరిగి తన భద్రతకు ముప్పువాటిల్లుతుందని భారత్ ఆందోళన చెందుతోంది. భారత సరుకు రవాణా 97 శాతం ఈ ప్రాంతం మీదుగానే జరుగుతోంది. 1988లో మాల్దీవులను తమ అధీనంలోకి తెచ్చుకోవడానికి శ్రీలంక తీవ్రవాదుల ముఠా యత్నించినా భారత సైన్యం అండతో నాటి అధ్యక్షుడు గయూమ్ ఆ చర్యను తిప్పికొట్టారు.

2011లో చైనా పాదం!

మాల్దీవుల్లో చైనా రాయబార కార్యాలయాన్ని 2011లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ ద్వీపదేశంతో చైనా వాణిజ్య సంబంధాలు వేగంగా వృద్ధి చెందాయి. సార్క్ దేశాల్లో పాకిస్తాన్ తర్వాత చైనాతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం చేసుకున్న రెండో దేశం మాల్దీవులు. పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండానే ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. చైనా చేపడుతున్న ఓబీఓఆర్ ప్రాజెక్టులో మాల్దీవులు కూడా భాగస్వామి. మాలే–హుల్‌హూల్ ద్వీపాల మధ్య వంతెన సహా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చైనా సహాయంతో ఇక్కడ నిర్మిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో సముద్ర సిల్క్ రూట్ ప్రాజెక్టు నిర్మాణంలో మాల్దీవులది కీలకపాత్రగా చైనా భావిస్తోంది. శ్రీలంకలో హంబన్‌టోటా రేవు ప్రాజెక్టుతోపాటు జిబూటీలోనూ సైనిక స్థావరం నిర్మాణానికి స్థలం సంపాదించిన చైనా చెప్పుచేతల్లో నడిచే రాజ్యంగా మాల్దీవులు మారడం భారత్‌కు ఆందోళన కలిగించే అంశమే.

టీఆర్‌ఎస్ వ్యతిరేక శక్తులు ఏకతాటిపైకి

రాష్ట్రంలో కాంగ్రెస్సే ప్రత్యామ్నాయం: కుంతియా

- ఉద్యమనేతగా కోదండరాంపై గౌరవం ఉంది
- పొత్తులు, కూటమి.. అన్నీ ఎన్నికల సమయంలోనే..

సాక్షి, హైదరాబాద్: టీఆర్‌ఎస్ వ్యతిరేక శక్తులను ఏకం చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యామ్నాయమని ఏఐసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ఆర్.సి.కుంతియా వ్యాఖ్యానించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గుజరాత్‌లో అన్ని సామాజిక వర్గాలను ఏకం చేసినట్టుగానే రాష్ట్రంలోనూ ఆర్.కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ వంటి వారందరినీ ఏకం చేస్తామని ప్రకటించారు. దీనికోసం పీసీసీ స్థాయిలో సంప్రదింపులు, చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక శక్తులన్నీ కాంగ్రెస్‌లో చేరడమో, కాంగ్రెస్‌తో కలిసి పని చేయడమో తప్పదని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి టీఆర్‌ఎస్‌తో సహా మిగిలిన పార్టీల నేతల చేరికలు నిరంతరంగా ఉంటాయన్నారు. ఇక పొత్తులు, కూటమి, సర్దుబాట్లు వంటివన్నీ ఎన్నికల సమయంలో తేలుతాయని, వీటిపై టీపీసీసీ ప్రకటన చేస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సారథిగా ప్రొఫెసర్ కోదండరాంపై గౌరవముందని, ఆయన రాజకీయ పార్టీపై ఇప్పుడేమీ చెప్పలేమని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల ప్రతిరూపంగా నిలిచిన కోదండరాంను కాంగ్రెస్ ఏజెంటు అంటూ మాట్లాడటం సరికాదన్నారు. కోదండరాంతో వైరం అవసరం లేదని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చని, అయితే రాష్ట్రంలో టీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం పాత్ర ఎంతో కీలకమనేది అందరూ అంగీకరించాల్సిన వాస్తవమని వ్యాఖ్యానించారు.

జూన్ 2న హైదరాబాద్‌లో సభ

టీఆర్‌ఎస్ ఓడిపోతుందని స్వయంగా మంత్రి కేటీఆరే వ్యాఖ్యానించారన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పాదయాత్రలు ఉంటాయని తెలిపారు. మూడు లేదా నాలుగు బృందాలు పాదయాత్రలుగా జూన్ 2న హైదరాబాద్‌కు చేరాలనే ప్రతిపాదన ఉందని, దీనిపై త్వరలోనే స్పష్టమైన ప్రకటన వస్తుందని వెల్లడించారు. జూన్ 2న హైదరాబాద్‌లో 10 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ హాజరవుతారని వెల్లడించారు. అంతకుముందు వరంగల్, మహబూబ్‌నగర్ లేదా మెదక్‌లోనూ రాహుల్ గాంధీ పాల్గొంటారని చెప్పారు. స్థానిక నేతలతో మాట్లాడిన తర్వాతనే చేరికలపై నిర్ణయాలు ఉంటాయని, నాగం జనార్దన్‌రెడ్డిని చేర్చుకోవద్దంటూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలిపారు. ఎన్నికలకు చాలా ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు.

కువైట్‌కు కాంగ్రెస్ బృందం

గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న కాంగ్రెస్ బృందం కువైట్‌కు వెళ్తుందని కుంతియా వెల్లడించారు. గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందని తెలిపారు. గల్ఫ్‌లో క్షమాభిక్ష (ఆమ్నెస్టీ) ద్వారా 30 వేల మంది భారతీయ కార్మికులు దేశానికి రావడానికి ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ఆ కార్మికులకు ఉచితంగా టికెట్లను అందించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చి, సీఎం అయిన తర్వాత కేసీఆర్ మోసం చేస్తున్నారని విమర్శించారు.



మంగళవారం గాంధీభవన్‌లో నిరుద్యోగ చైతన్యయాత్ర ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్. చిత్రంలో కుంతియా, అనిల్‌కుమార్, భట్టి

ఉద్యోగాలు భర్తీ చేయలేని దద్దమ్మ కేసీఆర్

నాలుగేళ్లలో 7 వేలు కూడా ఖాళీలు భర్తీ కాలేదు: ఉత్తమ్

సాక్షి, హైదరాబాద్: ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్.. ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేని దద్దమ్మ అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. నాలుగేళ్లయినా ఏడు వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోయిందని దుయ్యబట్టారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చే నాటికే లక్షా 7 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని.. పదవీ విరమణ చేసిన, కొత్తగా ఏర్పడిన వాటితో కలిపి 2 లక్షల ఖాళీగా ఉన్నాయన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ నేతృత్వంలో నిరుద్యోగ చైతన్య యాత్రను మంగళవారం జెండా ఉత్తమ్ ప్రారంభించారు. అలంపూర్‌లో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర.. 119 నియోజకవర్గాల్లో 49రోజుల పాటు సాగుతుందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులను ఎలా మోసం చేస్తున్నదో, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఎలా న్యాయం చేయనుందో వివరించడమే యాత్ర లక్ష్యమని చెప్పారు.

అసెంబ్లీ ప్రొరోగ్

సాక్షి, హైదరాబాద్: శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రొరోగ్ అయ్యాయి. ఈ మేరకు గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ మొదటి శాసనసభ, శాసనమండలి ఎనిమిదో సమావేశాలు 2017 అక్టోబర్ 27 నుంచి నవంబర్ 17 వరకు జరిగాయి. ఆ తర్వాత రెండు సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అయితే సభలు వాయిదాపడిన 80 రోజుల తర్వాత వాటిని ప్రొరోగ్ చేస్తూ నోటిఫికేషన్ వెలువడింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు అసెంబ్లీని సమావేశపరచాలని ప్రభుత్వం ముందుగా భావించింది. కానీ బిల్లు ముసాయిదా ఇప్పటికీ సిద్ధం కాకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. త్వరలోనే బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు కానున్నాయి.

'సెస్' అధ్యయనం వాయిదా: తలసాని



సాక్షి, హైదరాబాద్: గొర్రెల పంపిణీ పథకంపై ఏర్పాటు చేసిన ఆర్థిక, సామాజిక అధ్యయనాల కేంద్రం (సెస్) అధ్యయనాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పశుసంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ పథకం ద్వారా గొల్ల కురుమలకు కలిగిన ఆర్థికలాభం, పెరిగిన మాంసం ఉత్పత్తిని అంచనా వేసేందుకు సెస్ ద్వారా అధ్యయనం చేయించాలని తొలుత భావించామని, అయితే అందుకు కనీసం ఏడాదైనా వేచి చూడాల్సి ఉన్నందున వాయిదా నిర్ణయం తీసుకున్నామన్నారు.

టీఆర్‌ఎస్, బీజేపీ మధ్య రహస్య అవగాహన



పొంగులేటి

సాక్షి, హైదరాబాద్: బీజేపీ, టీఆర్‌ఎస్ మధ్య రహస్య అవగాహన కుదిరిందని ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగినా, విభజన హామీలు అమలు చేయకపోయినా టీఆర్‌ఎస్ ఎంపీలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఏపీకి అన్యాయం జరిగితే వైసీపీ, టీడీపీ ఎమ్మెల్యేలు పార్లమెంటులో పోరాడుతున్నారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగితే వారెందుకు మౌనంగా ఉన్నారని, బీజేపీతో కుదిరిన అవగాహన ఏమిటని ప్రశ్నించారు.

పోలీసులను కించపరిస్తే సహించం: గోపిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: బొడ్డుపల్లి శ్రీనివాస్ సంతాప సభలో కొందరు నేతలు పోలీసు వ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై గోపిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల ఆత్మగౌరవం దెబ్బతినేలా పోలీసు వ్యవస్థ పనిచేస్తోందా, నిద్రపోతోందా అంటూ చేసిన వ్యాఖ్యలు బాధించాయన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేనంత సమర్థతతో పోలీసు వ్యవస్థ పని చేస్తోందని, కేసుల నమోదు, దర్యాప్తు విధానంలో ఎలాంటి అనుమానాలనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.


10 కోట్లతో ఆయిల్‌ఫాం విస్తరణ: పార్థసారథి



సాక్షి, హైదరాబాద్: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రూ.10 కోట్లతో ఆయిల్‌ఫాం తోటలను విస్తరించాలని నిర్ణయించినట్లు వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి తెలిపారు. మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ బోర్డు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతమున్న 42,500 ఎకరాలకుగాను మరో 10 వేల ఎకరాల విస్తీర్ణాన్ని ఆయిల్‌ఫాం సాగు కిందకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. ఈ తోటల పెంపకంలో అత్యాధునిక యంత్రాలతోపాటు, ఛాప్ కట్టర్, పంటకోత పరికరాలను సబ్సిడీపై అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అప్పారావుపేటలో పామాయిల్ కెర్నల్స్ నుంచి నూనె వేరు చేయడానికి రూ.9.8 కోట్లతో ప్రత్యేక మిషనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

81వ రోజు

06-02-2018, మంగళవారం
సంగం,
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



పేదవాడికి ఈ పరిస్థితి వస్తే.. ప్రాణాలు పోగొట్టుకోవాలా?

సిద్ధిపురం దగ్గర ఓ అమ్మ తన దయనీయ పరిస్థితిని నాకు చెప్పింది. రెక్కల కష్టంమీద బతికే ఆ తల్లికి పుట్టెడు కష్టమొచ్చింది. ఏడేళ్ల కూతురికి లివర్ జబ్బు వచ్చిందట. కాలేయ మార్పిడే పరిష్కారమని డాక్టర్లు చెప్పారంది. ఆ బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి.. తన శరీరంలో భాగమైన కాలేయాన్ని త్యాగం చేసేందుకు సిద్ధపడింది. అయినా, లక్షలు ఉంటే తప్ప కాలేయ మార్పిడి సాధ్యం కావడంలేదని బావురుమంది. ఆ తల్లి మనోవేదన మనసున్న ఎవరినైనా కదిలిస్తుంది. నిజంగా ఆరోగ్యశ్రీకే ఆంక్షలు లేకపోతే.. ఇలాంటి పేదరాలు ఈ రోజు ఇలా కన్నీళ్లు పెట్టాల్సిన అవసరమే ఉండేది కాదు. పేదవాడికి ఈ పరిస్థితే వస్తే ప్రాణాలు పోగొట్టుకోవాలా? పాలకులు ఆలోచించాల్సిన అంశమిది. మన ప్రభుత్వంలో ఇలాంటి వాళ్లకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేయాలన్న నా సంకల్పం మరింత బలపడింది.

పూర్తికాని సంగం బ్యారేజీ పక్క నుంచి ఈ రోజు మధ్యాహ్నం నడుస్తూ ఉంటే.. మనసెంతో బరువెక్కింది. ముందుకు అడుగులు భారంగా పడ్డాయి. నాన్నగారు ఉంటే.. ఎప్పుడో పూర్తయిపోయేది కదా అన్పించింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఎంతో దూరదృష్టితో ఈ ప్రాంత వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంత సౌభాగ్యం కోసం, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం.. దాదాపు ఒకటిన్నర శతాబ్దం కిందట ఈ బ్యారేజీని నిర్మించారు. ఎందరో పాలకులు మారినా.. ఈ ఆనకట్ట గురించి ఆలోచించిన దాఖలాల్లేవు. నాన్నగారు దీని విశిష్టతను గుర్తించి ఒకటిన్నర లక్షల ఎకరాలకు నీరిచ్చే మహదాశయంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన తదనంతరం నేటి పాలకుల ఉదాసీనతకు, నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా ఈ ప్రాజెక్టు నిలిచింది.

ఈ ఆలోచనల్లో ఉండగనే, బ్యారేజీ వద్ద గిరిజన కాలనీకి చెందిన మహిళలు.. ఏళ్ల నుంచి తమకు మరుగుదొడ్లు లేవని, ఎన్ని సార్లు విన్నవించుకున్నా మంజూరు చేయడం లేదని బాధపడ్డారు. బహిర్భూమికి పెన్నా గట్టుకు వెళ్లాలంటే చాలా సిగ్గుగా ఉందని వాపోయారు. వారి దయనీయ పరిస్థితి చూసి జాలేసింది. సిగ్గుపడాల్సింది వీరు కాదు, ఈ దుస్థితికి కారణమైన పాలకులు. ఏఎస్ పేట దళితవాడకు చెందిన అక్కచెల్లెమ్మలది మరో వ్యథ. మరుగుదొడ్లు కట్టుకుని ఎనిమిది నెలలైనా బిల్లులు రాని దుస్థితి. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే.. ఈ రోజు చంద్రబాబుగారు చేసిన ప్రకటన చూసి నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు. మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే, ప్రజల మీద, అధికారుల మీద ధర్నా చేస్తాడట. ఇంతకన్నా చోద్యం ఎక్కడైనా ఉంటుందా? ఈయనగారి పాలనలో.. మరుగుదొడ్ల నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అంతా ఇంత కాదు! పాత వాటికి, అసంపూర్తిగా ఉన్న వాటికి, అసలు కట్టనివాటికి కూడా బిల్లులు చేసుకుంటున్నారు పచ్చ చొక్కాల వారు. అర్హులైన ఎంతోమంది పేదలకు మరుగుదొడ్లు మంజూరు చేయడంలేదు.. మంజూరైన వాటికి బిల్లులు చెల్లించడం లేదు. మరుగుదొడ్ల లబ్ధిదారుల ఎంపికకూ జన్మభూమి కమిటీలే సిఫార్సులు చేయాలట. వాటిలోనూ పార్టీల పట్ల వివక్ష చూపుతున్నారట. ఇంతకన్నా సిగ్గుచేటైన విషయం ఉంటుందా? ఆవు చేలో మేస్తుంటే.. దూడ గట్టున మేస్తుందా.. అన్నచందంగా, పైస్థాయిలో మీరు వేల కోట్ల రూపాయల అవినీతి చేస్తుంటే, కింది స్థాయిలో మీ అనుయాయులు, మీ జన్మభూమి కమిటీలు.. మరుగు దొడ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు.. ఇలా వేటినీ వదలకుండా దోచేయడంలో ఆశ్చర్యమేముంది? ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే ప్రజల మీద ధర్నా చేస్తానన్నారు.. మీరు నిజంగా ధర్నా చేయాల్సి వస్తే, ప్రజల మీద కాదు.. మీ మీద, ప్రజలకు ఆ పరిస్థితి కల్పించిన మీ పరిపాలన మీద కాదా?

వైఎస్. జగన్.

నల్లగొండ నుంచి శ్రీనివాస్ సతీమణి?

- ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపేందుకు టీపీసీసీ యోచన
- లోక్‌సభ స్థానానికి కోమటిరెడ్డి



బొడ్డుపల్లి లక్ష్మి

సాక్షి, హైదరాబాద్: ఇటీవల హత్యకు గురైన కాంగ్రెస్ నేత బొడ్డుపల్లి శ్రీనివాస్ సతీమణి, నల్లగొండ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిని నల్లగొండ అసెంబ్లీ స్థానంలో పోటీకి దింపాలని టీపీసీసీ యోచిస్తోంది. దీనిపై ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతో ప్రకటన చేయించాలని భావిస్తోంది. ప్రస్తుతం ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి రంగంలోకి దింపాలని యోచిస్తోంది. కోమటిరెడ్డి కూడా ఈ ప్రతిపాదనకు సుముఖంగానే ఉన్నట్టు సమాచారం. శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించడానికి రాహుల్‌ను పిలవాలని.. అదే సందర్భంగా లక్ష్మిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన చేయించాలని టీపీసీసీ భావిస్తోంది. ఒకవేళ రాహుల్ పర్యటన సాధ్యం కాకుంటే.. ఏఐసీసీ ముఖ్యులతో ప్రకటన చేయించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

వారంలోగా జిల్లా సమితులు

ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి పోచారం విన్నపం

- మంత్రులకు ఫోన్లు
- సిరిసిల్ల జిల్లా సమితి ఏర్పాటు
- రెండ్రోజుల కిందట వ్యవసాయ శాఖకు జాబితా

సాక్షి, హైదరాబాద్: వారం రోజుల్లోగా జిల్లా సమన్వయ సమితులన్నింటినీ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వీటి ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ఆయన మంత్రులందరికీ ఫోన్ చేశారని వ్యవసాయశాఖ వర్గాలు మంగళవారం తెలిపాయి. గతేడాది చివరి నెలల్లో ప్రభుత్వం గ్రామ, మండల సమన్వయ సమితులను ఏర్పాటు చేసింది. వీటి ఏర్పాటు బాధ్యత ఆయా జిల్లాల మంత్రులకు అప్పగించిన సంగతి తెలిసిందే. జిల్లా సమన్వయ సమితుల నియామక బాధ్యత కూడా మంత్రులదే అయినా వాటిలో చోటు కోసం పెద్ద ఎత్తున పైరవీలు నెలకొనడంతో అప్పట్లో తాత్కాలికంగా వాయిదా వేశారు. మరోవైపు సిరిసిల్ల జిల్లా సమితిని ఏర్పాటు చేస్తూ అక్కడి కలెక్టర్ వ్యవసాయశాఖకు రెండ్రోజుల క్రితం జాబితా పంపించారు. ఇంకా 29 జిల్లాల సమితులను నియమించాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 8, గద్వాల జిల్లాలో 4 మండలాల సమన్వయ సమితుల ఏర్పాటు జరగలేదు. వాటిని కూడా వారంలోనే పూర్తిచేయాలని వ్యవసాయశాఖ సూచించింది.

'మద్దతులో' కీలక పాత్ర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెట్టుబడి పథకాన్ని రైతు సమన్వయ సమితుల పర్యవేక్షణలో చేపడతారని అంటున్నారు. గ్రామ సమితిలో 15 మంది, మండల, జిల్లా సమితుల్లో 24 మంది, రాష్ట్రస్థాయి సమితిలో 42 మంది సభ్యుల చొప్పున ఉంటారు. ఇప్పటికే గ్రామ, మండల రైతు సమన్వయ సమితుల ఏర్పాటు పూర్తయింది. 1.62 లక్షల మంది సభ్యులు నియమితులయ్యారు. గ్రామ సభ్యుల నుంచి మండల సభ్యులను, మండల సమితిలోంచి నుంచి జిల్లా సభ్యులను ఎంపిక చేస్తారు. జిల్లా సమితి నుంచి రాష్ట్ర సమితి సభ్యులను సీఎం ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయి సమితిని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేశాక దానికి చైర్మన్‌ను నియమిస్తారు. అలాగే ఓ ఐఏఎస్ స్థాయి అధికారిని ఎండీగా నియమిస్తారు. రాష్ట్రస్థాయి సమితికి మూలధనంగా రూ.500 కోట్లు సమకూరుస్తామని సీఎం గతంలో చెప్పిన నేపథ్యంలో కార్పొరేషన్‌కు విస్తృతమైన అధికారాలే ఉండనున్నాయి. విత్తనం మొదలు పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతులకు అండగా ఉండాలన్నదే కార్పొరేషన్ ముఖ్య ఉద్దేశం. అంతేకాదు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుంటే అవసరమైతే కార్పొరేషనే కొనుగోలు చేస్తుంది. కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రత్యేకంగా చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉత్తర్వు సరిపోతుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. చైర్మన్‌గా ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేరు గతం నుంచి ప్రచారంలో ఉంది. ఆయన్నే నియమిస్తారా? మరోపేరు తెరపైకి వస్తుందా చూడాలి.



సీబీఐ విచారణా..? రాజీనామా..?

- శ్రీనివాస్ హత్య కేసుపై మంత్రి జగదీశ్‌రెడ్డికి కోమటిరెడ్డి సవాల్



కోమటి రెడ్డి

సాక్షి, హైదరాబాద్: బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసు, ఎమ్మెల్యే వేముల వీరేశం సన్నిహితుల కాల్‌డేటాపై సీబీఐతో విచారణ జరిపించాలని, లేదంటే పదవికి రాజీనామా చేయాలని మంత్రి జగదీశ్‌రెడ్డికి సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్ విసిరారు. 'కాల్‌డేటా తప్పు, ఎవరైనా తయారుచేసుకోవచ్చు' అన్న జగదీశ్‌రెడ్డిని మంత్రి అనడానికి సిగ్గుపడుతున్నట్లు వ్యాఖ్యానించారు. కాల్‌డేటా తప్పయితే పోలీసులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ఆ డేటా ప్రకారం తిరిగి విచారిస్తామని పోలీసు ఉన్నతాధికారులు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మిర్చి బండి దగ్గర తగాదా అని పోలీసులు అంటుంటే, కాంగ్రెస్ అంతర్గత తగాదాలని మంత్రి అంటున్నారని.. ఏది నిజమో తెలుసుకోకుండా మాట్లాడే వ్యక్తి మంత్రిస్థాయికి అనర్హుడని దుయ్యబట్టారు.

పాత పాస్ పుస్తకాలేనా..?

హైసెక్యూరిటీ పాస్ పుస్తకాల ముద్రణపై సందిగ్ధం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రైతులకు హైసెక్యూరిటీ ఫీచర్లతో పాస్ పుస్తకాలు ఇవ్వాలన్న ప్రభుత్వ యోచన సందిగ్ధంలో పడింది. అధునాతన పాస్ పుస్తకాల ముద్రణపై ప్రైవేటు కంపెనీలు స్పందించకపోవడం, ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లు కూడా ముందుకురాకపోవడంతో.. పాతతరహా పుస్తకాలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో కొన్ని సెక్యూరిటీ ఫీచర్లను తగ్గించి పాస్ పుస్తకాలను ముద్రించే దిశగా ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ అధికారులతో రెవెన్యూ ఉన్నతాధికారులు మంతనాలు జరుపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో తుది నిర్ణయం వెలువడనుంది.

భూప్రక్షాళన నేపథ్యంలో..

భూరికార్డుల ప్రక్షాళన అనంతరం వచ్చిన వివరాల ఆధారంగా రాష్ట్రంలోని రైతులందరికీ కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యంత భద్రతా ప్రమాణాలతో కూడిన 75 లక్షలకుపైగా పుస్తకాల ముద్రణ కోసం గత నెలలో టెండర్లను ఆహ్వానించింది. గత నెల 22 వరకు గడువు ఇచ్చింది. కానీ బిడ్లు రాకపోవడంతో 29వ తేదీ వరకు ఒకసారి, ఫిబ్రవరి 1 వరకు మరోసారి పొడిగించింది. అయినా ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదు. అటు గతంలో పాస్ పుస్తకాలను ముద్రించిన మద్రాస్ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ కూడా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను చూసి వెనక్కు తగ్గింది. దాదాపు 20 సెక్యూరిటీ ఫీచర్లతో 20 పేజీలతో కూడిన 75 లక్షల పాస్ పుస్తకాలను 21 రోజుల్లో ముద్రించి ఇవ్వాలన్న నిబంధన కారణంగా ప్రైవేటు కంపెనీలన్నీ వెనుకడుగు వేసినట్లు చెబుతున్నారు.

రంగంలోకి రాజీవ్‌శర్మ..

పాస్ పుస్తకాల ముద్రణకు ఒక్కబిడ్ కూడా రాకపోవడంతో ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ రంగంలోకి దిగారు. రెవెన్యూ ఉన్నతాధికారులతో భేటీ అయి, ప్రత్యామ్నాయాలపై చర్చించి సీఎంకు సమాచారమిచ్చారు. దీంతో ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లోనే పాస్‌పుస్తకాలను ముద్రించాలని సీఎం సూచించారు. కానీ ప్రభుత్వం కోరుతున్న సెక్యూరిటీ ఫీచర్ల విషయంలో ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ అధికారులు కూడా చేతులెత్తేసినట్టు సమాచారం. పాస్‌పుస్తకం దిగువ భాగంలో వినియోగించాల్సిన పలుచని వస్త్రాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుందని, దీనితోపాటు మరికొన్ని సెక్యూరిటీ ఫీచర్ల విషయంలోనూ ఇబ్బంది వస్తుందని తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఆధ్వర్యంలోని మింట్ కాంపౌండ్ ముద్రణాలయంలో పాస్ పుస్తకాలను ముద్రించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందులో రోజుకు రెండున్నర లక్షల వరకు పాస్ పుస్తకాలను ముద్రించే సౌలభ్యం ఉండటంతో.. కొన్ని సెక్యూరిటీ ఫీచర్లను తగ్గించి ముద్రణ బాధ్యత అప్పగించనున్నట్లు సమాచారం. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే తుది నిర్ణయం తీసుకోనున్నారు. రైతులకు పాత తరహా పాస్ పుస్తకాలే కొత్తగా ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

పురుషోత్తమ్ రెడ్డిపై ఎల్‌ఓసీ

జారీ చేసిన ఏసీబీ

సాక్షి, హైదరాబాద్: ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ, పరారీలో ఉన్న హెచ్‌ఎండీఏ డైరెక్టర్ కె.పురుషోత్తమ్ రెడ్డిపై అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం లుక్ అవుట్ నోటీసులు(ఎల్‌ఓసీ) జారీ చేశారు. విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని అనుమానిస్తున్న నేపథ్యంలోనే పాస్‌పోర్ట్ నంబర్ ఆధారంగా ఢిల్లీలోని బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్‌కు ఎల్‌ఓసీని అందించింది.

సీపీఎస్ రద్దు చేయండి: ఎస్టీయూ

సాక్షి, హైదరాబాద్: సీపీఎస్‌ను రద్దు చేయాలని ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.భుజంగరావు, జి.సదానందంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 11న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాలకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎన్‌ఎంయూ డిమాండ్

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ కార్మికుల రూ.400 కోట్ల భవిష్య నిధిని దారి మళ్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎంయూ నేతలు నాగేశ్వరరావు, మౌలానా, కమాల్‌రెడ్డి, నరేందర్‌లు డిమాండ్ చేశారు. కార్మికుల పీఎఫ్ నిధిని ట్రస్టులో జమ చేయకుండా సంస్థ అవసరాలకు మళ్లించటం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు.

రైతు ముఖంలో చిరునవ్వే లక్ష్యం

సంగం బహిరంగ సభలో వైఎస్ జగన్

- మనందరి ప్రభుత్వం రాగానే అన్ని విధాలా ఆదుకుంటామని హామీ
- దోచుకోవడమే చంద్రబాబుకు తెలిసిన అభివృద్ధి అని మండిపాటు

ప్రజా సంకల్ప యాత్ర నుంచి 'సాక్షి' ప్రత్యేక ప్రతినిధి :

'మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ రైతుకు సున్నా వడ్డీకే రుణాలిప్పిస్తాం. ఉచితంగా బోర్లు వేయిస్తాం. ఏడాదికి 12,500 పెట్టుబడి కింద అందిస్తాం. ముందే గిట్టుబాటు ధర కల్పిస్తాం. రైతుల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా లక్ష్యం' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. నాలుగేళ్లు గా చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 81వ రోజు మంగళవారం ఏపీలోని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ భృతి పేరుతో ప్రతీ ఇంటికీ చంద్రబాబు రుణ పడ్డాడని, నెలకు రూ.2 వేలు చొప్పున రూ.90 వేల బాకీ ఎప్పుడిస్తారని నిలదీయాలని పిలుపునిచ్చారు. మోసం చేయడానికి మళ్లీ కొత్త హామీలతో వస్తాడని, ఇలాంటి నేతకు బుద్ధి చెప్పాలన్నారు. జగన్ ఇంకా ఏమన్నారంటే..

సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ రైతులు అన్యాయమైన పరిస్థితుల్లో వ్యవసాయం చేస్తున్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పగటిపూటే ఉచితంగా 9 గంటల పాటు కరెంట్ ఇస్తాం. ప్రతీ రైతుకు వడ్డీ లేకుండా రుణాలిప్పిస్తాం. మేలోనే రూ.12,500 పెట్టుబడి కోసం ఇస్తాం. అప్పుడు ఒక ఎకరా రైతుకు 90 శాతం, రెండెకరాల రైతుకు 50 శాతం పెట్టుబడి వచ్చినట్టే. అంతకన్నా ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతుకు కాస్తోకూస్తో పెట్టుబడి అందుతుంది. రేపు మన ప్రభుత్వం రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తుంది. పంట వేసే ముందే రైతన్న సంతోషించేలా గిట్టుబాటుధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. దీనికోసం రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. ఆ డబ్బు రైతుల కోసం పోయినా ఫర్వాలేదు.. వారి ముఖంలో చిరునవ్వు ఉండేలా చేస్తామని హామీ ఇస్తున్నా. అకాల వర్షాలు, కరువు వచ్చినప్పుడు పంటలు దెబ్బతింటాయి. ఇలాంటి పరిస్థితుల్లో 'మా అన్న ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నాడు' అనే భరోసా కల్పిస్తా. రూ.4 వేల కోట్లతో ప్రకృతి వైపరీత్యాల నిధి తెస్తాం. ఇందులో రూ.2 వేల కోట్లు రాష్ట్రం భరిస్తే, మరో రూ.2 వేల కోట్లు కేంద్రం ఇస్తుంది. ఏ పనులు జరగాలన్నా లంచాలు లేకపోతే పనులు జరగడం లేదు. ప్రాజెక్టుల్లో నీళ్లుపారడం లేదు.. లంచాలు పారుతున్నాయి. ఈ పరిస్థితిని పూర్తిగా మారుస్తాం. పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టునూ పూర్తిచేస్తాం. అన్ని వర్గాల వారిని ఆదుకోవడానికి ఇప్పటికే నవ రత్నాలను ప్రకటించాం. ఈ వ్యవస్థను మార్చేందుకు వచ్చిన మీ బిడ్డను ఆశీర్వదించమని కోరుతున్నాను'' అని వైఎస్ జగన్ అన్నారు.



మంగళవారం ఏపీలోని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం బహిరంగ సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

దోచుకోవడమే అభివృద్ధా?

'చంద్రబాబు పదేపదే అభివృద్ధి అంటున్నాడు. దానికి అర్థం ఏమిటి? అది ప్రజలకు కన్పించని బ్రహ్మ పదార్థమా? నిన్నటికన్నా ఈవాళ బాగుంటే అదీ అభివృద్ధి. రాష్ట్రంలో ఏ ఒక్కరైనా బాగున్నారా? తమిళనాడు, కర్ణాటకల్లో కంటే లీటరు పెట్రోలుకు ఆరేడు రూపాయలు ఎక్కువ బాదుతున్నారు. ఇదేనా అభివృద్ధి? చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు రేషన్‌షాపుల్లో రూ.185కే 13 రకాల నిత్యావసరాలు దొరికేవి. ఇప్పుడు బియ్యం తప్ప ఇంకేమైనా ఇస్తున్నారా? బాబు సీఎం కాకముందు రూ.50 వచ్చే కరెంట్ బిల్లు.. ఇప్పుడు రెండు వేల వరకూ వస్తోంది. కరెంటోళ్లు ఇంటికొచ్చి ఇష్టమొచ్చినట్టు రూ.5 వేలు, రూ.10 వేలు పెనాల్టీలు వేస్తున్నారు. చంద్రబాబు నాయుడు డిక్షనరీలో అభివృద్ధికి ఉన్న అర్థం ప్రజలను దోచుకోవడమేనా?' అని వైఎస్ జగన్ అన్నారు.

మరిన్ని ఫొటోలు టాబ్లాయిడ్‌లో

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
బుధవారం, 7-2-2018



నిన్ను నువ్వు నమ్ముకో

ఫ్యామిలీ లోపలి పేజీలో...

మణికర్ణిక



● కంగనా రనౌత్

సిస్టర్‌రాఫ్ పద్మావతి

రియల్‌గా కాదు లెండి. ఆ సంగతి మీకూ తెలుసు. పద్మావతికి మణికర్ణిక.. సిస్టర్ ఎందులోనంటే.. షూటింగ్ కష్టాలను ఈదడంలో! ఎడారిలో ఉండేది ఇసుక కదా, మరి ఈదడం ఏమిటి? రాజస్థానీలు అంతేలా ఉంది. చరిత్ర జోలికి వస్తే ఇసుకలో కూడా ఈత కొట్టించేసేయడం వారి 'ఆచారం' లా ఉంది! పద్మావతి షూటింగ్‌లో సెట్లూ అవీ పాడు చేశారు కదా. ఇప్పుడు 'మణికర్ణిక' సెట్‌లను అసలే వేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. ఝాన్సీరాణీ జీవిత కథనే 'మణికర్ణిక'గా మన తెలుగు డైరెక్టర్ 'క్రిష్' హిందీలో తీస్తున్నారు. మణికర్ణికగా కంగనా రనౌత్ నటిస్తున్నారు. ముఖ్యమైన సన్నివేశాల చిత్రీకరణ కోసం రాజస్థాన్ వచ్చి, ఎక్కడ సెట్టింగులు వేస్తారోనని అక్కడి 'సర్వ బ్రాహ్మిన్ మహాసభ' కార్యకర్తలు కర్రలు పట్టుకుని నిలుచుంటున్నారు. చరిత్రను వక్రీకరించే వారి ప్రయత్నాలను అడ్డుకోవాలని మహాసభ అధ్యక్షుడు రాజస్థాన్ ప్రభుత్వానికి ఇప్పటికే ఒక విజ్ఞప్తిని పంపారు. ఇవాళ (బుధవారం) కూడా ప్రభుత్వం స్పందించకపోతే రాజస్థాన్ గవర్నర్ కల్యాణ్‌సింగ్‌నీ, హోమ్ మినిస్టర్ గులాబ్ చంద్ కటారియాను కలవాలని నిర్ణయించుకున్నారు. రాణీ లక్ష్మీబాయికి, ఈస్టిండియా కంపెనీ బ్రిటిష్ ఏజెంటుకు మధ్య లవ్ సీక్వెన్స్ లాంటిదేదో సినిమాలో ఉంటుందని వాళ్ల చెవిన పడిందట. అందుకే షూటింగ్‌ని జరగనివ్వకూడదని గట్టిగా డిసైడ్ అయినట్లున్నారు. పద్మావతి షూటింగ్ సమయంలో కూడా అక్కడి కర్ణిసేనవాళ్లకు ఇలాంటి డౌటే వచ్చింది.. పద్మావతి, ఖిల్జీల మధ్య దర్శకుడు భన్సాలీ తన క్రియేటివిటీతో లవ్‌ని రాజేస్తాడేమోనని! అలాంటిదేమీ లేదని పద్మావతి రిలీజ్ తర్వాత తేలింది కదా.. అంటే, 'ముందే అభ్యంతరం చెప్పబట్టి.. భన్సాలీ ఆ సీన్‌ని పెట్టలేదు' అని కర్ణిసేన వాదించింది. చూస్తుంటే.. మణికర్ణికకు కూడా కష్టాలు, బాలారిష్టాలు తప్పేలా లేవు!

సాహసి

● నజియా ఖాన్



ప్రైమ్ మినిస్టర్ అరగంట సేపు మాట్లాడారు!

ప్రధాని నరేంద్ర మోదీ ఎవరితోనైనా కనీసం అరగంట సేపు మాట్లాడారంటే.. వాళ్లు, దేశంలోని ప్రముఖులైనా అయి ఉంటారు. లేదా ప్రత్యేక విదేశీ ఆహ్వానితులైనా అయి ఉంటారు. అయితే ఇటీవల మోదీతో అరగంట సేపు ముచ్చటించిన ఉత్తరప్రదేశ్ యువతి.. 18 ఏళ్ల నజియా ఖాన్ ఆ ప్రముఖులందరిలోకీ ప్రముఖురాలిగా గుర్తింపు పొందారు. బి.ఎ. ప్రథమ సంవత్సరం చదువుతున్న నజియా.. 'సాహస పురస్కారం (బ్రేవరీ అవార్డు) అందుకోవడానికి మరో 14 మందితో కలిసి ఢిల్లీ వచ్చిన సందర్భంగా మోదీ ఆమెతో ప్రత్యేకంగా సంభాషించారు. కిడ్నాప్ కాబోతున్న ఆరేళ్ల బాలికను దుండగుల బారి నుంచి కాపాడటమే కాకుండా, ఆగ్రాలో తన కుటుంబ పరిసరాలలో జూదాన్ని అరికట్టడానికి తెగువ చూపడంతో ఈ అవార్డుకు నజియా ఎంపికయ్యారు. అవార్డును స్వీకరించేందుకు తల్లితో కలిసి ఢిల్లీ వచ్చిన నజియాతో మాట్లాడుతూ ఆ వివరాలన్నిటినీ కుతూహలంగా అడిగి తెలుసుకున్నారు మోదీ. సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాల్పంచుకుని అనేక అవార్డులను గెలుచుకున్న నజియాకు.. మోదీ తనతో అంతసేపు మాట్లాడడం సహజంగానే సంతోషాన్ని కలిగించింది. ''మోదీజీ నన్ను 'లడకు' అని పిలిచారు అని ఇప్పటికీ ఆమె ఎంతో అబ్బురంగా చెప్పుకుంటున్నారు. లడకా, లడికీ (అబ్బాయి, అమ్మాయి) లను కలిపి.. మోదీ ముద్దుగా 'లడకు' అని చేసిన పద ప్రయోగంలో అమ్మాయిలు అబ్బాయిలకన్నా ఏమీ తక్కువ కాదు అనే భావన ఉంది. అయితే మోదీ అక్కడితో ఆగలేదు. ''నజియా మీతో పోట్లాడుతుంటుందా?'' అని నజియా తల్లిని దగ్గరకు పిలిచి మరీ అడిగారు. దానికి ఆ తల్లి మనసు ఉప్పొంగిపోయింది. అవార్డు తీసుకున్న అనంతరం రిపబ్లిక్ డే పరేడ్‌లో కూడా నజియా పాల్గొన్నారు. మొత్తం 18 మంది అవార్డు గ్రహీతలలో నజియా ఒకరు. వారిలో ముగ్గురికి మరణానంతరం అవార్డు లభించింది.

> లడకా, లడికీ (అబ్బాయి, అమ్మాయి) లను కలిపి.. మోదీ ముద్దుగా నజియాను 'లడకు' అని పిలవడంలో అమ్మాయిలు అబ్బాయిలకన్నా ఏమీ తక్కువ కాదు అనే ప్రశంస ఉంది.



ఎడారి చూసిన ఇంకో కన్నీటి కథ ఇది!
ఓ ఉప్పు ఊటలో ఊరిన మరో బానిస వ్యథ ఇది!

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పద్మ పాండే

బతికొచ్చింది

హైదరాబాద్.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్.. ఇంటర్నేషనల్ అరైవల్స్. గుంపులు గుంపులుగా జనం.. ట్రాలీలు ట్రాలీలుగా లగేజ్‌తో బయటకు వస్తున్నారు. వాళ్లలో ఓ నడివయసు స్త్రీ కూడా ఉంది. ఆకుపచ్చ రంగు సల్వార్ కమీజ్‌తో బేలగా ట్రాలీని తోసుకుంటూ వచ్చింది. ఆ మొహంలో అలసట కనిపిస్తోంది. ఇంతలో ఆమెను చేరుకోవాల్సిన వాళ్లు చేరుకున్నారు. అక్కున చేర్చుకున్నారు. నీళ్ల సీసా అందివ్వగానే ఒక్క గుక్కన ఆ నీళ్లను తాగేసింది.

ఆ ఒక్క గుక్కతో.. గొంతు దప్పికే కాదు, సొంతగడ్డను చేరాలనే పద్మ ఏడేళ్ల దాహమూ తీరినట్టయింది. ''టిఫిన్ ఏం తింటారు?'' అంటే.. ''మనసు, కడుపు నిండినట్టయింది. ఏమొద్దు'' అంది కళ్లనిండా నీళ్లతో. ''కాస్త ఎంగిలి పడండి'' అని బలవంతం చేస్తే.. ''ఏడేళ్ల నుంచి ఇడ్లీ తినలేదు. అది ఇప్పించండి'' అంది మొహమాటంగా.

ఎప్పుడో.. బిడ్డకు ఏడేళ్ల వయసున్నప్పుడు బతుకుతెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లింది పద్మ. దాదాపు ఏడేళ్లు 'చెర'లో ఉంది. బిడ్డను గుండెకు హత్తుకొని తనివి తీరా ఏడ్వాలి. అదే ఇప్పుడు ఆమె తొందర.

నాలుగు రాళ్ల కోసం ఎడారికి

బల్ల పద్మ పాండే స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లాలోని సఖినేటిపల్లి మండలం, బల్లపేట. ఒక్కతే కూతురు. పెయింటర్ అయిన శ్రీనివాస్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. ఓ కూతురు పుట్టింది. శ్రీనివాస్‌కు ఊళ్లో పెద్దగా పనిలేదు. 'దుబాయ్‌లో పని ఉంది. రూపాయల్లో కంటే దీరమ్స్‌లో బాగా సంపాదించొచ్చు' అని బల్లపేటలో అప్పటికే గల్ఫ్‌లో ఉంటున్నవాళ్లు చెప్పారు. అతడికి ఆశ కలిగింది. దుబాయ్ వెళ్లాడు. అలాగే పద్మ. అంతకుముందే ఆ ఊరి నుంచి డొమెస్టిక్ వర్కర్స్‌గా (పనిమనుషులుగా) ఎడారిబాట పట్టిన వాళ్లు అక్కడ సంపాదన బాగా ఉంటుందని ఆమెకు చెప్పారు. భూమి కొనుక్కుందాం.. ఇల్లు కట్టుకుందాం.. బిడ్డను బాగా చదివిద్దాం.. అనుకున్నారు పద్మ, శ్రీనివాస్‌లు. భార్యను బెహ్రెయిన్ వెళ్లమని చెప్పాడు భర్త. వెళ్లి రెండేళ్లు ఉండి వచ్చింది. కొంచెం సంపాదించుకుంది. ఓ ఆర్నెల్లకు దుబాయ్‌కి అవకాశం వస్తే దుబాయ్‌కీ వెళ్లింది. కాని బెహ్రెయిన్‌లా లేదు.. అక్కడ తను ఉంటున్న షేక్ ఇంట్లో పరిస్థితి. హింసపెట్టేవాళ్లు. ఉండలేక ఇండియా వచ్చేసింది. మళ్లీ ఆర్నెల్లకి కువైట్‌కు వెళ్లే చాన్స్ దొరికింది. వెళ్లింది.



> **మళ్లీ ఇక ఏ దేశానికీ పోను!**
>
> నాలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదు. నా మీద బెంగతో మానాన్న చనిపోయాడు. చివరిచూపు కాదు కదా, చివరి మాట మాట్లాడే భాగ్యానిక్కూడా నేను నోచుకోలేదు. ఏడేళ్లు బందిఖానాలో ఉన్నా. నా పని నచ్చకపోతే నన్ను పంపించేయండి అని మొత్తుకున్నా. అయినా పంపలేదు. జీతం ఇవ్వలేదు. నా వాళ్లకు దూరమయ్యా. ఆరోగ్యం పాడైంది. ఇక ఎప్పుడూ ఏ దేశానికీ వెళ్లను. నా కూతురు, అమ్మ, మా అత్తమామలు, నా భర్త.. ఇదే నాలోకం. వాళ్లను చూసుకుంటూ ఉంటా. పనిమనుషులుగా గల్ఫ్‌కి వెళ్లేవాళ్లు ముందే ఆ చట్టాలు, ఆ పద్ధతులు, ఆ భాష పట్ల అవగాహన కల్పించుకోవాలి. అన్నీ తెలుసుకునే వెళ్లాలి.
>
> **- బల్ల పద్మ పాండే**

వేధింపులు సాధింపులే జీతం!

కువైట్‌లో ఓ బాబా (షేక్) ఇంట్లో పనిమనిషిగా కొలువు. బాబా చాలా మంచివాడు. ఏడాదిన్నర పాటు జీతం బాగానే ఇచ్చాడు. బాగా చూసుకునేవాడు కూడా. కాని కాలం అలా సాగలేదు. బాబా చనిపోయాడు. పద్మ పరిస్థితి తలకిందులైంది. నిజానికి ఆమెకు రెండేళ్లే ఆ ఇంట్లో వర్క్ పర్మిట్ వీసా ఉంది. బాబా చనిపోయేనాటికి రెండేళ్లు పూర్తికావొచ్చాయి. ఆమెను తిరిగి ఇండియాకు పంపించేయాలి. అయితే బాబా భార్య అలా చేయలేదు. పద్మను పంపించకపోగా ఆమెను వేధించడం మొదలుపెట్టింది. జీతం ఇవ్వడం మానేసింది. రోజుకు ఒక్కపూటే తిండి. ఇండియా నుంచి తనవాళ్లు ఫోన్ చేసినా.. తనకు ఫోన్ చేయాలనిపించినా ఫోన్ ఇచ్చేది కాదు. యజమానురాలు ఇంకో పెళ్లి చేసుకుంది. ఆమె పెట్టే టార్చర్‌కు కొత్తగా వచ్చిన షేక్, యజమానురాలి కొడుకూ తోడయ్యారు. కొట్టేవాళ్లు. తిట్టేవాళ్లు. ఇంట్లోంచి బయటకు వెళ్లనీయకుండా కాపలా కాసేవారు. కూరలు కోసే చాకును వేడి చేసి ఒంటి మీద వాతలు పెట్టేవాళ్లు. అలా ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా అయిదేళ్లు గడిపింది. కూతురుని, భర్తను, తన తల్లిదండ్రులు, అత్తమామలను తలచుకుంటూ ఏడ్చేది. పద్మ మీద బెంగతో వాళ్ల నాన్న మంచం పట్టి కన్నుమూశాడు. ఈ విషయమూ ఆమెకు తెలియదు.

తాళం చెవి బతికించింది!

ఓ రోజు బట్టలు ఆరేసి వచ్చిన పద్మకు టీపాయ్ మీద బయటి గుమ్మం తాళంచెవి పడేసి తన గదిలోకి వెళ్తున్న యజమానురాలి కూతురు కనిపించింది. ఆ అమ్మాయి గది తలుపేసుకోగానే.. చివికిపోయిన నాలుగు జతల దుస్తులను తన బ్యాగ్‌లో కుక్కేసుకొని ఆ తాళంచెవితో గుమ్మం తీసుకొని వెనక్కి తిరిగి చూడకుండా పరిగెత్తింది. అప్పటికే ఒంటినిండా గాయాలతో, నీరసంగా ఉంది. ఏ దారో తెలియదు. ఎక్కడికి చేరుకోవాలో అంతకన్నా తెలియదు. పరిగెత్తి పరిగెత్తి అలసి సొమ్మసిల్లిపోయింది ఒకచోట. దారినపోయే వాళ్లు తట్టిలేపి పలకరించారు. అక్కడికి వచ్చిన ఓ కువైట్ మహిళ ఆమె గురించి తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులకు తన వివరాలు.. యజమాని వేధింపులు అన్నీ చెప్పింది. వాళ్లు కంప్లయింట్ రాసుకున్నారు. తన వాళ్ల నంబర్ ఇచ్చింది. మాట్లాడారు. పద్మను చికిత్స కోసం హాస్పిటల్‌కు పంపారు. ఆ తర్వాత అక్కడున్న ప్రవాసీ భారతీయ సామాజిక కార్యకర్తల సహాయమూ పద్మకు అందింది. వాళ్లందరి సహకారంతోనే చివరికి ఇలా ఇండియాకు వచ్చింది. తన వాళ్లను కలుసుకుంది.

దూరపు ఎడారి ఎండమావులతో భ్రమింప చేస్తుంది. కాసుల పంట పండుతుందని ఆశ పుట్టిస్తుంది. వెళితే ఒయాసిస్సు జాడా కూడా కనపడనివ్వక దాహంతో గొంతు పిడుచకట్టుకు పోయేలా తిప్పుతుంది. ఉన్న సొమ్ము ఏజెంట్ చేతిలో పెట్టి సొమ్మసిల్లి ఇల్లు చేరుతారు. కొండంత పేరుకుపోయిన అప్పుల భయంతో మళ్లీ పాత భ్రమతో ఇంకో ఎడారి దేశం పయనం అవుతారు. ఇది నిరంతర ప్రక్రియ. గల్ఫ్ గల్లా గలగలలు వలస బాట పొమ్మని పోరుతుంటాయి. మంచిదే. కానీ ఆచితూచి.. మంచిచెడులు ఆలోచించి.. అన్నీ తెలుసుకుని వెళితేనే లాభమూ.. క్షేమమూ!

- సరస్వతి రమ

కన్యాదానం

తల్లే కాళ్లు కడిగింది

అమ్మాయి పెళ్లిలో తల్లి తన చేతుల మీదుగా నీరు పోస్తుంటే, తండ్రి ఆ నీళ్లతో వరుడి కాళ్లు కడిగి తన కుమార్తెను వరుడికి కన్యాదానం చేస్తాడు. ఒకవేళ తండ్రి లేకపోతే దగ్గరి బంధువులు కన్యాదానం చేస్తారు. అయితే వేరెవరో కన్యాదానం చేయడానికి ఈ తల్లి మనసు అంగీకరించలేదు. తన కుమార్తెకు తానే కన్యాదానం చేయాలనుకుంది. అనుకోవడమే కాదు చేసింది కూడా!

హిందూ వివాహాలలో తండ్రి కన్యాదానం చేస్తూ, 'ఇంతవరకు నేను నా కుమార్తెను ఎంతో గారాబంగా పెంచుకున్నాను. ఈ రోజు నుంచి నీ చేతిలో పెడుతున్నాను. నేటి నుంచి నా కుమార్తె బాధ్యతంతా నీదే. జాగ్రత్తగా చూసుకో' అని వరుడికి చెబుతాడు. అదే విధంగా ఈ తల్లి కన్యాదానం చేస్తూ తన కూతుర్ని కళ్లల్లో పెట్టి చూసుకొమ్మని వరుడిని కోరింది.



కూతుర్ని ఒడిలో కూర్చోబెట్టుకొని రాజీ కన్యాదానం చేస్తున్న ఈ ఫొటోను చూసిన వారెవరైనా... ఆమె సంప్రదాయ విరుద్ధంగా వెళ్లిందనుకోరు. ఆమె చిరునవ్వులో.. స్వచ్ఛమైన, నిష్కల్మషమైన కుటుంబ ఆనందాన్ని మాత్రమే చూస్తారు. అనురాగం నిండిన తల్లి హృదయాన్ని మాత్రమే చూస్తారు.

రాజీ సింగిల్ మదర్. ఆమెది పెద్దలు కుదిర్చిన వివాహం. వరుడిది ఆస్ట్రేలియా. రాజీ ఉండేది చెన్నై. పెళ్లయ్యాక భర్తతో పాటు ఆస్ట్రేలియా వెళ్లిపోయింది. పిల్లలు పుట్టారు. సంధ్య, మహేశ్. 17 ఏళ్లు సాఫీగానే సాగాయి. క్రమేపీ భార్యాభర్తల మధ్య స్పర్ధలు బయలుదేరాయి. అవి భరించలేని స్థాయికి చేరాయి. రాజీ విడాకులు తీసుకుంది. అంతకాలం భర్త మీదే ఆధారపడి జీవించడంతో, తన జీవితాన్ని మళ్లీ నిర్మించుకోవలసి వచ్చింది. ఆమెకు చిన్నప్పటి నుంచి వంట చేయడమంటే ఇష్టం. అదిప్పుడు ఎంతో ఉపయోగపడింది. శని, ఆదివారాల్లో కిచెన్ క్లాసెస్‌తో ఆదాయ మార్గం వెతుక్కుంది. విడాకులు తీసుకున్నందు వల్ల కుమార్తె వివాహంలో ఏవైనా ఇబ్బందులు వస్తాయేమో అనుకుంది. అలాంటివేమీ జరగలేదు. అయితే ఒక అడ్డంకి వచ్చింది. కన్యాదానం చెయ్యడానికి తండ్రి లేడు. ఎలా అని ఆమె నా మనసులో దిగులు బయలుదేరింది. ''చాలా ఆలోచించాను. తల్లిని నేనున్నానుగా అనుకుని చివరికి నేనే కన్యాదానం ఇవ్వడానికి నిర్ణయించుకున్నాను'' అన్నారు రాజీ. ఆ విషయం వరుడి తల్లిదండ్రులకు చెప్తే వారు కూడా సంతోషంగా అంగీకరించారు. అయితే సంప్రదాయ విరుద్ధంగా చేస్తున్నందుకు రాజీ బంధువులు ఆమెను వ్యతిరేకించారు. ఆచారాన్ని మంటగలుపుతోందని నిందించారు. అయినా పట్టించుకోలేదు. ఆమె చేత కన్యాదానం చేయించడానికి రాఘవన్ అనే పండితుడు ముందుకు వచ్చారు. పెళ్లి నిరాటంకంగా జరిగిపోయింది.

చెట్టు నీడ

మధ్యలో ఉన్నవే.. ఆదీ అంతం

''నేనొక పుస్తకాన్ని రాయాలని సంకల్పించిన ప్రతిసారీ.. ప్రారంభంలో, ముగింపులో నిస్పృహకు లోనవుతున్నాను. ఎందుకిలా అవుతోంది?'' అని ఒక రచయిత.. ఆచార్య రజనీశ్‌ని అడిగాడు.

''ప్రారంభం, ముగింపు.. ఈ రెండూ అతి కష్టమైన విషయాలు. మధ్యలోనిది ఒకటే తేలికైనది. అందులోంచే ఆ రెండిటినీ మనం స్వీకరించాలి'' అన్నారు రజనీశ్.

జీవితంలో కూడా ప్రారంభం, ముగింపు రెండూ మనిషి చేతిలో లేనివే. అందుకే వాటి కోసం మనం అన్వేషించాలి. తిప్పలు పడాలి. కొత్తగా ఏదైనా పనిని ప్రారంభించే ముందు మనం పడే ఘర్షణ ఈ ప్రాథమిక సృష్టి తత్వం కారణంగా జరిగేదే. ముగింపు కూడా అంతే. దాని కోసం ముందుగా ప్రణాళిక వెయ్యలేం. ఈ సందిగ్ధతను తొలగించుకోవాలంటే.. మధ్యలో ఏదైతే ఉందో దాన్నుంచే ఒక ప్రారంభాన్ని, ఒక ముగింపును ఎంచుకోవాలి. అంటే ఎక్కడి నుంచైనా ప్రారంభించి, ఎక్కడైనా ముగించవచ్చు. అప్పుడు ఎలా మొదలు పెడితే అదే ప్రారంభం, ఎక్కడ ఆగిపోతే అదే ముగింపు అవుతుంది. ఆద్యంతాల కోసం జీవితాన్ని తవ్వుకుంటూ వెళ్లే బాధ తప్పుతుంది. ఒకటి గుర్తుంచుకోవాలి. ముహూర్తాలతో అకస్మాత్తుగా కొత్త జీవితం మొదలు కాదు. మనం ఎక్కడ ఉన్నామో అక్కడి నుంచే, మనం ఎలా ఉన్నామో అలా, ఆ క్షణం నుంచే ఒక పనిని సంకల్పించినప్పుడు అదే ముహూర్తం అవుతుంది. సంకల్పసిద్ధి జరిగినప్పుడు ప్రారంభానికి కాక, ముగింపునకు ప్రాధాన్యం వస్తుంది. ప్రత్యేకంగా అంతిమత్వం కోసం శ్రమించనక్కర్లేదు. జీవితాన్ని ఏ విధంగానైనా మొదలు పెట్టేందుకు, ఏ విధమైన జీవితాన్నయినా దర్శించేందుకు సిద్ధమై ఉన్నప్పుడు ఎలా ఆరంభించాలి? ఎలా ముగించాలి అనే నిస్పృహే తలెత్తదు. మధ్యలో ఏదైతే ఉందో అదే మనం. మొదటిది చివరిది ఎప్పటికీ మనది కాదు.

> జీవితాన్ని మధ్యలోనుంచైనా మొదలు పెట్టేందుకు సిద్ధమై ఉన్నప్పుడు ఎలా ఆరంభించాలి? ఎలా ముగించాలి అనే నిస్పృహే తలెత్తదు.


డైట్ ట్రెండ్

'స్లీపింగ్ బ్యూటీ డైట్'తో ఆరోగ్యానికి ముప్పు

ఇటీవలి కాలంలో పలు దేశాల్లోని మహిళలు సన్నబడటానికి 'స్లీపింగ్ బ్యూటీ డైట్' పాటిస్తున్నారు. మెలకువగా ఉన్నప్పుడు ఎక్కువగా తినేసి బరువు పెరిగిపోతామనే బెంగతో గంటలకు గంటలు నిద్రలోనే గడిపేస్తున్నారు. కొందరైతే అదనపు నిద్ర కోసం ఏకంగా నిద్రమాత్రలను కూడా ఆశ్రయిస్తున్నారు. బరువు తగ్గే ప్రయత్నంలో అతినిద్రను ఆశ్రయించడం వల్ల ఇతరేతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాలిఫోర్నియా వర్సిటీలోని స్లీప్ డిజార్డర్స్



సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అలన్ అవిడాన్ హెచ్చరిస్తున్నారు. 'స్లీపింగ్ బ్యూటీ డైట్' వంటి పద్ధతుల వల్ల పోషకాహార లోపాలతో పాటు శరీరంలోని జీవక్రియల్లోనూ తేడాలు ఏర్పడతాయని ఆయన చెబుతున్నారు.



సినిమా అంటే బొమ్మ.
బొమ్మ ఎప్పుడు థియేటర్‌లో పడుతుందా అని ఎదురు చూస్తారు.
అయితే ఎదురు చూసే బొమ్మ ఒకటి.. వచ్చే బొమ్మ ఇంకోటి!
ఒకరి బొమ్మ వస్తుందని ఇంకొకరు
ఈ మధ్య తమ బొమ్మలను వాయిదా వేస్తున్నారు.
ఈ బొమ్మలాట కుర్చీలాటలా మారింది.
ఒకరు కూర్చునే లోపు ఇంకొకరు...
మ్యూజికల్ ఛైర్‌లో కుర్చీ కోసం పరిగెడతారు.
కుర్చీలో కూర్చునే బొమ్మ ఏదో తెర మీద పడేవరకూ కన్‌ఫ్యూజనే.
ఈ బొమ్మలాట కహానీపై ఓ కన్నేద్దాం.

బొమ్మలాట



జనవరి 26... దేశ ప్రజలందరూ పండగ చేసుకునే రోజు. ఈసారి సినిమా లవర్స్‌కీ పండగ రోజే. ఎందుకంటే రిపబ్లిక్ డే సరిగ్గా శుక్రవారం వచ్చింది. సెలవు రోజు. కొత్త బొమ్మ పడుతుంది. థియేటర్ నిండుతుంది. క్యాష్ చేసుకోవడానికి ఇది సరైన టైమ్. అయితే ఇదే రోజు రిలీజ్ కావాల్సిన కొన్ని సినిమాలు వెనక్కి తగ్గాయి. 'ఆచారి అమెరికా యాత్ర', 'మనసుకు నచ్చింది' సినిమాలు వాయిదా పడ్డాయి. జి. నాగేశ్వరరెడ్డి దర్శకత్వంలో మంచు విష్ణు, ప్రగ్యా జైస్వాల్ జంటగా రూపొందిన చిత్రం 'ఆచారి అమెరికా యాత్ర'. కృష్ణమాచారి (మంచు విష్ణు) తప్పులు, అప్పలాచారి తిప్పలతో సాగే ఈ నవ్వుల యాత్రను జనవరి 26న చూపిద్దామనుకున్నారు. అయితే యాత్రను పోస్ట్‌పోన్ చేసి, తర్వాత చూపించాలనుకుంటున్నారు. ఇక, 'మనసుకు నచ్చింది' విషయానికొస్తే.. సూపర్ స్టార్ కృష్ణ కుమార్తె దర్శకత్వం వహించిన ఫస్ట్ మూవీ ఇది. పెళ్లికూతురో లేదా పెళ్లి కొడుకో పెళ్లి టైమ్‌కి పారిపోవడం వింటుంటాం. అలాంటిది పెళ్లికొడుకే పెళ్లికూతుర్ని లేపుకుపోతే కాస్త డిఫరెంట్ కదా! ఈ కాన్సెప్ట్‌తోనే ప్రేక్షకులను థియేటర్స్‌లో కూర్చొబెట్టాలని డిసైడయ్యారు మంజుల. సందీప్ కిషన్, అమైరా దస్తూర్ జంటగా రూపొందిన ఈ చిత్రాన్ని గత నెల 26న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ ఫిబ్రవరి 16కి వాయిదా వేశారు. ఈ రెండు సినిమాలూ ఎందుకు వాయిదా పడ్డాయి? అంటే ప్రధానంగా చెబుతున్న కారణం 'భాగమతి', హిందీ 'పద్మావత్'. ఈ రెండు లేడీ ఓరియంటెడ్ మూవీస్ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యాయి. మరోవైపు 'ఆచారి అమెరికా యాత్ర', 'మనసుకు నచ్చింది' కూడా ఆల్రెడీ పోస్టర్లు, టీజర్ల ద్వారా ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఒకేసారి నాలుగు సినిమాలు విడుదలైతే కలెక్షన్స్ డివైడ్ అవ్వడంతో పాటు, థియేటర్లు తక్కువగా దొరుకుతాయి. అందుకే ఈ రెండు సినిమాలూ వాయిదా పడ్డాయి.

చెన్నై పోలామ్ వాంగ

అటు చెన్నై పోలామ్ (వెళదాం) వాంగ (రండి). జనవరి 26న విడుదల కావాల్సిన విశాల్ 'ఇరంబుదురై' వరలే (రాలేదు). ఆడ విడుదల కావాల్సిన 'ఇరుంబుదురై' ఈడ 'అభిమన్యుడు'గా రిపబ్లిక్‌డేకి రావాల్సింది. కానీ రాలేదు. మరి.. ఎప్పుడు ఆగుమ్ (అవుతుంది) అనేది ఇంకా చిత్రబృందం ప్రకటించలేదు. ఇంకో సినిమా 'జయం' రవి నటించిన 'టిక్. టిక్. టిక్'. ఇండియన్ స్క్రీన్‌పై ప్రేక్షకులు చూడబోతున్న ఫస్ట్ స్పేస్ మూవీ ఇది. ముందు అనుకున్నట్లుగా విడుదల చేసి ఉంటే జనవరి 26న తమిళ ప్రేక్షకులు చూసేవాళ్లు. అయితే వాయిదా పడింది. రిలీజ్ చేసేద్దామనుకుని ప్రమోషన్ కూడా భారీగా చేశారు. ఇంకో విషయం ఏంటంటే.. ఈ సినిమాని అదే పేరుతో తెలుగులోనూ రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ చేయలేదు. న్యూ రిలీజ్ డేట్‌ను ఇంకా ఎనౌన్స్ చేయలేదు. ఇలాగే మమ్ముట్టీ మలయాళ సినిమా 'స్ట్రీట్‌లైట్స్' విషయంలోనూ జరిగింది. జనవరి 26న రిలీజ్ చేయాలనుకున్న ఈ సినిమా వాయిదా పడి, ఈ నెల 2న రిలీజైంది.





సీన్ రిపీటైంది!

ఒకేరోజు రెండుకి మించి సినిమాలు విడుదలైతే వసూళ్లు డివైడ్ అవుతాయి కాబట్టి, జనవరి 26కి విడుదల కావాల్సిన రెండు మూడు సినిమాలు వెనక్కి తగ్గాయి. సేమ్ సీన్ ఫిబ్రవరి 9న కూడా రిపీట్ అయ్యింది. మోహన్‌బాబు 'గాయత్రి', వరుణ్ తేజ్ 'తొలిప్రేమ', నిఖిల్ 'కిరాక్ పార్టీ', సాయిధరమ్ తేజ్ 'ఇంటిలిజెంట్', నాగశౌర్య 'కణం' సినిమాల రిలీజ్ డేట్‌ను ముందుగా ఫిబ్రవరి 9న రిలీజ్ చేయాలనుకున్నారు. ఒకే రోజు ఐదు సినిమాల రిలీజ్ అయితే లెక్కల్లో తేడాలు వస్తాయి. కనీసం రెండు సినిమాలన్నా వాయిదా పడతాయనుకున్నారు. అనుకున్నట్లే 'కణం' సినిమా ఫిబ్రవరి 23కు వాయిదా పడింది. అనుకున్నట్లుగానే 'గాయత్రి', 'ఇంటిలిజెంట్' 9కి వస్తున్నాయి. 'తొలిప్రేమ' ఒక్క రోజు వాయిదా పడి ఫిబ్రవరి 10న రిలీజ్ కానుంది. 'కిరాక్ పార్టీ' చేసుకోవడానికి ఇంకాస్త టైముంది. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తామని చిత్రనిర్మాతల్లో ఒకరైన అనిల్ సుంకర పేర్కొన్నారు.





వార్ వేడి తగ్గేలా లేదు!

ఏప్రిల్ వార్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో నాని హీరోగా రూపొందుతున్న సినిమా 'కృష్ణార్జున యుద్ధం'. ఈ సినిమాతో ఏప్రిల్ వార్‌కి నాని సై అంటున్నారు. నితిన్ కూడా తన సినిమాను ఏప్రిల్ 5న రిలీజ్ చేయనున్నాడు. ఆల్రెడీ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాతో నాగార్జున, కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న 'భరత్ అనే నేను' చిత్రంతో మహేశ్ బాబు, 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' అంటూ అల్లు అర్జున్ ఏప్రిల్ వార్‌కి కర్చీఫ్ వేశారు. యాక్చువల్లీ సినిమాల రిలీజ్‌కి బెస్ట్ సీజన్స్‌లో ఏప్రిల్ ఒకటి. సెలవులను క్యాష్ చేసుకోవచ్చు. ఎన్ని సినిమాలు విడుదలైనా ఫర్వాలేదు. అయితే ఒకేరోజు ఎక్కువ సినిమాలు రిలీజైతే కలెక్షన్స్ డివైడ్ అవుతాయి. మరి.. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవరైనా తమ సినిమాను వాయిదా వేసుకుంటారా? చూడాలి.

చిట్టికి ఫ్రీడమ్ ఆ రోజేనా?

గతేడాది దీపావళికి రిలీజ్ అన్నారు. థియేటర్‌లో బొమ్మపడలేదు. మళ్లీ జనవరి 25 అని మనసు మార్చుకున్నారు. ఇదంతా '2.0' సినిమా రిలీజ్ గురించే. శంకర్ దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో రజనీకాంత్, అక్షయ్‌కుమార్, అమీ జాక్సన్ ముఖ్యతారలుగా రూపొందిన సినిమా '2.0'. ఆల్మోస్ట్ 400 కోట్ల రూపాయలతో ఈ సినిమా రూపొందింది. జనవరిలో చిట్టి మిస్సయ్యాడు. ఏప్రిల్‌లో చూపిస్తామని చిత్రబృందం ఎనౌన్స్ చేసింది. ఇప్పుడు సమ్మర్‌కి కూడా రోబో సందడి లేదట. సినిమా వచ్చేది ఆగస్టు 15నే అని ట్రేడ్ విశ్లేషకులు తాజాగా మంగళవారం న్యూ డేట్‌ని తెర మీదకు తీసుకొచ్చారు. అదే నిజమైతే అప్పుడు అక్షయ్‌కుమార్ 'గోల్డ్' ఇరుకుల్లో పడ్డట్లే. అక్షయ్ కుమార్ నటించిన ఈ సినిమా ఆగస్ట్ 15కి రావాలి. మరి.. చిట్టికి ఫ్రీడమ్ ఆ రోజేనా? అంటే... థియేటర్‌లోకి వచ్చేది ఆ రోజేనా? మరి.. చిట్టి అదే రోజున వస్తే.. హిందీలోనూ బొమ్మ పడుతుంది కాబట్టి.. 'గోల్డ్' డేట్ మారుతుందా? వెయిట్ అండ్ సీ.

– ముసిమి శివాంజనేయులు


సౌత్‌లో థియేటర్స్ క్లోజ్!

రిలీజ్ కావడానికి ఇన్ని సినిమాలు పోటీ పడుతుంటే మార్చి 1నుంచి థియేటర్స్ మూతపడనున్నాయన్న వార్తలు వస్తున్నాయి. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్‌ల ఛార్జీల వైఖరికి తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అభ్యంతరం తెలిపింది. ముందుగా సూచించిన సమయానికి కల్లా డిజిల్ సర్వీస్ ప్రొవైడర్లు చర్చలకు రాకపోతే మార్చి1 నుంచి రెండు రాష్ట్రాల్లోని థియేటర్స్‌ను మూసివేయాలని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు పి.కిరణ్ తెలిపారు. ఇది మాత్రమే కాదు.. తమిళ, మలయాళం, కన్నడ పరిశ్రమల్లో కూడా ఇదే పరిస్థితి. ఒకవేళ ఈ ఇష్యూ ఒక కొలిక్కి రాక.. సౌత్‌లో థియేటర్స్ షట్ డౌన్ అయితే అసలుకే ఎసరు వస్తుందేమో!

బాలీవుడ్ సినిమాలూ కుర్చీలాట ఆడుతున్నాయి. వాయిదాల మీద వాయిదాలు పడి 'పద్మావత్' తెరకొచ్చింది. 'బజార్', 'సూర్మ', 'సోనూ కే టిట్టు కీ స్వీటీ' వంటి సినిమాలూ వాయిదా పడ్డాయి. పోస్ట్‌పోన్ అయిన మరికొన్ని సినిమాలు..

సినిమా పేరు	ముందు చెప్పిన తేదీ	రిలీజ్ మార్చుకున్న తేదీ
1. పద్మావత్	(2017) డిసెంబర్ 1	జనవరి 25
2. ప్యాడ్‌మ్యాన్	జనవరి 25	ఫిబ్రవరి 9
3. అయ్యారీ	ఫిబ్రవరి 9	ఫిబ్రవరి 16
4. పరీ	ఫిబ్రవరి 9	మార్చి 2
5. హిచ్కి	ఫిబ్రవరి 23	మార్చి 23
6. హేట్‌స్టోరీ 4	మార్చి2	మార్చి9
7. పరమాణు	మార్చి 2	ఏప్రిల్ 6
8. సంజు..సంజయ్‌దత్ బయోపిక్	మార్చి 30	జూన్ 29
9. భాగీ 2	ఏప్రిల్ 27	మార్చి 30
10. వీరీ దే వెడ్డింగ్	మే 18	జూన్ 1
11. థడక్	జూలై 6	జూలై 20
12. సూపర్ 30	నవంబర్ 23	జనవరి 25 (2019)

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సార్..! నేను ఒక అబ్బాయిని లవ్ చేస్తున్నా. తనూ నన్ను లవ్ చేస్తున్నాను అంటున్నాడు కానీ, మళ్లీ లవ్ చెయ్యడంలేదు అంటున్నాడు. మరి ఫస్ట్ ఎందుకు లవ్ చేశావని అడిగితే... ''నచ్చావ్, అందుకే లవ్ చేశాను'' అంటున్నాడు. మరి ఇప్పుడు..? అని అడిగితే.. లవ్ చెయ్యడం లేదంటున్నాడు. ఒకసారి నువ్వంటే ప్రాణం అంటాడు మరో సారి అదేం లేదంటాడు. నన్ను ఫుల్‌గా కన్ఫ్యూజ్ చేస్తున్నాడు సార్. ఇప్పుడు పెళ్లి చేసుకుందాం అంటున్నాడు. అసలు తనని లవ్ చెయ్యాలా వద్దా సార్? అలా అని తనని మరిచిపోలేను. ఏదైనా మంచి సలహా ఇవ్వండి ప్లీజ్.

– రమ

థౌజెండ్ మందార పువ్వులు తీసుకో చెల్లెమ్మా..!

'వెయ్యి మందార పువ్వులతో ఏం చెయ్యాలి సార్???'

ముందు తీసుకుంటే అప్పుడు చెబుతా..

'చీటింగ్ చీటింగ్ సార్..! రేపు మీ చెల్లెలు వెయ్యి మందార పూలు కొన్నాక.. మీరు పట్టించుకోకపోతే..? కుదరదంటే కుదరదు అంతే.. ఏం చెయ్యాలో ఇప్పుడే చెప్పాలి సార్!'

ఓకే.. నువ్వు ఇంక నస పెట్టకు నీలాంబరీ.. అందమైన అమ్మాయిలు నస పెడితే అందం ఎగిరిపోతుంది.

'సార్... నా అందం ఇంపార్టెంట్ కాదు సార్.. నేను ఇంటెలిజెంట్ అది ఇంపార్టెంట్..!!'

ఒక పువ్వు తీసుకుని...

'ఊ.. తీసుకుని?'

దాంట్లో నుంచి ఒక రేక తుంచేయాలి.

'ఊ.. తుంచేసి..?'

''తను నన్ను ప్రేమిస్తున్నాడు..'' అని అనుకోవాలి.

'ఊ.. అనుకుని...?'

మళ్లీ ఇంకో రెక్క తుంచేయాలి.

'ఊ.. మళ్లీ తుంచేసి..?'

''తను నన్ను ప్రేమించడం లేదు..'' అని అనుకోవాలి.

'ఊ.. అనుకుని..?'

చివరి పువ్వులోని చివరి రెక్క పీకి పారేసినప్పుడు..

'ఊ.. పీకి పారేసినప్పుడు..?'

ప్రేమిస్తున్నాడని అనుకుంటుందో.. ప్రేమించడంలేదని అనుకుంటుందో.. దాన్నిబట్టి అబ్బాయి రమను ప్రేమిస్తున్నాడో లేదో తెలిసిపోతుంది.

'తొండి సార్.. వెయ్యి మందార పువ్వులకు గుండు కొట్టి అబ్బాయి ప్రేమిస్తున్నాడో లేదో తెలుసుకోవడానికి మీకు ఉత్తరం రాయాల్సిన అవసరం ఏముంది సార్??'

నేను చెబుతుందీ అదే. ఆ అబ్బాయి మతిస్థిమితం లేని కాండిడేట్. ఎప్పుడు ఎస్ అంటాడో.. ఎప్పుడు నో అంటాడో ఆ మెంటల్‌కే తెలీదు. అది తెలుసుకునే బదులు రమ...

'వెయ్యి మందారపువ్వులను బాధ పెట్టినట్టు తనను తాను బాధపెట్టుకోకుండా ముందుకు సాగిపోతే మంచిదని చెబుతున్నారా సార్??'

యు ఆర్ వెరీ స్మార్ట్ నీలూ...!

'మీరు కూడా సార్..!! ఇంద తొక్క పీకేసిన అరటిపండు' అని నవ్వింది నీలాంబరి.

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

6	5		9	3			4	
		3		4		7		
			7	2	5		9	
	4			6			1	
		2	4		3	5		
	3			1			7	
	1		3	7	2			
		9		5		1		
	2			9	6		3	5

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

4	9	5	2	1	7	8	3	6
7	2	6	9	8	3	5	4	1
1	3	8	4	5	6	9	7	2
6	7	2	5	9	4	1	8	3
8	1	3	6	7	2	4	9	5
9	5	4	8	3	1	6	2	7
5	6	9	3	2	8	7	1	4
2	8	1	7	4	5	3	6	9
3	4	7	1	6	9	2	5	8

పరి పరిశోధన

బోయింగ్ విమానం... హైపర్ స్పీడ్!

బోయింగ్ ఓ కొత్త విమానాన్ని అభివృద్ధి చేసింది. విమానాల కంపెనీ అవి కాకుండా ఇంకేం తయారు చేస్తుంది! అని ప్రశ్నిస్తున్నారా... కొంచెం ఆగండి.. ఈ కొత్త విమానం వివరాలు తెలిస్తే.. మీరు ముక్కున వేలేసుకోవడం ఖాయం. ఎందుకంటే ఈ కొత్త విమానం ప్రయాణించే వేగం అక్షరాలా గంటకు 3836 మైళ్లు! కిలోమీటర్లలో చెప్పాలంటే ఇది ఒక్క గంట ఎగిరితే హైదరాబాద్ నుంచి యూరప్‌లోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లిపోవచ్చు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఈ విమానం మూడంటే మూడు గంటల్లో భూమిని చుట్టేయగలదు. అతి



వేగం ప్రమాదకరం కాదా? అంటే.. అబ్బే! ఇది ప్రయాణికుల కోసం కాదు లెండి... అంటోంది బోయింగ్. భూమి మీద ఏ మూల నుంచైనా ముప్పు ఉందన్న అనుమానం వస్తే నిమిషాల్లో వాలిపోయేందుకు, జవాబు చెప్పేందుకు మిలటరీ వర్గాలకు ఇలాంటి విమానం అవసరం అంటోంది. 'సన్ ఆఫ్ బ్లాక్ బర్డ్' అని పిలుస్తున్న బోయింగ్ కొత్త విమానం ఇప్పటివరకూ ప్రపంచంలోనే అత్యధిక వేగంతో ప్రయాణించేదిగా పేరు పొందిన కంకార్డ్ కంటే రెట్టింపు వేగంతో వెళుతుంది. బోయింగ్‌కు పోటీగా లాక్‌హీడ్ మార్టిన్ అనే సంస్థ కూడా ఇలాంటి సూపర్ స్పీడ్ విహంగాల తయారీకి ప్రయత్నిస్తోంది.

తొక్క పలచన... పండు తియ్యన!

జపాన్ శాస్త్రవేత్తలు సరికొత్త రకం అరటిపండు వంగడాన్ని తయారు చేశారు. దీని తొక్క ఎంత పలచగా ఉంటుందీ అంటే.. ఒలవకుండానే నమిలి మింగేసేటంత! మాంగీ బనానా అని పిలుస్తున్న ఈ వినూత్న అరటిపండు ఒక్కొక్కదాని ఖరీదు రూ.400 వరకూ ఉంటోందట! ఉష్ణమండల ప్రాంతాల్లో మాత్రమే పండే అరటిపండును ప్రత్యేక పద్ధతుల ద్వారా ఇలా మార్చేసినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. డి అండ్ టీ ఫారమ్స్ అనే సంస్థ జపాన్‌లో వీటిని పండిస్తోంది. ఉష్ణమండల ప్రాంతాల్లో ఈ పంటను సుమారు 26 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద పండిస్తూంటే.. జపనీయులు మాత్రం ముందుగా 24 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద మొక్కలు పెరిగేలా చేసి ఆ తరువాత ఉష్ణోగ్రతలను 26 డిగ్రీలకు చేరుస్తున్నారు. ఫ్రీజ్.. థా అవేకనింగ్ అనే ఈ పద్ధతి కారణంగా పంట చాలా వేగంగా పెరుగుతుందట. అంతేకాకుండా తొక్క పూర్తిస్థాయిలో ఎదగకుండా పలచగానే ఉండిపోతుంది. ఇంకోలా చెప్పాలంటే.. తొక్క మగ్గక ముందే.. లోపలి పండు పక్వానికి వస్తుందన్నమాట. జన్యుపరమైన మార్పులేవీ చేయకుండా.. క్రిమికీటక నాశినులను అస్సలు వాడకుండా తాము ఈ కొత్త రకం అరటిపండును పండిస్తున్నామని డీ అండ్ టీ ఫారమ్స్ చెబుతోంది. అరటిపండుతోపాటు దాని తొక్కలోనూ బోలెడన్ని పోషకాలు ఉంటాయని అందరికీ తెలిసినప్పటికీ మనం తొక్కను తినేందుకు ఇష్టపడం. జింక్, మెగ్నీషియం, విటమిన్ బీ6, ట్రిప్టోఫాన్‌లతోపాటు ఒక్కో పండులో దాదాపు 24.8 గ్రాముల చక్కెరలు ఉంటాయని.. సాధారణ అరటిపండులోని చక్కెరలు కేవలం 18 గ్రాములు మాత్రమేనని శాస్త్రవేత్తలు చెప్పారు.



ఎహాంగ్ ఎయిర్ ట్యాక్సీ వచ్చేస్తోంది...

చాలాకాలం నుంచి వింటున్న మాటేగానీ.. కొంచెం ముందుకెళ్లాం కాబట్టి ఈ ఎగిరే డ్రోన్ల గురించి మళ్లీ చెప్పుకోవాల్సి వస్తోంది. విషయం ఏమిటంటే.. ఎహాంగ్ అని ఓ కంపెనీ ఉందిలెండి... ఫొటోలో కనిపిస్తున్న డ్రోన్‌ను తయారు చేసింది ఈ కంపెనీనే. ఇప్పటికే దీన్ని చాలాసార్లు ప్రయోగించి చూశారుగానీ.. ఇటీవల కొంతమందిని దీంట్లోకి ఎక్కించి ప్రయోగం చేయడంతో డ్రోన్లు.. ఎయిర్ ట్యాక్సీల విషయం మళ్లీ చర్చకు వచ్చింది. ఎయిర్ బస్, ఇంటెల్, బోయింగ్, బెల్‌హెలికాప్టర్స్ వంటి అనేక సంస్థలు తామూ డ్రోన్లతో ట్యాక్సీ సర్వీసులు నడుపుతామని అంటున్న నేపథ్యంలో ఎహాంగ్ ఒక అడుగు ముందుకేసి తొలిసారి మనుషులతో ప్రయోగాలు నిర్వహించడం విశేషం. కంపెనీ సిఈవో హుఝీ హూ, చైనా ప్రభుత్వ అధికారులు కొందరు ఎహాంగ్ 184లో ప్రయాణించిన వీడియోను కంపెనీ విడుదల చేసింది. పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో తయారైన ఎహాంగ్ – 184 గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. భారీ స్థాయి తుపాను గాలులను కూడా తట్టుకుని ఇది 25 నిమిషాలపాటు గాల్లో ఎగరగలదు. భూమికి సుమారు 300 మీటర్ల ఎత్తులో ప్రయాణించే ఎహాంగ్‌ను మరింత విస్తృత స్థాయిలో పరీక్షించి త్వరలోనే అందరికీ అందుబాటులోకి తెస్తామని అంటున్నారు కంపెనీ సీఈవో హూ!



నల్లగొండ
బుధవారం
7-2-2018
సాక్షి ఫ్యామిలీ

ఇది విన్నారా?

ప్లే స్కూల్‌లో టీ పడితే?

చిన్న పిల్లలను ప్లే స్కూల్స్‌లో వేయడం మన దగ్గర కూడా ఉంది. రెండేళ్ల వయసు పిల్లల నుంచి ఐదేళ్ల పిల్లలను కాసేపు ప్లే స్కూల్లో వదిలి తీసుకురావడం మనకు తెలుసు. పిల్లలు అక్కడ ఆడుకుంటారు. కాని ఆడుకోవడంలో ఒక్కోసారి ప్రమాదం జరిగితే? మన దగ్గర కాసేపు గొడవ చేస్తాం... మన ఖర్మ అని ఊరుకుంటాం. కాని బ్రిటన్‌లో అలా కాదు. అక్కడ ఒక తల్లి తన రెండున్నర ఏళ్ల పిల్లవాణ్ణి ప్లే స్కూల్‌లో వేస్తే అక్కడ ఆ పిల్లవాడు గాయాల పాలు అయ్యాడు. ఆ తల్లి ఊరుకోక కోర్టుకెక్కింది. కోర్టు ఆమెకు పరిహారం ఇచ్చింది. ఎంతో తెలుసా? సుమారు నాలుగు లక్షలు.

బ్రిటన్‌లోని తీరప్రాంత పట్టణమైన బోర్న్‌మెస్‌లో నివసించే 'ట్రేసి' అనే మహిళ తన రెండున్నరేళ్ల పిల్లవాణ్ణి ప్లే స్కూల్‌లో వేసింది. అది మంచి స్కూలే. కాని ఆ రోజు ప్లే టైమ్‌లో పిల్లలు ఆడుకుంటూ ఉండగా టీచరు టీ తెప్పించుకుంది. పొగలు గక్కే ఆ టీ టేబుల్ మీద ఉండగా ట్రేసి కుమారుడు రెండున్నరేళ్ల 'బెకర్' దానిని తన మీద ఒలకబోసుకున్నాడు. చిన్నపిల్లాడు కావడం వల్ల టీ వేడిగా ఉండటం వల్ల చేతి మీద బొబ్బలు వచ్చాయి. వెంటనే హాస్పిటల్‌కు తీసుకువెళితే చికిత్స చేస్తున్న వైద్యులు ఆ బొబ్బలు చూసి ప్లే స్కూల్ మీద కోర్టుకెళ్లమని ట్రేసీకి సూచించారు. ట్రేసి వెంటనే కోర్టుకెళ్లింది. ఇది జరిగింది 2015లో.


తల్లి ట్రేసీతో కొడుకు బెకర్

కేసు రెండేళ్ల పాటు సాగింది. చివరకు కోర్టు ఈ జనవరిలో ఆ ప్లేస్కూల్ వారిని 4,300 పౌండ్లు (సుమారు నాలుగు లక్షలు) పరిహారం కట్టమని తీర్పు ఇచ్చింది. ఈ మొత్తంలో వైద్యం కోసం చేసిన ఖర్చు పోగా మిగిలిన దానిని పిల్లవాడి పేరు మీద ఫిక్స్‌డ్ చేయమని కూడా కోర్టు చెప్పింది. అయితే అందులో విశేషం లేదు. బెకర్ తల్లి ట్రేసి అప్పటి నుంచి స్కూళ్లలో కాలిన గాయాల బారిన పడే పిల్లల కోసం ఒక నిధిని సేకరించే పనిలో పడింది. పిల్లల వైద్యం కోసం కొన్ని డబ్బులు అందించే సంస్థలు ఏర్పడాలని భావిస్తోంది. ప్రచారం చేస్తోంది. బెకర్ ఆరోగ్యంగా ఉన్నాడు కానీ వేణ్ణీళ్లతో స్నానం చేయడానికి భయపడుతున్నాడు. వేడి టీ మీద పడటం వల్ల కలిగిన భయం తాలుకు ప్రభావం అది.

ప్లే స్కూళ్లు మన దగ్గర తగిన జాగ్రత్తలతోనే నడుస్తున్నాయి. కాని నిర్వాహకులు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఇలాంటి సంఘటన చెబుతోంది. టీ విలువ పది రూపాయలు. కాని దాని కారణంగా ఏ ఇరవై వేలో ఫైను పడటం కంటే జాగ్రత్తగా ఉండటం మేలు కదా.

సైన్స్ - సంప్రదాయం

బ్రహ్మ ముహూర్తంలో మేలుకోవడం

బ్రహ్మముహూర్తంలో నిద్రలేవాలని మనం చిన్నప్పటి నుంచి వింటూనే ఉంటాం. బ్రహ్మముహూర్తం తెల్లవారు జామున అని తెలుసు కానీ.. సరైన సమయం మాత్రం చాలామందికి తెలియదు. సూర్యోదయానికి ముందు 48 నిమిషాలను బ్రహ్మ ముహూర్తం అంటారు. బ్రహ్మ ముహూర్తం పూజలు, జపాలకు, మంచి ఆలోచనలు చేయడానికీ విశిష్టమైన సమయంగా చెబుతారు పెద్దలు. ఇంతకూ దీని గురించి ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఏం చెబుతోందో చూద్దామా...

- రాత్రి తొందరగా నిద్రపోయి ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేచేవారికి అనారోగ్య సమస్యలు రావని ఆయుర్వేదం చెబుతోంది.
- ప్రతిరోజూ సూర్యోదయం చూసే అలవాటు ఉన్నవారికి గుండె, మెదడు ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉంటాయని శాస్త్రాలు చెబుతున్నాయి.



- బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేవడం వల్ల సూర్యుని లేలేత కిరణాలు మన పైన ప్రసరిస్తాయి. సూర్యరశ్మిలో ఉండే విటమిన్ డి ఎముకల బలానికి సహాయపడుతుంది....
- ఈ సమయంలో నిద్రలేవటంలో వైజ్ఞానిక రహస్యం ఇమిడి ఉంది. భూమి తన చట్టూ తాను తిరగటం వలన రాత్రింబగళ్లు ఏర్పడతాయి. బ్రాహ్మీముహూర్తం నుంచి మధ్యాహ్నం వరకు ఉండే సమయం ఉత్తేజం కలిగించే సమయం. ఈ సమయంలో దేహంలో అన్ని రకాల శక్తులు వృద్ధి పొందుతాయి, చురుగ్గా పనిచేస్తాయి.
- బ్రాహ్మీ ముహూర్తంలో పక్షుల కిలకిలా రావాలు వినిపిస్తాయి. పశుపక్ష్యాదులు కూడా బ్రాహ్మీ ముహూర్తంలోనే నిద్రలేస్తాయి. అంతేకాదు, సకల పుష్పాలు ఈ ముహూర్తంలోనే పరిమళాలు వెదజల్లుతాయి. ఈ ముహూర్తంలో నిద్రలేస్తే, మన బుద్ధి వికసించి ఉత్తమమైన ఆలోచనలు వస్తాయి.

'ఏమ్మా! మీ వారికి మతిమరుపు బాగా పెరిగిందని ఎలా గుర్తించావ్' అడిగాడు డాక్టర్ గిరీష్, పేషంట్ భార్య లలితతో

'మొన్న మా మ్యారేజ్ డేని గుర్తుచేస్తే... నా పెళ్లి రోజు నీ పెళ్లి రోజు ఒకే రోజు ఎలా వచ్చాయి? వాటే.. కో ఇన్సిడెంట్ అని ఆశ్చర్యపోయారండి' చెప్పింది బాధపడుతూ లలిత.

రాము: చింటూ! ఎందుకు ఆ చీమను అగ్గిపెట్టెలో పెడుతున్నావు?
చింటు: చాక్లెట్లు దాచుకోవడం ఇది చూసేసింది. మిగిలిన వాటికి చెప్పకుండా ఉంటుందని!

నేను నా దైవం

నిన్ను నువ్వు నమ్ముకో


ఫొటోలు: శివ మల్లాల
ఎ.బి.కె ప్రసాద్, ప్రముఖ పాత్రికేయులు

**దైవం కొందరికి ఆలంబన.
మనిషిని ఆలంబన చేసుకోవాలి అంటారు ఏబీకే.
దైవం మానసికం.
మనిషికి హేతువు ఉండాలి అంటారు ఏబీకే.
ప్రగతిశీల భావజాలాన్ని ఆదరించే
ఈ జగమెరిగిన జర్నలిస్టుతో ఈవారం
'నేను - నా దైవం'**

ప్రముఖ పాత్రికేయులు ఎ.బి.కె ప్రసాద్ తెలుగునాట సుపరిచితులు. కమ్యూనిస్టు భావాలున్న వ్యక్తి. ఎనిమిది పదులు దాటినా ఇప్పటికీ రచనా వ్యాసాంగమే ఊపిరిగా జీవిస్తున్నారు. అరవై ఏళ్ల పాత్రికేయ జీవితాన్ని చవిచూసిన ఆయన మనోఫలకంలో దైవం భావం ఎలా ఉందో తెలుసుకుందామనిపించింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని సి.ఆర్.ఫౌండేషన్‌లో ఉంటున్న ఆయన వద్దకు వెళ్లాం. 'ఇప్పుడే లంచ్ ముగించుకొని వచ్చాను. మీరు భోజనం చేసి వచ్చారా..?' అని ఆప్యాయంగా పలకరించారు. విషయం చెప్పి, దైవం గురించి అడిగినప్పుడు 'అస్సలు నమ్మకం లేదం'టూ ఎన్నో విషయాలను ఇలా ముందుంచారు.

● దైవాన్ని నమ్మను అంటున్నారు. మీకు ఈ నాస్తిక భావాలు ఎక్కడి నుంచి వచ్చాయి?

కమ్యూనిస్టు ఉద్యమాల్లో ఉండటం మూలంగానే. మా మేనమామ ఇన్‌ఫ్లూయెన్స్ కూడా నా మీద ఉంది. దైవం అనేది ఎవరికి వారికి ఓ నమ్మకం. ఆలంబనగా ఎంచుకునే అంశం. నాకా నమ్మకం లేదు. మా పూర్వీకులు శైవ సంప్రదాయాన్ని అనుసరించేవారు. మా అమ్మ చంద్రావతి భక్తురాలు. పూజలు బాగా చేసేది. ఆమె పూజ చేస్తూ నన్నూ తన దగ్గర కూర్చోమనేది. గుళ్లకు తీసుకెళ్లేది. చెప్పినట్టు చేయకపోతే దేవుడు కోప్పడతాడు అనేది. పదేళ్ల వయసు వరకు ఆమె చెప్పినట్టు చేసుంటాను. ఆ తర్వాత ఎప్పుడూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గుర్తు కూడా లేదు.

● ఎంత నాస్తికులైనా ఈ ప్రకృతిని ఏదో శక్తి నడుపుతుందని అంటారు. దీనికి మీరేమంటారు?

రుగ్వేదంలో 'ఈ విశ్వం అంతా దైవ సృష్టి' అని ఉంటుంది. మరి 'ఆ దేవుడిని సృష్టించిన వాడెవడు' అని చాలామందిని అడిగాను ఎవరి దగ్గరా సమాధానం లేదు. వేదాల్లో దేవుడు అనే వాక్యాన్ని మేధావులు బాగా వంటపట్టించుకున్నారు కానీ, అదే రుగ్వేద సూక్తంలో 'సర్వేజన సుఖినోభవంతు' అనే సూక్తిని మాత్రం వదిలేశారు. ఈ సూక్తిని 'దేవుడు' అనేదానికి సమానంగా పట్టించుకుంటే ఇప్పటికీ కులాలు, మతాలు అంటూ సర్వజనులు కొట్లాడుకునే పరిస్థితి వచ్చేది కాదుగా! వివేకానందుడు 'జబ్బు చేస్తే వెళ్లాల్సిది వైద్యుడు దగ్గరకు గానీ జ్యోతిష్యుడు, బాబాల వద్దకు కాదన్నా'డు. 'మనిషి తన భవిష్యత్తుకు తనే నిర్ణయాధికారి' అన్నాడు. మనమంతా బుద్ధుడి సూచనలు తీసుకోవచ్చు. 'నిన్ను నువ్వు నమ్ముకో, నేను చెప్పినా సరే విశ్వసించకు. ఇంకొకడి మీద ఆధారపడకు' అన్నాడు. రాహుల్ సాంకృత్యాన్ అనే వ్యాసకర్త నిత్య ప్రయాణికుడు. రచయిత. తత్త్వవేత్త. దేశవిదేశాలను సందర్శించాడు. ఆయనకు 60 భాషలు వచ్చు. 30 భాషలు అనర్గళంగా మాట్లాడగలడు. 'నీ కృషి మీదనే నీ భవిష్యత్తు' అని చాటి చెప్పిన వ్యక్తి. ఇలాంటి వాళ్లు ఎంతోమంది మన కళ్ల ముందే ఉన్నారు. కానీ, వీరిని మనం గుర్తించం. అదే దొంగబాబాలను, మూఢనమ్మకాలను పెంపొందించే వారిని ఇట్టే గుర్తిస్తాం, నమ్మేస్తాం.

● సామాజిక పూజా క్రతువులు, పండగలు, వ్రతాలు.. వగైరా వాటిల్లో పాల్గొనాల్సి వచ్చినప్పుడు మనసుకు విరుద్ధంగా ఉన్నామే అనే ఒత్తిడి ఉంటుంది. దీనిని ఎలా ఎదుర్కొన్నారు?

ఈ విషయంలో ఒత్తిడి ఎప్పుడూ ఎదుర్కోలేదు. అలాంటి క్రతువులకు వెళ్లింది లేదు. కాకపోతే ఎవరైనా ప్రసాదం పెడితే కాదనను. మా ఇంట్లో కూడా పూజలు అంటూ నా పై ఎన్నడూ ఒత్తిడి తీసుకురాలేదు. పదేళ్ల క్రితం వరకు మా ఆవిడ పూజ చేసింది లేదు. ఎక్కడ మనసు చెదిరిందో పదేళ్లుగా పూజలు చేస్తోంది. నేను ఈ పనులు మానుకోమని చెప్పలేదు. సందర్భం వచ్చినప్పుడు తనే చెబుతుందని ఎదురు చూస్తున్నాను. ఐదేళ్ల క్రితం ఓ రోజు తిరుపతి తీసుకెళ్లమని పట్టుబట్టింది. నేనూ కాదనలేకపోయాను. తీసుకెళ్లాను. దర్శనానికి మాత్రం నేను వెళ్లలేదు.

మీరు పదేళ్లుగా పూజలు చేస్తున్నారని చెప్పారు. అప్పటి నుంచే దైవాణ్ణి నమ్మడంలో ఆంతర్యం ఏంటి?

ఆరోగ్యం విషయంలో కొన్నాళ్ల క్రితం మనసు కలత చెందింది. దేవుడు అనే ఆలంబనను అవసరం అనిపించింది. కానీ, దేవుడున్నాడని ఇప్పటికైతే నమ్మకం లేదు. అది ఒక మానసిక అవసరం మాత్రమే.

– సుధారాణి, ఏబీకే సతీమణి



● మీ పేరులోనే (అన్నె భవానీ కోటేశ్వర ప్రసాద్) దైవం ఉంది కదా! ఈ పేరు ఎలా వచ్చింది, మీ పిల్లలకు ఎలాంటి పేర్లు పెట్టారు?

మా అమ్మకు పెళ్లయి పన్నెండేళ్లయినా సంతానం లేదట. దాంతో కనపడిన రాయికల్లా మొక్కి, ముడుపులు కట్టిందట. అలా ఒకసారి గుంటూరు జిల్లాలోని కోటప్పకొండకు వెళ్లి మొక్కుకుందట. ఆ ఏడాది నేను పుట్టానట. మా పూర్వీకులు అంతా శైవభక్తులు కావడంతో పార్వతీ మాత పేరు వచ్చేలా భవానీ అని, కోటప్పకొండ మొక్కు కాబట్టి కోటేశ్వర అని, వారిద్దరి ప్రసాదం కాబట్టి ప్రసాద్ అని వచ్చేలా పేరు పెట్టిందట. 'మరి పెళ్లెందుకు చేసుకున్నావమ్మా, కోటప్ప కొండకు వెళ్లి మొక్కుకుంటే సరిపోయేదిగా!' అని ఓ రోజు అంటే తిన్న తిట్లు ఇప్పటికీ గుర్తే! నాకు ముగ్గురు కూతుళ్లు 'హేమలత, విశ్వభారతి, స్వర్ణలత'... ఇవన్నీ వాడుకలో ఉన్న పేర్లే!

● జీవితంలో ఏదో వీక్ మూమెంట్‌లో ఇక నా చేతుల్లో ఏమీ లేదనుకున్న సందర్భం ఉందా?

వీక్ మూమెంట్స్ ఉండనివారుండరు. కానీ, ఆ సమయంలోనూ దేవుని ఆలంబనగా చేసుకోలేదు. ఎందుకిలా చేశావని ఎవరినీ నిందించింది లేదు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు నా భార్య అండగా నిలబడింది. 'పోతే పోయిందిలే..' అందే తప్ప 'నీ వల్లే నాశనమైంది' అనలేదు. 'ఎక్కువగా మనసు కష్టపెట్టుకోకండి. ఏదో మార్గం దొరుకుతుందిగా' అనేది. కానీ, ఎప్పుడూ తన నోట రేపటి భయాన్ని చూళ్లేదు.

● ఒక జర్నలిస్టుగా దైవానికి సంబంధించిన ఆర్టికల్స్ ఎడిట్ చేయాల్సి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యేవారు.

మూఢంగా నమ్మే విషయాలను అవి వ్యాసాలు అయినా ప్రోత్సహించేవాడిని కాదు. కానీ, ఏదైనా ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగితే న్యూస్‌గా మాత్రమే కవర్ చేయమనేవాడిని. నా నుంచి హేతువాదాన్ని పెంచే వ్యాసాలే ఉంటాయి. పత్రికారంగంలో ఒక విభజన పెట్టుకోవాలి. న్యూస్‌ను న్యూస్‌లా ఇవ్వాలి. మొండిగా వ్యతిరేకిస్తూ ఇవ్వకూడదు. అవగాహనతో వ్యవహరించాలి.

● అసలు దేవుడిని నమ్మితే మీకొచ్చిన నష్టమేంటి?

నమ్మకపోతే నష్టమేంటి? ఇప్పుడు నా వయసు 83. ఇప్పటికీ రచనలు చేస్తుంటాను. నా భార్య వయసు కూడా దాదాపు నా వయసే. ఇద్దరమూ ఇన్నాళ్లూ జీవించాం. కష్టసుఖాలను పంచుకున్నాం. ముగ్గురు అమ్మాయిల జీవితాలూ బాగున్నాయి. దేవున్ని నమ్మకపోయినంత మాత్రానా కష్టపెడతాడు అనే ఆలోచన ఎందుకు? కారణం లేని తోరణం ఉండదు. మనమే మన సమస్యల పట్ల అవగాహన చేసుకోవాలి. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

● మన దేశంలో ఎన్నో ఆలయాలు ఉన్నాయి. దేవుడిని నమ్మని మీరూ గుళ్లకు వెళ్లిన సందర్భాలున్నాయి. వాటిలో మీకు ఏ గుడి నచ్చుతుంది?

శ్రీశ్రీ తన రచనల్లో ఒక చోట ఇలా అన్నాడు..'దేశంలోని దారిద్ర్యాన్ని చూడాలంటే గుళ్ల వద్దకు వెళ్లాలని' చెప్పాడు. ఎందుకంటే అక్కడే భిక్షగాళ్లు ఎక్కువగా కనిపిస్తారు. గుడి నిర్మాణం, అలనాటి కళలను చూడటానికి చారిత్రక ఆలయాలను సందర్శించిన రోజులున్నాయి. మహాశిల్పులు ఆవేశంలో మాత్రమే గుళ్లకు సౌందర్యాన్ని చేర్చారని వాటిని సందర్శించినప్పుడు అర్థమైంది.

- నిర్మలారెడ్డి చిల్కమర్రి

ఫ్యామిలీ డాక్టర్

సిగరెట్‌తో ఎముకలకు హాని ఇలా...

నా వయసు 45 ఏళ్లు. రోజుకు ఇరవై సిగరెట్ల వరకు తాగుతాను. ఇటీవల నా బరువు తగ్గింది. విటమిన్ డి పాళ్లు కూడా తగ్గాయి. సిగరెట్ దుష్ప్రభావం ఎముకలపైన కూడా ఉంటుందా?

– సుకుమార్, చెన్నై

పొగతాగే అలవాటు అన్ని అవయవాల మాదిరిగానే ఎముకలపైనా దుష్ప్రభావం చూపుతుంది. సిగరెట్ల కారణంగా అనారోగ్యకరంగా బరువు తగ్గడం, విటమిన్ డి పాళ్లు తగ్గడం, ఎముకల్లోకి క్యాల్షియమ్ ఇంకడం కూడా తగ్గడం జరుగుతుంది. పైగా మామూలు వ్యక్తులతో పోలిస్తే స్మోకర్లలో ఫ్రాక్చర్ అయ్యే అవకాశాలు 25 శాతం ఎక్కువ. అలాగే తుంటిఎముక ఫ్రాక్చర్లు అయ్యే అవకాశాలు పొగతాగే వారిలో ఎక్కువ. స్మోకింగ్ వల్ల అనేక దుష్ప్రభావాలు కనిపించి ఎముక సాంద్రత తగ్గుతుంది. అందుకు దారితీసే అంశాలివి...



- పొగతాగే అలవాటు వల్ల హార్మోనల్ ఆమర్పులు వచ్చి క్యాల్షియమ్‌ను ఎముకల్లోకి వెళ్లేలా చేసే పారాథైరాయిడ్ హార్మోన్ పాళ్లు, మహిళల్లో ఈస్ట్రోజెన్ పాళ్లు తగ్గుతాయి.
- పొగతాగే అలవాటు వల్ల విటమిన్ డి పాళ్లు తగ్గడంతో, శరీరంలో వ్యాధి నిరోధకత తగ్గుతుంది.
- శరీరానికి హానిచేసే ఫ్రీరాడికల్స్ పెరగడం వల్ల క్యాన్సర్ రిస్క్ పెరుగుతుంది.
- రక్తనాళాల్లో రక్తప్రవాహానికి అడ్డంకులు ఏర్పడటం వల్ల 'పెరిఫెరల్ వాస్క్యులర్ డిసీజ్' వచ్చే అవకాశాలు ఎక్కువ. దీని వల్ల ఎముకకూ రక్తప్రసరణ తగ్గుతుంది.
- పొగతాగే అలవాటు వల్ల నరాలు స్పందించే వేగం తగ్గుతుంది. దాంతో వాళ్లు పడిపోయే అవకాశాలు ఎక్కువ.
- పొగలోని విషపదార్థాలు ఎముక కణాలపైనా నేరుగా తమ దుష్ప్రభావం చూపుతాయి.
- ఎముకలలోని బంతిగిన్నె కీలుతో పాటు అన్ని కీళ్ల పొగ వల్ల వేగంగా గాయపడే అవకాశాలుంటాయి. గాయాలు చాలా ఆలస్యంగా తగ్గుతాయి.
- భర్తకు పొగతాగే అలవాటు ఉన్నప్పుడు వారి భాగస్వామికి ప్యాసివ్‌స్మోకింగ్ బారినపడటం వల్ల వాళ్లకు పుట్టబోయే బిడ్డల ఎముకల బరువూ చాలా తక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- పొగతాగే అలవాటు ఉన్నవారిలో ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ.

అందుకే మీ డాక్టర్ చెప్పినట్లుగా మీరు వెంటనే పొగతాగే అలవాటు మానేయండి.

జంక్‌ఫుడ్ అలవాటును తప్పించడం ఎలా?

మా బాబు వయసు పదమూడేళ్లు. ఇటీవల వాడు పిజ్జా, బర్గర్‌లను మాత్రమే ఇష్టపడుతున్నాడు. వాడి బరువు క్రమంగా పెరుగుతోంది. ఈమధ్య వాడు ఊబకాయంతో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మావాడి విషయంలో తగిన సలహా ఇవ్వండి.

– నర్మద, హైదరాబాద్

మాస్‌మీడియా ద్వారా ఈమధ్య ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి డాక్టర్ల నుంచి ప్రజలకు ఎన్నో సూచనలు అందుతున్నాయి. కానీ ఇంకా చాలా మంది అంతగా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం, వ్యాయామాలు చేయడం వంటి ఆరోగ్య నియమాలను పాటించడం లేదు. దాంతో పిల్లల మీద, వాళ్ల భవిష్యత్తు మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.



పిల్లలు టీవీలు, కంప్యూటర్ల ముందు ఎక్కువ సమయం గడుపుతున్నారు. వ్యాయామాలు, ఆటల వంటి కార్యకలాపాలపై ఎక్కువ సమయం వెచ్చించడం లేదు. కౌమార బాలబాలికలు ఆహార నియమాలు సరిగా పాటించకపోగా... అనారోగ్యకరమైనవీ, పోషకాలు సరిగా లేనివి అయిన ఫాస్ట్‌ఫుడ్, ప్రాసెస్‌డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారు. దాంతో ఒబేసిటీ, ఆస్తమా వంటి శారీరక రుగ్మతలతో పాటు వాళ్ల వికాసం, మానసిక ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతోంది. గతంతో పోలిస్తే దాదాపు రెట్టింపు కంటే ఎక్కువగా పిల్లలు దీర్ఘకాలికమైన వ్యాధుల బారిన పడుతున్నట్లు ఓ అధ్యయనంలో తెలింది. పోషకాహారం తీసుకోకపోవడం, వ్యాయామం లేకపోవడం వల్ల పిల్లలు భవిష్యత్తులో స్థూలకాయం, హైబీపీ, హైకొలెస్ట్రాల్, టైప్–2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. మంచి ఆహారం తీసుకోవడంతో పాటు వాళ్లు చక్కెరపాళ్లు ఎక్కువగా ఉండే పానీయాలు తీసుకోకపోవడం వల్ల పిల్లలను పైన పేర్కొన్న లైఫ్‌స్టైల్ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు. మీరు మీ పిల్లలకు ముదురు ఆకుపచ్చగా ఉండే ఆకుకూరలు ఎక్కువగా తినేలా చూడండి. తాజా పండ్లు ఎక్కువగా అందేలా జాగ్రత్తలు తీసుకోండి. బయటకు వెళ్లి ఆటలు ఎక్కువ ఆడేలా ప్రోత్సహించండి. టెలివిజన్, కంప్యూటర్, మొబైల్, ఐపాడ్ వంటి వాటితో ఎక్కువగా ఆడనివ్వకండి. రోజూ ఉదయం మంచి బ్రేక్‌ఫాస్ట్ తీసుకునేలా చూడండి. బేకరీ ఐటమ్స్, ప్రాసెస్‌డ్ ఫుడ్స్, చక్కెరపాళ్లు ఎక్కువగా ఉండే పానీయాలను చాలా పరిమితంగా అందేలా చూడండి. ఇవి మీ బాబు విషయంలో తప్పక అనుసరించాల్సిన జాగ్రత్తలు.

లైఫ్‌స్టయిల్ కౌన్సెలింగ్

ఓల్డేజ్‌లో మునుపటి ఫిట్‌నెస్ ఎలా?

నా వయసు 55 ఏళ్లు. మొదట్నుంచీ హెల్దీపర్సన్‌ను. ఈమధ్యకాలం వరకు చాలా ఆరోగ్యంగా ఉండేవాడిని. అయితే ఇటీవల నా ఫిట్‌నెస్ తగ్గినట్లు అనిపిస్తోంది. మెట్లు ఎక్కే సమయంలో, బైక్ వరకు వెళ్లే టైమ్‌లో మునుపటిలా చురుగ్గా ఉండలేకపోతున్నాను. దాంతో నాకు ఈ ఫీలింగ్ వస్తోంది. నేను ఇదివరకటి ఫిట్‌నెస్ పొందడానికి ఏం చేయాలి?

– పి. శ్రీనివాస్, విశాఖపట్నం

మీ వయసు వారంతా కీలకమైన ఇలాంటి సమయంలో మునుపటి ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం ఎలాగో తెలుసుకోవడం చాలా ప్రధానమైన అంశం. సాధారణంగా మీ వయసు వారిలో చాలా మందికి డయాబెటిస్ లేదా హైబీపీ లాంటి వ్యాధులు ఉండటం మామూలే. అలాంటి లక్షణాలు ఏవైనా కనిపిస్తే, వెంటనే తగిన పరీక్షలు చేయించుకొని, వాటికి తగిన చికిత్స పొందడం, మంచి ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి అంశాలు ఫిట్‌నెస్‌ను నిలుపుకోడానికి ఎంతగానో దోహదపడతాయి. వీటన్నింటిలోనూ వ్యాయామం చాలా ముఖ్యం. మీరు ఏ వయసువారైనప్పటికీ వ్యాయామంతో తగిన ప్రయోజనం పొందవచ్చు. దీనివల్ల గుండెజబ్బులు, మతిమరపు, డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు, అధికరక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యలను నివారించుకోవచ్చు. ఎముకల సాంద్రత తగ్గడం కూడ నివారితమవుతుంది. దాని వల్ల వయసుపైబడ్డవారు పడిపోయే అవకాశాలు తగ్గుతాయి. ఒకవేళ పడిపోయినా... ఎముకల విరిగే అవకాశమూ తగ్గుతుంది. పైగా వ్యాయామం చేసేవారిలో ఎండార్ఫిన్ వంటి జీవరసాయనాలు ఎక్కువగా స్రవించి ఒత్తిడిని తగ్గిస్తాయి. అంతేకాదు... అవి దిగులుగా ఉండటం, యాంగ్జైటీ, డిప్రెషన్‌ను కూడా రాకుండా నివారిస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. అయితే కాస్త వయసుపైబడ్డవారు వ్యాయామాన్ని ప్రారంభించే ముందుగా డాక్టర్ నుంచి తగిన సలహా పొందాలి. వారి వ్యక్తిగత రుగ్మతలకూ, జీవనశైలికి తగిన వ్యాయామ విధానాల గురించి డాక్టర్ నుంచి సూచనలు పొందాలి.



ఉదాహరణకు డయాబెటిస్ వంటి సమస్యలు ఉన్నవారు తాము తీసుకుంటున్న మందులు, ఆహారానికి తగినట్లుగా తమ వ్యాయామ పద్ధతులు, వేళల గురించి డాక్టర్ నుంచి సలహా పొందడం అవసరం. పైగా వ్యాయామాన్ని కొత్తగా మొదలుపెట్టేవారు భారమైన పెద్దపెద్ద వ్యాయామాలను ఒకేసారి ప్రారంభించకూడదు. వ్యవధినీ, శరీరం మీద పడే భారాన్ని మెల్లమెల్లగా పెంచాలి. రోజులో రెండుసార్లు వ్యాయామం చేయడం మంచిది. వ్యాయామం వల్ల అయ్యే గాయాలను నివారించడానికి ఎక్సర్‌సైజ్‌కు ముందుగా వార్మింగ్ అప్, తర్వాత కూలింగ్ డౌన్ వ్యాయామాలు చేయడం మేలు. వ్యాయామం మనల్ని మరింత చురుగ్గా ఉండేలా చేయాలి. అంతేతప్ప నిస్సత్తువను పెంచకూడదు. వ్యాయామం చేస్తున్నప్పుడు నొప్పులు పెరిగినా, ఒంట్లో ఎక్కడైనా ఎర్రబారినా, శ్వాస అందకపోయినా, చెమటలు ఎక్కువగా పట్టినా, ఇతరత్రా ఇబ్బందులు ఎదురైనా వెంటనే వ్యాయామం ఆపేయాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి తగిన చికిత్సనూ, సలహాలు, సూచనలను పొందాలి.



డాక్టర్ సుధీంద్ర ఊటూరి
లైఫ్‌స్టైల్ స్పెషలిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ
బుధవారం
7-2-2018

డబ్బింగ్ క్లాసిక్స్ - 11



విద్యావ్యాపారంపై దొంగ దెబ్బ

జెంటిల్‌మేన్

ఉదయం ఎనిమిది గంటలకు వ్యాన్ వస్తుంది. ఆయా తోడు ఉండి తీసుకువెళుతుంది. మధ్యాహ్నం స్కూల్లోనే లంచ్ ఇస్తారు. సాయంత్రం ఇంటర్వెల్‌కు ముందు స్నాక్ ఇస్తారు. క్యాంపస్ కాస్త పరిశుభ్రంగా ఉంటుంది. పాఠాలు కొంచెం నదురుగా చెప్తారు. ఈ మాత్రం దానికి హైదరాబాద్‌లో ఎల్.కె.జిలో జాయిన్ అయ్యి చదవాలంటే ఎనభై వేలు అవుతుంది. ఇంకా మంచి స్కూల్ అంటే లక్షన్నర. ఆ పైస్థాయికి రెండు లక్షలు.

అందరూ పిల్లలే.

అందరికీ ఈ మాత్రం స్కూల్, చదువు అందుబాటులో ఉండాలి.

కాని పేదవాడి పిల్లలు ఇలాంటి స్కూల్‌ను ఊహించలేరు.

డబ్బున్న పిల్లలకు పగిలిపోయిన పలకతో వచ్చే పిల్లాడి దుఃఖం ఎప్పటికీ తెలియదు.

2018లో అంతే. 1993లో అంతే.

అయితే కాలం కలకాలం దోచుకునేవాళ్ల చేతిలో కరవాలం కాదు.

తిరగబడేవాడు వస్తాడు. బందిపోటులా దాడి చేస్తాడు. ఇనప్పెట్టెలను ఖాళీ చేసి పట్టుకుపోయి పేదవాళ్లకు పంచి పెడతాడు. గతంలో అతణ్ణి రాబిన్‌హుడ్ అన్నారు. తమిళ సినిమాలో 'జెంటిల్‌మేన్' అన్నారు.

* * *

ఇప్పుడంటే ఇంజనీరింగ్ కాలేజీలు చాలా వచ్చాయి. సీట్లు దొరుకుతున్నాయి. కాని మెడికల్ సీట్లు ఇప్పుడూ కష్టం. 1990ల కాలంలో ఇంకా కష్టం. బి.ఏ, బి.కాం, బిఎస్సీలు దివాలా తీసిన కాలం అది. ఆ డిగ్రీలకు విలువ లేదు. ఇంజనీరింగ్ కానీ మెడిసిన్ కానీ చేయాలి. ప్రతిభావంతులైన అందరు విద్యార్థుల కల అదే. అలాంటి కాలంలో వినీత్, అర్జున్‌లు ఇంటర్‌లో స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులలో పాస్ అవుతారు. డాకర్లు కావాలనేది వారి కల. కాని మెడికల్ కాలేజీలో సీటు రాదు. దాని కోసం మంత్రిని కలుస్తారు. మెడికల్ కాలేజీ సీటంటే బజారులో దొరికే బొరుగుముద్ద కాదనీ ఒక్క సీటుకు లక్షన్నర కట్టాలని చెప్తాడు. లక్షన్నర. వెయ్యి రూపాయల జీతంతో మధ్యతరగతి జీవితం గడిచిపోయే రోజులు అవి. వీళ్లు పేదవాళ్లు. లక్ష రూపాయలు ఎక్కడి నుంచి వస్తాయి. వినీత్‌కు మెడికల్ కాలేజీ అంటే పిచ్చి. కానీ తండ్రి దాని మీద ఆశలు వదలుకొమ్మని అప్పడాలు అమ్ముకురమ్మని చెప్తాడు. వినీత్ భరించలేకపోతాడు. కదిలే బస్సు కింద తలను పరుస్తాడు. ఎన్నో ఆశలు ఆకాంక్షలు ఉన్న మెదడు ఆ కఠినమైన లోక వాస్తవం కింద చితికిపోతుంది. మరోవైపు స్కూల్లో వంటామెగా పని చేసే అర్జున్ తల్లి నష్టపరిహారం ఏదైనా వచ్చి కొడుకు చదువుకు ఉపయోగపడుతుందని చెప్పి ఒంటికి నిప్పు పెట్టుకుంటుంది. ఇద్దరు విద్యార్థుల న్యాయమైన కోరిక వికృత వ్యాపార క్రీడ వల్ల రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. వ్యవస్థను న్యాయంగా ఎదుర్కోలేనప్పుడు దొంగదెబ్బ తీసి మెడలు వొంచాలి. అర్జున్ అదే నిర్ణయించుకుంటాడు. గజదొంగగా మారుతాడు. పగలు అప్పడాల కంపెనీ నడిపే యజమానిగా రాత్రిళ్లు ప్రభుత్వ సొమ్మును, బలిసినవాళ్ల ధనాన్ని దోచుకెళ్లే దొంగగా మారతాడు. 50 కోట్ల రూపాయల లక్ష్యం. ఎందుకు? ప్రజా విశ్వవిద్యాలయం నిర్మించడానికి. రాజైనా పేదైనా పెద్ద కులం వాడైనా చిన్న కులం వాడైనా హిందువైనా ముస్లిం అయినా అర్థమైన చదువు చదువుకోవాలంటే ఆ విశ్వవిద్యాలయంలో ఉచితం. అలాంటి విశ్వవిద్యాలయం కడతాడు.

కాని చట్టం ఊరికే ఉండదు.

తన పని తాను చేసుకుపోతుంది. అర్జున్‌ను అరెస్ట్ చేస్తుంది. ఆరేళ్ల జైలు శిక్ష. కాని ఒక ఉదాత్తమైన ఆశయం ఎదుట ఆ శిక్ష ఏపాటి? అర్జున్ విడుదలవుతాడు. ప్రజా విశ్వ విద్యాలయం ఉనికిలోకి వస్తుంది. కాని అదొక్కటే ఏం సరిపోతుంది? ఎక్కడని సరిపోతుంది. యోగ్యులైన విద్యార్థులు అర్థమైన విద్య కోసం ఆక్రందనలు చేస్తూనే ఉన్నారు.

బహుశా చేస్తూనే ఉంటారు.

శంకర్ ఫార్ములా



తమిళంలో భారీ నిర్మాతగా పేరుబడ్డ కుంజుమోహన్ శంకర్‌కు దర్శకుడిగా అవకాశం ఇచ్చి 1993లో తీసిన సినిమా 'జెంటిల్‌మేన్'. అదే పేరుతో ఏ.ఎం.రత్నం అనువదించగా ఇక్కడ కూడా సూపర్ హిట్ అయ్యింది. అప్పటికి ఉన్న ఇతివృత్తాలకు భిన్నంగా ఈ సినిమా ఇతివృత్తం ఉండటంతో ప్రేక్షకులు సినిమాను భారీగా ఆదరించారు. దానికి తోడు భారీ ఖర్చు పెట్టి సినిమా తీయడం కూడా లాభించింది. షోలే తరహాలో సినిమా ప్రారంభంలోనే రైలు మీదుగా ఎగిరే మోటర్ సైకిళ్లు, జీపుల వంటి భారీ చేజ్ పెట్టి ప్రేక్షకులకు షాక్ ఇస్తాడు శంకర్. ఈ సినిమాతో మొదలైన శంకర్-ఏ.ఆర్.రెహమాన్ జోడి ఇప్పటికీ కొనసాగుతోంది. మొదటిసారి తెలుగువారు బాలూ గొంతు కాకుండా సురేశ్ పీటర్స్, షావుల్ హమీద్ వంటి ఇతర గాయకుల గొంతును విన్నారు. ఈ సినిమాలోని 'చికుబుకు చికుబుకు రైలే' పాట సినిమా హిట్ కావడానికి ఒక ప్రధాన కారణమైంది. అందులో ప్రభుదేవా, ఐటమ్ గర్ల్‌గా గౌతమి కనిపించి ఊపు తెచ్చారు. పాట మధ్యలో రాజు సుందరం కనిపించి తన మార్కు స్టెప్పులు వేసి అలరిస్తాడు. ఈ సినిమా చిరంజీవి హీరోగా మహేశ్‌భట్ దర్శకత్వంలో హిందీలో రీమేక్ అయిన సంగతి ఎంతమందికి గుర్తుందో చెప్పలేము. ఒకప్పుడు భారీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కుంజుమోహన్, ఏ.ఎం.రత్నంలు ఆ స్థాయి సినిమాలకు దూరమవడం ఒక వాస్తవం. శంకర్ 2.0 నుంచి ఏదో ఒకనాటికి విడుదలవుతాడనే ఆశిద్దాం.

* * *

ఎస్.ఏ.చంద్రశేఖర్ అని తమిళంలో ఒక దర్శకుడు ఉన్నాడు. ఇప్పుడు సూపర్‌స్టార్‌గా వెలుగుతున్న విజయ్ తండ్రి. తమిళంలో 'సట్టమ్ ఒరు ఇరుట్టరై' అనే సినిమా తీశాడు. హీరో తన తల్లిదండ్రులను చంపిన హంతకులను చట్టానికి దొరక్కుండా చంపుతాడు. అదీ కథ. పెద్ద హిట్టయ్యి ఆ సినిమాలో నటించిన విజయ్‌కాంత్‌ని హీరోని చేసింది. తెలుగులో 'చట్టానికి కళ్లులేవు'గా, హిందీలో 'అంధా కానూన్'గా పెద్ద హిట్ అయ్యింది. ఆ చంద్రశేఖర్ శిష్యుడే దర్శకుడు ఎస్.శంకర్. చట్టం లొసుగులను గురువు పర్సనల్ కారణాలకు వాడుకుంటే శిష్యుడు సంఘపరమైన కారణాలకు వాడుతూ తన తొలి సినిమాగా 'జెంటిల్‌మేన్' తీశాడు. ఆ తర్వాత శంకర్ ధోరణి అంతా ఈ బాణీలోనే సాగింది. సమాజానికి మేలు చేయడం కోసం చట్టం అంగీకరించని పద్ధతిలో హీరో తిరగబడటమే అతడి కథలు. 'జెంటిల్‌మేన్' మొదటిసారి ఒక సామాజిక దురవస్థను చర్చించడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే నీతిని కూడా రంజింప చేస్తూ చెప్పాలి. శంకర్ అలా చెప్పడం వల్లే సినిమా నిలిచింది.

* * *

'జెంటిల్‌మేన్'లో గగుర్పాటు కలిగించే సన్నివేశాలున్నాయి. వినీత్ ఆత్మహత్య చేసుకుని మరణించాక అర్జున్ నిశ్చేష్టుడై వచ్చి శవానికి చుట్టిన బ్యాండేజ్ విప్పితే తల నుంచి మెదడు బయటకు వస్తుంది. దానిని పట్టుకుని తిరుగుతూ అందరికీ చూపుతూ విలపిస్తాడు అర్జున్. అలాగే ఆత్మహత్య చేసుకోబోయే ముందు మనోరమ ఒకసారి కొడుకుని పిలిచి కళ్లారా చూసుకోవడం కంటిచెమ్మను తెప్పిస్తుంది. ఇలాంటి సన్నివేశాలు రాసుకున్న శంకరే హీరోయిన్ మధుబాల చెల్లెలుగా శుభశ్రీని ప్రవేశపెట్టి కుర్రాళ్లకు హుషారు కలిగించే సన్నివేశాలు అల్లుతాడు. హాస్యజంట గౌండర్‌మణి, సెంథిల్ తమ చెణుకులతో నవ్విస్తారు. సూపర్‌మాల్‌లో దొంగతనం చేసి పారిపోతుండగా పోలీసులు వెంటపడితే గౌండర్ మణి హడావిడిగా ఒక బట్టలషాపులో దూరగా సేల్స్ గర్ల్ వచ్చి 'వాడ్డాయు వాంట్ సార్' అంటుంది. గౌండర్ మణి చటుక్కున 'పీస్ ఆఫ్ మైండ్' అంటాడు. దీనిని త్రివిక్రమ్ వాడాడు. శంకర్‌కు పదార్థం వండటం తెలుసు. దాని మీద ఆకర్షణగా తగరపు కాగితం అద్దడం కూడా తెలుసు. ఈ రెండూ కలిసి రుచి కలిగించిన సినిమా 'జెంటిల్‌మేన్'.

* * *

ఫిబ్రవరి మార్చ్ నెలలు వస్తే న్యూస్ పేపర్లలో తల్లిదండ్రుల సంఘాలు 'స్కూళ్ల ఫీజులు తగ్గించమని' ప్రభుత్వానికి వినతి చేస్తున్న వార్తలు కనిపిస్తాయి. ప్రభుత్వం కూడా తగిస్తాం, చర్యలు తీసుకుంటాం అంటూ ఉంటుంది. స్కూలు యాజమాన్యాలు మాత్రం చక్కగా కాఫీలు తాగుతూ సెల్‌ఫోన్లు చూసుకుంటూ దండాల్సిన దానికి రూపాయి తగ్గకుండా దండుకుంటూ ఉంటాయి.

ఖరీదైన వస్తువును కొనుక్కున్నంత కష్టంగా మెరుగైన చదువును కొనుక్కునే దురవస్థ మారలేదు.

లాంగ్ కోట్ వేసుకొని నల్ల కళ్లద్దాలతో 'జెంటిల్‌మేన్' వస్తే బాగుండు. కొల్లగొడితే బాగుండు.

కమాన్ జెంటిల్‌మేన్.

– కె



● నాగార్జున

డిష్యూం.. డిష్యూం

ఇన్వెస్టిగేషన్‌లో ప్రొగెస్ వచ్చింది. క్లూ దొరికింది. అందుకే ముంబై వెళ్లి విలన్స్‌ను రఫ్ఫాడిస్తున్నారు హీరో నాగార్జున. మామూలుగా కాదు.. గన్‌తో చేజ్ చేస్తూ, పంచ్ మీద పంచ్‌లిస్తూ కుమ్మేస్తున్నారు. అంటే.. ముంబైలో డిష్యూం..డిష్యూం అన్నమాట. నాగార్జున హీరోగా కంపెనీ పతాకంపై సుధీర్ చంద్రతో కలిసి రామ్‌గోపాల్ వర్మ స్వీయదర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి 'శపథం: మై రివెంజ్ కంప్లీట్స్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారని టాక్. ఇందులో పోలీసాఫీసర్ పాత్రలో నాగార్జున నటిస్తున్న సంగతి తెలిసిందే. ''బాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ ఐజా షేక్ సారథ్యంలో నాగార్జున, అజయ్, షాయాజీ షిండే కాంబినేషన్‌లో ఫైట్ సీన్స్‌ను తెరకెక్కిస్తున్నాం. ముంబైలోని ఎస్సెల్ వరల్డ్ అనే ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌లో చేజింగ్ సీన్స్ కూడా తీస్తున్నాం. మార్చి 10వరకు కొనసాగే ఈ షెడ్యూల్‌లో మరికొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేయడానికి ప్లాన్ చేశాం'' అని చిత్రబృందం పేర్కొంది.

మార్చిలో పెళ్లి?



● శ్రియ

'ఇంతకీ మీ పెళ్లెప్పుడు?' అనే ప్రశ్నను కథానాయికల ముందుంచితే.. జనరల్‌గా వారి సమాధానం దాదాపు ఒకేలా ఉంటుంది. 'అప్పుడేనా? ప్రస్తుతం సినిమాలతో బిజీ. పెళ్లి చేసుకునే తీరికెక్కడిది. అందుకు చాలా టైమ్ ఉంది' అంటారు. అదే ప్రశ్న శ్రియను అడిగితే.. డిఫరెంట్ ఆన్సర్ వస్తుంది. ఆ ఆన్సర్‌లో ఆగ్రహం ఉంటుంది. 'మీ పెళ్లెప్పుడు?' అనే ప్రశ్న వింటే చాలు.. 'మైండ్ యువర్ బిజినెస్' అని ఘాటుగా సమాధానమిస్తారు. ఆ సంగతలా ఉంచితే.. తాజాగా రష్యాకు చెందిన ఓ వ్యాపారవేత్తతో శ్రియ వివాహం జరగనుందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. సౌత్‌లో ఇప్పుడిదే హాట్ టాపిక్. ఆ యువకుని కుటుంబసభ్యులతో పెళ్లి విషయంపై శ్రియ కుటుంబం మాట్లాడిందని భోగట్టా. పెళ్లికి రెండు కుటుంబాలూ సమ్మతం తెలిపాయని సమాచారం. మార్చిలో వీరి వివాహం రాజస్థాన్‌లో జరగనుందని టాక్. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల మధ్య వివాహం సింపుల్‌గా జరపాలని ప్లాన్ చేస్తున్నారట. 'మీ పెళ్లెప్పుడు?' అనే ప్రశ్నకు మండిపడుతున్న శ్రియ.. ఈ వార్తకు ఎలా స్పందిస్తారో చూడాలి.

ఆ పాట రీమిక్స్ అనగానే టెన్షన్ పడ్డా

"ఒక్కో డైరెక్టర్ టేకింగ్ ఒక్కో విధంగా ఉంటుంది. 'ఇంటిలిజెంట్' విషయానికొస్తే వినాయక్‌గారి టేకింగ్ భిన్నంగా అనిపించింది. నా క్యారెక్టర్‌కి ఎక్కువ నటనకు స్కోప్ ఉంది. అందుకే ఈ సినిమా ఒప్పుకున్నాను" అని హీరోయిన్ లావణ్య త్రిపాఠి అన్నారు. సాయిధరమ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంటగా వీవీ వినాయక్ దర్శకత్వంలో సి.కల్యాణ్ నిర్మించిన 'ఇంటిలిజెంట్' ఈ నెల 9న విడుదలవుతోంది. ఈ సందర్భంగా లావణ్య చెప్పిన విశేషాలు...



● లావణ్య త్రిపాఠి

- 'ఇంటిలిజెంట్'లో నా పాత్ర పేరు సంధ్య. అమెరికాలో చదువుకుని, ఇండియా వచ్చి తండ్రికి బిజినెస్‌లో సహాయం చేస్తుంటా. సంధ్య కొంచెం కోపిష్టి. రియల్ లైఫ్‌లో నేనలా కాదు. హీరో తన ఇంటెలిజెన్స్‌తో విలన్లని ఎలా ఎదుర్కొన్నాడన్నదే కథ. అందుకే సినిమాకి ఆ టైటిల్ పెట్టారు.
- తేజ్ (సాయిధరమ్ తేజ్) ఎప్పుడూ ఫన్నీగా ఉంటాడు. మంచి డ్యాన్సర్. నేను పని చేసిన హీరోల్లో తేజ్ చాలా కంఫర్ట్. నా గత సినిమాల కంటే ఈ చిత్రంలో ఎక్కువ డ్యాన్సులు చేశా. అందుకోసం బాగా ప్రాక్టీస్ చేశా.
- వినాయక్‌గారు చాలా సింపుల్‌గా ఉంటారు. ఆయనకు కావాల్సింది మా చేత సులభంగా రాబట్టుకున్నారు. మమ్మల్నందర్నీ చిన్న పిల్లల్లా చూసుకున్నారు. కల్యాణ్‌గారికి సినిమా అంటే ప్యాషన్. ఎప్పుడూ సెట్స్‌లోనే ఉంటూ షూటింగ్‌ను ఎంజాయ్ చేసేవారు.
- చిరంజీవిగారి 'చమకు చమకు..' పాట రీమిక్స్ అనగానే కొంత టెన్షన్ పడ్డా. చిరంజీవిగారు చేసిన ఆ సాంగ్ రీమేక్ అంటే టెన్షన్ ఉంటుంది కదా. నేను ఆయన అభిమానిని. చిరంజీవిగారు, విజయశాంతిగారి స్థాయిలో చేయడం సాధ్యం కాదు. ప్రేక్షకులకు నచ్చేలా చేయడానికి మా ప్రయత్నం చేశాం.
- భిన్నమైన కథలను ఎంచుకునే వీలు హీరోయిన్లకు తక్కువ. ఆ విషయంలో హీరోలకు మంచి అడ్వాంటేజ్. కథానాయికలకు కూడా భిన్నమైన కథలు ఎంచుకునే అవకాశం రావాలని కోరుకుంటున్నా. నా మటుకు నేను వచ్చిన కథల్లో నటిగా నాకు మంచి పేరు తెచ్చేవి సెలెక్ట్ చేసుకుంటున్నాను.
- నేను కొన్ని సినిమాల నుంచి తప్పుకున్నాననే వార్తలు వచ్చాయి. అన్ని వార్తల్లోనూ నిజం ఉండకపోవచ్చు. నాకు కొందరితో విభేదాలు వచ్చాయని కూడా ప్రచారం జరిగింది. అది కూడా నిజం కాదు. అందరితోనూ ఫ్రెండ్లీగా ఉంటున్నాను.



● హృతిక్ రోషన్

వారణాసి వెళ్లారు హృతిక్ రోషన్. వారం రోజులు అక్కడే ఉంటారట. పర్సనల్ లైఫ్ కోసం కాదు. ప్రొఫెషనల్ లైఫ్ కోసం. బీహార్ గణిత శాస్త్రవేత్త, సూపర్ 30 వ్యవస్థాపకుడు ఆనంద్‌కుమార్ జీవితం ఆధారంగా విశాల్ బాల్ దర్శకత్వంలో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతున్న సినిమా 'సూపర్ 30'. గత నెల 22న ఆరంభమైన ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం వారణాసిలో జరుగుతోంది. ఇందులో హృతిక్ రోషన్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ లుక్‌కి మంచి స్పందన లభిస్తోంది. సినిమా టైటిల్‌ని మార్చి సూపర్ 100 అని లుక్‌ని హృతిక్ అభిమానులు ప్రశంసిస్తున్నారు. బీహార్, పాట్నా బ్యాక్‌డ్రాప్ సీన్స్‌ని అక్కడ తీయడంతో పాటు ముంబైలో తయారు చేయించనున్న బీహార్, పాట్నా సెట్స్‌లోనూ తీయాలనుకుంటున్నారట. మే కల్లా ఈ చిత్రాన్ని కంప్లీట్ చేసి, తన ఇద్దరు కుమారులతో హాలిడేస్‌ను ఎంజాయ్ చేయడానికి ప్లాన్ చేశారట హృతిక్. ఈ ట్రిప్ తర్వాతనే సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్, వాణీ కపూర్ ముఖ్య తారలుగా రూపొందనున్న సినిమా షూటింగ్ మొదలవుతుందని బీటౌన్ టాక్. 'సూపర్ 30'ని వచ్చే ఏడాది జనవరి 25న రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ చిత్రంలో సైఫ్ అలీ ఖాన్ కుమార్తె సారా అలీఖాన్ హీరోయిన్‌గా నటించనున్నారట.



● సురభి

శ్రీనివాస కల్యాణంలో?

'బీరువా, ఎక్స్‌ప్రెస్ రాజా, జెంటిల్‌మతన్, ఒక్క క్షణం' చిత్రాల్లో అందం, అభినయంతో ఆకట్టుకున్న సురభి తాజాగా మరో క్రేజీ ఆఫర్ దక్కించుకున్నారట. నితిన్ హీరోగా సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో 'దిల్' రాజు 'శ్రీనివాస కల్యాణం' సినిమా నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ఇద్దరు కథానాయిలకు చోటు ఉందట. ఓ హీరోయిన్‌గా పూజా హెగ్డేని ఖరారు చేశాయట చిత్రవర్గాలు. మరో హీరోయిన్‌గా సురభిని సెలెక్ట్ చేశారని ఫిల్మ్‌నగర్‌లో వార్తలు వినిపిస్తున్నాయి.

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబర్-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com

ఐఎస్ఐలో ప్రవేశాలు, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్స్

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ).. కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్, తేజ్‌పూర్, గిరిధ్‌లోని తన సెంటర్లలో 2018-19కి గాను బీస్టాట్ (ఆనర్స్), బీమ్యాథ్స్ (ఆనర్స్), ఎంస్టాట్, ఎంమ్యాథ్స్, ఎంఎస్ (క్యూఈ/ క్యూఎంఎస్/ఎల్ఐఎస్), ఎంటెక్ (సీఎస్/సీఆర్ఎస్/క్యూఆర్ఓఆర్), పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సుల్లో ప్రవేశానికి; స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, క్వాంటిటేటివ్ ఎకనమిక్స్, కంప్యూటర్ సైన్స్, క్వాలిటీ, రిహాబిలిటీ అండ్ ఆపరేషన్స్ రీసెర్చ్, ఫిజిక్స్, జియాలజీ, బయలాజికల్ సైన్స్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగాల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)కు దరఖాస్తులు కోరుతోంది. సంబంధిత కోర్సులు, విభాగాలను బట్టి ఇంటర్మీడియెట్/బ్యాచిలర్ డిగ్రీ/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. చివరి తేదీ మార్చి 9, 2018. దరఖాస్తు రుసుం, రిజర్వేషన్లు, సీట్లు తదితర పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.isical.ac.in

జాబ్ పాయింట్



- అర్హతలు
- వేతన శ్రేణి
- ఎంపిక విధానం
- పరీక్ష వివరాలు
- దరఖాస్తు విధానం
- ముఖ్య తేదీలు

ఐడీబీఐ బ్యాంక్ — 760 ఖాళీలు

ఐడీబీఐ బ్యాంకు.. 760 ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులు మూడేళ్లు కాంట్రాక్టు వ్యవధిలో పనిచేయాల్సి ఉంటుంది. దీన్ని విజయవంతంగా పూర్తిచేసుకుంటే అభ్యర్థి పనితీరు, ప్రవర్తన ఆధారంగా అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్ ఏ) హోదాలో నియమిస్తారు.

- **పోస్టు:** ఎగ్జిక్యూటివ్.
- **మొత్తం ఖాళీలు:** 760 (ఎస్సీ-122+ఎస్టీ-56+ఓబీసీ-202+ అన్‌రిజర్వ్‌డ్-380).
- **వేతనం:** కాంట్రాక్టు వ్యవధిలో మొదటి ఏడాది రూ.17,000; రెండో ఏడాది రూ.18,500; మూడో ఏడాది రూ.20,000. కాంట్రాక్టు వ్యవధి విజయవంతంగా పూర్తిచేస్తే అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్ ఏ) హోదా వేతన శ్రేణి అందుతుంది.
- **అర్హతలు:** కనీసం 60 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ కేటగిరీలకు 55 శాతం) మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ/తత్సమాన విద్యలో ఉత్తీర్ణత.
- **వయసు:** 2018, జనవరి 1 నాటికి 20-25 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీలకు నిబంధనల మేర గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాతపరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రి-రిక్రూట్‌మెంట్ మెడికల్ టెస్ట్.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆన్‌లైన్ విధానంలో 150 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో టెస్ట్ ఆఫ్ రీజనింగ్, టెస్ట్ ఆఫ్ వర్కింగ్ ఇంగ్లిష్ లాంగ్వేజ్, టెస్ట్ ఆఫ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగం నుంచి 50 చొప్పున మొత్తం 150 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు కేటాయిస్తారు. ప్రతి తప్పు సమాధానానికి 1/4వ వంతు మార్కు కోత విధిస్తారు. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. రాతపరీక్షలో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ జాబితా నుంచి డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు. అనంతరం ప్రి-రిక్రూట్‌మెంట్ మెడికల్ టెస్ట్ నిర్వహించి తుది ఎంపిక నిర్వహిస్తారు.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ-రూ.150 (ఇంటిమేషన్ చార్జీ మాత్రమే); మిగిలిన అభ్యర్థులకు రూ.700 (అప్లికేషన్ ఫీ+ఇంటిమేషన్ చార్జీ).
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 28, 2018.
- **వెబ్‌సైట్:** www.idbi.com

ఈస్ట్ సెంట్రల్ రైల్వే — 1898 ఖాళీలు

ఈస్ట్ సెంట్రల్ రైల్వే (ఈసీఆర్)లోని 1,898 అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తూ రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టు:** అప్రెంటీస్.
- **డివిజన్లు/యూనిట్ల వారీ ఖాళీలు:** ధనపూర్- 626; ధన్‌బాద్-142; మొగల్‌సరాయ్-844; సమస్తిపూర్-70; ప్లాంట్ డిపో (మొగల్‌సరాయ్)-116; మెకానికల్ వర్క్‌షాప్ (సమస్తిపూర్)-100.
- **ట్రేడ్ విభాగాల వారీ ఖాళీలు:** ఫిట్టర్-826, వెల్డర్ (జీఅండ్ఈ)-117, మెకానిక్ (డీజిల్)-150, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ మెకానిక్-84, ఫోర్జర్ అండ్ హీట్ ట్రీటర్-20, కార్పెంటర్-18, ఎలక్ట్రానిక్ మెకానిక్-280, పెయింటర్ (జనరల్)-16, ఎలక్ట్రీషియన్-192, వైర్‌మ్యాన్-98, టర్నర్-41, మెషినిస్ట్-30, ఎంఎంటీఎం-2, లేబొరేటరీ అసిస్టెంట్ (సీపీ)-4, మెకానిక్ (ఎంవీ)-8, గ్రిండర్/మెషినిస్ట్-12.
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి/తత్సమాన విద్యతోపాటు సంబంధిత ట్రేడ్ విభాగంలో ఐటీఐ (ఎన్‌సీవీటీ/ఎస్‌సీవీటీ).
- **వయసు:** 2018, జనవరి 30 నాటికి 16-24 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** మార్కుల (పదోతరగతి+ఐటీఐ) మెరిట్ ఆధారంగా.
- **దరఖాస్తు రుసుం:** రూ.100; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మహిళ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 28, 2018.
- **వెబ్‌సైట్:** www.rrcecr.gov.in

ఎయిమ్స్ రాయ్‌పూర్.. — 72 ఖాళీలు

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉన్న ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. 72 బోధన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్-27; అసోసియేట్ ప్రొఫెసర్-45.
- **బోధన విభాగాల వారీ ఖాళీలు:** అనస్థీసియాలజీ-3; బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ-5; కార్డియోథెరసిస్ సర్జరీ-5; కార్డియాలజీ-1; డెర్మటాలజీ-2; ఎండ్రోక్రినాలజీ అండ్ మెటబాలిజమ్-2; గ్యాస్ట్రోఎంట్రాలజీ-2; జనరల్ మెడిసిన్-5; జనరల్ సర్జరీ-3; హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్-1; మెడికల్ ఆంకాలజీ/హెమటాలజీ-4; నియోనటాలజీ-3; నెఫ్రాలజీ-1; న్యూరాలజీ-2; న్యూరోసర్జరీ-4; న్యూక్లియర్ మెడిసిన్-3; పల్మనరీ మెడిసిన్-1; రేడియో డయాగ్నసిస్-6; రేడియోథెరపీ-1; సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ-6; సర్జికల్ ఆంకాలజీ-6; యూరాలజీ-6.
- **వేతనం:** అసిస్టెంట్ ప్రొఫెసర్-రూ.1,00,000; అసోసియేట్ ప్రొఫెసర్-రూ.1,88,000.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను బట్టి డీఎం/ఎంసీహెచ్/ఎండీ/ఎంఎస్/మాస్టర్స్ డిగ్రీ/తత్సమాన విద్యతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం ఉండాలి.
- **వయసు:** దరఖాస్తు గడువు ముగిసే నాటికి 50 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు రుసుం:** రూ.1,000; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మహిళ కేటగిరీలకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఫిబ్రవరి 26, 2018.
- **వెబ్‌సైట్:** www.aiimsraipur.edu.in

ఎయిమ్స్ భోపాల్ — 700 ఖాళీలు

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. 700 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్ గ్రేడ్ 1)- 100; నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్ గ్రేడ్ 2)-600.
- **వేతనశ్రేణి:** రూ.9,300-రూ.34,800.
- **అర్హతలు:** సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌కు నాలుగేళ్ల బీఎస్సీ (నర్సింగ్)/బీఎస్సీ (పోస్ట్ సర్టిఫికెట్)/బీఎస్సీ (పోస్ట్ బేసిక్)/తత్సమాన విద్యతోపాటు ఏదైనా స్టేట్/ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌లో నర్స్/నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్ట్రేషన్. అలాగే ఏదైనా 200 బెడ్‌ల హాస్పిటల్/హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో స్టాఫ్ నర్స్ గ్రేడ్ 2 హోదాలో కనీసం మూడేళ్ల ఉద్యోగానుభవం; నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు బీఎస్సీ (ఆనర్స్) నర్సింగ్/బీఎస్సీ (నర్సింగ్)/బీఎస్సీ (పోస్ట్ సర్టిఫికెట్)/పోస్ట్ బేసిక్ బీఎస్సీ (నర్సింగ్)/డిప్లొమా (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ). ఏదైనా స్టేట్/ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌లో నర్స్/నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్ట్రేషన్. అలాగే ఏదైనా 50 పడకల ఆస్పత్రిలో కనీసం రెండేళ్ల ఉద్యోగానుభవం.
- **వయసు:** సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌కు 21-35 ఏళ్ల లోపు; నర్సింగ్ ఆఫీసర్‌కు 21-30 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ), స్కిల్ టెస్ట్/ప్రొఫిషియెన్సీ టెస్ట్.
- **సీబీటీ పరీక్ష కేంద్రాలు:** భోపాల్, భువనేశ్వర్, చెన్నై, గువాహటి, గ్వాలియర్, ఇండోర్, జబల్పూర్, జోధ్‌పూర్, కోల్‌కతా, మొహాలీ, పుణె.
- **దరఖాస్తు రుసుం:** రూ.1,000; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/మహిళ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్‌కాపీ ప్రింటవుట్‌కు సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జతచేసి కవరులో ఉంచి 'ది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎంఎస్), అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఫస్ట్ ఫ్లోర్ ఆఫ్ మెడికల్ కాలేజ్ బిల్డింగ్, సాకేత్ నగర్, భోపాల్-462020 (మధ్యప్రదేశ్)' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 6, 2018.
- **హార్డ్‌కాపీ చేరడానికి చివరి తేదీ:** మార్చి 20, 2018.
- **వెబ్‌సైట్:** www.aiimsbhopal.edu.in

ఐఓసీఎల్ — 700 ఖాళీలు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్).. సదరన్ రీజియన్ మార్కెటింగ్ డివిజన్‌లో 350, వెస్టర్న్ రీజియన్ మార్కెటింగ్ డివిజన్‌లో 350 అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ రెండు వేర్వేరు ప్రకటనలు విడుదలయ్యాయి.

- **పోస్టులు:** ట్రేడ్ అప్రెంటీస్, టెక్నీషియన్ అప్రెంటీస్; సదరన్ రీజియన్‌లో కేవలం ట్రేడ్ అప్రెంటీస్ పోస్టులు మాత్రమే ఉండగా, వెస్టర్న్ రీజియన్‌లోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో టెక్నీషియన్, మిగిలిన రాష్ట్రాల్లో ట్రేడ్ పోస్టులు ఉన్నాయి.
- **విభాగాలు:** ట్రేడ్‌లో.. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, మెషినిస్ట్, అకౌంటెంట్; టెక్నీషియన్‌లో.. మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్.
- **మొత్తం ఖాళీలు:** సదరన్ రీజియన్‌లో 350 (అన్‌రిజర్వ్‌డ్-199+ఓబీసీ ఎన్‌సీఎల్-89+ఎస్సీ-54+ఎస్టీ-8); వెస్టర్న్ రీజియన్‌లో 350 (అన్‌రిజర్వ్‌డ్-202+ఓబీసీ ఎన్‌సీఎల్-61+ఎస్సీ-32+ఎస్టీ-52).
- **రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీ ఖాళీలు:** సదరన్ రీజియన్‌లో తమిళనాడు అండ్ పుదుచ్చేరి-149; కర్ణాటక-69; కేరళ-46; తెలంగాణ-42; ఆంధ్రప్రదేశ్-44; వెస్టర్న్ రీజియన్‌లో మహారాష్ట్ర-162; గుజరాత్-105; గోవా-8; మధ్యప్రదేశ్-58; ఛత్తీస్‌గఢ్-14; దాద్రా అండ్ నాగర్ హవేలీ-3.
- **శిక్షణ వ్యవధి:** 12 నెలలు.
- **స్టైపెండ్:** నిబంధనల మేరకు.
- **అర్హతలు:** ట్రేడ్ అప్రెంటీస్‌లోని అకౌంటెంట్‌కు కనీసం 50 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ-45 శాతం) మార్కులతో ఏదైనా డిగ్రీ, మిగిలిన వాటికి పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ; టెక్నీషియన్ అప్రెంటీస్‌కు సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిప్లొమా.
- **వయసు:** 2018, జనవరి 31 నాటికి 18-24 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ.
- **రాతపరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అభ్యర్థి ట్రేడ్ విభాగంతోపాటు, జనరల్ నాలెడ్జ్, అవేర్‌నెస్ అండ్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీల్లో మాత్రమే ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు. రాతపరీక్షలో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైన వారి జాబితా నుంచి మెరిట్ ఆధారంగా ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. రాతపరీక్షకు 85 శాతం, ఇంటర్వ్యూకు 15 శాతం వెయిటేజీ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** సదరన్ రీజియన్ పోస్టులకు ఫిబ్రవరి 19, 2018; వెస్టర్న్ రీజియన్ పోస్టులకు ఫిబ్రవరి 20, 2018.
- **వెబ్‌సైట్:** www.iocl.com

కోస్ట్ గార్డ్ — నేవిక్ (డొమెస్టిక్ బ్రాంచ్)

ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో నేవిక్ (డొమెస్టిక్ బ్రాంచ్) పోస్టులను టెన్త్ ఎంట్రీ-02/2018 బ్యాచ్ ద్వారా భర్తీచేసేందుకు అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు:** నేవిక్ (కుక్, స్టీవార్డ్).
- **వేతనం:** రూ.21,700+ఇతర అలవెన్సులు.
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే కుక్ అభ్యర్థులకు భారతీయ వంటకాల (శాకాహార, మాంసాహార) తయారీలో నైపుణ్యం, రేషన్ అకౌంటింగ్; స్టీవార్డ్ అభ్యర్థులకు మెనూ తయారీ, సర్వింగ్ (వడ్డించడం), హౌస్ కీపింగ్, వైన్ అండ్ స్టోర్స్ నిర్వహణలో ప్రావీణ్యం తప్పనిసరి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులతోపాటు ఏదైనా క్రీడా విభాగంలో జాతీయ/అంతర్రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ/ద్వితీయ/తృతీయ స్థానంలో నిలిచిన అభ్యర్థులకు పదో తరగతి మార్కుల్లో అయిదు శాతం సడలింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు (మెడికల్ స్టాండర్డ్స్):** ఎత్తు-157 సెం.మీ.; ఛాతీ-తగినంత ఉండి గాలి పీల్చినపుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచించగలగాలి; బరువు-ఎత్తు, వయసుకు అనుగుణంగా ఉండాలి (పదిశాతం ఎక్కువ/తక్కువ ఉన్నా పరిగణిస్తారు); దృష్టి సామర్థ్యం-6/36 (బెటర్ ఐ), 6/36 (వర్స్ ఐ) ఉండాలి. టాటూ (పచ్చబొట్లు) ఉండకూడదు.
- **వయోపరిమితి:** 2018, అక్టోబర్ 1 నాటికి 18-22 ఏళ్ల లోపు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ), మెడికల్ ఎగ్జామినేషన్.
- **రాతపరీక్ష విధానం:** ఇది ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇందులో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, మ్యాథమెటిక్స్, జనరల్ సైన్సెస్, జనరల్ ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్ (కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్), రీజనింగ్ (వెర్బల్, నాన్ వెర్బల్) అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులను ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు.
- **ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ):** ఇందులో 1.6 కి.మీ. దూరాన్ని 7 నిమిషాల్లోపు పరిగెత్తగలగాలి, 20 స్కాట్ అప్స్ (ఉఠక్ బైఠక్), 10 పుష్ అప్స్ తీయగలగాలి. పీఎఫ్‌టీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు రాతపరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ జాబితా తయారుచేసి మెడికల్ ఎగ్జామినేషన్‌కు ఎంపిక చేస్తారు. రాతపరీక్ష, పీఎఫ్‌టీ, మెడికల్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ జాబితా ప్రకారం నేవిక్ (డొమెస్టిక్ బ్రాంచ్) 02/2018 బ్యాచ్‌కు ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం:** ఫిబ్రవరి 10, 2018.
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018.
- **వెబ్‌సైట్:** www.joinindiancoastguard.gov.in

ఇండియన్ బ్యాంక్ — 21 ఖాళీలు

చెన్నైలోని ఇండియన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం.. 21 స్పోర్ట్స్ కోటా ఖాళీల భర్తీకి అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టులు:** ఆఫీసర్ (జేఎంజీ స్కేల్ 1), క్లర్క్.
- **క్రీడా విభాగాల వారీ ఖాళీలు:** బాస్కెట్ బాల్-6, క్రికెట్-7, వాలీబాల్-5, హాకీ-3.
- **వేతన శ్రేణి:** ఆఫీసర్-రూ.23,700-రూ.42,020; క్లర్క్-రూ.11,765-రూ.31,540.
- **అర్హతలు:** ఇంటర్మీడియెట్/తత్సమాన విద్య ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే ఆఫీసర్ పోస్టులకు సంబంధిత క్రీడా విభాగంలో దేశం తరపున ప్రాతినిధ్యం వహించి ఉండాలి. క్రికెట్ విభాగానికైతే రంజీ ట్రోఫీ/దులీప్ ట్రోఫీలో ప్రాతినిధ్యం వహించినా పరిగణిస్తారు. క్లర్క్ పోస్టులకు సంబంధిత క్రీడా విభాగంలో రాష్ట్రం తరపున జాతీయ స్థాయి సీనియర్/జూనియర్ పోటీల్లో ప్రాతినిధ్యం/కంబైన్డ్ యూనివర్సిటీ బృందాల్లో సభ్యుడుగా/యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ఏదైనా యూనివర్సిటీ తరపున లేదా ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌షిప్‌లో ఏదైనా డిస్ట్రిక్ట్ తరపున పాల్గొని తొలి మూడు స్థానాల్లో ఏదో ఒకటి పొంది ఉండాలి.
- **వయసు:** 2018, జనవరి 1 నాటికి 18-26 ఏళ్ల లోపు ఉండాలి.
- **ఎంపిక:** స్క్రీనింగ్ (వయసు, క్రీడా విజయాలు), ట్రయల్స్ (ఫిజికల్ ఫిట్‌నెస్, స్పీడ్ ఎండ్యూరెన్స్, గేమ్ స్కిల్), అచీవ్‌మెంట్స్, ఇంటర్వ్యూ (ఆఫీసర్ పోస్టులకు మాత్రమే).
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** మార్చి 3, 2018.
- **వెబ్‌సైట్:** www.indianbank.in

సెంట్రల్ రైల్వే — 21 ఖాళీలు

ముంబైలోని సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయం.. 21 స్పోర్ట్స్ కోటా ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది.

- **క్రీడా విభాగాల వారీ ఖాళీలు:** లెవెల్ 5/4 పే కేటగిరీలో స్విమ్మింగ్ (వ్యక్తిగత మెడ్లే)-1(పురుషులు); అథ్లెటిక్స్ (5 వేల మీటర్లు)-1 (మహిళలు), బాస్కెట్‌బాల్ (ఆల్‌రౌండర్)-1 (పురుషులు), క్రికెట్ (ఆల్‌రౌండర్)-2 (పురుషులు-1+మహిళలు-1); లెవెల్ 3/2లో పే కేటగిరీలో స్విమ్మింగ్ (బ్యాక్‌స్ట్రోక్)-1 (పురుషులు), వాటర్‌పోలో (ఆల్‌రౌండర్)-1 (పురుషులు), అథ్లెటిక్స్ (5 వేల మీటర్లు)-1 (మహిళలు), బాస్కెట్‌బాల్ (ఆల్‌రౌండర్)-1 (పురుషులు), బాక్సింగ్ (+91 కిలోలు అండ్ 81 కిలోలు)-2 (పురుషులు), బ్రిడ్జ్ (బ్రిడ్జ్ ప్లేయర్)-1 (పురుషులు), క్యూ స్పోర్ట్స్ (స్నూకర్)-1 (పురుషులు), క్రికెట్ (ఆల్‌రౌండర్)-2 (పురుషులు-1+ మహిళలు-1), పవర్ లిఫ్టింగ్ (63 కిలోలు)-1 (మహిళలు), షూటింగ్ (0.22 రైఫిల్ 3 పొజిషన్)-1 (పురుషులు/మహిళలు), వాలీబాల్ (సెంటర్ బ్లాకర్ అండ్ అటాకర్)-2 (మహిళలు)-2, రెజ్లింగ్ ఫ్రీ స్టయిల్ (74 కిలోలు అండ్ 86 కిలోలు)-2 (పురుషులు).
- **వేతనశ్రేణి:** లెవెల్ 5/4 కేటగిరీకి రూ.29,200-92,300/ రూ.25,500-రూ.81,100; లెవెల్ 3/2 కేటగిరీలో రూ.21,700-69,100/రూ.19,900-రూ.63,200.
- **అర్హతలు:** లెవెల్ 5/4 కేటగిరీలోని పోస్టులకు ఏదైనా గ్రాడ్యుయేషన్, లెవెల్ 3/2 కేటగిరీ పోస్టులకు ఇంటర్మీడియెట్/తత్సమాన విద్య లేదా పదోతరగతితోపాటు యాక్ట్ అప్రెంటీస్ కోర్స్/ఐటీఐ (ఎన్‌సీవీటీ/ఎస్‌సీవీటీ). అలాగే పోస్టును బట్టి సంబంధిత క్రీడా విభాగంలో ఒలింపిక్స్/అంతర్జాతీయ/జాతీయ/అంతర్రాష్ట్ర/రాష్ట్ర/విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో సీనియర్/జూనియర్ స్థాయిలో కనీసం తృతీయ స్థానం పొంది ఉండాలి/ప్రాతినిధ్యం వహించి ఉండాలి.
- **వయసు:** 2018, జూలై 1 నాటికి 18-25 ఏళ్ల లోపు ఉండాలి.
- **ఎంపిక:** క్రీడల్లో సాధించిన విజయాలు, ట్రయల్, ఆఫ్టర్ ట్రయల్.
- **దరఖాస్తు రుసుం:** రూ.500; ఎస్సీ/ఎస్టీ/మహిళ/మైనార్టీ/ఆర్థికంగా వెనకబడిన కేటగిరీల అభ్యర్థులకు రూ.250.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** ఫిబ్రవరి 20, 2018.
- **వెబ్‌సైట్:** www.cr.indianrailways.gov.in , www.indianrailways.gov.in

సాక్షి బిజినెస్
బుధవారం 7-2-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
561 ▼	168 ▼
34,196	10,498

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	6,970	▲ 2
డోజోన్స్	24,391	▲ 45
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,141	▼ 194
డాక్స్	12,393	▼ 295
షాంఘై	3,370	▼ 118
నికాయ్	21,610	▼ 1,072

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	65.10	65.23
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	91.14	91.32
€	యూరో	ఎస్‌బీఐ	80.89	81.05
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	60.11	60.23
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.43	51.53
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.41	49.51
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.58	18.47
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.95	18.64
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.23	11.73

'అమ్మే'రికా!!

అక్కడి మార్కెట్లు 4 శాతానికిపైగా పతనం

- ఆ దెబ్బతో ప్రపంచ మార్కెట్లన్నీ 'ఎర్ర'బాట
- మన మార్కెట్లలో ఆరో రోజూ కొనసాగిన క్షీణత
- ఇంట్రాడేలో సెన్సెక్స్ 1,274 పాయింట్లు
- చివర్లో కొనుగోళ్లతో 700 పాయింట్ల రికవరీ
- 561 పాయింట్ల నష్టంతో 34,196 వద్ద క్లోజ్
- 168 పాయింట్ల పతనంతో 10,498కి నిఫ్టీ
- అమెరికాలో బాండ్ ఈల్డ్స్ పెరగటంతో ఆందోళన
- దీనికితోడు వడ్డీ రేట్ల పెంపు భయాలు
- ఫలితం... షేర్ల నుంచి బాండ్లలోకి పెట్టుబడులు!
- దాని ఫలితంగానే స్టాక్ మార్కెట్ల కుదేలు
- ప్రపంచమంతా విస్తరించిన అమెరికా పతనం
- మనకేమో ఎల్‌టీసీజీ, ద్రవ్యలోటు భయాల తోడు



సాక్షి, బిజినెస్ విభాగం

***సో**మవారం అర్ధరాత్రి వరకూ అంతా బాగానే ఉంది. నాలుగైదు రోజులుగా మన మార్కెట్లు పడుతున్నా... అదంతా బడ్జెట్లో లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ విధించటం... కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించకపోవటం వంటి చర్యల వల్ల జరిగిందేమోననుకున్నారు. కానీ సోమవారంఅర్ధరాత్రి ఉన్నట్టుండి అమెరికా మార్కెట్లలో అమ్మకాల సునామీ మొదలైంది. చివరికి ఏకంగా నాలుగు శాతానికిపైగా నష్టాలతో ముగిశాయి. అప్పుడే అనుకున్నారంతా... ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై 'బేర్'ల పట్టు బిగిసిందని!!*

ఊహించినట్టే సింగపూర్‌లో ట్రేడయ్యే మన నిఫ్టీ (ఎస్‌జీఎక్స్) మంగళవారం ఉదయం ఏకంగా 300 పాయింట్లకు పైగా నష్టంతో ఆరంభమైంది. ఫలితం... మన మార్కెట్లదీ అదే పరిస్థితి. ఉదయం ఆరంభంలోనే ఒకదశలో సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లు; నిఫ్టీ 370 పాయింట్లు నష్టపోయాయి. ఈ సూచీలే కాదు !! ఐదుశాతం, పది శాతం సర్క్యూట్ల పరిధిలోని చాలా షేర్లు ఆరంభంలోనే అట్టడుగుకు జారిపోయాయి. అమ్మేవారే తప్ప వీటిని కొనేవారు లేరు. మిడ్‌క్యాప్ షేర్లదీ అదే పరిస్థితి. ఓ ఇరవై రోజుల కిందటిదాకా ఏడాది గరిష్ఠ స్థాయిలో ట్రేడయిన షేర్లు... తాజా సునామీతో ఏడాది కనిష్టానికి జారిపోయాయి. కాకపోతే మధ్యాహ్నానికి మన మార్కెట్లు కొంత తేరుకున్నాయి. చివర్లో మరోసారి అమ్మకాలు చోటు చేసుకోవటంతో చివరకు నిఫ్టీ 168 పాయింట్లు; సెన్సెక్స్ 561 పాయింట్లు నష్టపోయాయి. కాకపోతే మంగళవారం రాత్రి అమెరికా మార్కెట్లు ఆరంభంలో భారీ నష్టాలతో మొదలైనా... వేగంగా కోలుకుని మళ్ళీ లాభాల్లోకి వచ్చాయి. ముగింపులో ఎలా ఉంటాయో కానీ... ఆసియా, యూరప్ మార్కెట్లన్నిటా ఎరుపు తప్ప ఏమీ కనిపించటం లేదు. దీంతో ఈ పతనం ఇప్పట్లో ఆగేలా లేదన్న అంచనాలూ వెలువడుతున్నాయి.

10లక్షల కోట్లు ఆవిరి!

ఇన్వెస్టర్ల సంపద కరిపోతోంది. గత 2 రోజుల్లో రూ.5 లక్షల కోట్ల మేర హరించుకుపోయిన ఇన్వెస్టర్ల సంపద మంగళవారం మరో రూ.2.72 లక్షల కోట్లు ఆవిరైంది. మొత్తం మీద గత 6 ట్రేడింగ్ సెషన్లలో... ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ విలువ ఏకంగా రూ.10 లక్షల కోట్లు తగ్గింది. ఈ 6 సెషన్లలో రూ.9,90,477 కోట్లు తగ్గి రూ.1,45,22,830 కోట్లకు పడిపోయింది.

అమెరికన్ స్టాక్ మార్కెట్లలో మొదలైన ముసలానికి బడ్జెట్ ప్రకంపనలు కూడా తోడవటంతో మంగళవారం మన స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ స్టాక్ సూచీలు పతనబాటలోనే కొనసాగాయి. మన మార్కెట్ మొదలయ్యే సమయానికే ప్రపంచ మార్కెట్లన్నీ తీవ్రమైన 'రెడ్' జోన్‌లోకి ప్రవేశించాయి. మన సూచీలూ భారీ నష్టాలతో ఆరంభమయ్యాయి. సెన్సెక్స్ 1,004 పాయింట్ల నష్టంతో 33,753 పాయింట్ల వద్ద మొదలై... కొద్దిసేపటికే 1,274 పాయింట్ల నష్టంతో 33,483 పాయింట్లకు పడిపోయింది. ఇది మంగళవారం కనిష్ఠ స్థాయి. 2015 తర్వాత ఇంట్రాడేలో సెన్సెక్స్ ఈ స్థాయిలో పడిపోవడం ఇదే మొదటిసారి. ఇక నిఫ్టీ కూడా 372 పాయింట్ల నష్టంతో 10,295 పాయింట్ల వద్ద మొదలైంది. ఆ తర్వాత 390 పాయింట్ల నష్టంతో 10,276 పాయింట్ల కనిష్ట స్థాయిని తాకింది. అయితే షేర్లన్నీ బాగా నష్టపోవడంతో మధ్యాహ్నం తర్వాత వేల్యూ బయింగ్ చోటు చేసుకుంది. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంక్‌లు, ఆర్థిక రంగ షేర్లు కోలుకున్నాయి. దీంతో నష్టాలు కొంత రికవరీ అయ్యాయి. సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్ల వరకూ కోలుకుంది. మిడ్, స్మాల్ క్యాప్ షేర్లలో మాత్రం అమ్మకాల వెల్లువ కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 561 పాయింట్లు (1.61 శాతం) నష్టపోయి 34,196 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 168 పాయింట్లు (1.58 శాతం) పతనమై 10,498 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇది ఈ రెండింటికీ నెల రోజుల కనిష్ట స్థాయి.



6 రోజుల్లో.. 2,087 పాయింట్లు క్రాష్

డాలర్‌తో రూపాయి మారకం 17 పైసలు నష్టపోయి ఏడు వారాల కనిష్ట స్థాయి 64.24కు పడిపోవడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌పై గట్టి ప్రభావమే చూపించింది. గత 4 ట్రేడింగ్ సెషన్లలో రూపాయి 66 పైసలు నష్టపోగా... గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ మొత్తం 2,087 పాయింట్లు నష్టపోయింది. ప్రపంచ మార్కెట్ల పతనానికి అనుగుణంగానే మన మార్కెట్ కూడా క్షీణించిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వి.కె. విజయ్‌కుమార్ చెప్పారు. భారత్‌లోనూ షేర్ల విలువలు అధికంగా ఉన్నాయని, ముఖ్యంగా మిడ్, స్మాల్ క్యాప్ షేర్ల వేల్యుయేషన్లు అధికంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండటంతో ప్రపంచమార్కెట్లు పతనమవుతున్నాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఈక్విటీ లాభాలపై మూలధన లాభాల పన్ను, ద్రవ్యలోటు అంచనాల పెంపు.. ఈ ప్రతికూల ప్రభావం కూడా జత కావడంతో మన మార్కెట్ కూడా పతనమవుతోందని వివరించారు.

ఎందుకింత విలవిల?

ముసలం మొదలైంది అమెరికాలోనేనని చెప్పాలి. ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుండటంతో ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు పెరుగుతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. దీంతో గడిచిన నెల రోజులుగా బాండ్ ఈల్డ్స్ (బాండ్లపై రాబడి) పెరుగుతూనే ఉన్నాయి. 2009 తర్వాత అమెరికాలో వేతనాలు వేగంగా పెరుగుతున్నాయని గత శుక్రవారం వెల్లడైన గణాంకాలు తెలిపాయి. దీంతో కొనుగోళ్లు మరింతగా పుంజుకొని ద్రవ్యోల్బణం ఎగుస్తుందనే ఆందోళనలు నెలకొన్నాయి. వచ్చే నెలలో జరిగే ఫెడరల్ రిజర్వ్ సమావేశంలో వడ్డీరేట్లను పెంచవచ్చనే అంచనాలతో బాండ్ ఈల్డ్స్ 2.89 శాతానికి ఎగిశాయి. ఇది నాలుగేళ్ల గరిష్ఠ స్థాయి. బాండ్ ఈల్డ్స్ బాగా పెరగడం... షెడ్యూల్ కంటే ముందే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను పెంచుతుందన్న అంచనాలు... జనవరిలో అమెరికా స్టాక్ సూచీలు రికార్డ్ స్థాయిలకు ఎగియడం... ఈ కారణాలన్నిటితో ఇన్వెస్టర్లు షేర్లను విక్రయించి లాభాలు స్వీకరించడానికి ప్రాధాన్యమిచ్చారు. దీంతో డోజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ సోమవారం ఇంట్రాడేలో 6%కి పైగా నష్టంతో 1,600 పాయింట్లు పతనమైంది. పాయింట్ల పరంగా చూస్తే ఇంట్రాడేలో డోజోన్స్ చరిత్రలో ఇదే అతి పెద్ద పతనం. చివరకు 4.6% క్షీణతతో 1,175 పాయింట్ల నష్టంతో 24,346 పాయింట్ల వద్ద ముగిసింది. రెండు రోజుల్లోనే డోజోన్స్ 2,200 పాయింట్లు కుప్పకూలింది. నాస్‌డాక్, ఎస్ అండ్‌పీ 500 సూచీలు చెరో 4% నష్టపోయాయి. అమెరికా స్టాక్ మార్కెట్‌కు ఆరేళ్లలో అతి పెద్ద నష్టమిది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్మన్‌గా ఇటీవలే పగ్గాలు చేపట్టిన జెరోమి పావెల్ విధానాలపై అనిశ్చితి కూడా నష్టాలకు ఒక కారణమని నిపుణులంటున్నారు. కాగా సోమవారం నాటి అమెరికా స్టాక్ మార్కెట్ నష్టాలు మంగళవారం ప్రపంచ మార్కెట్లలో ప్రతిఫలించాయి. జపాన్ నికాయ్ 5%, హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్ 5%, షాంఘై 3.3% చొప్పున క్షీణించాయి. ఈ వార్త రాసే సమయానికి జర్మనీ డ్యాక్స్, ఫ్రాన్స్ సీఏసీ, బ్రిటన్ ఎఫ్‌టీఎస్‌ఈ సూచీలు 2% నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

మార్కెట్లో ఇంకా ఏం జరిగిందంటే...

- క్యూ3 ఆర్థిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో టాటా మోటార్స్ షేర్ 5.4 శాతం నష్టపోయి రూ.374 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా నష్టపోయిన షేర్ ఇదే.
- మొత్తం 31 సెన్సెక్స్ షేర్లలో టాటా స్టీల్ షేర్ మాత్రమే, అది కూడా స్వల్ప లాభాల్లో ముగిసింది. మిగిలిన 30 షేర్లు నష్టపోయాయి. ఇక నిఫ్టీలో ఐదు షేర్లు-బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండియా బుల్స్ హౌసింగ్, ఐషర్ మోటార్స్, టాటా స్టీల్ మాత్రమే లాభపడ్డాయి. మిగిలిన 45 షేర్లు నష్టపోయాయి.
- మరోవైపు బీఎస్‌ఈలో 225కు పైగా షేర్లు, బీఎస్‌ఈ 500 సూచీలో 50కి పైగా షేర్లు ఏడాది కనిష్ట స్థాయిలకు పడిపోయాయి. టాటా మోటార్స్, ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, క్యాస్ట్రాల్ ఇండియా, కమిన్స్ ఇండియా, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, ఇండియా సిమెంట్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేషన్ బ్యాంక్, దేనా బ్యాక్, యూకో బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఫోర్స్‌మోటార్స్, ఐడీఎఫ్‌సీ, ఎమ్‌సీఎక్స్, ఎమ్ఎమ్‌టీసీ షేర్లు ఇంట్రాడేలో 52 వారాల కనిష్ట స్థాయిలకు పడిపోయాయి.
- గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో పలు షేర్లు 20- 30% శ్రేణిలో పతనమయ్యాయి. వక్రంగీ, ఫోర్టిస్ హెల్త్‌కేర్, పీసీ జ్యువెలర్, రిలయన్స్ నేవల్, జస్ట్ డయల్, రెయిన్ ఇండస్ట్రీస్, ఐఎఫ్‌సీఐ, వోకార్డ్, అబన్ ఆఫ్‌షోర్, గ్రాఫైట్ ఇండియా, స్టెరిలైట్ టెక్నాలజీస్, ఉషా మార్టిన్, రెడింగ్టన్ ఇండియాలు ఈ భారీగా పతనమైన జాబితాలో ఉన్నాయి.
- రిలయన్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, ఎల్ అండ్ టీ, మహీంద్రా, హీరో మోటొకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, విప్రో, పవర్‌గ్రిడ్, బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా షేర్లు 3 శాతం వరకూ నష్టపోయాయి.

ఈ కరెక్షన్ మంచికే...: ఈ పతనం ఒకందుకు మంచిదేనని విశ్లేషకులంటున్నారు. ఈ సమయంలో మిడ్, స్మాల్ క్యాప్ షేర్లకు దూరంగా ఉండాలని, లార్జ్ క్యాప్ స్టాక్స్‌పై దృష్టి పెట్టాలని వారు సూచిస్తున్నారు. స్టాక్ మార్కెట్లో పెరిగేటపుడు లాభాల జోరు కంటే క్షీణించేటపుడు నష్టాలే తీవ్రంగా ఉంటాయని ఏంజెల్ బ్రోకింగ్ అనలిస్ట్ సుమీత్ చవాన్ చెప్పారు. ఈ పతనం మంచిదేనని, ఆకాశంలో ఉండే వేల్యుయేషన్లు వాస్తవ స్థాయికి వస్తాయని చెప్పారు. కొత్త ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో ప్రవేశించడానికి, దీర్ఘకాల ఇన్వెస్టర్లు మరింతగా ఇన్వెస్ట్ చేయడానికి ఈ పతనం పనికివస్తుందని వివరించారు.

పీఎన్‌బీ లాభం రూ.230 కోట్లు

మొత్తం ఆదాయంలో 8% వృద్ధి
- తగ్గిన మొండి బకాయిలు
- పెరిగిన కేటాయింపులు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.230 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత క్యూ3లో ఆర్జించిన నికర లాభం రూ.207 కోట్లతో పోలిస్తే 11% వృద్ధి సాధించామని బ్యాంక్ తెలిపింది. ఇతర ఆదాయం, నిర్వహణ ఆదాయాలు పెరగడంతో నికర లాభం పుంజుకుందని, అయితే కేటాయింపులు పెరగడంతో వృద్ధి కూడా పరిమితంగానే నమోదయిందని విశ్లేషకులు పేర్కొన్నారు.

ఎన్ఐఐ 7% అప్..: మొత్తం ఆదాయం రూ.14,124 కోట్ల నుంచి 8% వృద్ధితో రూ.15,257 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 7% వృద్ధితో రూ.3,989 కోట్లకు చేరుకుందని, రుణ వృద్ధి 17%గా ఉందని తెలిపింది. ఈ క్యూ3లో బ్యాంక్ రూ.558 కోట్ల నికర లాభం, రూ.4,123 కోట్ల నికర వడ్డీ ఆదాయం ఆర్జిస్తుందని విశ్లేషకులు అంచనా వేశారు.

మెరుగుపడిన రుణ నాణ్యత...: ఈ క్యూ3లో స్థూల మొండి బకాయిలు రూ.57,519 కోట్లకు, నికర మొండి బకాయిలు రూ.34,076 కోట్లకు తగ్గాయని పీఎన్‌బీ తెలిపింది. శాతాల పరంగా చూస్తే, స్థూల మొండి బకాయిలు 13.70% నుంచి 12.11%కి, నికర మొండి బకాయిలు 9.09% నుంచి 7.55 శాతానికి తగ్గాయి. పన్ను మినహా ఇతర అంశాలకు కేటాయింపులు రూ.2,562 కోట్ల నుంచి 74% (క్వార్టర్ ఆన్ క్వార్టర్ ప్రాతిపదికన 80%) వృద్ధితో రూ.4,467 కోట్లకు పెరిగాయి. ప్రభుత్వం చేయనున్న రూ.5,473 కోట్ల మూలధన పెట్టుబడులకు తమ డైరెక్టర్ల బోర్డ్ ఆమోదం తెలిపిందని పీఎన్‌బీ పేర్కొంది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో పీఎన్‌బీ షేరు 1.8% నష్టంతో రూ.160 వద్ద ముగిసింది.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- ఏడాది కనిష్టానికి టాటా మోటార్స్
- పడిపోతున్న మార్కెట్లో కొనుగోళ్ల సందడి
- మిడ్‌క్యాప్ షేర్లు క్రాష్
- దిగ్గజాలూ నష్టపోయారు...
- క్షణాల్లోనే రూ.5.4 లక్షల కోట్లు ఆవిరి
- బ్యాంక్ నిఫ్టీ ధమాల్: వెయ్యి పాయింట్లు డౌన్

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..
WWW.SAKSHIBUSINESS.COM
SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి
GET IT ON Google Play | Available on the App Store

నేడు ఆర్‌బీఐ పాలసీ నిర్ణయం

కీలక రేట్లు యథాతథంగా ఉంటాయని అంచనా



ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) రెండు రోజుల కీలక సమావేశం మంగళవారమిక్కడ ప్రారంభమైంది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో ప్రారంభమైన ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ సమావేశం కీలక రెపో రేటుపై బుధవారం నిర్ణయం తీసుకోనుంది. ఈ నిర్ణయాన్ని బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వెల్లడించే అవకాశముంది. బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు- రెపో ప్రస్తుతం ఆరేళ్ల కనిష్టస్థాయి 6%గా ఉంది. ద్రవ్యోల్బణం (డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.21%) భయాల నేపథ్యంలో రేటును యథాతథంగానే కొనసాగించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. గత ఏడాది ఆగస్టులో పావుశాతం రెపో రేటు తగ్గింది. అప్పటి నుంచి అదే స్థాయిలో కొనసాగుతోంది. కీలక పాలసీ రేటును యథాతథంగా కొనసాగింపునకు ఆర్‌బీఐ మొగ్గుచూపవచ్చని బ్యాంకర్లు, నిపుణులు భావిస్తున్నారు. రేటు తగ్గింపు అవకాశాలు తక్కువేనని స్వయంగా ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా అభిప్రాయపడ్డారు. రెపోతో పాటు రివర్స్ రెపో, సీఆర్ఆర్ వంటి కీలక రేట్లను కూడా ఈ ద్రవ్య విధాన కమిటీ సమీక్షిస్తుంది.

హీరో మోటోకార్ప్ లాభం రూ.805 కోట్లు



న్యూఢిల్లీ: ద్విచక్ర వాహనాల తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ. 805 కోట్ల నికర లాభం ఆర్జించింది. ఇది క్రితం ఆర్థిక సంవత్సరం నమోదైన రూ. 772 కోట్ల లాభంతో పోలిస్తే సుమారు 4 శాతం అధికం. మరోవైపు, తాజా క్యూ3లో మొత్తం ఆదాయం 5 శాతం వృద్ధితో రూ. 7,031 కోట్ల నుంచి రూ. 7,416 కోట్లకు పెరిగింది. వ్యయాలు సైతం 5.75 శాతం పెరిగి రూ. 5,945 కోట్ల నుంచి రూ. 6,287 కోట్లకు చేరాయి. హీరో మోటోకార్ప్.. 2017-18కి గాను రూ. 2 ముఖ విలువ గల షేరు ఒక్కింటిపై రూ. 55 మేర మధ్యంతర డివిడెండు ప్రకటించింది. మూడో త్రైమాసికంలో కూడా తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించినట్లు సంస్థ ఎండీ పవన్ ముంజల్ తెలిపారు. బీఎస్‌ఈలో మంగళవారం హీరో మోటోకార్ప్ షేరు సుమారు 3 శాతం క్షీణించి రూ. 3,543 వద్ద ముగిసింది.

నాట్కో మధ్యంతర డివిడెండు రూ.7



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫార్మా కంపెనీ నాట్కో 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.7 రెండవ మధ్యంతర డివిడెండు చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికరలాభం క్రితంతో పోలిస్తే 11.5 శాతం అధికమై రూ.217 కోట్లకు ఎగసింది. టర్నోవరు రూ.685 కోట్ల నుంచి రూ.573 కోట్లకు పడిపోయింది. ఏప్రిల్-డిసెంబర్ కాలంలో రూ.1,454 కోట్ల టర్నోవరుపై రూ.395 కోట్ల నికరలాభం నమోదైంది. మంగళవారం బీఎస్‌ఈలో నాట్కో ఫార్మా షేరు ధర ఒక దశలో ఇంట్రా డేలో 8 శాతం వరకూ నష్టపోయి రూ.841ని తాకింది. ఫలితాల నేపథ్యంలో రికవరీ జరిగి ఒకదశలో లాభపడింది కూడా. చివరకు 1 శాతం నష్టంతో రూ.904 వద్ద క్లోజయింది.

బంగారం మన దగ్గర మెరిసింది

దేశీయంగా పెరిగిన వినియోగం
- అంతర్జాతీయంగా తగ్గిన డిమాండ్
- వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వెల్లడి



ముంబై: భారతీయులకు బంగారం పట్ల ఉన్న మక్కువ అంతకంతకూ పెరిగిపోతోంది. 2017లో దేశీయంగా వినియోగం 9 శాతం పెరిగి 727 టన్నులుగా నమోదైంది. కానీ, అంతర్జాతీయంగా మాత్రం డిమాండ్ 7 శాతం పడిపోయింది. ఈ గణాంకాలను వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) మంగళవారం విడుదల చేసింది. 2016లో దేశీయ బంగారం డిమాండ్ 666.1 టన్నులుగానే ఉంది. ''2017లో డిమాండ్ ప్రధానంగా ఆభరణాల వల్లే పెరిగింది. నూతన పన్ను చట్టం జీఎస్టీ స్థిరపడటం, స్టాక్ మార్కెట్ల ర్యాలీ, జీడీపీ వృద్ధి ఇవన్నీ కలసి వినియోగదారుల సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి''అని డబ్ల్యూజీసీ ఎండీ (భారత విభాగం) సోమసుందరం పీఆర్ తెలిపారు. ఆభరణాల కొనుగోళ్లకు యాంటీమనీ లాండరింగ్ చట్టాన్ని తొలగించడం కూడా డిమాండ్ పెరగడానికి దోహదపడినట్టు చెప్పారు. 2016లో ఆభరణాల డిమాండ్ 504.5 టన్నులుగా ఉండగా, 2017లో ఇది 12 శాతం పెరిగి 562.7 టన్నులకు చేరింది. విలువ పరంగా చూస్తే గతేడాది ఆభరణాల డిమాండ్ 9 శాతం వృద్ధితో రూ.1,48,100 కోట్లకు చేరింది. పెట్టుబడుల డిమాండ్ మాత్రం 2016లో 161.6 టన్నులు కాగా, 2017లో ఇది 164.2 టన్నులుగా నమోదైంది. రానున్న రెండేళ్ల కాలంలో కాయిన్ల వృద్ధి అధికంగా ఉంటుందని సోమసుందరం పేర్కొన్నారు. 2018లో డిమాండ్ విషయంలో తాము ఆశాభావంతో ఉన్నామని, 700-800 టన్నుల మధ్య ఉండొచ్చన్నారు. ఇక దిగుమతుల పరంగా చూస్తే 2017లో 888 టన్నుల బంగారం దిగుమతి అయింది. 2016లో ఉన్న 558 టన్నుల కంటే ఇది 59 శాతం అధికం.

అంతర్జాతీయంగా ప్రతికూలత

అంతర్జాతీయంగా చూస్తే 2017లో బంగారం వినియోగం గతేడాది 7 శాతం క్షీణతతో 4,071.7 టన్నులకు పరిమితమైంది. ఈటీఎఫ్‌ల్లోకి తక్కువ పెట్టుబడులు రావడమే కారణంగా డబ్ల్యూజీసీ తన నివేదికలో పేర్కొంది. 2016లో డిమాండ్ 4,362 టన్నులుగా ఉండటం గమనార్హం. పూర్తి సంవత్సరాన్ని గమనిస్తే ఏడాది అంతటా ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడులు వచ్చినప్పటికీ 2016లో వచ్చిన నిధులతో పోలిస్తే మూడింట ఒక వంతుగానే ఉన్నాయని డబ్ల్యూజీసీ తెలిపింది. బంగారం కాయిన్లు, బార్ల డిమాండ్ సైతం 2% తగ్గింది.

వ్యయాలను రోజువారీ ప్రకటించండి

మ్యూచువల్ ఫండ్స్‌కు సెబీ ఆదేశం



న్యూఢిల్లీ: పారదర్శకత పెంపు దిశగా సెబీ మ్యూచువల్ ఫండ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు తమ నిర్వహణలోని పథకాల్లో కస్టమర్ల నుంచి వసూలు చేసే మొత్తం చార్జీలను రోజువారీగా వెల్లడించాలని ఆదేశించింది. ఈ వివరాలను తమ వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగం కింద పేర్కొనాలని సూచించింది. పథకానికి సంబంధించి టోటల్ ఎక్స్‌పెన్స్ రేషియోలో (టీఈఆర్) ఏ మార్పు చేసినా ఆ విషయాన్ని కస్టమర్లకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా మూడు పనిదినాల్లోపు తెలియజేయాలని ఆదేశాల్లో పేర్కొంది. దీంతో ఇన్వెస్టర్లు తగిన అవగాహన మేరకు నిర్ణయాలు తీసుకోవడానికి వీలుంటుందని సెబీ అభిప్రాయపడింది. ఈ ఆదేశాలు మార్చి 1 నుంచి అమల్లోకి వస్తాయి. పరిపాలన, నిర్వహణ తదితర వ్యయాలను పథకం నిర్వహణలోని కార్పస్ నుంచి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణ సంస్థలు (ఏఎంసీ) వసూలు చేస్తుంటాయి. దీన్నే టీఈఆర్‌గా పేర్కొంటారు.



నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, (వ్యాపారస్తులు)) -- --



మిర్చి (వరంగల్, తేజ) -- --



పసుపు (నిజామాబాద్, కొమ్ము) రూ.4,011 (కనిష్టం) రూ.7,344 (గరిష్టం)



ఉల్లి (కర్నూలు) రూ.1,200 (కనిష్టం) రూ.2,380 (గరిష్టం)




చక్కెర (చెన్నై) రూ.3,500



బియ్యం (కరీంనగర్) 3,800 (హెచ్ఎంటీ)



కందిపప్పు (చెన్నై) రూ.7,200



సుబాబులు (కృష్ణా) రూ.4,400 (టన్నుకు)



ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి) --



కి.మీ.కు రూ.19 ఆదా!

గోల్డ్‌స్టోన్ ఎలక్ట్రిక్ జర్నీ @ లక్ష కిలోమీటర్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ గోల్డ్‌స్టోన్ ఇన్‌ఫ్రాటెక్ (జీఐఎల్) అభివృద్ధి చేసిన ఎలక్ట్రిక్ బస్సు లక్ష కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న తొలి బస్సుగా రికార్డు సృష్టించింది. ముంబై, హిమాచల్‌లో 50 వేల కి.మీ. కమర్షియల్ రన్, బెంగళూరు, హైదరాబాద్, గోవా, రాజ్‌కోట్, చండీగఢ్, ఢిల్లీల్లో మరో 50 వేల కి.మీ. ట్రయల్ రన్ పూర్తి చేసినట్లు కంపెనీ తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనం ప్రతి 10 వేల కి.మీ. ప్రయాణంలో 10.2 టన్నుల కార్బన్ డైఆక్సైడ్‌ను తగ్గిస్తుందని, కి.మీ.కు రూ.19 మేర ఇంధనాన్ని ఆదా చేస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలియజేసింది. జీఐఎల్, చైనాకు చెందిన బీవైడీ సంయుక్తంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాలను అభివృద్ధి చేస్తున్నాయి.

రెనో క్విడ్‌లో సూపర్ హీరో ఎడిషన్



ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'రెనో' తాజాగా మార్వెల్ భాగస్వామ్యంతో తన ఎంట్రీ లెవల్ కారు 'క్విడ్'లో సూపర్ హీరో ఎడిషన్‌ను మార్కెట్లో ఆవిష్కరించింది. ఇది ప్రధానంగా ఐరన్ మ్యాన్, కెప్టెన్ అమెరికా అనే రెండు వేరియంట్లలో కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. కంపెనీ ఈ సూపర్ హీరో ఎడిషన్ కార్లను పరిమిత సంఖ్యలో మాత్రమే తయారు చేయనుంది. ఈ కార్లకు బుకింగ్స్ ఆహ్వానిస్తున్నామని, వీటిని అమెజాన్.ఇన్‌లో కేవలం రూ.*9,999*తో బుక్ చేసుకోవచ్చని కంపెనీ తెలిపింది.

బోర్డ్ మీటింగ్స్

ఓల్టాస్, సిప్లా, అరబిందో ఫార్మా, ఐషర్ మోటార్స్, గోద్రెజ్ అగ్రోవెట్, ఇక్రా, వెంకీస్ ఇండియా, ఇంద్రప్రస్థ గ్యాస్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, ఇప్కా ల్యాబ్స్, కావేరి సీడ్, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్, టొరంట్ ఫార్మా, ఈఐడీ ప్యారీ, బీఈఎంఎల్, బీజీఆర్ ఎనర్జీ, గతి, గాయత్రి ప్రాజెక్ట్స్, గ్రీన్‌ప్లే ఇండస్ట్రీస్, కాయ, జైడస్ వెల్‌నెస్, జైలాగ్ సిస్టమ్స్.

ఎల్‌టీసీజీ ఇన్వెస్టర్ల మేలుకే!

పన్ను మినహాయింపు వల్ల రిస్క్ పెరుగుతుంది

- మార్కెట్ల పతనం అంతర్జాతీయ అంశాల వల్లే
- ఆర్థిక కార్యదర్శి హస్ముఖ్ అధియా వ్యాఖ్య



న్యూఢిల్లీ: దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ) తీసుకురావడాన్ని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి హస్ముఖ్ అధియా సమర్థించుకున్నారు. ఎల్‌టీసీజీ నుంచి ఈక్విటీలను మినహాయించడం వల్ల ఆస్తుల విలువలు అధిక స్థాయికి చేరతాయని, దీనివల్ల చిన్న ఇన్వెస్టర్లకు రిస్క్ బాగా పెరిగిపోయే అవకాశాలుంటాయని చెప్పారాయన. 14 ఏళ్ల తర్వాత ఎల్‌టీసీజీని తిరిగి తీసుకురావడం వెనుక ఉన్న కారణాలను వెల్లడిస్తూ... ''ఇతర అన్ని రకాల సాధనాల్లో పెట్టుబడులపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను ఉంది. ఈక్విటీలకు మినహాయింపు ఇవ్వడం వల్ల పక్కదారి పడుతుంది. నాలుగైదు సాధనాల్లో ఒకదానికి పన్ను లేకపోతే చాలా మంది తమ నిధుల్ని అందులోనే పెట్టాలనుకుంటారు. దాంతో డిమాండ్ పెరిగి, పెద్ద ఎత్తున నిధులు షేర్లు, ఫండ్స్ వెంట పడితే వాటి విలువలు అనూహ్యంగా పెరిగిపోతాయి. కొన్ని సందర్భాల్లో ఈ విలువలు ఆయా కంపెనీల వాస్తవ విలువలను కూడా ప్రతిఫలించేలా ఉండవు. దానివల్ల చిన్న ఇన్వెస్టర్లకు అధిక ముప్పు ఉంటుంది'' అని అధియా వివరించారు. ఒక పెట్టుబడి విభాగాన్ని పూర్తిగా పన్నుకు దూరంగా ఉంచడం సరికాదన్నారు. పీహెచ్‌డీ చాంబర్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అధియా ఈ మేరకు మాట్లాడారు. దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం, కొన్ని రోజుల నుంచి అంతర్జాతీయంగా మార్కెట్ల తగ్గుదలలో భాగమేనని, ఎల్‌టీసీజీ తీసుకురావడం వల్ల కాదన్నారు. సోమవారం దేశీయ మార్కెట్లలో ఎఫ్ఐఐలు నికర కొనుగోలుదారులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. భారత్ ఇప్పటికీ పెట్టుబడుల పరంగా ఆకర్షణీయంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం ఏడాదిలోపు పెట్టుబడులపై 15 శాతం స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను ఉండగా, దీర్ఘకాలిక పెట్టుబడులపై మూలధన లాభాల పన్ను లేదు. ఈ నేపథ్యంలో 10 శాతం ఎల్‌టీసీజీని కేంద్రం ప్రతిపాదించింది.

రిటర్నుల్లో స్వల్ప తేడాలుంటే నోటీసులుండవు

న్యూఢిల్లీ: పన్ను రిటర్నుల దాఖలుకు సంబంధించి వేతన జీవులకు ఊరటనిచ్చే దిశగా ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నిర్ణయం తీసుకుంది. ఫారం 16, ఫారం 26ఏఎస్‌ల మధ్య వ్యత్యాసాలు స్వల్పంగానే ఉన్న పక్షంలో ఇకపై డిమాండ్ నోటీసులు జారీ చేయరాదని నిర్ణయించింది. ఐటీ రిటర్నుల ప్రాసెసింగ్‌ను మరింత సులభతరం చేసే దిశగా ఈ మేరకు విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) చైర్మన్ సుశీల్ చంద్ర తెలిపారు. సాధారణంగా ఐటీ రిటర్నులకు సంబంధించి కంపెనీలు సమర్పించే ఫారం 16లో వివరాలను, బ్యాంకులు.. ఇతరత్రా ఆర్థిక సంస్థల నుంచి సేకరించే ట్యాక్స్ క్రెడిట్ డేటాను బెంగళూరులోని ఐటీ శాఖ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) సరిపోల్చి చూస్తుంది. రెండింటి మధ్య తేడాలేమైనా ఉంటే నోటీసులు పంపుతుంది. అయితే, చిన్న పాటి వ్యత్యాసాలున్న సందర్భాల్లో కూడా నోటీసులు జారీ అయ్యి, భారీ సంఖ్యలో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో ఆదాయ పన్ను శాఖ తాజా నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుంచి మొదలయ్యే అసెస్‌మెంట్ ఇయర్ (2018-19)కి సంబంధించి దాఖలు చేసే రిటర్నులకు ఇది వర్తిస్తుందని ఆయన తెలిపారు.

క్రిప్టో కరెన్సీ ఇన్వెస్టర్లకు నోటీసులు..: బిట్‌కాయిన్స్ వంటి క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టినా, వాటిపై వచ్చిన ఆదాయాన్ని వెల్లడించని ఇన్వెస్టర్లకు ఆదాయ పన్ను శాఖ నోటీసులు జారీ చేస్తున్నట్లు చంద్ర తెలిపారు.

స్టార్టప్‌లపై రాష్ట్రాలకు ర్యాంకింగ్!

న్యూఢిల్లీ: స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించడంలో రాష్ట్రాల పనితీరును మదింపు చేసేందుకు పరిగణనలోకి తీసుకునే అంశాలను కేంద్రం ప్రకటించింది. వీటి ఆధారంగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ర్యాంకింగ్ ఉంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఒక ప్రకటనలో వివరించింది. స్థానికంగా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మరింత ప్రోత్సాహం ఇచ్చేందుకు ర్యాంకింగ్ విధానం తోడ్పడగలదని పేర్కొంది. దీని ప్రకారం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 2018 మార్చి దాకా ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలు, వాటిపై పరిశ్రమవర్గాల అభిప్రాయాలు మొదలైనవి కేంద్రం సేకరిస్తుంది. నిబంధనలను సరళతరం చేయడం, ప్రత్యేకంగా స్టార్టప్ సెల్ లేదా హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయడం వంటి 95 విధానాలను రాష్ట్రాలు అమలు చేయాల్సి ఉంటుంది.

ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్



'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఎస్‌బీఐ) ఆదివారం నాడు ముంబైలో గ్రీన్ మారథాన్ నిర్వహించింది. బ్యాంక్ చైర్మన్ రజనీశ్ కుమార్ జెండా ఊపి ఈ మారథాన్‌ను ప్రారంభించారు. ఇందులో 5,000లకు పైగా రన్నర్లు పాల్గొన్నారు.

లుపిన్ లాభం 65 శాతం డౌన్



న్యూఢిల్లీ: ఫార్మా దిగ్గజం లుపిన్ నికర లాభం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో 65 శాతం తగ్గింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన గత క్యూ3లో రూ.633 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ3లో రూ.222 కోట్లకు తగ్గినట్లు లుపిన్ తెలిపింది. ఆదాయం రూ.4,405 కోట్ల నుంచి 11 శాతం క్షీణించి రూ.3,900 కోట్లకు తగ్గింది.

ఆర్థిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో బీఎస్ఈ ఇంట్రాడేలో లుపిన్ షేర్ ఏడాది కనిష్ట స్థాయి, రూ.790కి పడిపోయింది. చివరకు 6 శాతం నష్టంతో రూ.802 వద్ద ముగిసింది.

కెల్టన్ టెక్ లాభంలో 23 శాతం వృద్ధి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ కంపెనీ కెల్టన్ టెక్ డిసెంబరు త్రైమాసికంలో నికరలాభం క్రితం ఏడాదితో పోలిస్తే 23.6 శాతం పెరిగి రూ.17 కోట్లుగా నమోదయింది. టర్నోవరు 33 శాతం అధికమై రూ.210 కోట్లకు చేరింది. ఫలితాల నేపథ్యంలో షేరు ధర 5 శాతం వరకూ పెరిగి రూ.114 వద్ద క్లోజయింది.

27 శాతం తగ్గిన హెరిటేజ్ లాభం..

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: డిసెంబరు త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో హెరిటేజ్ ఫుడ్స్ నికరలాభం క్రితంతో పోలిస్తే 27.4 శాతం తగ్గి రూ.16.7 కోట్లకు పడిపోయింది. టర్నోవరు రూ.466 కోట్ల నుంచి రూ.583 కోట్లకు ఎగసింది. ఏప్రిల్-డిసెంబరు కాలంలో రూ.2,162 కోట్ల టర్నోవరుపై రూ.43 కోట్ల నికరలాభం నమోదైంది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ఇంట్రాడేలో హెరిటేజ్ ఫుడ్స్ షేరు ధర మంగళవారం ఏకంగా 8 శాతం వరకూ క్షీణించి రూ.670కి పడిపోయింది. చివరకు 3.8 శాతం నష్టంతో 698 దగ్గర క్లోజయింది. కాకపోతే ఈ ఫలితాలు మంగళవారం మార్కెట్లు ముగిశాక వెలువడ్డాయి.

గల్ఫ్ ఆయిల్ రూ.4 మధ్యంతర డివిడెండ్..



గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4 మధ్యంతర డివిడెండు చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. డిసెంబరు త్రైమాసికం స్టాండలోన్ ఫలితాల్లో నికరలాభం క్రితంతో పోలిస్తే 59 శాతం అధికమై రూ.42.5 కోట్లకు చేరింది. టర్నోవరు రూ.312 కోట్ల నుంచి రూ.363 కోట్లను తాకింది. ఈ షేరు ఇంట్రా డేలో 5 శాతం వరకూ నష్టపోయినా... ఫలితాలు బాగుండటంతో రికవరీ అయింది. చివరకు రూపాయి నష్టంతో రూ.895 వద్ద క్లోజయింది.

శ్రీసిటీ ప్లాంట్‌లో లాంగై పెట్టుబడులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: చైనాకు చెందిన సౌర ఉత్పత్తుల తయారీ సంస్థ లాంగై గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్.. ఆంధ్రప్రదేశ్ శ్రీసిటీలోని ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు చేయనుంది. ఇందుకోసం 309 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ తెలియజేసింది. ఇందులో 240 మిలియన్ డాలర్లు నిర్మాణం కోసం, 68 మిలియన్ డాలర్లు మూలధన వ్యయం కోసం కేటాయిస్తున్నట్లు లాంగై సోలార్ ప్రెసిడెంట్ వెన్ క్స్యూ చెప్పారు. దీంతో ప్లాంట్ సామర్థ్యం 500 మెగావాట్ల నుంచి 1 గిగావాట్లకు చేరుతుందన్నారు. దేశంలో సౌర విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్, లాంగై విదేశీ అమ్మకాలు బాగుండటమే పెట్టుబడులకు కారణమని తెలిపారు.

కడప-విజయవాడ మధ్య ట్రూజెట్ సర్వీస్

ట్రూజెట్ పేరుతో విమానయాన రంగంలో ఉన్న టర్బో మేఘా ఎయిర్‌వేస్ కడప-విజయవాడ మధ్య సర్వీసును ఆరంభిస్తోంది. మార్చి 1 నుంచి ఈ కొత్త సర్వీస్ ప్రారంభం అవుతుందని కంపెనీ కమర్షియల్ హెడ్ సెంథిల్ రాజా తెలియజేశారు. దేశీయంగా ఎయిర్ ట్రావెల్‌ను ప్రోత్సహించేందుకు రూ.599 ప్రారంభ ధరతో టికెట్లను ఆఫర్ చేస్తున్నట్లు చెప్పారు.

బులియన్ రూ.లలో




ముంబై		
బంగారం (99.9, 10గ్రా)	30,650	▲ 195
బంగారం (99.5, 10గ్రా)	30,500	▲ 195
వెండి (కిలో)	38,775	▲ 45
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	--	
బంగారం (22 క్యారెట్లు)	29,110	▲ 150
వెండి (కిలో)	--	
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	30,570	▲ 160
బంగారం (22 క్యారెట్లు)	29,110	▲ 150
వెండి (కిలో)	41,800	▲ 100
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	31,000	▲ 120
బంగారం (22 క్యారెట్లు)	28,850	▲ 240
వెండి (కిలో)	40,100	▲ 200
విశాఖపట్నం		
బంగారం(24 క్యారెట్లు)	31,450	▼ 70
బంగారం (22 క్యారెట్లు)	29,250	▲ 350
వెండి (కిలో)	40,900	▼ 1,100
విజయవాడ		
బంగారం (24 క్యారెట్లు)	31,350	
బంగారం (22 క్యారెట్లు)	28,800	
వెండి(కిలో)	39,700	
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	31,480	▲ 150
బంగారం (22 క్యారెట్లు)	29,110	▲ 150
వెండి (కిలో)	39,800	▲ 100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	63.80 (రాత్రి 11.00కు)	$64.15 (సోమవారం ముగింపు)
బ్రెంట్	67.07 (రాత్రి 11.00కు)	$67.62 (సోమవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 07-2-2018



విశాఖ	355-00
చిత్తూరు	373-00
వరంగల్	347-00
ముంబై	390-00
చెన్నై	380-00
విజయవాడ	350-00
గోదావరి	350-00
నమక్కల్	365-00
06-2-2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	345-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.05
బెంగళూరు	365-00
ఢిల్లీ	365-00
కోల్‌కతా	388-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	404.8	408.2
AMBUJA C	255.3	259.1
ASIAN PA	1110.25	1134.1
AXIS BAN	563.7	566.25
BAJAJ AU	3135.1	3185.55
BAJAJ FI	1662.15	1604.95
BHARTI A	439.15	440.2
BOSCH LI	19556.1	19951.55
BHARAT P	467.2	475.95
CIPLA LT	564.25	580.1
COAL IND	290.35	294.8
EICHER M	27579.25	27537.95
GAIL (IN	452.6	462.35
HCL TECH	953.85	993.15
HDFC LTD	1788.6	1823.35
HDFC BAN	1896.8	1913.85
HERO MOT	3541.85	3636.4
HINDALCO	244.4	246.6
HIND.petrol	377.6	383.85
HIND.unilever	1325.35	1355.75
INDIABUL	1294.95	1292.45
ICICI BA	330.7	329.7
INDUSIND	1682.85	1713
BHARTI I	344.95	349
INFOSYS	1107.75	1138.2
INDIAN O	401.3	409
ITC LTD	273.5	279.25
KOTAK MA	1033.8	1062.25
LARSEN &	1353.05	1363.65
LUPIN LI	800.9	849.1
MAHINDRA	751.8	760.5
MARUTI S	8984.6	9080.6
NTPC LTD	165.3	166.25
OIL AND	185.45	188.75
POWER GR	194.95	196.5
RELIANCE	892.1	902.15
STATE BA	291.75	298.05
SUN PHAR	551.8	557.45
TATA MOT	375.45	395.8
TATA STE	664.5	664.05
TATA CON	2997.25	3103.2
TECH MAH	606.7	629.05
ULTRATEC	4092.65	4146.4
UPL LIMI	700.05	722.5
VEDANTA	321.65	328.85
WIPRO LT	294.65	298.75
YES BANK	338.75	343.6
ZEE ENTE	571.75	582.7
నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ		
ABB INDI	1618.65	1627.85
ACC LIMI	1618.95	1641.15
ASHOK LE	126.9	129.35
BAJAJ FI	4904.6	4918
BANK OF	154.45	157.5
BHARAT E	149.2	150
BHEL	92.5	94.85
BRITANNI	4530.45	4616.7
CADILA H	404.5	408.15
COLGATE	1100.2	1122.65
CONTAINE	1300.45	1341.3
CUMMINS	809.8	807
DABUR IN	339.25	339.1
DLF LIMI	225.45	228.3
AVENUE S	1105.7	1117.3
EMAMI LI	1110.85	1092.4
GLAXOSMI	2464.6	2479
GLENMARK	571.3	591.55
GODREJ C	1008.6	1039
GLAXOSMI	6341.2	6521.95
HAVELLS	505.8	499.05
HIND.zinc	283.3	292.95
ICICI PR	409.55	423.9
IDEA CEL	85	87.55
INTERGLO	1199.4	1200.2
JSW STEE	283.2	291.25
LIC HOUS	500.9	516.4
MARICO L	299.2	295.4
UNITED S	3121.1	3189.7
MOTHERSO	356	354.6
MRF LTD	68528.45	68615.1
NHPC LTD	28.05	28.05
NMDC LTD	127.8	132.85
ORACLE F	4173.85	4233.9
OIL INDI	349.25	336.6
PIRAMAL	2553.8	2617
PETRONET	244.3	247.65
POWER FI	108.55	112.35
P&G HYGI	9015	9252.2
PIDILITE	866.5	875.2
PUNJAB N	161.05	163.7
RURAL EL	144.55	147.7
STEEL AU	83.95	84.8
SHREE CE	16517.8	16635.65
SIEMENS	1256	1269
SHRIRAM	1362.35	1345.8
SUN TV N	935.75	953.6
TATA POW	82.8	85
TITAN CO	782.65	802.3
TORRENT	1333.75	1342.35

A B C D

3M INDIA	18462	18943.1
5PAISA C	273.35	287.7
63 MOONS	90.35	94.7
8K MILES	615.2	643.85
AARTI DR	594	591.65
AARTI IN	1100.25	1105.3
AARVI EN	92.8	93
ABAN OFF	180.3	191.1
ABBOTT I	5250.75	5394.3
ACCEL FR	52.35	53.05
ACCELYA	1357.05	1361.65
ACTION C	150.15	159
ADANI EN	195.3	199.45
ADANI TR	190.65	194.4
ADF FOOD	240.05	258.8
ADITYA B	70.4	72.95
ADITYA B	153.15	154.2
ADITYA B	158.9	165.1
ADOR WEL	413.05	433.8
ADVANCED	256	246.7
ADVANI H	65.05	66.75
AEGIS LO	269.8	255.25
AGRI-TEC	113.85	121.2
AGRO TEC	629.15	633.25
AHLUWALI	316.35	320.8
AIA ENGI	1433.75	1450.55
AIRAN LI	222.25	228.95
AJANTA P	1294.3	1309.55
AJMERA R	292.1	301.8
AKSHARCH	697.15	704.9
AKZO NOB	1750.15	1775.85
ALANKIT	56.85	59.8
ALEMBIC	58.6	60.6
ALEMBIC	518.65	523.65
ALICON C	626.75	627
ALKALI M	72.45	72.35
ALKEM LA	2144.95	2166.8
ALKYL AM	623.4	647.2
ALLAHABA	58.9	60.55
ALLCARGO	184.65	189.4
ALLSEC T	390.65	392.05
ALPHAGEO	849.95	876.3
AMBER EN	1204.65	1229.05
AMBIKA C	1269.9	1305.95
AMRUTAJA	584.7	587.1
ANANT RA	55.75	58.25
ANI INTE	127	130.4
ANJANI P	206.15	205.1
APAR IND	737.5	718.65
APCOTEX	451.75	465.6
APEX FRO	696.1	725.75
APL APOL	2055.65	2085.35
APOLLO H	1140.9	1129.55
APOLLO M	308.5	314.1
APOLLO S	1299.4	1355.85
APOLLO T	248.25	252
APTECH L	253.75	274.3
ARCHIDPL	91.4	95.5
ARIHANT	151.2	157.25
ARO GRAN	61.35	63.75
ARROW GR	427.15	443.65
ARSHIYA	81	84.5
ARTEM GL	109.85	113.65
ARVIND L	381.85	387.9
ARVIND S	181.7	188.75
ASAHI IN	334.65	350.25
ASAHI SO	335.5	340.4
ASHAPURA	78.7	83.9
ASHAPURA	449.4	451.55
ASHIANA	176.25	180.6
ASHOKA B	212.15	218.8
ASIAN GR	493	523.95
ASIAN HO	216.85	229.95
ASIAN HO	280.8	295.95
ASPINWAL	407	426.05
ASTEC LI	555.55	549.65
ASTRA MI	104.35	107.9
ASTRAL P	774.75	796.8
ASTRAZEN	1050.2	1141.75
ASTRON P	124.3	129.35
ATLANTA	93.45	99.2
ATUL AUT	412.1	412.25
ATUL LTD	2687.55	2665.6
AU SMALL	603.45	618.95
AURIONPR	198.85	193.95
AUSOM EN	78.65	81.3
AUTOLITE	58.8	59.5
AUTOMOTI	82.15	85.35
AUTOMOTI	1552.8	1580.6
AVADH SU	637.5	672.05
AVANTI F	2219.7	2316.95
AXISCADE	171.2	171.75
AYM SYNT	62.65	63.5
BAJAJ CO	472.8	469.75
BAJAJ EL	446.8	432.45
BAJAJ HO	2694.3	2742.7
BAL PHAR	87	91.6
BALAJI T	140	138.8
BALKRISH	1061.1	1069.6
BALMER L	226.45	229.45
BALRAMPU	113.7	116.2
BANCO PR	212.4	224.3
BANK OF	142.6	147.2
BANNARI	282.4	289.3
BANNARI	1799	1840.15
BANSAL M	110	111.9
BANSWARA	114	117.75
BASF IND	1971.6	2043.75
BATA IND	681.75	693.8
BAYER CR	4105.65	4198.35
BEARDSEL	55.7	59.65
BEML LIM	1203.6	1263.2
BERGER P	241.5	242.35
BETA DRU	148.35	159.5
BF INVES	272.55	282.05
BF UTILI	418.9	430.55
BGR ENER	117.35	122.55
BHAGERIA	294.45	299.9
BHANSALI	159.6	167.9
BHARAT B	1310.35	1325.9
BHARAT F	699.9	714.05
BHARAT F	1009.45	1026.5
BHARAT G	178.75	191.85
BHARAT R	179.9	181.75
BHARAT R	3704.85	3872.8
BHARAT W	115.35	118
BHARTIYA	442.75	455.15
BIGBLOC	115.35	121.05
BIOCON L	584.95	605.2
BIRLA CO	1001.15	1041.7
BLISS GV	185.15	194.4
BLS INTL	179.1	189.8
BLUE DAR	4551.05	4693.35
BLUE STA	723.8	719.7
BODAL CH	147.25	155.5
BOMBAY B	1292.3	1305.75
BOMBAY D	230.2	222.55
BOMBAY R	57.95	61
BPL LTD	83.5	89
BRAND CO	54	57
BRIGADE	280.3	278.8
BROOKS L	95.9	101.85
BSE LIMI	824.3	826.05
BSL LTD	80.6	84.8
CADSYS (	99	103.95
CAMBRIDG	79.6	81.2
CAMLIN F	118.4	116.7
CAN FIN	458.1	459.35
CANARA B	318.95	317.65
CANTABIL	108.9	113.55
CAPACITE	309.6	325.9
CAPITAL	446.25	479.7
CAPITAL	661.55	681.5
CAPLIN P	558.4	579.75
CAPRI GL	98.8	105.65
CARBORUN	354.25	359
CARE RAT	1304.7	1330.6
CAREER P	112.4	115.55
CASTROL	179.45	180.75
CCL PROD	292.45	281.25
CEAT LIM	1504.35	1619.65
CENTRAL	65.9	68.1
CENTRAL	311.75	325.6
CENTUM E	620.95	630.5
CENTURY	296.65	303.1
CENTURY	319.5	311.95
CENTURY	1261.6	1246.95
CERA SAN	3151.1	3224.7
CEREBRA	50.15	52.6
CESC LTD	989.5	1000.4
CG POWER	83.55	85.7
CHAMBAL	141.5	142.25
CHENNAI	362.65	377.3
CHOLAMAN	1284.95	1273.6
CINELINE	87.3	90.05
CITY UNI	156.15	157.35
CKP PROD	81	80
CL EDUCA	264.4	256.55
CLARIANT	590.85	597.8
CMI LIMI	230.5	257.7
CMM INFR	69.3	73.3
COCHIN S	518.45	522.45
COFFEE D	304	320.15
CONSO. F	70.25	73.6
CONTROL	458.7	457.3
COROMAND	544.3	551.8
COSMO FI	312.7	331.25
COX & KI	230.75	236.35
CREATIVE	137.5	152.3
CREST VE	213.6	213.15
CRISIL L	1939.6	1958.35
CROMPT G	242.15	254.35
CROWN LI	82	82.5
CUPID LI	311.5	332.15
CYBERTEC	70.85	74.75
CYIENT L	601.35	622.5
D B REAL	53.2	56
D P WIRE	75	80
D-LINK I	112.9	118.5
D. P. AB	66	65.5
D.B.CORP	322.25	329.7
DALMIA B	105.65	107.3
DALMIA B	2727.85	2731.45
DAMODAR	112.75	113.9
DATAMATI	113.8	123.05
DCB BANK	164	166.2
DCM LTD	96.55	101
DCM SHRI	540.45	583.2
DE NORA	339.5	355.85
DECCAN C	544.8	564.15
DEEP IND	188.3	196.95
DEEPAK F	357.65	364.35
DEEPAK N	256.7	258.6
DELTA CO	325.3	342.85
DEN NETW	100.75	100.8
DEV INFO	69.05	72.85
DEWAN HO	505.55	509.8
DFM FOOD	1587.25	1665.45
DHAMPUR	188.5	194.35
DHANUKA	655.7	694.4
DHUNSERI	130.4	135.8
DHUNSERI	383.1	403.25
DIC INDI	530.35	528
DILIP BU	814.7	886.9
DISH TV	73.8	75
DISHMAN	346.35	354.6
DIXON TE	3622.15	3697.35
DOLLAR I	415.6	438.1
DOLPHIN	92.2	101
DR. LAL	869.6	890.6
DYNAMATI	1694.25	1732.25

E F G H

ECE INDU	327.15	350.25
ECLERX S	1382.3	1434.55
EDELWEIS	254	249.1
EID PARR	316.1	319.45
EIH ASSO	430.05	451.8
EIH LIMI	168.85	176.55
EIMCO EL	493.45	477.85
ELECON E	80.6	84.65
ELECTROT	145.75	152.25
ELGI EQU	309.85	314.85
EMAMI IN	267.1	281.55
EMKAY GL	181.05	186.55
EMKAY TA	605	550
EMMBI IN	192.1	201.25
ENDURANC	1155.75	1156.55
ENGINEER	163.25	166.4
ENTERTAI	680.25	701.9
EQUITAS	136.75	138.9
ERIS LIF	754.7	779.7
EROS INT	185.35	191.65
ESAB IND	777.45	758.5
ESCORTS	891.65	878.95
ESSEL PR	262.4	267.7
ESTER IN	61.9	65.15
EURO (I)	135	144
EVEREADY	377.45	381
EVEREST	51.25	52.8
EVEREST	547.95	546.65
EXCEL CR	3196.15	3304.55
EXCEL IN	690.55	689.65
EXIDE IN	203.35	204.85
FAIRCHEM	382.35	399.65
FDC LIMI	241	232.65
FEDDERS	67	70.45
FEDERAL	93.15	94.2
FEDERAL-	502.55	519.65
FIEM IND	860.25	870.9
FILATEX	183.1	189.85
FINEOTEX	61.4	64.6
FINOLEX	647.45	659.5
FINOLEX	642.9	675.2
FOCUS LI	162	167
FORTIS H	114.2	118.45
FORTUNE	220.8	239.6
FOSECO I	1597.85	1703.65
FOURTH D	177	183.5
FUT LIFE	373.05	375.05
FUTURE C	61.5	60.3
FUTURE M	103.15	110.05
FUTURE R	523.85	539.4
FUTURE S	659.65	664.75
G M BREW	832.2	865.3
GABRIEL	156.85	164.4
GALLANTT	284.55	297.7
GANDHI S	424.35	426.2
GANESH H	131.2	137.75
GANESHA	348.2	363
GARWARE-	924.95	952.05
GATEWAY	212.05	220.75
GE POWER	889.25	901.3
GE T&D I	374.8	389.35
GEECEE V	135.85	143.1
GENERAL	754.15	754.85
GENESYS	257	269.05
GENUS PO	68.35	69.45
GEOJIT F	94.2	96.8
GHCL LIM	283.8	300.95
GIC HOUS	388.9	402.1
GILLETTE	6438.65	6390.2
GITANJAL	54.9	60.05
GKW LIMI	557.5	569.25
GLOBAL E	197.95	220
GLOBAL V	136.9	146.35
GNA AXLE	410.35	418.3
GOA CARB	787.1	828.5
GOCL COR	560.9	571.05
GODAWARI	440.4	463.55
GODFREY	850.05	888.85
GODREJ A	563.9	584.45
GODREJ I	555.4	557
GODREJ P	769.75	780.8
GOKALDAS	93.3	99.8
GOLDIAM	74.55	75.9
GOODLUCK	101.1	106.65
GP PETRO	76.45	79.45
GPT INFR	168.55	181
GRAPHITE	618	650.5
GRASIM I	1065.45	1098.05
GRAVITA	152.95	151.05
GREAVES	129.3	132.7
GREENLAM	1132.6	1159.05
GREENPLY	315.45	324.95
GRINDWEL	500.3	500.1
GRP LIMI	1384.55	1386.9
GRUH FIN	518.45	545.25
GTPL HAT	150.25	153.35
GUFIC BI	110.1	113.35
GUJ IND	114.25	117.25
GUJ NAR	417.15	446.6
GUJ STAT	120.1	124.65
GUJ. APO	201.3	211.4
GUJARAT	134.1	138.25
GUJARAT	138.4	143
GUJARAT	193.05	189.45
GUJARAT	225.1	235.75
GUJARAT	720.95	739.65
GUJARAT	771.35	799.7
GUJARAT	835.6	837.4
GULF OIL	896.15	895.75
GULSHAN	79.55	80
HARITA S	912.45	903
HATSUN A	743.85	772.8
HCL INFO	52.4	54.7
HDFC BAN	1890	2039.5
HDFC STA	438.8	441.7
HEALTHCA	319.75	335.5
HEG LTD	2211.55	2327.9
HEIDELBE	146.2	147.85
HERCULES	131.5	131.1
HESTER B	1481	1519.4
HEXAWARE	368.8	370.8
HI-TECH	351.05	360
HIKAL LI	204.9	207.85
HIL LIMI	1599	1644.25
HIMADRI	147.15	161.65
HIMATSIN	335.85	330.85
HIND NAT	146.9	147.65
HIND REC	114.1	114
HINDUJA	640.85	636.7
HINDUJA	913.9	938.9
HIND.copper	73.55	75.65
HIND.oil explo	111.75	118.3
HIND.media	234.75	250.45
HIND.composite	449.95	465.45
HITECH C	152.1	158
HONDA SI	1325.45	1345.7
HONEYWEL	15931	16474.2
HOUSING	50.55	52.65
HPL ELEC	130.05	135.8
HSG & UR	76.85	80.15
HSIL LIM	400.25	414.8
HT MEDIA	92.5	94.55
HUBTOWN	97.5	101.1
HUHTAMAK	300.85	307.05

I J K L

I G PETR	611.15	657.2
ICE MAKE	96.25	93.35
ICICI LO	807.05	815.7
ICRA LIM	3781	3880.3
IDBI BAN	57	60.4
IDFC BAN	51.3	52.95
IDFC LIM	51.7	53.25
IFB INDU	1269.15	1275.9
IFGL REF	280.75	282.55
IGARASHI	790.4	827.5
IIFL HOL	697.85	751.25
IL&FS TR	72.95	75.95
IND MOTO	1020.4	1038.35
IND TERR	206.8	208.85
INDIA GL	408.6	439.65
INDIA GR	92.61	92.2
INDIA NI	958.55	967.25
INDIA TO	431.5	448.5
INDIABUL	195.9	202.7
INDIABUL	228.75	241.4
INDIAN B	327.85	340.1
INDIAN C	178.95	178.9
INDIAN E	1540.7	1579.5
INDIAN H	365.5	373.6
INDIAN M	604.2	619.35
INDO COU	94.75	97.85
INDO TEC	189.55	193.75
INDO THA	74.25	78.6
INDOCO R	260.1	272
INDRAPRA	52.65	54.35
INDRAPRA	290.85	296.75
INEOS ST	913.85	940.65
INFIBEAM	151.55	155.65
INFINITE	381.3	394.95
INFO EDG	1208.55	1285.5
INFOBEAN	77	80.05
INGERSOL	737.95	743.2
INNOVANA	166.85	165
INNOVATI	51.25	53.2
INOX LEI	284.65	284.5
INOX WIN	117.35	121.9
INSECTIC	772.8	792.35
INTELLEC	181.85	192.95
INTERNAT	298.9	314.15
INTRASOF	578.75	636.9
IPCA LAB	555.1	557.4
IRB INFR	220	223.65
IRB INVI	83.78	84.44
ITD CEME	193.05	193.5
ITI LTD	98.35	105.95
IVP LTD	169.45	175.1
IZMO LIM	80.15	82.2
J & K BA	68.7	70.65
J B CHEM	291.15	298.2
JAGRAN P	163.7	169.9
JAI CORP	151.2	161.45
JAIN DVR	69.15	72.7
JAIN IRR	113.65	121.3
JALAN TR	56.5	55.6
JAMNA AU	80.25	74.9
JASH ENG	169.3	177.9
JAY BHAR	476.2	492.35
JAYANT A	331.9	348.75
JBF INDU	167.45	173.3
JBM AUTO	408.95	441.4
JET AIRW	709.95	690.8
JET FREI	98.8	104
JHS SVEN	66.75	63.5
JIND POL	66.55	65.9
JINDAL D	161.25	168.3
JINDAL P	332.5	343.25
JINDAL S	100	101.3
JINDAL S	132	136.9
JINDAL S	181.45	187.15
JINDAL S	253.9	259.55
JINDAL W	603.4	605.4
JK CEMEN	1053.65	1070.4
JK LAKSH	401.65	409.35
JK PAPER	131.6	138.2
JK TYRE	167.2	174.6
JKUMAR I	291.8	288.55
JM FINAN	155.1	156.05
JMC PROJ	482	497.55
JOCIL LI	172.85	180.6
JOHNSON	2214.85	2334.4
JSW ENER	82.75	85.15
JSW HOLD	1690.05	1700.95
JUBILANT	194.05	202.9
JUBILANT	923.6	955.75
JUBILANT	1979.1	1959.35
JULLUNDU	216.35	219.55
JUSTDIAL	421.9	449.4
JYOTHY L	356.15	360.55
KABRA EX	127.95	125.7
KAJARIA	589.05	603.65
KALPATAR	427.75	432
KALYANI	296.8	314
KALYANI	2235.85	2226.6
KAMAT HO	104.85	120.95
KANORIA	78.8	81.25
KANSAI N	491.4	492.8
KARNATAK	132.65	137.9
KARUR VY	110.45	112.35
KAVERI S	456.05	479.05
KAYA LIM	942.85	991.15
KEC INTL	347.6	352.25
KEERTI K	52.25	53.5
KEI INDU	351.85	367.8
KESAR EN	55.3	57.05
KESAR TE	156.55	164
KESORAM	128.25	129.4
KEWAL KI	1598.45	1649.95
KEYNOTE	58.9	62
KHADIM I	666.5	681.55
KILITCH	79.35	80.2
KINGFA S	929.6	981.85
KIOCL LI	292	305.55
KIRI IND	505.7	522.15
KIRLOSKA	351.8	339.2
KIRLOSKA	354.4	378.05
KIRLOSKA	1230.55	1236
KITEX GA	270.85	272.1
KOHINOOR	63.1	66.95
KOKUYO C	122	124.95
KOLTE PA	318.4	315.45
KOPRAN L	67.45	68
KOTHARI	184.65	190.4
KPIT TEC	206.3	207.1
KPR MILL	700.5	714.1
KRBL LIM	552.95	591.35
KRIDHAN	100.25	104.3
KSB PUMP	813.55	834.85
KWALITY	90.2	94.7
L&T FINA	159.35	158.4
L&T INFO	1176.9	1260.55
L&T TECH	1239.6	1298.25
LA OPALA	599.95	627.75
LAKSHMI	126.3	129.5
LAKSHMI	5717.05	5714.3
LAMBODHA	57.85	61.9
LAURUS L	503.3	506.05
LEEL ELE	259.2	269.8
LEXUS GR	104.05	112
LG BALAK	913.5	941
LIBAS DE	100	102.1
LIBERTY	210.3	215
LINC PEN	395.9	406.1
LINCOLN	214.35	224.65
LINDE IN	478.4	505.65
LOVABLE	214.55	221
LT FOODS	86.4	89.9
LUMAX AU	714.25	737.3
LUMAX IN	1760.4	1750
LUX INDU	1619.3	1630.95
LYKA LAB	55.5	58.6

M N O P

M K PROT	76.75	74.3
M P TODA	104.85	107.8
M&M FIN.	444.55	438.45
MAAN ALU	138.1	149
MADHAV M	56.8	58.8
MAGADH S	148.75	144.1
MAGMA FI	147.85	155.9
MAHAMAYA	73.65	78.6
MAHANAGA	941.05	969.45
MAHARASH	497.2	510.3
MAHARASH	2498.7	2548.15
MAHESHWA	162.65	158.35
MAHINDRA	205.5	210.5
MAHINDRA	298.05	316.8
MAHINDRA	466.15	468.7
MAHINDRA	466.1	475.55
MAITHAN	862.3	867.35
MAJESCO	511.6	541.85
MAN INDU	117.95	118.6
MAN INFR	57.3	60.65
MANAKSIA	63	65.25
MANAPPUR	102.55	105.4
MANG.CHE	60.7	64.65
MANGALAM	155.3	162.35
MANGALAM	347.75	359.1
MANPASAN	374.5	381.95
MARATHON	494.5	508.05
MAS FINA	607.3	625
MASTEK L	471.5	452.05
MATRIMON	912.15	907.15
MAWANA S	59.95	63.8
MAX FINA	525.95	530.55
MAX INDI	108.65	113.9
MAX VENT	76.55	78.2
MAYUR UN	467.5	479
MAZDA LI	366.25	376.4
MCLEOD R	162.05	169.65
MEGHMANI	95.95	100.2
MENON BE	103.55	107.55
MEP INFR	78.3	83.55
MERCK LI	1427.75	1397.65
MINDA CO	182.65	186.7
MINDA IN	1061.2	1150.4
MINDTECK	65.9	69.5
MINDTREE	720.7	705
MIRZA IN	130.95	131.35
MM FORGI	1050.2	1004.6
MMTC LIM	52.45	54.6
MOHOTA I	297.25	322.7
MOIL LIM	229.25	230.45
MOLD-TEK	324.75	324.05
MONSANTO	2471.7	2532.1
MONTE CA	551	553.2
MOTILAL	1173.9	1168.25
MPHASIS	845.35	856.3
MPS LIMI	568.4	575.85
MRPL	114.95	117.95
MUKAND L	75.7	80.8
MUKTA AR	77.7	79.7
MULTI CO	701	716.1
MUNJAL A	73.3	76.65
MUNJAL S	220.45	235.9
MUSIC BR	352.55	365.9
MUTHOOT	391.7	396.05
MUTHOOT	734.7	758.65
N R AGAR	422.95	442.2
N.B.I. I	1425	1423.25
NAGA DHU	1256.7	1322.8
NAHAR CA	149.3	156.7
NAHAR IN	88.55	90.8
NAHAR PO	64.35	67.4
NAHAR SP	106.45	108.4
NALWA SO	1087.8	1128.3
NANDAN D	138.9	138.25
NANDANI	84.9	89.35
NARAYANA	293.55	292.8
NATH BIO	481.3	500.6
NATIONAL	59.3	59.4
NALCO	70.4	72.9
NAVIN FL	784.95	790.55
NAVKAR C	167.9	173.65
NAVNEET	136.4	140.8
NBCC (IN	200.85	205.9
NCC LIMI	110.5	112.5
NELCAST	79.7	78.45
NELCO LT	107.7	110.35
NESCO LT	590.5	596.95
NESTLE I	7016.3	7134.7
NETWORK1	49.8	51.3
NEWGEN S	226.6	232.6
NIIT LIM	95.1	94.5
NIIT TEC	830.7	826.75
NILKAMAL	1643.25	1670.55
NITCO LI	108.85	112.8
NITIN SP	106	112.7
NITIRAJ	71	74
NLC INDI	98.25	100.25
NOCIL LI	191	192.5
NRB BEAR	151.3	148.45
NUCLEUS	392.7	404.75
OBEROI R	459.15	468.95
OCL INDI	1276.8	1277.4
OM METAL	55.7	60
OMAX AUT	160.95	171.75
OMAXE LI	228.6	228.65
OMKAR SP	54.25	67.8
ONE POIN	79.65	81.55
ONWARD T	86.25	90.3
ORBIT EX	159.9	154.5
ORICON E	58.5	60.35
ORIENT B	282.95	296.3
ORIENT C	146.2	142
ORIENT H	49.8	52
ORIENT R	158.6	163.05
ORIENTAL	109.2	113.55
ORIENTAL	1167.3	1191.55
ORISSA M	1692.6	1734.15
PAGE IND	19770.9	19157.4
PAISALO	225.3	237.15
PALRED T	84.5	90
PANACEA	268.5	278.1
PANACHE	123.45	137.15
PANAMA P	180.2	190.3
PARAG MI	264	271.9
PASHUPAT	73.9	71.9
PATEL EN	64.55	69.3
PATEL IN	67.6	71.2
PC JEWEL	391.45	423.7
PDS MULT	295	306.3
PEARL GL	115.15	116.35
PENNAR E	85.05	89.85
PENNAR I	55.75	57.2
PERSISTE	784.6	770.4
PETRON E	120.45	124.15
PFIZER L	2181.9	2208.85
PG ELECT	294.8	328.15
PHILIPS	951.45	1000.4
PI INDUS	820.65	855.6
PIONEER	177.1	183.85
PLASTIBL	193.9	197.9
PNB HOUS	1280.55	1293.15
PNC INFR	161.45	167.85
PODDAR H	1143.85	1104.75
PODDAR P	285.55	297.5
POKARNA	199.1	205.55
POLY MED	248.65	255.95
POLYPLEX	475.7	489.1
PONNIE S	168.85	172.15
POWER ME	784.7	782.2
PPAP AUT	531.45	550.75
PRABHAT	181	191.75
PRAJ IND	91.7	96.2
PRAKASH	194.35	205.6
PRATAAP	1205.1	1201.5
PRECISIO	111.2	113.55
PRECISIO	237.25	246.2
PRECOT M	70.9	73.9
PREMIER	405.75	417.45
PRESSMAN	57.35	58.9
PRESTIGE	288.45	302.25
PRICOL L	94.1	91.9
PRIME FO	101.5	100.1
PROZONE	54.3	57.3
PSP PROJ	469.9	496.55
PTC INDI	94	97.3
PUNJAB C	395.2	411.3
PURAVANK	136.8	143.65
PUSHPA R	66.5	73
PVR LIMI	1331.25	1297.7
QUESS CO	937.85	976.95
QUICK HE	306.95	315.55

R S T U

R M DRIP	55.8	58
R. S. SO	62.45	65.3
R.P.P IN	266.8	279.35
RADICO K	333.5	354.2
RAIN IND	330.65	337.55
RAJ TV N	52.4	53.85
RAJESH E	800.25	817.35
RALLIS I	226.2	229.9
RAMCO IN	268.6	281.35
RAMCO SY	446.95	461.5
RAMKRISH	752.1	764.7
RAMKY IN	193.15	197.65
RANE (MA	781.05	813.5
RANE BRA	1018.75	1035.45
RANE ENG	516.55	547.65
RANE HOL	2462.8	2377.45
RASHTRIY	80	84.95
RATNAMAN	952.45	965.8
RAYMOND	885.9	931.9
RBL BANK	474.6	485.2
REDINGTO	146.85	149.45
RELAXO F	598.15	588.35
RELIANCE	66.9	70.75
RELIANCE	262.85	272.45
RELIANCE	431.45	446.2
RELIANCE	436.15	456
RELIANCE	457.25	482.75
RENAISSA	280.4	292.35
REPCO HO	596.8	592.1
REPRO IN	649.75	658.7
REVATHI	684.8	669.9
RICO AUT	75.45	79.15
RKEC PRO	127.2	133
ROLTA IN	59.25	60.65
ROSSELL	95.1	99.6
ROYAL OR	191.8	205.35
RPG LIFE	422.35	441.15
RSWM LIM	347.85	346.4
RUCHIRA	167.55	168.65
RUPA & C	403.6	414.55
RUSHIL D	857.1	924.25
S CHAND	452.3	447.75
S H KELK	280.75	292.7
S K S TE	72.05	75
S. P. AP	335.8	345.5
SADBHAV	127.6	136
SADBHAV	399.05	389.35
SAKSOFT	204.75	206.15
SALASAR	269.1	278.35
SALZER E	197.15	196.4
SANDESH	1062.3	1104.5
SANGAM (	148	160.8
SANGHVI	164.15	170.1
SANOFI I	4776.55	4931.05
SARDA EN	498.05	521.85
SAREGAMA	684.55	681.9
SARLA PE	61.45	60.85
SASKEN T	685.95	688.75
SATIN CR	417.4	430.6
SAVITA O	1546.45	1504.1
SBI LIFE	695.25	695.05
SCHAEFFL	5412.5	5375.65
SCHNEIDE	110.2	114.85
SECUR CR	185.2	186
SECURITY	1186.15	1133.85
SEQUENT	69.75	72.35
SESHASAY	862.85	895.05
SETCO AU	57.85	60.35
SHAKTI P	539.4	545.8
SHALBY L	233.2	235.25
SHALIM P	171.85	178.1
SHANKARA	1640.7	1660.4
SHANTHI	134.4	137.2
SHARDA C	400.95	413.8
SHARDA M	2233.7	2326.95
SHEELA F	1598.75	1607.25
SHEMAROO	518.55	551.75
SHILPA M	518.75	518.95
SHIPPING	70.85	72
SHIRPUR	139.7	148.5
SHIVA TE	546	568.4
SHIVAM A	73.1	76.35
SHOPPERS	523.1	524
SHRADHA	56	58
SHRE PUS	236.55	253.35
SHREE TI	50.5	54
SHRENIK	563.2	586.5
SHREYANS	168.35	168.55
SHREYAS	530.9	525.65
SHRIRAM	1893.75	1957.25
SICAL LO	199.45	196.3
SILLY MO	141.05	147.95
SILVER T	121	121
SIMPLEX	549.85	583.05
SINTEX P	69.65	70.6
SIYARAM	623.2	620.8
SKF INDI	1733.9	1767.75
SKIPPER	238.3	237.5
SKM EGG	74.9	76.9
SMARTLIN	97.15	101.7
SML ISUZ	781.45	811.2
SMS LIFE	423.4	430.8
SMS PHAR	88.25	90.95
SNOWMAN	49.6	51.15
SOBHA LI	545.45	536.95
SOLAR IN	1021.3	1034.75
SOLEX EN	51.15	51.2
SOM DIST	233.3	244.45
SOMANY C	679.45	699.7
SOMI CON	61.5	63.25
SONA KOY	94.3	98.15
SONATA S	273.2	273.1
SORIL IN	197.55	206.45
SPECIALI	122.9	133.7
SPML INF	111.5	118.2
SQS INDI	511.95	523
SREELEAT	243.85	243.55
SREI INF	76.25	80.15
SRF LTD	1730.35	1775.05
SRI KRIS	57.25	57
SRIKALAH	346.5	358.3
STAR CEM	123.55	122.05
STAR PAP	242	256.2
STEEL CI	105	109
STEEL ST	981.1	999.65
STEL HOL	106.3	104.05
STERLING	370.9	378.95
STERLITE	320.25	323.25
STRIDES	671.35	686.4
SUBROS L	321.55	319.35
SUDARSHA	399.65	418.05
SUMMIT S	820.85	894.6
SUN PHAR	406	416.2
SUNDARAM	534.95	547.7
SUNDARAM	4671.25	4713.75
SUNDRAM	510.75	505.15
SUNFLAG	72.1	73
SUNTECK	378.35	403.15
SUPERHOU	145.65	150.9
SUPRAJIT	274	285.3
SUPREME	57.1	60.5
SUPREME	109.4	113.3
SUPREME	356.3	358.1
SUPREME	1214.6	1265
SUREVIN	80	79
SURYA RO	391.8	397.3
SUTLEJ T	89.65	92.95
SWAN ENE	195.3	205.5
SWARAJ E	1914.15	1905.65
SWELECT	406.1	417.25
SYMPHONY	1692.2	1775.35
SYNDICAT	63.45	66.15
SYNGENE	591.15	596
T T LIMI	99.35	100.6
TAINWALA	93.4	93.65
TAKE SOL	163.45	163.05
TALBROS	260.9	275.1
TALWALKA	292.15	305.7
TAMILNAD	56.7	58.4
TAMILNAD	400.1	417.3
TARMAT L	56.25	61.1
TASTY BI	8376.15	8644.05
TATA CHE	686.2	695.45
TATA COF	132.7	135.6
TATA COM	603.7	619.25
TATA ELX	969	1006.45
TATA GLO	266.7	273.1
TATA INV	786.4	806.45
TATA MET	801.55	822.85
TATA MOT	208.55	218.95
TATA SPO	969.15	1018.95
TCI EXPR	480.25	478.3
TCPL PAC	648.85	614.45
TD POWER	189.25	190.55
TEAMLEAS	2086.45	2109.8
TECHNO E	357.95	360.75
TECHNOCR	549.6	522.7
TEJAS NE	370.4	383.15
TERA SOF	55.75	58.2
TEXMACO	60.2	61.75
TEXMACO	92.05	96.9
TGB BANQ	49	50.55
THANGAMA	477.5	502.6
THE BYKE	171.1	181.2
THE GE S	383.6	386.95
THE HI-T	450.45	472.75
THE INDI	135.5	135.95
THE INDI	150.7	153.1
THE MAND	139.3	142.9
THE NEW	672.1	686.45
THE P K	462.15	486.45
THE PHOE	600.25	605.1
THE RAMC	732.85	719.55
THE RUBY	334	341.55
THE TINP	222.55	232.4
THEJO EN	585	615.55
THEMIS M	556.2	570.45
THERMAX	1152.8	1195.1
THIRUMAL	1786.6	1870.1
THOMAS C	227.6	232.05
THYROCAR	645.55	676.2
TI FINAN	660.25	675.45
TIDE WAT	6263.55	6460.55
TIL LTD	528.75	550.85
TIME TEC	169.5	176.5
TIMES GU	54.75	57.35
TIMKEN I	850.2	877
TIRUPATI	47.7	52.95
TITAGARH	130.4	135.7
TOKYO PL	105.65	111.1
TORRENT	242.55	252.75
TOTAL TR	49.9	51.15
TOUCHWOO	50.6	53
TOURISM	149.65	155.75
TPL PLAS	507.85	499.55
TRENT LT	310.25	305.25
TRIB BHI	112.3	115.9
TRIDENT	68.9	71.9
TRIGYN T	133.8	143.35
TRIVENI	60.4	62.9
TRIVENI	123.5	126.9
TTK HEAL	1008.2	1075.45
TTK PRES	6767.85	6952.9
TUBE INV	262.1	259.8
TV TODAY	435.1	450.95
TV18 BRO	53.15	54.75
TVS MOTO	650.4	658.35
TVS SRIC	3450.45	3423.25
UCAL FUE	254.15	263.95
UFLEX LI	363.55	378.55
UFO MOVI	437.7	449.2
UJJIVAN	343.6	346.95
UMANG DA	82.6	87
UNICHEM	354.8	357.35
UNION BA	125.25	126.65
UNIPHOS	82.55	84
UNIPLY I	386.2	402.9
UNITED B	1126.95	1180.2
UNIVERSA	144.1	149.45
UTTAM SU	107.7	109.85

V W X Z

V-GUARD	212.85	213
V2 RETAI	373.8	402.55
VA TECH	543.3	569.25
VADILAL	808.05	831.7
VADIVARH	101.1	106.4
VAIBHAV	677.3	680.75
VAKRANGE	212.8	236.4
VARDHMAN	137.85	145.45
VARDHMAN	1304.15	1344.1
VARDHMAN	4311.9	4453.1
VARUN BE	652.15	664.75
VENKY'S	2622.75	2660.85
VENUS RE	76.1	80.35
VERTOZ A	173.85	183
VESUVIUS	1319.1	1309.7
VETO SWI	189.2	206.1
VIDHI SP	77.75	83.4
VIJAYA B	61.35	61.1
VINATI O	817.2	879.35
VINDHYA	1117.25	1145.6
VINYL CH	102.45	108.8
VIP CLOT	64.55	67.6
VIP INDU	352.2	339.4
VIPUL LI	70.55	70.75
VLS FINA	76.7	80.2
VMART RE	1416.95	1462.05
VOLTAMP	999.4	991.5
VOLTAS L	586.1	596.1
VRL LOGI	408.65	417.7
VST TILL	2453.2	2427.35
WABCO IN	7182.5	7298.05
WALCHAND	173.2	184.25
WEBSOL E	88.25	92.3
WEIZMANN	1074.35	1080.25
WELSPUN	61	62.75
WELSPUN	151.9	161.15
WELSPUN	149.2	161.15
WENDT (I	2836.25	2882.45
WEST COA	258.2	260.75
WHEELS I	2275.05	2249.2
WHIRLPOO	1363.3	1365.15
WINDSOR	103.85	107.15
WOCKHARD	736.05	745.2
WONDERLA	376.1	375.35
WORTH PE	100	102.75
XCHANGIN	57.3	57.55
ZEN TECH	106.4	110.15
ZENITH E	53.75	51.9
ZENSAR T	920.25	932.45
ZODIAC C	182.45	184.3
ZOTA HEA	204	203
ZUARI AG	456.85	458.1
ZUARI GL	178.55	188.5
ZYDUS WE	971.9	976.85

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.11	8.31
Alphageo	855	876.5
Alu Flouride	112	111.65
Amar Raja Bat	762.3	778.95
And Bank	46.9	48.9
And Cemen	11.65	11.92
And Paper	298.3	313.7
And Petro	64.2	67.05
Anjani Portl	207.6	205.8
Aries Agro Ltd	195	205.25
Aurobindo Ph	596.25	613.65
Avantel Soft	481.65	490.25
Avanti Feeds	2230	2317.75
AvonOrg	13.4	14.1
BKV Industrs	1.5	1.43
BN Rathi Sec	38.5	39.6
Balaji Amin	590.4	627.75
Bambino Agro	239	246.85
Bartronics	12.61	13.03
Bhagira Chem	277.7	278.6
Bhagya Nag	38.3	38.95
Bhagya Wood	27.85	28.05
Brilliant Sec	13.5	14.2
CIL Securi	33	31.3
Color Chip	36.4	39.8
Combat Drugs	27.4	27.4
Cont Coffee	293.1	280.4
CoroFert	540.6	554
Cosboard Ind	38.5	40.55
Country Club	14.6	15.3
Cubex Tub	23.9	24.75
Cybermate	3.15	3.31
DR Reddy	2095.05	2110
Danlaw Tec	80	82.1
DecCement	549.95	559.7
Divi's Lab	1004	1033.25
Divya Granit	110	112.9
Dolphin Medi	1.61	1.64
Dredgin Corp	712.6	721.7
Empee Sugars	4.4	4.36
Everest Org	134.8	141.85
FinePlast	5.04	5.04
Fortune Info	85.5	84.7
Four Soft	84.95	90
GMR Ferro	3.09	3.05
GMR Infra	19.35	20.2
GVK Power	18.6	19.5
Galada Tele	7.15	7.35
Gati Corpn	114.45	119.3
Gayatri Bio	9.95	10
Gayatri Proj	192.05	200.55
Gayatri Sugrs	10.98	10.46
Gennex Lab	4.1	4.46
GodavDru	34.75	35
Goldstn Tele	182.55	193.1
Goldstone Tech	13.75	14.05
Granules (I)	115.9	119.9
HBL Nife Pow	52.95	55.15
HYDIndus	1593.8	1637.15
Heritage Food	701	722
HindFlurocarb	15.24	14.8
ICSA Ltd	4.08	4.29
IDL Industrs	557	573.4
IKF Soft	1.09	1.14
IQMS Soft	15.35	15.35
IVRCL Infras	4.67	4.75
Incap	95	96
IndoNationl	806.1	837.4
Infotech En	601.35	623.2
Innaredy Com	4.08	4.29
Invinex Lab	112.7	115
JSTL	44.05	44.7
KCP LTD	126.65	128.95
KNR Constructio	302	299.25
KakatiCem	292.1	312.95
Kallam Spg	22.25	22.5
Karuna Cable	0.1	0.09
Kernex Micro	44.6	46.9
Krebs Bio	136.95	134
LGS Global	5.7	5.84
LancoIndus	346.3	361.1
Lokesh Mach	59.6	64.7
Lotus Choc	50.9	49.9
MIC Elec	7.78	7.92
Madhucon Proje	27.3	28.9
Maytas Infra	42.9	43.6
Mold-tek	62.75	66
Moldtek Plastic	317	323.55
Moschip Semi	34	36.2
NCCFinance	1.15	1.21
NCLInd	230.9	247.85
NETTLINX	82.5	87.2
NMDC Ltd	127.9	133.2
NagarAgrich	43.85	46.95
NagarConst	110.2	112.65
Natco Pharma	904.3	913.5
Nava Bh Ventur	145.25	149.5
Neha Inter	7	7.24
Neocure Ther	3.76	3.95
Neuland Lab	709.95	758.1
Nihar Info Glo	12.6	13.21
Nile	794	824.95
Oil Country	41.3	44
Ortin labs	19	19.75
Padmalaya Tele	4.79	5.01
Panyam Cemen	52.9	54.6
Peeti Securt	6.39	6.52
PennInd	56.1	57.45
Phytochem I	61.25	65.1
Pitti Lamin	74.05	78.4
Pokarna	198	207.65
Prajay Engs	14.1	14.65
PremiExpl	406	416.1
Prism Cement	121.25	127.55
Rain Industries	330.6	337.3
Raj Packagin	37.35	37.8
Ram Informat	36.5	37.25
RavilFin	14	14
RavilGr	21.05	22.05
Reg.Ceramic	5.89	6.2
Restile Cer	7.25	7.38
Roopa Indus	13.61	13.8
Sagar Cem	910.85	926.5
Sai Wires(I)	1.82	1.82
Samkrg Pist	292	307.5
Sampre Nutri	61.15	64.35
SangInd	112.2	115.55
Satvah. Ispat	22.4	23.9
Saven Techno	19.05	19.75
Softsol	39.9	42
South Bio Tech	3.6	3.78
SrRayAlk	54.55	57.1
Srinivasa Ship	65.75	69.25
Starchik Sp	19.3	19.65
Sujana Metal	1.38	1.43
Sujana Towers	4.05	4.09
Sujana Univers	1.02	1.07
Surana Tele	5.4	5.48
Suryachakra Pow	1.5	1.57
Suryalata Sp	145	144.8
Suryava Spin	8.16	7.78
SuvarCem	138.9	146.2
Suven Pharma	194	198.95
TCI Finance	25.6	27.55
Taj Gvk Hotel	164.5	168.55
Tanla Solutions	29.8	31.3
Trans Biotek	2.26	2.18
Transport Co	263.7	263.45
Trendy Knit	0.21	0.22
Usher Agro	8.1	7.75
VBC Ferro	44.25	46.55
VST Indus	3150	3187.15
Vamshi Rubb	46	49.1
Viceroy Hotels	15.2	16.05
VijayTextil	51.05	53.7
Vimta Labs	188.9	195.2
Virat Crane	43	43.35
Virinchi Con	114.45	120.45
VisakaInd	634	669.7
Vision Tech	1.82	1.82
Vista Pharma	38.5	40.5
Vivimed Labs	75.65	80.15
Vjil Consult	17	17
ZenoTech Lab	44	46.25



కేసీఆర్‌ను ప్రజల ముందు దోషిగా నిలబెడతాం..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ● సత్తుపల్లిలో దళిత్ అదాలత్

సత్తుపల్లి: రాష్ట్రంలో అధికారంలోకి వస్తే దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ సీఎం అయ్యారని.. టీఆర్‌ఎస్ పార్టీలో దళిత ఎమ్మెల్యేలు లేరా..? దళితులకు ఆ పదవిలో నెట్టుకురాగల సామర్థ్యం లేదా..? ఈ విషయంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత్ అదాలత్ చేపట్టి కేసీఆర్‌ను ప్రజల ముందు దోషిగా నిలబెడతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కోవ లక్ష్మణ్ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం దళిత్ అదాలత్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుడైన రాజయ్యను డిప్యూటీ సీఎంను చేసి అవమానకర రీతిలో తొలగించారని, ఢిల్లీ నుంచి కడియం శ్రీహరికి మంత్రి పదవి కట్టబెట్టారని.. ఇలా ఎందుకు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలులో పెడుతున్నారని.. మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించారన్నారు. బీజేపీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని, కాంగ్రెస్ లేఖ ఇస్తే పార్లమెంట్‌లో బిల్లు పెడతామన్నారు. కాంగ్రెస్ వారు లోక్‌సభలో బిల్లులను సమర్థిస్తారని.. రాజ్యసభలో వ్యతిరేకిస్తారని ఆరోపించారు. టీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయమని చెబుతున్నారని.. కాంగ్రెస్, టీఆర్‌ఎస్ అవినీతికి ప్రత్యామ్నాయమా.. ఎంఐఎం మతోన్మాదానికి ప్రత్యామ్నాయమా.. దీనిపై వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. 1.12 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు కేసీఆర్‌ను నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, జాతీయ కార్యదర్శి చినరామ్, రాష్ట్ర కార్యదర్శులు చింతా సాంబమూర్తి, ఎస్.కుమార్, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్నే ఉదయ్‌ప్రతాప్, కూసంపూడి రవీంద్ర, నంబూరి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

✦ కాళేశ్వరానికి 'హోదా'అడగరా?

ప్రభుత్వానికి మర్రి శశిధర్‌రెడ్డి ప్రశ్న



సిద్దిపేటటౌన్: రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు కోరడం లేదని కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. హోదాపై కేంద్రానికి ఇంత వరకు ప్రతిపాదనలు కూడా పంపలేదన్నారు. పోలవరానికి జాతీయ హోదా ఇచ్చిన నేపథ్యంలో టీఆర్‌ఎస్ నేతలు కేంద్రాన్ని ఎందుకు గట్టిగా నిలదీయలేకపోతున్నారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు మాటిమాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులను అడ్డుకుంటోందని అనవసర ప్రచారం చేయడం తగదన్నారు. గోదావరి నీటి పరిరక్షణ కోసం మర్రి చెన్నారెడ్డితో కలసి ఫోరం ఏర్పాటు చేసి పోరాడిన చరిత్ర కాంగ్రెస్‌దేనన్నారు. ప్రాజెక్టులకు తాము వ్యతిరేకం కాదని, రీ డిజైనింగ్ పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడంపైనే తమ వ్యతిరేకత అని స్పష్టం చేశారు.

✦ సౌదీలో మెదక్ జిల్లావాసి ఆత్మహత్య



రామాయంపేట/నిజాంపేట: సౌదీ అరేబియాలో మెదక్ జిల్లా వాసి ఆత్మహత్య చేసు కున్నాడు. నిజాంపేటకు చెందిన జాల మల్లేశం రెండేళ్ల క్రితం సౌదీ వెళ్లి అక్కడ గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం భార్యకు ఫోన్ చేసి బాగానే ఉన్నా నని చెప్పాడు. ఏమైందో తెలియదు కానీ మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికని చెప్పి అటవీ ప్రాంతానికి వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నట్లు సమాచారం అందింది. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

✦ అప్పల బాధతో రైతు ఆత్మహత్య

దస్తూరాబాద్(కడెం): నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ పంచాయతీ పరిధి చెన్నూరుకు చెందిన రైతు కొట్టె వేణు(32) అప్పుల బాధతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోగా, ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లాడు. అక్కడా పని దొరకక పోవడంతో తిరిగి స్వగ్రామానికి చేరుకుని ఖరీఫ్‌లో వరి సాగు చేశాడు. దోమపోటుతో దిగుబడి తగ్గి మళ్లీ నష్టపోయాడు. రూ.5 లక్షలు అప్పులుండడంతో తీర్చే మార్గంలేక మనస్తాపంతో మంగళవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

✦ మూడు మృతదేహాలను ఒకే పాడెపై..

- భర్త చేతిలో హతమైన జ్యోతి, ఇద్దరు పిల్లలు
- స్వగ్రామం చందుర్తిలో అంత్యక్రియలు



చందుర్తి(వేములవాడ): హైదరాబాద్‌లో భర్త చేతిలో హత్యకు గురైన జ్యోతి.. ఆమె ఇద్దరు పిల్లల మృతదేహాలను ఒకే పాడెపై ఉంచి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లెలగూడ సుచిత్ర ఎన్‌క్లేవ్‌లో సోమవారం వేకువ జామున భర్త హరిందర్ చేతిలో భార్య జ్యోతి(32)తో పాటు ఇద్దరు పిల్లలు అభితేజ్(6), సహస్ర(4)లు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే, జ్యోతి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రం కావడంతో పోస్టు మార్టం అనంతరం ముగ్గురి మృతదేహాలను మంగళవారం ఇక్కడికి తీసుకొచ్చారు. చందుర్తికి చెందిన అబ్బగోని వజ్ర- సత్తయ్యల రెండో కూతురు జ్యోతి.. కాగా, ముగ్గురి మృతదేహాలను చూసి అక్కడి వారు కన్నీరుమున్నీరు అయ్యారు. మూడు మృతదేహాలను ఒకేపాడెపై కట్టి గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు. ఈదృశ్యాన్ని చూసిన గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు.

'కాళేశ్వరం' పనుల్లో జాప్యమా?

భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

- 20 శాతమే కావడంతో తీవ్ర ఆగ్రహం
- వేగం పెంచకుంటే వేరే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తాం
- ప్యాకేజీ–9 పనుల పరిశీలన

కోనరావుపేట(వేములవాడ)

కాళేశ్వరం ఎత్తిపోతల ప్యాకేజీ–9 పనుల్లో తీవ్రజాప్యం జరుగుతోందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరికొద్ది నెలల్లోగా పూర్తికావాల్సిన పనుల్లో 20 శాతమే పూర్తికావడం ఏమిటని మండిపడ్డారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే జేఈ, డీఈ, ఏఈలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ పనులను మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనుల్లో క్వాలిటీ కంట్రోల్ అధికారుల నివేదికలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఈఈ బుచ్చిరెడ్డిపై మండిపడ్డారు. పక్షంరోజుల్లోగా పురోగతి కనిపించకపోతే వేరే ఏజెన్సీకి పనులు అప్పగిస్తామని హెచ్చరించారు. నిర్దేశిత గడువులోగా కాళేశ్వరం ఎత్తిపోతల–9 ప్యాకేజీ పనులు పూర్తిచేసి ఈ ఏడాదిలోగా జిల్లా ప్రజలకు నీళ్లు అందించాలని సూచించారు. మల్కపేట నుంచి నిమ్మపల్లి, మరిమడ్ల వరకు ఎత్తిపోతల పథకానికి సీఎం రూ.167 కోట్లు ప్రకటించారని, త్వరలోనే సర్వే, ఆయకట్టు పనులు ప్రారంభిస్తారని చెప్పారు. గత ప్రభుత్వం ప్రాజెక్టును సామర్థ్యం తక్కువగా చేపట్టిందని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం దాని సామర్థ్యాన్ని 3 టీఎంసీలకు పెంచి, లక్ష ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సిరి సిల్ల నియోజకవర్గంలో 60 వేల ఎకరాలు, వేములవాడ నియోజకవర్గంలో 26 వేల ఎకరాలు, మానకొండూరులోని మరో నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. ఇక్కడ చేపట్టిన టన్నెల్ 12 కి.మీటర్లని, ఇప్పటి వరకు 8 కి.మీ. పూర్తి అయిందని, సర్జిపుల్, పంప్‌హౌస్‌ల నుంచి 90 వేల క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తీయాల్సి ఉందని చెప్పారు. ఇక్కడే పనులు నత్తనడకన సాగుతున్నాయని చెప్పారు. లైనింగ్ పనుల్లోనూ జాప్యం జరుగుతోందన్నారు. ప్రాజెక్ట్‌లో 96 లక్షల క్యూబిక్ మీటర్ల పని ఉండగా ఇప్పటి వరకు 20 లక్షల క్యూబిక్ మీటర్ల పని జరిగిందని, మిగతా పనిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోజుకు కనీసం 50 వేల క్యూబిక్ మీటర్ల పని జరగాలని ఆదేశించారు. మంత్రి వెంట కలెక్టర్ కృష్ణ భాస్కర్, ఎంఆర్‌కేఆర్ ఎండీ రఘునాథరెడ్డి, సీఈ హరేరాం, ఎస్‌ఈ వేణు, ఈఈ బుచ్చిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



మంగళవారం మల్కపేటలో చెరువు కట్ట పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

అవ్వా.. నీకు నేనున్నా!

కొడుకు రోడ్డు పాల్జేశాడు..

- మంత్రికి గోడు చెప్పుకున్న వృద్ధురాలు
- న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు



సిద్దిపేటజోన్: అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న ఆధునిక రైతుబజార్.. అట్టహాసంగా ప్రారంభ కార్యక్రమం జరుగుతోంది. అంతలో ఓ వృద్ధురాలు కాలూ చేయీ కూడదీసుకుంటూ ఓ కాగితం పట్టుకుని నేరుగా మంత్రి హరీశ్‌రావు ఉన్న సభా వేదికపైకి చేరుకుంది. ఆమె ఇచ్చిన కాగితాన్ని క్షుణ్ణంగా చదివిన ఆయన చలించిపోయారు. మొదట ఆ వృద్ధురాలిని తన ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టించాలని వ్యక్తిగత కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం ఆమె సమస్యను జిల్లా కలెక్టర్‌కు అప్పగించి.. న్యాయం చేయాలని ఆదేశించారు. అధైర్యపడొద్దని, అండగా తానుంటానని ఆ పండుటాకుకు భరోసానిచ్చారు. ఆ కాగితంలో ఉన్న వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా ములుగు మండలం సింగన్నగూడేనికి చెందిన వీరస్వామిగౌడ్, వెంకటమ్మ భార్యాభర్తలు. భర్త కొద్ది కాలం క్రితం మరణించాడు. ఆమె పేరిట మూడు ఎకరాల 20 గుంటల భూమి ఉంది. అందులో కొంత పెద్ద కుమారుడు రాములుగౌడ్ ఫోర్జరీ పట్టాలు సృష్టించి సొంతం చేసుకున్నాడు. తల్లిని ఇంట్లోంచి గెంటేశాడు. నడుం వంగిపోయిన వయసులో ఆదరించే వారు లేక ఆమె కడుపు నింపుకొనేందుకు నానా అగచాట్లు పడుతోంది. భర్త లేకపోగా, ఆదరించాల్సిన కొడుకు అడుక్కుతినే పరిస్థితికి తెచ్చాడంటూ వెంకటమ్మ తన చిన్న కుమారుడితో కలసి సోమవారం మంత్రి హరీశ్‌రావును కలిసింది. ఓ లేఖను ఆయనకు అందించింది. అది మొత్తం చదివిన మంత్రి.. ఆమెను మొదట తన ఇంటికి పంపించారు. కడుపు నిండా అన్నం పెట్టించి.. సాయంత్రం కలెక్టరేట్‌కు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. రాత్రి ఆయన కలెక్టరేట్‌లో సమీక్షలో ఉండగా, వెంకటమ్మ అక్కడకు వచ్చింది. విషయం తెలుసుకున్న మంత్రి.. సమీక్ష మధ్యలోనే బయటకు వచ్చారు. అవ్వను ఆప్యాయంగా పలకరించారు. కలెక్టర్, జేసీలను పిలిపించి ఆమె తనకు అందచేసిన లేఖ మొత్తాన్ని ఆయన వారికి చదివి వినిపించారు. 'అమ్మకు న్యాయం చేయండి. విచారణ చేపట్టి.. తల్లిని రోడ్డుకీడ్చిన కొడుకును జైలుకు పంపించడానికి వెనుకాడకండి'అని ఆదేశించారు. వృద్ధురాలిని దగ్గరకు తీసుకుని, 'అమ్మా! అధైర్యపడకు. నీకు నేనున్నాను' అని ధైర్యం చెప్పారు.

మారడోనాతో మళ్లీ వస్తా..

- 'ఫీల్ ది జైల్'గొప్ప అనుభూతి
- జైలు టూరిజంపై ప్రచారం చేస్తా
- కేరళ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూరు



సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: ''ఫైవ్ స్టార్ సౌకర్యాల జీవన శైలి కలిగిన నేను.. కఠిక నేలపై నిద్రించా.. సాధారణ ఖైదీలకు అందించే రొట్టె, పప్పు మాత్రమే నాకూ అందించారు. దోమలు కుట్టినా, జైలు సిబ్బంది అందించిన కంబలి, ఖైదీలు వేసుకునే దుస్తులు సౌకర్యవంతంగానే ఉన్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా గడపడం వింత అనుభూతినిచ్చింది.'అని కేరళకు చెందిన వ్యాపార దిగ్గజం బాబీ చెమ్మనూరు తన 'ఫీల్ ది జైల్'అనుభూతులను 'సాక్షి'తో పంచుకున్నారు. కేరళ త్రిసూరుకు చెందిన చెమ్మనూరు ఇంటర్నేషనల్ జ్యువెలర్స్ చైర్మన్ బాబీ చెమ్మనూరు సంగారెడ్డి 'హెరిటేజ్ జైలు మ్యూజియం'ఆవరణలో జైళ్ల శాఖ నిర్వహిస్తున్న 'ఫీల్ ది జైల్'లో భాగంగా ఒక రోజు పాటు జైలులో గడిపారు. సోమవారం ఉదయం ముగ్గురు మిత్రులతో కలసి సంగారెడ్డికి పాత జైలుకు వచ్చిన ఆయన రూ.500 చొప్పున నలుగురికి రూ.2 వేలు రుసుము చెల్లించారు. జైలు నిబంధనల మేరకు సాధారణ ఖైదీల తరహాలో చెమ్మనూరు బృందం ఒక రోజు జైలు జీవితాన్ని అనుభవించి మంగళవారం ఉదయం విడుదలయ్యారు. 24 గంటల పాటు తాను అనుభవించిన జైలు జీవితంపై 'సాక్షి'తో మాట్లాడారు. వీధుల్లో తినుబండారాలు తినేందుకు తరచూ ఇష్టపడే తాను, సామాన్య ప్రజల జీవన విధానాన్ని తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతానన్నారు. జీవితంలో డబ్బు ముఖ్యమే. కానీ డబ్బుతో పాటు జీవితంలోని విభిన్న కోణాలను అర్థం చేసుకున్నప్పుడే పరిపూర్ణత లభిస్తుందని చెప్పారు. తన వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఫుట్‌బాల్ దిగ్గజం డీగో మారడోనా త్వరలో కేరళ పర్యటనకు వస్తున్నారని, ఆయనతో పాటు మరోసారి వచ్చి సంగారెడ్డిలో 'ఫీల్ ది జైల్'ను అనుభూతి చెందాలనుకుంటున్నట్లు వెల్లడించారు. తన వ్యాపార సామ్రాజ్యం విస్తరించి ఉన్న అమెరికా, గల్ఫ్, మలేషియా తదితర దేశాల్లో 'జైలు టూరిజం'ను ప్రోత్సహించేలా ప్రచారం నిర్వహిస్తానన్నారు. సంగారెడ్డి జైలు మ్యూజియంను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. జైలు నుంచి విడుదలైన అనంతరం చెమ్మనూరు తన మిత్ర బృందంతో కలసి ఆటోలో తాను బస చేసిన హోటల్‌కు సాధారణ వ్యక్తిలా బయలుదేరి వెళ్లారు. కాగా ఫీల్ ది జైలుకు క్రమంగా ఆదరణ పెరుగుతోందని జిల్లా జైలు సూపరింటెండెంట్ సంతోష్‌రాయ్, జైలు అధికారులు వెంకటేశ్, గణేశ్ తెలిపారు.

జయ్యారంలో 9 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

విజేతలకు నగదు బహుమతులు

మరిపెడ(డోర్నకల్): ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వల్లూరి కృష్ణారెడ్డి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో రామసహాయం విజయ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. కబడ్డీ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులతోపాటు షీల్డ్‌లు అందజేయనున్నట్లు వల్లూరి కృష్ణారెడ్డి వివరించారు. తొలి ఆరు స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.25,116, రూ.20,116, రూ.15,116, రూ.10,116, రూ.8,116, రూ.6,116 అందజేస్తామన్నారు. వివరాల కోసం 95735 02156, 99511 56003 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పసుపునకు ధర దడ!

పదిహేను రోజుల్లో.. రూ. వేయి తగ్గింది.. ● ఆందోళనలో రైతులు



ఇతని పేరు తీగల అశోక్‌రెడ్డి. ఊరు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం.. నాలుగు ఎకరాల్లో పసుపు సాగుచేశాడు. పదిహేను రోజుల క్రితం క్వింటాల్‌కు రూ.8 వేలు పలికింది. అదే ధర వస్తుందన్న ఆశతో వారం క్రితం నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు తీసుకెళ్లాడు. క్వింటాల్‌కు రూ.7,200 మాత్రమే ధర వచ్చింది. మిగిలిన పసుపు అమ్మేందుకు మళ్లీ ధర కనుక్కుంటే క్వింటాల్ రూ.6 వేలు అంటున్నారు.

కోరుట్ల: జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పరిసరాల్లో పెద్ద మొత్తంలో పసుపు పండించే రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. మరో పదిహేను రోజుల్లో ఆయా ప్రాంతా ల్లో పసుపు పండించిన రైతులకు పంట పూర్తి గా చేతికి వస్తుంది. ఈ తరుణంలో ఒక్కసారిగా ధరలు పడిపోవడం రైతులను కలవరానికి గురిచేస్తోంది.

మూడు నెలల్లో..వేయి తేడా!

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, నిజామాబాద్ డివిజన్లలో సుమారు 20 వేల హెక్టార్లు, జగిత్యాల జిల్లా జగిత్యాల, మెట్‌పల్లి డివిజన్లలో 13వేల హెక్టార్లు, నిర్మల్ జిల్లాలో సుమారు 5వేల హెక్టార్ల మేర పసుపు పంటను సాగుచేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు అందుబాటులో ఉన్న నిజామాబాద్ మార్కెట్‌లో రైతులు ఏటా పసుపు అమ్ముతారు. మరో పదిహేను రోజుల్లో పసుపు రైతుల చేతికి అందుతుంది. ఈ తరుణంలో ధర తగ్గుతున్న వైనం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. పసుపునకు మూడు నెలల క్రితం అక్టోబర్, నవంబర్ నెలల్లో క్వింటాల్ రూ.8 వేల వరకు ధర వచ్చింది. డిసెంబర్‌లో ధర కాస్త అటూ ఇటుగా రూ.7,500 నుంచి రూ. 7,800 వచ్చింది. పదిహేనురోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్‌లో మళ్లీ పసుపు ధర రూ.8 వేలు పలికింది. ఈ ధర ఇంకా పెరుగుతుందని ఆశించగా, తగ్గి రూ.6 వేలకు చేరడంతో ఆందోళన చెందుతున్నారు.

పెట్టుబడికి దెబ్బ...

పసుపు ధర తగ్గడంతో రైతుల పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి కనబడటం లేదు. గతేడాది రైతులు పసుపునకు ఆశించిన ధర దక్కక రైతులు ఇబ్బందుల పాలయ్యారు. ఎకరానికి రూ. 90 వేల వరకు రైతులు పెట్టుబడి పెడుతుండగా..16–18 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఇప్పుడు మార్కెట్‌లో పలుకుతున్న ధర రూ. 6 వేలను లెక్కలోకి తీసుకుంటే కేవలం పెట్టుబడికి సరిపోతుంది. 2017 మేలో గిట్టుబాటు ధర రావడం లేదన్న మనస్తాపంతో ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండికి చెందిన రైతు దాసరి చిన గంగారాం నిజామాబాద్ మార్కెట్‌లో పసుపు కుప్ప వద్ద ప్రాణాలు విడిచాడు. ఆ తర్వాత రైతులు పసుపునకు మద్దతు ధర ప్రకటించాలని ఆందోళన చేసినా ఫలితం దక్కలేదు.

క్వింటాల్‌కు రూ.10వేలు ఇవ్వాలి

మూడు నెలల క్రితం నిజామాబాద్ మార్కెట్‌లో పసుపు క్వింటాల్ రూ. 8వేలు పలికింది. ఇప్పుడు రూ.6 వేలు అంటున్నరు. ఇంకొన్ని రోజులు పోతే పరిస్థితి ఎలా ఉంటుందో తెలుస్తలేదు. ప్రభుత్వం పసుపు రైతుల అవస్థలు పట్టించుకుని క్వింటాల్‌కు రూ.10 వేలు మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలి. – నల్ల రమేశ్, ఇబ్రహీంపట్నం



'మేడారం' హుండీల లెక్కింపు షురూ

తొలి రోజు 85 ఐరన్ హుండీల లెక్కింపు పూర్తి

- మొదటి రౌండ్ ఆదాయం రూ. 1,72,40,000
- అమెరికన్ డాలర్లు, మలేషియన్ కరెన్సీ, వెండి కిరీటం లభ్యం

హన్మకొండ కల్చరల్: మేడారం హుండీల లెక్కింపు హన్మకొండ లష్కర్‌బజార్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో మంగళవారం ప్రారంభమైంది. సమ్మక్క–సారలమ్మ జాతర ప్రాంగణంలో వివిధ చోట్ల 452 ఇనుపరేకుల హుండీలు, 24 వస్త్ర హుండీలు, 3 ఒడి బాలబియ్యం హుండీలను ఏర్పాటు చేశారు. వాటిని భారీ సెక్యూరిటీ మధ్య సోమవారం టీటీడీ కల్యాణ మండపంలోకి చేర్చారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్ లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు సాయంత్రం 6 గంటల వరకు 85 ఐరన్ హుండీల లెక్కింపు పూర్తయింది. మొదటి రౌండ్‌లో ఆదాయం రూ. 1,72,40,000 వచ్చినట్లు తాళ్లూరి రమేశ్‌బాబు తెలిపారు. 10 అమెరికన్ డాలర్లు, ఒక మలేషియన్ కరెన్సీ, బ్రిటన్ పౌండ్స్, ఖతార్, ఓమన్ దేశాల కరెన్సీ ,వెండి కిరీటం, మంగళసూత్రాలు, చెవిపోగులు, వెండి తొట్టెలు, వెండి ఇల్లు వంటి ఆభరణాలు లభ్యమయ్యాయన్నారు. నగదు రూ. 71,40,000ను ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు లో, రూ.1,01,00,000ను ఆంధ్రా బ్యాంక్ నక్కల గుట్ట బ్రాంచ్‌లో జమ చేసినట్లు వివరించారు.

ఇక బహు'జన' బాట!

సీపీఎం రాష్ట్ర మహాసభల్లో నిర్ణయం

- బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌ను క్షేత్ర స్థాయిలో విస్తరించాలి
- పూర్వవైభవం దిశగా కార్యాచరణ
- సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండా..
- నేతలకు దిశానిర్దేశం చేసిన పార్టీ అగ్ర నాయకత్వం

సాక్షి ప్రతినిధి, నల్లగొండ : రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్)తో ముందుకు వెళ్లాలని సీపీఎం నిర్ణయించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర ద్వితీయ మహాసభల్లో ఈ మేరకు అగ్రనాయకత్వం తీర్మానం చేసింది. సామాజిక న్యాయమే ప్రధాన జెండాగా బీఎల్‌ఎఫ్ కార్యాచరణ సిద్ధం చేసింది. సామాజిక, ఆర్థిక, వర్గపరంగా అణచివేతకు గురవుతున్న కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి బీఎల్‌ఎఫ్ వేదికగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం నాయకత్వం పిలుపునిచ్చింది. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి బీఎల్‌ఎఫ్‌తో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కార్యక్రమాల కార్యాచరణను రూపొందించింది. 28 పార్టీల కలయికతో దేశంలోనే తొలిసారిగా ఆవిష్కృతమైన బీఎల్‌ఎఫ్.. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభ సభ సందర్భంగా పిలుపునిచ్చారు.

పూర్వవైభవం సాధించే దిశగా..

రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో సీపీఎం ప్రాభవం క్రమంగా కోల్పోతూ వస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు మిశ్రమ ఫలితాలనే సాధించి పెట్టాయి. స్థానిక ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలా మంది పార్టీ నుంచి వెళ్లిపోయారు. కేడర్ కొన్ని చోట్ల బలంగానే ఉన్నప్పటికీ వారిని నడిపించే నాయకత్వం బలహీనంగా ఉండటంతో పునరుత్తేజం నింపేందుకు బీఎల్‌ఎఫ్‌ను ప్రత్యామ్నాయ వేదికగా ఎంచుకుంది. పాతికేళ్లలో వివిధ పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం ద్వారా సాధించిన జయాపజయాలను బేరీజు వేసుకున్న సీపీఎం నాయకత్వం.. ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మొదటి అడుగు వేసింది.

పట్టున్న జిల్లాల్లో విజయమేనని ..

ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోట. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటుతో ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లోనూ ఆ పార్టీకి ఉన్న నాయకగణం, కేడర్ చేజారింది. బీఎల్‌ఎఫ్‌తో ఈ జిల్లాల్లో పార్టీకి పూర్వ వైభవం తేవడంతోపాటు సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని రాష్ట్ర నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. బీఎల్‌ఎఫ్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్న సంఘాల్లో చాలా వరకు ఈ రెండు జిల్లాలు వేదికగా పురుడు పోసుకున్నవి కావడం.. ఇది తమకు కలసి వస్తుందన్న నమ్మకంలో ఆ పార్టీ ఉంది. పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుతో పాటు ప్రజా సంఘాలకు మద్దతుగా ఉన్న ప్రజాకర్షణ, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలంతా ఒకే గూటికి వస్తే బీఎల్‌ఎఫ్ ఈ రెండు జిల్లాల్లో కీలక శక్తి కానుందని ఆ పార్టీలో చర్చించుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో ఈ రెండు జిల్లాల్లో అనుకున్న స్థాయిలో బీఎల్‌ఎఫ్‌తో విజయం సాధిస్తే.. మిగతా జిల్లాల్లో కూడా కీలక పాత్ర పోషిస్తామని నమ్ముతోంది. బీఎల్‌ఎఫ్‌లో చేరిక విషయమై ఇప్పటి వరకు సీపీఐ నిర్ణయం వెలువరించక పోవడంతో.. ఆ పార్టీకి స్వాగత ద్వారాలను తెరిచి ఉంచారు. వామపక్ష శక్తుల్లో కీలకమైన సీపీఐ ఒక్కటి బీఎల్‌ఎఫ్‌లో కలిస్తే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎక్కువ స్థానాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇస్తామని, కొన్నింట్లో విజయం సాధిస్తామని ప్రజా సంఘాల నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



లౌకికవాదాన్ని కాపాడుకుందాం

సీపీఎం రాష్ట్ర ద్వితీయ మహాసభ పిలుపు

నల్లగొండ టౌన్: మతోన్మాద, సంఘ్ పరివార్ దాడులను ప్రతిఘటించాలని, లౌకికవాదాన్ని కాపాడుకుందామని సీపీఎం రాష్ట్ర ద్వితీయ మహాసభ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం సభ పలు తీర్మానాలు ఆమోదించింది. ఎంబీసీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాలికలు, మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలని కోరింది. అసంఘటిత రంగకార్మికులకు కనీస వేతనాలు పెంచాలి తదితర తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు సీపీఎం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, మహాసభలు బుధవారం ముగియనున్నాయి.

సాక్షి స్పోర్ట్స్

బుధవారం 7-2-2018



ఇంటాబయటా ఎక్కడైనా గెలుస్తాం: ధావన్

భారత వన్డే జట్టు అద్భుతంగా రాణిస్తోందని, ప్రపంచంలో ఎక్కడైనా గెలవగలిగే సత్తా ప్రస్తుత కోహ్లి సేనలో ఉందని ఓపెనర్ శిఖర్ ధావన్ అభిప్రాయపడ్డాడు. 'జట్టులో చాలా మంది అనుభవజ్ఞులున్నారు. సత్తాగల కుర్రాళ్లతో సమతూకంగా ఉంది. పాండ్యాలాంటి ఆల్‌రౌండర్ జట్టుకు అదనపు బలం. దీంతో దక్షిణాఫ్రికాలో పేలవమైన రికార్డును చెరిపేసేందుకు టీమిండియా సిద్ధంగా ఉంది' అని ధావన్ అన్నాడు. ఫ్లాట్ పిచ్‌లపై కూడా చెలరేగే మణికట్టు స్పిన్నర్లు చహల్, కుల్దీప్‌లను ఎదుర్కోవడం ఇప్పుడు ఏ జట్టుకైనా కష్టమేనన్నాడు.



మంగళవారం ముంబైలో బీసీసీఐ ఏర్పాటు చేసిన అధికారిక సన్మాన కార్యక్రమంలో భారత యువజట్టు

ఎందుకింత తేడా?

అందరికీ సమాన ప్రోత్సాహకాలివ్వొచ్చుగా
బీసీసీఐ తీరుపై ద్రవిడ్ అసంతృప్తి

ముంబై: అండర్–19 ప్రపంచకప్ గెలిచేందుకు సుశిక్షిత సేనని సిద్ధం చేసిన కోచ్ ద్రవిడ్ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)పై తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చాడు. బోర్డు ప్రకటించిన నగదు నజరానాల విషయంలో సమానత్వం లేకపోవడంపై పెదవి విరిచాడు. కప్ గెలవగానే బోర్డు... ఆటగాళ్లకు రూ. 30 లక్షల చొప్పున, కోచ్‌కు రూ. 50 లక్షలు, ఇతర సహాయ సిబ్బందికి రూ. 20 లక్షల చొప్పున పారితోషికాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కోచింగ్ బృందంలో ప్రతి ఒక్కరూ కష్టపడ్డారు. కానీ ఈ తేడాలేంటో అర్థం కావడంలేదు. సహాయ సిబ్బంది నాణ్యమైన సేవలందించారు. ప్రతి రోజూ జట్టు కోసమే తపించారు. గెలిచేదాకా పట్టు సడలకుండా శ్రమించారు. ఇది ఒక నెలో... రెండు నెలలో కాదు... 14 నుంచి 16 నెలల వరకు జరిగిన సుదీర్ఘ ప్రక్రియ. ఇందులో అలసట ఎరుగని ప్రయాణం చేశారు మావాళ్లు. కుర్రాళ్లకు అన్ని రకాలుగా అందుబాటులో ఉన్నారు. అనేక కసరత్తులు చేశారు. జట్టు ప్రణాళికలు, సన్నాహాలు, వ్యూహ రచన అంతా సమష్టిగానే జరిగింది. ఈ సమష్టితత్వమే కుర్రాళ్లు కప్ గెలవడంలో దోహదపడింది' అని 45 ఏళ్ల ద్రవిడ్ అన్నాడు. బ్యాటింగ్ దిగ్గజాలు సచిన్, గంగూలీ, వీవీఎస్ లక్ష్మణ్‌లు ఉన్న అడ్వయిజరీ కమిటీని కాదని ద్రవిడ్ జూనియర్ కోచింగ్‌కు మొగ్గు చూపాడు. బోర్డు కూడా ఆయన నిర్ణయానికి సరేనంటూ రూ. 4 కోట్ల వార్షిక చెల్లింపుతో మూడేళ్ల పాటు ఒప్పందం చేసుకుంది.

ఇక... విండీస్‌లో డేనైట్ టెస్టు

జూన్‌లో లంకతో మ్యాచ్



కొలంబో: వెస్టిండీస్ గడ్డపై తొలి డేనైట్ టెస్టుకు రంగం సిద్ధమైంది. ఈ ఏడాది కరీబియన్ పర్యటనకు వెళ్లే శ్రీలంక అక్కడ డేనైట్ టెస్టు మ్యాచ్ ఆడనుంది. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా బార్బడోస్‌లో జూన్ 23 నుంచి జరిగే చివరి టెస్టును డేనైట్ మ్యాచ్‌గా నిర్వహిస్తారు. విండీస్ రెండు డేనైట్ టెస్టులాడినప్పటికీ సొంతగడ్డపై ఆడలేదు. శ్రీలంక మాత్రం పాక్‌తో యూఏఈలో గతేడాది ఈ ఫ్లడ్‌లైట్ల మ్యాచ్ ఆడింది. మూడేళ్ల క్రితం (2015) ఆస్ట్రేలియా–న్యూజిలాండ్‌ల మధ్య పింక్ బాల్‌తో జరిగిన ఐదు రోజుల ఆటతో 'డేనైట్' హవా మొదలైంది.

చరిత్రకు చేరువలో...

వరుసగా మూడో విజయంపై భారత్ దృష్టి
అన్ని రంగాల్లో పటిష్టంగా కోహ్లి సేన
ఆందోళనలో దక్షిణాఫ్రికా ● కేప్‌టౌన్‌లో నేడు మూడో వన్డే



కేప్‌టౌన్: ప్రత్యర్థిని స్పిన్నర్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. టాపార్డర్ నిలకడగా ఆడుతోంది. మిగతా బ్యాట్స్‌మెన్ తమ వంతుకు ఎదురుచూస్తున్నారు. 2–0 ఆధిక్యంతో సిరీస్‌లో ముందంజ వేసిన ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమిండియా బుధవారం కేప్‌టౌన్‌లో సఫారీలతో మూడో వన్డేకు సిద్ధమైంది. మరోవైపు మ్యాచ్‌కొకరు చొప్పున కీలక ఆటగాళ్లు దూరమవుతున్న పరిస్థితుల్లో, మిగిలిన వారి వైఫల్యాలతో దక్షిణాఫ్రికా సతమతమవుతోంది. ఓటములతో పాటు గాయాలతో కుదేలైన జట్టును అనుభవం లేని

సాయంత్రం 4.30 నుంచి
సోనీ టెన్–1లో ప్రత్యక్ష ప్రసారం

మార్క్‌రమ్ నడిపించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో సొంత గడ్డపై భారత్‌కు తొలిసారి వన్డే సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే కేప్‌టౌన్‌లో ఆతిథ్య జట్టు అసాధారణంగా ఆడాల్సిందే.

దూకుడు మీద టీమిండియా...

టెస్టు సిరీస్‌లోలా వన్డేల్లో టీమిండియాకు తుది జట్టు ఎంపిక సమస్యల్లేవు. రెండు మ్యాచ్‌ల్లోనూ ముగ్గురు, నలుగురు ఆటగాళ్లే అంతా చూసుకున్నారు. దీంతో మార్పులకు ఏమాత్రం అవకాశం లేనట్లే. సెంచూరియన్‌లో ఆడిన 11 మందితోనే బరిలో దిగడం ఖాయం. ఈ ఒక్కటీ గెలిస్తే 3–0తో నిలిచి ఆరు వన్డేల సిరీస్‌ను చేజారకుండా చూసుకోవచ్చు. కాబట్టి కోహ్లి సేన కోణంలోనూ మూడో వన్డే కీలకమే. స్పిన్నర్లు చహల్, కుల్దీప్‌లను ఎదుర్కోవడం ప్రత్యర్థికి తలకుమించిన భారం అవుతోంది. పేసర్లు బుమ్రా, భువనేశ్వర్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్పెషలిస్టులు. టాపార్డర్ బ్యాటింగ్‌లో ధావన్, కెప్టెన్ కోహ్లి, రహానే ఫామ్ చాటుకున్నారు. మిగిలింది రోహిత్ శర్మ ఒక్కడే. తనదైన రోజున అతడిని ఆపడం ఎవరి తరం కాదు. జాదవ్, ధోని, పాండ్యా క్రీజులో దిగాల్సిన అవసరమే రాలేదు. ఏ విధంగా చూసినా మన జట్టులో లోపాలు కనిపించడం లేదు. అయితే... 1992–93, 2010–11 సీజన్లలోనూ ఇదే విధంగా ఆధిక్యంలో ఉండీ భారత్ సిరీస్‌లు కోల్పోయింది. ఈసారి అలాంటి నిర్లిప్తతకు తావివ్వకుండా ఆడితే వరుసగా మూడో విజయం ఖాయం. తర్వాతి మూడింటిలో ఒక్కదాంట్లో గెలిచినా సఫారీ గడ్డపై తొలి వన్డే సిరీస్‌ను చేజిక్కించుకున్న జట్టుగా చరిత్ర సృష్టిస్తుంది.

సఫారీలకు సవాలే!

'డి' త్రయం డివిలియర్స్, డు ప్లెసిస్, డికాక్ దూరం కావడంతో దక్షిణాఫ్రికా ఎన్నడూ లేనంత బలహీనంగా కనిపిస్తోంది. సీనియర్ల గాయాలతో మిడిలార్డర్ లయ దెబ్బతిన్నదని భావిస్తుండగా డి కాక్ గైర్హాజరీలో ముఖ్యమైన ఓపెనింగ్ స్థానంలోనూ లోటు కనిపిస్తోంది. ఆమ్లాతో కలిసి కెప్టెన్ మార్క్‌రమ్ గాని, వన్డే అరంగేట్రం చేయనున్న కీపర్ హెన్రిచ్ క్లాసెన్ గాని ఇన్నింగ్స్ ఆరంభిస్తారు. గత మ్యాచ్‌లో ఆడిన జొండొ స్థానంలో సీనియర్ బెహర్దీన్‌ను తీసుకోవచ్చని భావిస్తున్నారు. వీరిద్దరినీ కొనసాగించాలనుకుంటే మాత్రం డేవిడ్ మిల్లర్‌ను పక్కన పెట్టాల్సిందే. తమ జట్టులో ఇద్దరు స్పిన్నర్లకు చోటు కష్టమని తొలి వన్డే సందర్భంగా డు ప్లెసిస్ చెప్పినా... మార్క్‌రమ్ మాత్రం రెండో వన్డేకు తాహిర్, షమ్సీలను తీసుకున్నాడు. ఈసారీ వారికి అవకాశం ఉండొచ్చు. కానీ, భారత స్పిన్నర్లలా ఈ ఇద్దరు పిచ్‌ను అర్థం చేసుకుని బంతులు వేయలేకపోతున్నారు. పేసర్లు మోర్కెల్, రబడ తమ పదును చూపకపోవడంతో బ్యాట్స్‌మెన్ తేలిగ్గా ఆడేస్తున్నారు. ఏదేమైనా జట్టు సమష్టిగా ఆడితేనే గెలుపును ఊహించుకునే అవకాశం ఉంటుంది.

బలాబలాల్లో ఎంత మార్పు...?

టెస్టు సిరీస్‌కు ముందు దుర్భేద్యంగా దక్షిణాఫ్రికా! తొలి టెస్టు ముగియకుండానే స్టెయిన్ అవుట్! వన్డే సిరీస్ మొదటి మూడు మ్యాచ్‌లకు డివిలియర్స్ దూరం! రెండో మ్యాచ్ వచ్చేసరికి కెప్టెన్ డు ప్లెసిస్ అందుబాటులో లేడు! మూడో మ్యాచ్ సమయానికి కీపర్ డికాక్ సేవలూ కరవు! ఇప్పుడిక మొగ్గంతా భారత్ వైపే! చర్చంతా చహల్, కుల్దీప్ మణికట్టు మాయాజాలంపైనే! గతంలో దక్షిణాఫ్రికా గడ్డపై ఆడిన నాలుగు ద్వైపాక్షిక సిరీస్‌లలో భారత్ ఏనాడూ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలుపొందలేదు. సిరీస్‌నూ సొంతం చేసుకోలేదు. ఈసారి మాత్రం టీమిండియా 'హ్యాట్రిక్' విజయంపై దృష్టి పెట్టింది. మూడో మ్యాచ్‌లోనూ భారత్ గెలిస్తే తొలిసారి సిరీస్ కోల్పోకుండా ఉంటుంది. దాంతో పాటు సఫారీలను వారి సొంతగడ్డపై వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడించిన ఘనత సాధిస్తుంది.

పిచ్, వాతావరణం

కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ బ్యాటింగ్‌కు స్వర్గధామం. గత ఆరు వన్డేల మొదటి ఇన్నింగ్స్ సగటు స్కోరు 311 కావడమే దీనికి నిదర్శనం. ఇక్కడి వాతావరణం 30 డిగ్రీలుగా ఉంది. బుధవారం కూడా ఇదే తీరుగా ఉండనుంది.

జట్లు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), ధావన్, రోహిత్, రహానే, జాదవ్, ధోనీ, పాండ్యా, భువనేశ్వర్, కుల్దీప్, చహల్, బుమ్రా.

దక్షిణాఫ్రికా: మార్క్‌రమ్ (కెప్టెన్), ఆమ్లా, డుమిని, బెహర్దీన్, మిల్లర్/జొండొ, క్లాసెన్, మోరిస్, మోర్కెల్, రబడ, తాహిర్, షమ్సీ.

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం నంబర్ వన్‌గా ఉన్న టీమిండియా ఈ మ్యాచ్‌లో ఓడితే రెండో స్థానానికి పడిపోతుంది. దక్షిణాఫ్రికా మొదటి స్థానానికి ఎగబాకుతుంది. భారత్ గెలిస్తే టాప్ ర్యాంక్ మరింత పదిలం అవుతుంది.

మెరిసిన సింధు, సిక్కి, రుత్విక

హాంకాంగ్‌పై భారత్ 3-2తో విజయం ● ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

అలోర్ సెటార్ (మలేసియా): స్టార్ ప్లేయర్ సైనా నెహ్వాల్ గైర్హాజరీ ప్రభావం చూపిన వేళ... తెలుగు తేజాలు పీవీ సింధు, సిక్కి రెడ్డి, గద్దె రుత్విక శివాని బాధ్యతాయుతంగా ఆడి భారత్‌ను గట్టెక్కించారు. ఫలితంగా మంగళవారం మొదలైన ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్ 'డబ్ల్యూ' తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 3–2తో విజయం సాధించి దాదాపు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది.




రుత్విక సిక్కి

ఆదివారం సాయంత్రం న్యూఢిల్లీలో ఇండియా ఓపెన్ ఫైనల్ ఆడి సోమవారమే ఇక్కడకు చేరుకున్న సింధు ప్రయాణ బడలిక నుంచి తేరుకొని అద్భుత ప్రదర్శన చేసింది. తొలి సింగిల్స్‌లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ సింధు 21–12, 21–18తో 33 నిమిషాల్లో ప్రపంచ 34వ ర్యాంకర్ యిప్ పుయ్ యిన్‌ను ఓడించి భారత్‌కు 1–0 ఆధిక్యం అందించింది. డబుల్స్ మ్యాచ్‌లో అశ్విని పొన్నప్ప–ప్రజక్తా సావంత్ ద్వయం 22–20, 20–22, 12–21తో ఎన్జీ యింగ్ యంగ్–యెయుంగ్ ఎన్గా టింగ్ జంట చేతిలో ఓడిపోవడంతో స్కోరు 1–1తో సమమైంది. మూడో మ్యాచ్‌లో తెలుగు అమ్మాయి శ్రీకృష్ణప్రియ 19–21, 21–18, 20–22తో చెయుంగ్ యింగ్ మె చేతిలో ఓటమి చెందడంతో భారత్ 1–2తో వెనుకబడింది. విజయావకాశాలు సజీవంగా ఉండాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన డబుల్స్ మ్యాచ్‌లో స్పెషలిస్ట్ సిక్కి రెడ్డికి జతగా సింధు బరిలోకి దిగింది. ఈ జంట 21–15, 15–21, 21–14తో ఎన్జీ సాజ్ యవు–యుయెన్ సిన్ యింగ్‌పై నెగ్గడంతో భారత్ స్కోరును 2–2తో సమం చేసింది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌గా జరిగిన మహిళల సింగిల్స్‌లో రుత్విక శివాని 16–21, 21–16, 21–13తో యెయుంగ్ సమ్ యీపై గెలుపొందడంతో భారత్‌కు 3–2తో విజయం ఖాయమైంది. గురువారం జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో జపాన్‌తో భారత్ ఆడుతుంది. బుధవారం జరిగే మ్యాచ్‌లో హాంకాంగ్‌తో జపాన్ తలపడుతుంది.

పురుషుల జట్టు క్లీన్‌స్వీప్

ఇదే వేదికపై జరిగిన పురుషుల విభాగం గ్రూప్ 'డి' మ్యాచ్‌లో భారత్ 5–0తో ఫిలిప్పీన్స్‌ను చిత్తుగా ఓడించింది. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌ల్లో కిడాంబి శ్రీకాంత్ 21–11, 21–12తో పెడ్రోసాపై... సాయిప్రణీత్ 21–6, 21–10తో సాల్వాడోపై... సమీర్ వర్మ 21–15, 21–12తో జాఫ్రాపై గెలుపొందారు. డబుల్స్ మ్యాచ్‌ల్లో సుమీత్ రెడ్డి–మనూ అత్రి జంట 21–15, 21–13తో కయానాన్–ఎస్కుయెటా జోడీపై.., శ్లోక్ రామచంద్రన్–అర్జున్ ద్వయం 21–18, 21–17తో మగ్నాయె–మొరాదా జంటపై గెలిచాయి. బుధవారం జరిగే మ్యాచ్‌లోమాల్దీవులుతో ఆడుతుంది.



సింధు

మహిళల జట్టుకూ సదవకాశం

దక్షిణాఫ్రికాతో నేడు రెండో వన్డే

కింబర్లీ: దక్షిణాఫ్రికాలో వన్డే సిరీస్ గెలుచుకునేందుకు భారత మహిళల క్రికెట్ జట్టు ముందు మంచి అవకాశం. తొలి వన్డేలో 88 పరుగుల భారీ తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసిన మిథాలీ సేన... బుధవారం కింబర్లీలో రెండో వన్డే ఆడనుంది. ప్రపంచ కప్ ఆడిన ఏడు నెలల తర్వాత బరిలో దిగినా ఆ ప్రభావం ఏమీ లేకుండా సోమవారం ప్రత్యర్థిపై సునాయాస విజయం సాధించింది. ఇదే ఊపును కొనసాగిస్తే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను సొంతం చేసుకోవడం కష్టం కాదు. బ్యాటింగ్‌లో స్మృతి, కెప్టెన్ మిథాలీ, బౌలింగ్‌లో పేసర్లు జులన్, శిఖా పాండేల ఫామ్‌తో జట్టు బలంగా కనిపిస్తోంది. మొదటి వన్డేలో వీరే గెలుపు బాధ్యత మోశారు. ఈసారీ రాణిస్తే తిరుగుండదు. మిగతావారు విఫలమవడంతో సఫారీలు కెప్టెన్ వాన్ నికెర్క్‌పైనే ఆధారపడుతున్నారు. సిరీస్ చేజారకుండా చూసుకోవాలంటే వారు సమష్టిగా ఆడాల్సిన అవసరం ఉంది.

రోహిత్ రాయుడు సెంచరీ


జార్ఖండ్‌పై హైదరాబాద్ గెలుపు



సాక్షి, హైదరాబాద్: సొంతగడ్డపై హైదరాబాద్ క్రికెట్ జట్టు అదరగొట్టే ప్రదర్శనతో ఆకట్టుకుంది. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గ్రూప్ 'డి'లో రెండో విజయం సాధించింది. జార్ఖండ్‌తో మంగళవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 66 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 333 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ రాయుడు (135 బంతుల్లో 126; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) అద్భుత సెంచరీ చేయగా... కెప్టెన్ అక్షత్ రెడ్డి (73 బంతుల్లో 75; 8 ఫోర్లు, ఒక సిక్స్), బావనాక సందీప్ (45 బంతుల్లో 69; 10 ఫోర్లు) అర్ధ సెంచరీలు సాధించారు. తొలి వికెట్‌కు అక్షత్‌తో 139 పరుగులు జోడించిన రోహిత్... రెండో వికెట్‌కు సందీప్‌తో 106 పరుగులు జత చేశాడు. జార్ఖండ్ బౌలర్లలో రాహుల్ శుక్లా రెండు వికెట్లు పడగొట్టగా... వరుణ్ ఆరోన్, వికాశ్, షాబాజ్ నదీమ్, విరాట్ సింగ్ ఒక్కో వికెట్ తీశారు.

334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జార్ఖండ్ 46.5 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌటైంది. అతుల్ సింగ్ (58 నాటౌట్; 7 ఫోర్లు), ఇషాన్ కిషన్ (51; 4 ఫోర్లు, ఒక సిక్స్), సౌరభ్ తివారి (49; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా మిగతా బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో రవికిరణ్ (2/41), సిరాజ్ (2/51), మెహదీ హసన్ (2/65) రాణించారు.

గిరినాథ్‌కు ఆరు వికెట్లు...



ఇదే టోర్నీలో భాగంగా చెన్నైలో గ్రూప్ 'సి' మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఆరు వికెట్ల తేడాతో మధ్యప్రదేశ్‌ను ఓడించి వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గిరినాథ్ రెడ్డి (6/24) అద్భుత బౌలింగ్‌తో విజృంభించి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ 44.2 ఓవర్లలో 184 పరుగులకే ఆలౌటైంది. అనంతరం ఆంధ్ర జట్టు 38.5 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసి విజయాన్నందుకుంది. అశ్విన్ హెబర్ (42; 5 ఫోర్లు), కెప్టెన్ హనుమ విహారి (61; 9 ఫోర్లు) రెండో వికెట్‌కు 103 పరుగులు జతచేశారు. వీరిద్దరు అవుటయ్యాక రికీ భుయ్ (32 నాటౌట్; 4 ఫోర్లు, ఒక సిక్స్), డీవీ రవితేజ (33 నాటౌట్; 5 ఫోర్లు) జాగ్రత్తగా ఆడి ఆంధ్ర విజయాన్ని ఖాయం చేశారు.

నాకౌట్‌దాకా సులువే!

కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్ 'డ్రా'

న్యూఢిల్లీ: ఏప్రిల్‌లో ఆస్ట్రేలియా ఆతిథ్యమివ్వనున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బ్యాడ్మింటన్ జట్టుకు సులువైన డ్రా ఎదురైంది. ఈ టీమ్ ఈవెంట్‌లో భారత షట్లర్లు నాకౌట్‌కు అలవోకగా చేరే అవకాశముంది. 16 దేశాలకు చెందిన జట్లను నాలుగు గ్రూపులుగా విభజించగా... గ్రూప్ 'ఎ'లో భారత్‌తో పాటు పాకిస్తాన్, స్కాట్లాండ్, శ్రీలంక ఉన్నాయి. దీంతో ఈ గ్రూప్‌లో భారత్‌కు ఎదురు ఉండకపోవచ్చు. గ్రూప్ 'డి'లో మలేసియా, కెనడా, షీషెల్స్, ఘనా... గ్రూప్ 'సి'లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఉగాండ... గ్రూప్ 'బి'లో సింగపూర్, మారిషస్, జాంబియా, జమైకా జట్లున్నాయి.

చిట్టగాంగ్ పిచ్ అతి సాధారణం: ఐసీసీ

చిట్టగాంగ్: బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య తొలి టెస్టుకు ఆతిథ్యమిచ్చిన చిట్టగాంగ్‌లోని జహూర్ అహ్మద్ ఛౌదురి స్టేడియం పిచ్‌ను ఐసీసీ 'అతి సాధారణమైనది' (బిలో యావరేజ్)గా పేర్కొంటూ ఒక డీ మెరిట్ పాయింట్ ఇచ్చింది. ఐదు శతకాలు, ఆరు అర్ధ శతకాలు నమోదైన ఈ టెస్టులో రెండు జట్లు కలిపి 1,533 పరుగులు చేశాయి. 'కొత్త బంతి కూడా వేగంగా కదలల్లేదు. అసలు బౌన్స్ కనిపించలేదు. స్పిన్‌కు కొద్దిసేపే సహకరించింది. పూర్తిగా బ్యాట్స్‌మెన్ హవా సాగింది' అంటూ పిచ్‌పై రిఫరీ డేవిడ్ బూన్ ఇచ్చిన నివేదికతో ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

రాహుల్ ద్రవిడ్‌దే ఆ ఘనత

సునీల్ గావస్కర్

ముందుగా ఐసీసీ అండర్–19 ప్రపంచకప్ చాంపియన్లకు అభినందనలు. భారత కుర్రాళ్లు కప్ గెలిచినందుకు కాదు... గెలిచిన తీరుకు హ్యాట్సాఫ్. ప్రతి మ్యాచ్‌లోనూ అద్భుతంగా ఆడారు. అసాధారణ తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించి మరే జట్టుకు అందనంత శిఖరాగ్రస్థాయిలో నిలిచింది యంగ్ టీమిండియా. ప్రతి మ్యాచ్‌లో ఒకరు నిలబడితే మిగతావారు అండగా నిలిచారు. కొందరైతే టోర్నీ అసాంతం నిలకడను కనబరిచారు. దీంతో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ భారత్ అవలీలగా గెలిచింది. ఇందుకు కోచ్ రాహుల్ ద్రవిడ్ దక్షతే కారణం. కచ్చితంగా ఈ ఘనత అతనిదే! ఇందులో ఏ సందేహం లేదు. కొన్నేళ్లుగా బీసీసీఐ కూడా జూనియర్ క్రికెట్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వచ్చింది. వివిధ దేశాల్లో పర్యటనలు, క్రమం తప్పకుండా సిరీస్‌లు ఏర్పాటు చేయడంతో కుర్రాళ్లు రాటుదేలారు. ఫైనల్లో విల్ సదర్లాండ్... పృథ్వీ షాను తొలి వికెట్‌గా పడగొట్టగానే టీవీ కెమెరాలు అతని తండ్రి, క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో జేమ్స్ సదర్లాండ్ వైపు తిరిగాయి. అది భారత్ కాదు కాబట్టి జేమ్స్ అదృష్టవంతుడు. లేదంటే పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందాడని ఆయనపై ధ్వజమెత్తేవారు. రాజీనామా తప్పేది కాదు. అయితే అది ఆసీస్ కాబట్టి ఇవేవి జరగలేదు. ఆయనే కాదు... బిగ్‌బాష్ టి20 టోర్నీకి టీవీ వ్యాఖ్యాతలుగా చేసిన ఆసీస్ సెలెక్టర్ మార్క్ వా, టి20 సహాయ కోచ్ పాంటింగ్‌పై ఇలాంటి దుమారమే రేగేది. భారత్‌లో ఆ వ్యక్తి నిజాయతీని, సామర్థ్యాన్ని నమ్మరు. విశేషానుభవంతో అన్ని బాధ్యతలకూ న్యాయం చేస్తున్నప్పటికీ తమ అసూయద్వేషాల్ని వెళ్లగక్కుతారు. పరస్పర విరుద్ధ ప్రయోజనాలంటూ ఆపాదిస్తారు.

ఇక సీనియర్ జట్టు విషయానికొద్దాం. సఫారీ గడ్డపై టెస్టుల్లో అందివచ్చిన అవకాశాల్ని చేజార్చుకున్న టీమిండియా ఇప్పుడు వన్డే సిరీస్‌ను గెలిచే స్థితిలో ఉంది. కని.. కనిపించని పచ్చికపై స్పిన్నర్లు తమ మ్యాజిక్‌ను చూపెట్టారు. ప్రొటీస్ బ్యాట్స్‌మెన్‌ను అదేపనిగా తిప్పేశారు. బుధవారం జరిగే వన్డే గెలిస్తే ఈ వారమే కోహ్లి సేన చేతికి సిరీస్ వచ్చినట్లే! తాజాగా గాయంతో డికాక్ కూడా దూరమయ్యాడు. దీంతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ లైనప్ అనుభవలేమితో ఉంది. గాయపడ్డ డు ప్లెసిస్ స్థానంలో సఫారీ సెలక్టర్లు రెండే వన్డేలాడిన మార్క్‌రమ్‌కు జట్టు పగ్గాలివ్వడం ఆశ్చర్యం కలిగించింది. అతను ఐసీసీ అండర్–19 ప్రపంచకప్ (2014)లో సారథ్యం వహించినా... అది గడిచి చాలా కాలమైంది. జూనియర్, సీనియర్ జట్లకు ఎంతో తేడా ఉంటుంది. అయినా సరే దక్షిణాఫ్రికా సెలెక్టర్లు అతన్ని భావి కెప్టెన్ (పూర్తిస్థాయి)గా భావిస్తున్నారేమో! సారథులపై ఒక్కో క్రికెట్ బోర్డుకు ఒక్కో విధమైన ఆలోచన, అంచనాలుంటాయి. భారత్‌లో అయితే సత్తా, సామర్థ్యం సమానస్థాయిలో ఉంటే... చక్కగా ఇంగ్లిష్ మాట్లాడగలిగే ఆటగాడికి కెప్టెన్ అయ్యేందుకు ఎక్కువ అవకాశాలుంటాయి.

దక్షిణాఫ్రికాలో తన్నీర్ తన్నీర్!

చేతిలో బిందెలు.. పొడవాటి క్యూ..
ముఖాల్లో ఆందోళన!

ఇలాంటి సీన్లు మామూలుగా
ఎక్కడ కనిపిస్తుంటాయి?

ఇంకెక్కడ.. భారత్‌లో..
లేదంటే ఇతర ఆసియా దేశాల్లో!

వాతావరణ మార్పుల
ప్రభావమనండి..
ఇంకోటైనా అనండి..

అచ్చం ఇలాంటి సీన్లే దక్షిణాఫ్రికాలోని
కేప్‌టౌన్‌లోనూ కనిపించనున్నాయి!

ఇంకో రెండు నెలల్లో.. కచ్చితంగా
చెప్పాలంటే ఏప్రిల్ 16 నుంచి..

నల్లా నీళ్లు బంద్ అని అక్కడి
ప్రభుత్వం ప్రకటించేసింది కూడా!

ఎందుకొచ్చింది ఈ కష్టం..
మనకేంటి సందేశం?

పోగొట్టుకుంటేగానీ.. ఒక వస్తువు అసలు విలువ తెలియదంటారు. మిగిలిన వాటి మాటెలా ఉన్నా.. మన మనుగడకు ప్రాణాధారమైన నీటి విషయంలో మాత్రం ఇది అక్షరాలా వర్తిస్తుంది. నెలకు రెండు వానలు కురిసే కాలం ఎప్పుడో పోయింది కాబట్టి నీటి విషయంలో ఇప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. పాపం ఈ విషయం కేప్‌టౌన్ ప్రజలకు కొంచెం ఆలస్యంగా తెలిసొచ్చింది. వరుసగా మూడేళ్లపాటు కాటేసిన వర్షాభావం పుణ్యమా అని దక్షిణాఫ్రికాలోనే రెండో అతిపెద్ద నగరమైన కేప్‌టౌన్‌కు మంచినీరు అందించే రిజర్వాయర్లన్నీ నిండుకున్నాయి.. పొదుపుగా వాడుకోండర్రా అని ప్రజలకు రెండేళ్ల నుంచి చెవినిల్లు కట్టుకుని పోరినా ఫలితం లేకపోవడంతో కేప్‌టౌన్ కార్పొరేషన్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఏప్రిల్ 16 నుంచి నల్లాలో నీళ్లు రావని ప్రకటించేసింది. బదులుగా నగరం మొత్తమ్మీద అక్కడక్కడా వాటర్ ట్యాంకర్ల వంటివి ఏర్పాటు చేస్తామని.. ఒక్కో వ్యక్తి రోజుకు 25 లీటర్ల నీళ్లు పట్టుకునేందుకు ఇక్కడ అనుమతిస్తారు. నల్లాలు బంద్ అయ్యే రోజుకు కేప్‌టౌనీయులు పెట్టుకున్న పేరు 'డే–జీరో'! – సాక్షి, హైదరాబాద్




కేప్‌టౌన్ జనాభా 40 లక్షలే కానీ.. దానికి రెండున్నర రెట్లు ఎక్కువ జనాభా ఉన్న హైదరాబాద్ స్థాయిలో నీటి వాడకం ఉంటుంది. సరే.. వారి గోల మనకెందుకు అనుకుంటే.. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాలు, భారతదేశంలోని మహానగరాల్లోనూ డే–జీరో తరహా పరిస్థితులు ఏర్పడే రోజులు ఎక్కువ దూరంగా ఏమీ లేవు. ఇప్పటికే మహానగరాల్లో నీళ్లొచ్చేది 2 రోజులకు ఒకసారి. అదీ ఒకట్రెండు గంటలు మాత్రమే. హైదరాబాద్‌కైతే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి, కృష్ణా నదుల నుంచి నీటిని మళ్లించుకుంటున్నాం. బెంగళూరుకు కావేరి నుంచి.. చెన్నైకు ఇంకో నది నుంచి నీరు తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. వాతావరణ మార్పుల కారణంగా ఒకట్రెండేళ్లు వర్షాలు తగ్గితే.. నీటి కోసం అలమటించాల్సిందే! తాగునీరు కాకుండా మిగిలిన అవసరాల కోసం మనం పాటిస్తున్న పద్ధతులు మాత్రం ఏదో ఒకరోజు కేప్‌టౌన్ కంటే అధ్వానమైన పరిస్థితులు సృష్టించక మానవు. ఇంటింటికి ఒక బోరుబావి.. లెక్కాపత్రం అస్సలు లేని విధంగా వాడకంతో ఇప్పటికే నగరాల్లో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నాటికి హైదరాబాద్‌లో భూగర్భ జలమట్టం ఉపరితలం నుంచి సుమారు 8 మీటర్ల దిగువకు పడిపోయాయి. ఆ నెలలో భారీ వర్షాలు కురిసినా.. తక్కువ కాలంలో ఎక్కువ వానలు పడటంతో నీళ్లేవీ భూమిలోకి ఇంకలేదు. నగరంలో కొన్నిచోట్ల వెయ్యి అడుగుల లోతు వరకూ బోర్లు వేస్తున్నా నీళ్లు రాకపోవడం చూస్తూనే ఉన్నాం. ప్రభుత్వాలు కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడెక్కడి నుంచో నీళ్లు తరలిస్తూండటం వల్ల ప్రజలకు అసలు సమస్య తెలియడం లేదు. వాతావరణ మార్పుల కారణంగా రానున్న రోజుల్లో నీటికి మరింత కటకట తప్పదని శాస్త్రవేత్తలు ఇప్పటికే ఎన్నోసార్లు హెచ్చరించారు. అరకొర వానలు.. అకాల వరదలతో రిజర్వాయర్లలో నీటి నిల్వలకు గ్యారంటీ లేకుండా పోయిందన్నది మన ఇటీవలి అనుభవమే.

మనకెప్పుడు డే-జీరో!

మరి తరుణోపాయం?

చాలా సింపుల్. ఉన్ననీటిని వీలైనంత పొదుపుగా వాడుకోవడమే. రెండేళ్ల క్రితం అమెరికాలోని కాలిఫోర్నియాలో వర్షాభావం ఏర్పడినప్పుడు అక్కడి రిజర్వాయర్లలోకి కోట్ల కోట్ల ప్లాస్టిక్ బంతులు గుమ్మరించారు. ఆవిరైపోయే నీటిని కొంతైనా మిగిల్చుకునేందుకు చేసిన ప్రయత్నం అది. 75 శాతం ఎడారి ప్రాంతమున్నప్పటికీ వినూత్న పద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ పండ్లు, కాయగూరలను ఎగుమతి చేసుకుంటున్న ఇజ్రాయెల్ విజయగాథలు అందరికీ తెలిసినవే. చైనాలో నీటి ఆవిరిని అడ్డుకోవడంతో పాటు కాలుష్యరహిత సౌర విద్యుత్తు ఉత్పత్తి కోసం అక్కడి ప్రభుత్వం ఓ సరస్సును సోలార్ ప్యానెల్స్‌తో కప్పేసింది. గుజరాత్‌లోని నర్మదా డ్యామ్ కాలువలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడంపై ఎన్నో కథనాలు వెలువడ్డాయి. ఇలాంటి వినూత్న, ఆచరణ సాధ్యమైన పద్ధతులు వాడకంలోకి రావాలి. ఇప్పటివరకూ నిర్లక్ష్యం చేసిన వాటర్ రీసైక్లింగ్‌నూ చేపట్టాలి. డిమాండ్ లేకపోవడంతో హైదరాబాద్ నగర పాలక సంస్థ నీటి రీసైక్లింగ్‌ను ఆపేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. పొదుపు మంత్రం.. రీసైక్లింగ్ మాత్రమే సుస్థిర జల భవిష్యత్తుకు ఉన్న ఏకైక మార్గం!



వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

సాక్షి, హైదరాబాద్: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్–2 పరీక్ష ఉచిత శిక్షణ కోసం వెనుకబడిన తరగతుల అభ్యర్థుల నుంచి బీసీ సంక్షేమ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అభ్యర్థులు ఈనెల 12లోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆ శాఖ కమిషనర్ మంగళవారం తెలిపారు. మరిన్ని వివరాలకు 040–24071178 సంప్రదించవచ్చన్నారు.

ఆ ఆయుధాల విక్రయం ఆపేశాం

హైదరాబాద్ నగర పోలీసులకు స్నాప్‌డీల్ సంస్థ వివరణ

తాము కేవలం అనుసంధానకర్తలం మాత్రమేనని వెల్లడి


సాక్షి, హైదరాబాద్: ఆన్‌లైన్‌లో అక్రమంగా ఆయుధాలు విక్రయిస్తున్న ఆరోపణలపై హైదరాబాద్‌లో కేసులు నమోదు కావడంతో స్నాప్‌డీల్ సంస్థ దిగివచ్చింది. తమ వెబ్‌సైట్‌లో ఉన్న ఆయా ఆయుధాల మెనూను తొలగించామని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూస్తామని నగర పోలీసులకు వివరణ ఇచ్చింది. ఈ మేరకు సోమవారం నగర పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావును కలసి స్నాప్‌డీల్ లీగల్ టీమ్ సంజాయిషీ ఇచ్చుకుంది. క్యాష్ ఆన్ డెలివరీలు, నెలసరి వాయిదాల పద్ధతుల్లో ఇంటర్నెట్ కేంద్రంగా స్నాప్‌డీల్ చేస్తున్న ఆయుధ వ్యాపారాన్ని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గత వారం గుట్టురట్టు చేసిన సంగతి తెలిసిందే. వీటిని ఖరీదు చేసిన పలువురిని అరెస్టు చేసిన పోలీసులు సిటీలోని వివిధ ఠాణాల్లో 13 కేసులు నమోదు చేయించారు. వీరంతా స్నాప్‌డీల్ ద్వారానే ఆయుధాలను ఖరీదు చేసినట్లు వెలుగులోకి రావడంతో ఆ సంస్థను అన్ని కేసుల్లోనూ నిందితుల జాబితాలో చేర్చారు. ఆయుధ చట్టం ప్రకారం 9 అంగుళాల కంటే ఎక్కువ పొడవు, రెండు అంగుళాల కంటే ఎక్కువ వెడల్పుతో కూడిన ఆయుధాలు సరైన అనుమతులు లేకుండా కలిగి ఉండటం, విక్రయించడం, ఖరీదు చేయడం నేరం. ఖరీదు చేసినందుకు సిటీకి చెందిన యువతను అరెస్టు చేసిన పోలీసులు విక్రయించిన ఆరోపణలపై స్నాప్‌డీల్‌కు నోటీసులు జారీ చేశారు.

పునరావృతం కాకుండా చూస్తాం..

దీంతో హైదరాబాద్ పోలీసు కమిషనర్‌ను కలసి ఆ సంస్థ లీగల్ టీమ్ సంజాయిషీ ఇచ్చుకుంది. తాము నేరుగా ఎలాంటి ఉత్పత్తుల విక్రయాలు చేయమని, అటు విక్రేతలు.. ఇటు కొనుగోలుదారులకు మధ్య అనుసంధానకర్తగా మాత్రమే పని చేస్తామని వివరణ ఇచ్చింది. ఈ ఆయుధాలను గుజరాత్‌కు చెందిన సంస్థ తమ సైట్ ద్వారా విక్రయిస్తోందని పేర్కొంది. అయితే క్రయవిక్రయాలకు ప్లాట్‌ఫామ్‌గా వ్యవహరించిన నేపథ్యంలో స్నాప్‌డీల్‌కు విక్రేత కొంత మేరకు కమీషన్ చెల్లిస్తాడు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారం బాధ్యులవుతారని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చిన సంస్థ ప్రతినిధులు.. ఇప్పటికే తమ వెబ్‌సైట్ నుంచి పరిమితికి మించిన పొడవు, వెడల్పులతో ఉన్న ఆయుధాల మెనూను తొలగించామని, విక్రయాలు ఆపేశామని స్పష్టం చేశారు. దీంతో గుజరాత్ సంస్థకూ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించిన పోలీసులు.. స్నాప్‌డీల్‌పై తదుపరి చర్యలకు సంబంధించి న్యాయ సలహా తీసుకోవాలని నిర్ణయించారు.

నరికినవెన్ని.. నాటినవెన్ని?

'కాళేశ్వరం' కోసం తొలగించిన చెట్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం అటవీ ప్రాంతంలో నరికేసిన చెట్ల స్థానంలో మొక్కలను నాటే విషయమై ఏం చర్యలు తీసుకున్నారో వివరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తొలగించిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలను నాటాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేసింది. నరికేసిన చెట్లెన్ని.. నాటిన మొక్కలెన్ని.. మొత్తం వివరాలను తమ ముందుంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ కొంగర విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా, మలక్‌పేట గ్రామ పరిధిలో కాళేశ్వరం ప్రాజెక్టు నిమిత్తం పెద్ద సంఖ్యలో చెట్లను ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నరికేశారని, కొత్త మొక్కలను నాటేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని డి.మహేశ్ అనే వ్యక్తి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దాదాపు మూడు వేల ఎకరాల అటవీ భూముల్లో చెట్లను కాంట్రాక్టర్లు ధ్వంసం చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అటవీ భూముల్లోని చెట్లను కొట్టేసేందుకు అనుమతులు తీసుకోవాలని తెలిపింది. అనుమతులు కావాలంటే తొలగించే చెట్ల స్థానంలో కొత్త మొక్కలను నాటుతామని హామీ ఇవ్వడంతో పాటు కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. అలాగే ఈ కేసులో పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792